ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
శ్రీకాకుళం fb.com/vaartha

PUBLISHED FROM SRIKAKULAM ,VISAKHAPATNAM,VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM

16-10-2022 ఆదివారం సంపుటి : 28 సంచిక : 256, పేజీలు : 10+6 వెల : 8.00

ప్రముఖ నిర్మాత
## కాట్రగడ్డ మురారి కన్నుమూత



2లో



# విశాఖ ఉద్రిక్తం

### మంత్రుల కార్లపై దాడి
### మంత్రి రోజాకారుపై చీపుర్లు, చెప్పులతో దాడి
### ఘటనపై పోలీసు దర్యాప్తు

**విశాఖ క్రైమ్, ప్రభాతవార్త:** విశాఖలో పొలిటికల్ హీటెక్కింది. శనివారం వైసీపీ, టిడిపి, జనసేన, మూడు కార్యక్రమాలు చేపట్టాయి. దీంతో విశాఖలో హైటెన్షన్ నెలకొంది. విశాఖ గర్జన కోసం వైసీపీ లక్ష మంది 3.4 కిలోమీటర్ల పాదయాత్ర చేపట్టింది. మరోవైపు జనసేన అధినేత విశాఖలో పర్యటించారు. విశాఖ గర్జనకు పోటీగా టిడిపి సేవ్ ఉత్తరాంధ్ర సమావేశం నిర్వహించడానికి ఉత్తరాంధ్ర నుంచి టిడిపి ప్రజాప్రతినిధులు, నేతలు చేరుకున్నారు. ఒక్కసారిగా మూడు పార్టీల కార్యక్రమాలు ఉండటంతో పోలీసులు ≫2

3 రాజధానుల
# విశాఖ గర్జన

## ఉరిమిన ఉత్సాహం, ఉరకలెత్తిన జనం

### ఎడతెరిపిలేని వానలోనూ ఎలుగెత్తిన గొంతులు



శనివారం విశాఖ గర్జనకు హాజరైన అశేష జనవాహిని

**ప్రభాతవార్త, విశాఖపట్నం:** విశాఖను రాజధానిగా చేసుకోవాలన్న పట్టుదల, వెనకబాటుతనం నుంచి బయటపడాలన్న పంతం.. ఉత్తరాంధ్ర వాసుల్లో బలంగా కనిపించింది. ఎడతెరిపిలేని వర్షాన్ని కూడా లక్ష్యపెట్టకుండా లక్ష్యం దిశగా వయోభేదం లేకుండా జనం ఉద్యమ బాట పట్టడం కనిపించింది. వెరసి మూడు రాజధానులకు మద్దతుగా చేపట్టిన విశాఖ గర్జన గ్రాండ్ సక్సెస్ అయ్యింది. ఉత్తరాంధ్ర, దక్షిణ కోస్తా, రాయలసీమ ప్రాంతాల నుంచి తరలివచ్చిన హేమా హేమీలు విశాఖను పరిపాలనా రాజధానిగా చేయాలన్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నిర్ణయాన్ని బలపరుస్తూ దీనికి అడ్డుపడుతూ బాబు చేస్తున్న చేష్టలను దుయ్యబడుతూ నాయకులు చేసిన ప్రసంగాలు ఉద్యమకారులను మరింత ఆలోచింపజేశాయి. విశాఖను రాజధానిగా చేసుకోవాలన్న ఆకాంక్ష జనంలో మరింత బలపడింది. విశాఖ గర్జన ఉద్యమం శనివారం ఉదయం తొమ్మిది గంటలకు స్థానిక ఎల్ఐసి భవనం వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం దగ్గర నుంచి ప్రారంభమైంది. జేఏసీ నాయకులు, రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ ఉద్యమకారులకు ఆహ్వానం పలికారు. వేలాదిగా తరలివచ్చిన జనం అక్కడ నుంచి ర్యాలీగా బయలుదేరి స్థానిక బీచ్ రోడ్‌లోని వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహం వద్దకు చేరుకున్నారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ర్యాలీ సాగింది. అక్కడ ఏర్పాటు చేసిన వేదికపై నుంచి జేఏసీ నాయకులు ప్రసంగించారు. జేఏసీ చైర్మన్ లజపతిరాయ్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో ఉమ్మడివిశాఖ జిల్లాల వైయస్ఆర్‌సీపీ రీజనల్ కో ఆర్డినేటర్, తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ వైవి సుబ్బారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం మూడు రాజధానులు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నిర్ణయం తీసుకున్నారని, గత ప్రభుత్వంవారి స్వార్థం కోసం అమరావతిని రాజధానిగా ఎంపిక చేసిందని, న్యాయపరమైన చిక్కులు తొలగి వెంటనే విశాఖ రాజధానిగా పాలన, సాగిస్తామని చెప్పారు. మూడు రాజధానులను వ్యతిరేకిస్తూ ఉత్తరాంధ్రాపైకి దండయాత్రగా వస్తున్న వారిని దానికి మద్దతుఇస్తున్న వారికి ఉత్తరాంధ్ర ప్రజలు నిలదీయా ≫2

# గర్జన డైవర్ట్‌కే దాడులు

## పవన్ శిఖండి: మంత్రి గుడివాడ



**విశాఖపట్నం, అక్టోబర్ 15, ప్రభాతవార్త:** విశాఖలో ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్ కోసం జేఏసీ ఆధ్వర్యంలో భారీగా గర్జన ర్యాలీ విజయవంతం అవ్వడంతో గర్జనను డైవర్ట్ చేయడమే లక్ష్యంగా జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ లక్ష్యంగా పెట్టుకున్నట్టు తెలుస్తోందని రాష్ట్ర పరిశ్రమల శాఖా మంత్రి గుడివాడ అమర్‌నాథ్ స్పష్టంచేశారు. ఉద్దేశపూర్వకంగానే దాడులు చేయిస్తూ వపన్‌కళ్యాణ్ ఒక శిఖండిలా వ్యవహ రిస్తున్నారని ఆయన ఆరోపించారు. శనివారం సాయంత్రం ఇక్కడ ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉత్తరాంధ్ర ప్రాంత నాయకులతో సమావేశంతో పాటే జనవాణి పేరుతో పవన్ కళ్యాణ్ ఇక్కడ పర్యటనలు ప్రారంభిస్తుండడాన్ని చూస్తుంటే, ఇక్కడ ప్రజల చెవుల్లో పూలు పెడుతున్నారనే అనుమానం వ్యక్తమవుతుందన్నారు. అసలు ఈ ప్రాంతంపై మమకారముందా? లేకపోయినా, ఉన్నట్లు చూపుతున్నారా?అని ప్రశ్నించారు. 2019ఎన్నికల్లో ఇక్కడి ప్రజలునిజానికి మిమ్మల్ని(పవన్‌కళ్యాణ్) ≫2



సీపీఐ జాతీయసభల ప్రతినిధుల సమావేశంలో ప్రసంగిస్తున్న సీతారాం ఏచూరి

# దేశంలో లౌకికవాదం ఉందా?: ఏచూరి

**విజయవాడ,అక్టోబరు15,ప్రభాతవార్తప్రతినిధి:** భారతీయ జనతాపార్టీ హిందుత్వ అజెండాతో ప్రజలను మోసం చేస్తోందని భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) జాతీయ ప్రధాన కార్యదర్శి డి,రాజా వ్యాఖ్యానించారు. దేశం సమగ్రతాభివృద్ధికి కమ్యూనిస్టులపాలన అధికారంలోకి ≫2

# సంక్షేమాభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి: సిఎం




**విజయవాడ,అక్టోబరు15,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర సంక్షేమాభివృద్ధిపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దృష్టి పెట్టింది. రాష్ట్రంలో సంక్షేమ పథకాలకు ఆర్థికపరమైన ఇబ్బందులు అడ్డంకులు కాకుండా ప్రతిక్షణం అప్రమత్తంగా ఉండి చర్యలు తీసుకుంటున్నట్లు సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు. వాణిజ్య పన్నులు, ఎక్సైజ్, రిజిస్ట్రేషన్స్, రవాణా, భూగర్భగనులు, అటవీ తదితర శాఖలనుంచి పూర్తి స్థాయిలో ఆదాయాన్నివృద్ధి చేయాలని ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రాన్ని సంక్షేమ, అభివృద్ధి పథంలో వేగవంతంగా నడిపేందుకు ఆర్థిక వనరులను వృద్ధి చేసుకోవాలని పలు శాఖల అధికారులకు సీఎం జగన్ ఆయా సందర్భాల్లోను, ప్రత్యేకించి నిర్వహించిన సమీక్షా సమావేశాల్లో ఆదేశించారు. ఈ క్రమంలో సీఎం జగన్ ఆయా యంత్రాంగాలతో తరచు ఇంట్రాక్ట్ అవుతుంది. వాణిజ్య పన్నుల శాఖ పునర్ నిర్మాణం జరగాలన్నారు. ఓటీఎస్‌పై ప్రయోజనదారులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ పథకానికి మంచి స్పందన వస్తోందని అధికారులు వివరించారు. అదే స్థాయిలో రిజిస్ట్రేషన్లు పూర్తి కావాలన్నారు. టిడ్కో ఇళ్ళకు సంబంధించి రిజిస్ట్రేషన్లు వేగంగా పూర్తి చేయాలన్నారు. గ్రామ, వార్డు సచివాలయాల్లోకి రిజిస్ట్రేషన్ సేవలు అందుబాటులోకి తీసుకుని వచ్చిన తరువాత ≫2

# ప్రొ. సాయిబాబ విడుదలపై 'సుప్రీం' స్టే

### మావోయిస్టులతో లింక్‌ల కేసు

**న్యూఢిల్లీ:** మావోయిస్టులతో సంబంధాల కేసులో ఢిల్లీ యూనివర్సిటీ మాజీ ప్రొఫెసర్ జిఎన్ సాయిబాబాకు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. సాయిబాబాను నిర్దోషిగా తేల్చిన బాంబే హైకోర్టు ఆయన్ని తక్షణం విడుదల చేయాలని శుక్రవారం ఆదేశించిన విషయం తెలిసిందే. కాగా, ఆ తీర్పును నిలిపివేస్తూ సుప్రీంకోర్టు స్టే విధించింది. ఈ కేసులోని మిగతా ఐదుగురి విషయంలోనూ హైకోర్టుతీర్పుపై సుప్రీంకోర్టు స్టే విధించింది. దీంతో, వారంతా జైలులో ఉండాల్సిందే. తనశారీరక వైకల్యాన్ని దృష్టిలో ఉంచుకొని తనను గృహ నిర్బంధానికి ≫2





శనివారం విశాఖలో జరిగిన గర్జన సభకు హాజరైన మంత్రులు, తదితరులు

# 3 రాజధానులకే విశాఖ గర్జన

>> లని ఆయన పిలుపునిచ్చారు. అమరావతి అభివృద్ధి అడ్డుపడని మాపైకి మీరెందుకు దండయాత్ర చేస్తున్నారని ప్రశ్నించాలని సుబ్బారెడ్డి విజ్ఞప్తి చేశారు. మూడు రాజధానులకు మద్దతుగా చేపట్టిన కార్యక్రమాలకు తాను తప్పనిసరిగా హాజరవుతానని సుబ్బారెడ్డి వెల్లడించారు. శాసన సభ స్పీకర్ తమ్మినేని సీతారాం మాట్లాడుతూ గత ప్రభుత్వం విన్నకతవల్ల ఉత్తరాంధ్ర ప్రాంతం వెనుకబడిపోయిందని, భూమి, భుక్తి, విముక్తి కోసం ఇక్కడ పోరాటాలు జరిగాయని, మరోసారి రాష్ట్ర విడిపోకుండా జాగ్రత్త పడటం కోసమే జగన్మోహన్‌రెడ్డి మూడురాజధానుల నిర్ణయం తీసుకున్నారని ఆయన తెలిపారు. మంత్రి ధర్మాన ప్రసాదరావు మాట్లాడుతూ ఆంధ్రప్రాంత ప్రజలు ఒకసారి చెన్నైని మరోసారి కర్నూల్ని, ఇంకోసారి హైదరాబాద్‌ని వదులుకోవాల్సి వచ్చిందని ఇకపై అటువంటి పొరపాటు మళ్లీ జరగకుండా జగన్మోహన్‌రెడ్డి మూడు రాజధానుల నిర్ణయం తీసుకున్నారన్నారు. 130 సంవత్సరాల తర్వాత ఉత్తరాంధ్ర ప్రజలకు ఇటువంటి మంచి అవకాశం వచ్చిందన్నారు. రాజధానులను వ్యతిరేకించేవారిని ద్రోహులుగా భావించాలని, చంద్రబాబునాయుడు మాయలో పడకుండా జనం జాగరుకతతో వ్యవహరించాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర విభజన సమయంలో ఏర్పాటు చేసిన శివరామకృష్ణ కమిటీ కూడా రాజధానికి విశాఖ సరైనదని చెప్పినా, రాజ్యాంగపరంగా నియమించిన కమిటీ సిఫార్సులను కాదని, నారాయణ కమిటీకి చంద్రబాబు జై కొట్టారని ధర్మాన అన్నారు. మంత్రి మేరుగ నాగార్జున మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు అధికారంలో ఉన్నప్పుడు అమరావతిని దోచుకున్నారని మూడు ప్రాంతాలు సుభిక్షంగా ఉండాలని, మూడు రాజధానుల నిర్ణయాన్ని జగన్మోహన్‌రెడ్డి తీసుకున్నారని అన్నారు. రాజధాని విషయంలో చంద్రబాబు చెప్పే మాటలు నమ్మవద్దన్నారు. మాజీ మంత్రి కొడాలి నాని మాట్లాడుతూ మూడు ప్రాంతాలు అభివృద్ధి చెందకుండా చంద్రబాబునాయుడు ప్రజల్లో విద్వేషాలు రెచ్చగొడుతున్నారన్నారు. సంపదనంతా అమరావతిలోనే పెట్టి అభివృద్ధి చేస్తే, ఆ తర్వాత అమరావతి ప్రాంత ప్రజలు ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంత ప్రజలను తరిమేస్తే పరిస్థితి ఏ విధంగా ఉంటుందో ఊహించుకోవాలని ఆయన అన్నారు. అమరావతిలో చంద్రబాబు నాయుడు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని 40 కోట్ల రూపాయలతో అప్పట్లో ఆ భూములు కొన్నారని ఇప్పుడు అవే భూమి 15 వందల కోట్ల రూపాయలు పలుకుతోందని నాని చెప్పారు. చంద్రబాబుకు ఉత్తరాంధ్ర రాయలసీమ ప్రజలపై ప్రేమ లేదని, ఆయనకు మద్దతుగా రాస్తున్న పేపర్లు, ఛానళ్లను చూడవద్దని పిలుపునిచ్చారు. మంత్రి రోజా మాట్లాడుతూ తాను రాయలసీమలో పుట్టినా ఉత్తరాంధ్ర ప్రజలకు మద్దతు ఇస్తున్నానంటే జగన్ నిర్ణయం ఎంత బలమైందో అర్థం చేసుకోవాలన్నారు. అమరావతిని మాత్రమే అభివృద్ధి చేస్తే మిగిలిన రెండు ప్రాంతాలు పూర్తిగా దెబ్బతింటాయి అని అన్నారు. చంద్రబాబు నాయుడు దత్తపుత్రుడు పవన్‌పెళ్లి చేసు కోవడానికి విశాఖ అమ్మాయి కావాలని, షూటింగులకు విశాఖ కావాలని, విశాఖ అభివృద్ధి చెందకూడ దన్నది ఆయన అభిమతమని రోజా అన్నారు. విశాఖను రాజధానిగా చేసుకోవాలన్న మీ పోరాటానికి సాష్టాంగ నమస్కారాలు చెబుతున్నానని రోజా అన్నారు. మంత్రి విడదల రజని మాట్లాడుతూ విశాఖ వాసులు ఉక్కు సంకల్పంతో రాజధాని సాధించుకోవాలని పిలుపునిచ్చారు. విశాఖ రాజధానిని సాధించుకుని బానిస సంకెళ్ల నుంచి బయటపడాలని

# విశాఖ ఉద్రిక్తం



>> ముందస్తుగానే అప్రమత్తమై భద్రతను కట్టుదిట్టం చేశారు. ఇదిలా వుండగా విశాఖ గర్జనకు హాజరైన మంత్రులు కార్యక్రమం పూర్తి చేసుకొని తిరిగొళ్లిందుగా విశాఖ ఎయిర్‌పోర్టు దగ్గర జనసైనికులు మంత్రుల కార్లపై దాడికి దిగారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్ విశాఖ పర్యటన నేపధ్యంలో విమానాశ్రయం వద్దకు చేరుకొన్న జనసైనికులు మంత్రులు జోగి రమేష్, రోజా, టిటిడి ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి కార్లపై విరుచుకుపడడంతో మంత్రులు, నేతలు బిత్తరపోయారు. కార్లపై కర్రలు, రాళ్లతో దాడి చేయడంతో పాటుగా మంత్రులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దీంతో తీవ్ర ఉద్రిక్తత ఏర్పడింది. జనసేన కార్యకర్తల దాడిలో జోగి రమేష్ కారు అద్దాలు ధ్వంసం అయ్యాయి. జనసైనికుల దాడిలో వైఎస్సార్‌సీపీ కార్యకర్త దిలీప్‌కు గాయాలయ్యాయి. దీనితో మంత్రి జోగి రమేష్ స్పందించి ఇది మంచి పద్ధతి కాదంటూ పేర్కొన్నారు. జనసైనికులు జరిపిన దాడిపై పవన్ కళ్యాణ్ సమాధానం చెప్పాలని పలువురు డిమాండ్ చేశారు. ఈ సంఘటనపై విశాఖ నగర పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మంత్రి రోజా కారుపై చీపుర్లు, చెప్పులతో దాడి..విశాఖ ఊహించని రీతిలో వైసీపీకి జనసేన షాక్ ఇచ్చింది. విశాఖ గర్జన ముగించుకొని తిరిగి వెళ్తున్న మంత్రులపై జనసేన కార్యకర్తలు విరుచుకుపడ్డారు. మంత్రులు జోగి రమేష్, రోజా కార్ల అద్దాలను జనసైనికులు ధ్వంసం చేశారు.

కార్లపై పిడిగుద్దులతో జనసైనికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఊహించని ఎటాక్‌తో మంత్రులు, వైసీపీ నేతలు బిత్తర పోయారు. రోజా కారుపై జనసేన మహిళా కార్యకర్తలు చెప్పులు, చీపుర్లను విసిరారు.

# గర్జన డైవర్ట్‌కే దాడులు

>> ఓడించేందుకు.. ఈ ప్రాంతంపై కక్ష కట్టారనేది అర్థమవుతుందన్నారు. వెనుకబడిన ప్రాంతాన్ని పట్టించుకోకుండా.. రాజకీయ ప్రయోజనాల కోసం పాకులాడుతూ.. ఇటువంటి దుర్మార్గపు చర్యలకు పవన్‌కళ్యాణ్ పూనుకోవడం సమంజసం కాదన్నారు. నాయకుడికి క్యారెక్టర్ లేకుండా పోయిందన్నారు. ఇటువంటి సైకో పనులు ఏమిటని? మంత్రులు, నాయకులపై దాడులు ఏమిటని? ఆయన ప్రశ్నించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు తల్చుకుంటే.. మీరు కనీసం ఒక్క నిమిషమైనా ఉండగలరా? అని ప్రశ్నించారు. మీ పార్టీకి సిద్ధాంతం, లక్ష్యం లేదని, ఏమీ లేకుండా పార్టీని నడిపితే.. ఇలాగే వుంటాయని పేర్కొన్నారు.

**ఎక్కడికి వెళ్తే అదే రాజధాని అంటావు?**

సిగ్గు, లక్ష్యాలు లేని పవన్‌కళ్యాణ్ ఎక్కడికి వెళ్తే.. అక్కడ అదే రాజధాని అంటూ వుంటారని రాష్ట్ర పరిశ్రమల శాఖా మంత్రి గుడివాడ అమర్‌నాథ్ వివరించారు. కర్నూలుకు పోతే అక్కడే రాజధాని ఉండాలంటావు.. అమరావతి వస్తే అక్కడే రాజధాని అంటావు... విజయనగరం వెళ్తే, అక్కడే రాజధాని అంటావు అంటూ ఎద్దేవా చేశారు. నటన జీవితం ఇచ్చింది, నటన నేర్పింది విశాఖపట్నమని, పిల్లనిచ్చింది విశాఖపట్నమని, చివరకు పోటీచేసింది విశాఖలోనే అన్నది పవన్‌కళ్యాణ్ మరిచిపోయినట్టు వున్నారన్నారు. ఉత్తరాంధ్రను వాడుకుని.. ఇక్కడ ప్రజల ఆత్మగౌరవం దెబ్బ తీయాలని చూస్తున్నావని, ఉద్యమానికి తూట్లు పొడవాలని.. చూస్తున్న నీ పనులకు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని గుడివాడ హెచ్చరించారు.

**ఉద్యమంపై జరిగిన దాడి:** వైఎస్సార్‌సీపీపై చేసిన దాడి కాదని, ఇది ఉద్యమంపై చేసిన దాడి అని గుడివాడ అమర్‌నాథ్ పేర్కొన్నారు. ఎయిర్‌పోర్టులో జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు. పవన్‌కళ్యాణ్ తక్షణం ఉత్తరాంధ్ర ప్రాంతంతో పాటు వైఎస్సార్‌సీపీకి, తమ నాయకులకు క్షేమాపణలు చెప్పాలంటూ గుడివాడ్ డిమాండ్ చేశారు.


శనివారం విజయవాడలో దివంగత కామ్రేడ్లకు నివాళులర్పిస్తున్న నేతలు

# మంత్రులు, సుబ్బారెడ్డిపై దాడి హేయం

## మాజీ మంత్రి, ఎమ్మెల్యే అవంతి శ్రీనివాస్

**ప్రభాతవార్త, విశాఖపట్నం:**



వికేంద్రీకరణకు మద్ద తుగా జేఏసీ పిలుపు మేరకు శనివారం విశాఖ గర్జన కార్యక్రమంలో పాల్గొని తిరుగు ప్రయాణంలో ఉన్న రాష్ట్ర మంత్రులు, తిరుమల తిరు పతి దేవస్థానం చైర్మన్ వైవి సుబ్బారెడ్డిలపై జనసేన కార్యకర్తలు దాడి హేయమైన చర్య అని, దీనికి జనసేన అధినేత పవన్ కల్యాణ్ బాధ్యత వహించాల్సి ఉందని మాజీ మంత్రి, భీమిలి ఎమ్మెల్యే అవంతి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. దేవుడి లాంటి వ్యక్తి సుబ్బారెడ్డి కారుపై జనసేన కార్యకర్తలు దాడి చేయడం మంచిది కాదన్నారు. విశాఖలో ఇటువంటి కొత్త సంస్కృతి తీసుకువచ్చిన ఘనత జనసేనకే దక్కుతుందన్నారు. కార్య క్రమం అనుకున్నదాని కంటే గ్రాండ్ సక్సెస్ అయ్యిందని దీన్ని చూసి ఓర్వలేక జనసేన మంత్రులకు ఎయిర్‌పోర్టులో దాడులకు తెగపడిం దన్నారు. ఉత్తరాంధ్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా దాడులకు తెగపడం సరికాదన్నారు.

# ప్రొ. సాయిబాబ విడుదలపై 'సుప్రీం' స్టే

>> పరిమితం చేయాలన్న సాయిబాబా అభ్యర్థనను కూడా సుప్రీంకోర్టు తిరస్కరించింది.

బాంబే హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ మహారాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో శుక్రవారం పిటిషన్ వేసింది. దానిపై విచారించిన జస్టిస్ ఎంఆర్ షా, జస్టిస్ బేల ఎం త్రివేది ధర్మాసనం హైకోర్టు తీర్పు అమలుపై స్టే విధిస్తూ శనివారం ఆదేశాలు జారీ చేసింది. తమ విడుదల విషయంలో మహారాష్ట్ర ప్రభుత్వ అభ్యంతరాలపై నాలుగు వారాల్లోగా స్పందన తెలియజేయాలని సాయిబాబాతోపాటు మిగతా ఐదుగురిని సుప్రీం కోర్టు ధర్మాసనం ఆదేశించింది. దీనిపై తదుపరి విచారణను డిసెంబర్ 8కి వాయిదా వేసింది. సుప్రీంకోర్టు తాజా ఆదేశాలతో ఈ కేసులో ఇప్పటికే జీవిత ఖైదు పడిన వీరంతా జైలులోనే ఉండాల్సి ఉంటుంది. సాయిబాబాతోపాటు మిగతా ఐదుగురికీ ఈ కేసులో 2017లో గడ్చిరోలీ సెషన్స్ కోర్టు జీవిత ఖైదు విధించింది. ఈ కేసులోని నిందితులకు మావోయిస్టులతో సంబంధాలున్నాయని, దేశంపై యుద్ధం చేస్తున్నారంటూ పోలీసులు అభియోగాలు నమోదు చేశారు. దాంతో, పలు సెక్షన్ల కింద వీరికి సెషన్స్ కోర్టు జీవిత ఖైదు విధించింది.

# సంక్షేమాభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి: సీఎం

>> సిబ్బందికి, ఆపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఇప్పటికే 650 గ్రామాల్లో జగనన్న శాశ్వత భూహక్కు, భూరక్ష పత్రాలతో పాటు అన్ని చర్యలు తీసుకున్నట్లు అధికారులు ఇచ్చిన నివేదికలపై పురోగతి వేగవంతంగా ఉండాలని సీఎం జగన్ అధికారులను ఆదేశించారు. 14వేల మంది గ్రామ, వార్డు కార్యదర్శులకు రిజిస్ట్రేషన్‌పై శిక్షణను అందిస్తున్నట్లు వివరించారు. అయితే ఈ గ్రామాల సంఖ్యను పెంచడానికి ప్రయత్నించాలని అధికారులకు సీఎం జగన్ ఆదేశాలు జారీ చేసారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో హై బ్రిడ్ పద్ధతితో కంటిన్యూస్ ఆపరేటింగ్ రిఫరెన్స్ స్టేషన్స్ (కార్స్) డ్రోన్స్ లాంటి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిర్దిష్ట సమయంలో సర్వే ప్రక్రియ పూర్తిచేసేందుకు కార్యాచరణ అమలవుతుందన్నారు, రాష్ట్ర వ్యాప్తంగా 17,461 రెవిన్యూ గ్రామాలు, 47,861 నివాసిత ప్రాంతాలు, 110పట్టణ, నగరాభివృద్ధి సంస్థల పరిధిలోని భూములు, స్థలాలు, ఇండ్లు సర్వేచేసి హద్దులు నిర్ణయించి యజమానులకు హక్కు పత్రాలు ఇవ్వాలనే దిశగా ప్రభుత్వం ఈకార్యక్రమాన్ని చేపట్టిందని వివరించారు. మూడు దశలుగా రీసర్వేను 2023 ఆగష్టు నాటికి పూర్తిచేయాలని ప్రభుత్వం సంకల్పించామని, దాదాపు 14 వేల మంది సర్వేయర్లకు సర్వే విధివిధానాలపై శిక్షణ అందించినట్లు వివరించారు. రీసర్వేలో సంతృప్తి చెందిన వారికి శాశ్వత భూహక్కు కల్పిస్తూల్యాండ్‌టైటిలింగ్ కార్డుజారీచేయటం జరుగుతుందన్నారు.

**SINGAM KUIL WHITE SATURDAY**
DrawDate on:15/10/22

| | |
|---|---|
| DAY - SINGAM SERIES Dr No:156 | DAY - KUIL SERIES Dr No:156 |
| 1st Prize Rs.100000/- 537461 | 1st Prize Rs.100000/- 326295 |
| 2nd Prize Rs.7000/- 44844 | 2nd Prize Rs.7000/- 01531 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 06305 18230 31001 35690 44815 | 00281 03004 09614 27247 28825 |
| 45184 58189 76529 81898 94794 | 45774 53498 59750 75275 75308 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0714 1587 2318 3621 6573 6670 7351 | 0114 0348 1568 2788 3415 4357 6059 |
| 7722 9316 9468 | 7542 9843 9892 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1478 3013 3135 3749 4879 5402 5952 | 1061 2901 3362 4095 5119 5511 6375 |
| 6008 6340 9101 | 8054 8985 9092 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0010 2742 4360 5449 6570 7736 8860 | 0056 1539 3421 4941 6920 8421 9158 |
| 0130 2796 4366 5721 6629 7743 8868 | 0086 1686 3468 4955 6929 8437 9242 |
| 0234 2883 4373 5781 6648 7911 8949 | 0090 1737 3550 5132 7326 8453 9257 |
| 0240 3134 4406 5783 6692 8099 9195 | 0164 1934 3567 5133 7543 8487 9274 |
| 0427 3181 4442 5871 6757 8156 9210 | 0234 1948 3619 5264 7696 8540 9465 |
| 0701 3413 4504 5977 6828 8279 9285 | 0317 2059 3851 5505 7726 8551 9553 |
| 0882 3671 4548 5980 6899 8359 9361 | 0354 2241 3924 5668 7897 8571 9627 |
| 1009 3690 4588 6064 6998 8408 9410 | 0603 2425 4080 6112 7919 8602 9766 |
| 1346 3817 4748 6221 7181 8436 9560 | 0666 2532 4296 6212 7930 8675 9785 |
| 1858 3888 4897 6253 7201 8451 9646 | 0914 2581 4307 6284 7934 8720 9801 |
| 1987 3922 4943 6288 7219 8505 | 0961 2692 4386 6572 7949 8748 |
| 2012 4000 4979 6304 7443 8667 | 1085 2771 4479 6659 8066 8855 |
| 2244 4107 5185 6359 7454 8674 | 1147 2974 4498 6765 8176 8869 |
| 2520 4337 5194 6524 7584 8679 | 1221 3208 4558 6789 8204 8982 |
| 2540 4351 5240 6549 7661 8740 | 1501 3257 4927 6823 8213 9152 |

**ROSA DEER DIAMOND SATURDAY**
DrawDate on:15/10/22

| | |
|---|---|
| DAY - ROSA SERIES Dr No:156 | DAY - DEER SERIES Dr No:156 |
| 1st Prize Rs.100000/- 721468 | 1st Prize Rs.100000/- 987132 |
| 2nd Prize Rs.7000/- 30721 | 2nd Prize Rs.7000/- 66110 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 02024 05272 17414 20272 28402 | 07372 10702 11450 13268 30804 |
| 29517 31705 34177 36767 85818 | 45415 59890 72779 73722 94778 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0806 2135 2201 2727 5619 6853 6909 | 0072 0211 1300 1875 4593 6031 6770 |
| 8895 9233 9444 | 7000 7215 9973 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1389 2167 2410 5008 5025 5795 7296 | 2764 5853 6721 8102 8585 8962 9430 |
| 7464 7949 8470 | 9559 9569 9980 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0010 2082 3339 4827 7042 8099 9025 | 0241 2501 3856 5272 7039 8210 9400 |
| 0225 2110 3545 5292 7092 8122 9398 | 0460 2513 3904 5400 7161 8315 9433 |
| 0259 2269 3820 5452 7151 8151 9427 | 0634 2544 4062 5539 7204 8332 9475 |
| 0323 2550 3950 5530 7241 8162 9546 | 0802 2816 4513 5591 7225 8463 9501 |
| 0330 2555 4098 5691 7249 8176 9623 | 1252 2853 4644 5641 7285 8521 9588 |
| 0593 2690 4101 5755 7292 8211 9743 | 1260 3167 4723 5843 7431 8572 9615 |
| 0605 2742 4128 5799 7496 8242 9803 | 1282 3168 4733 6147 7523 8642 9656 |
| 0911 2807 4136 5913 7499 8311 9879 | 1317 3246 4763 6297 7645 8758 9716 |
| 1078 2813 4190 5953 7588 8317 9899 | 1323 3319 4832 6418 7657 8772 9772 |
| 1277 2821 4305 6310 7644 8505 9980 | 1523 3389 4891 6630 7660 9168 9860 |
| 1338 2828 4365 6337 7711 8592 | 1550 3421 5042 6714 7705 9232 |
| 1419 2965 4389 6520 7731 8702 | 1611 3500 5049 6780 7732 9253 |
| 1727 3108 4463 6603 7812 8703 | 2125 3572 5192 6836 7811 9264 |
| 1788 3122 4502 6747 7987 8776 | 2200 3587 5249 6865 8108 9296 |
| 1862 3276 4824 6846 8014 8917 | 2435 3599 5270 7016 8171 9364 |

**THANGAM VAIRAM SKILL SATURDAY**
DrawDate on:15/10/22

| | |
|---|---|
| DAY - THANGAM SERIES Dr No:156 | DAY - VAIRAM SERIES Dr No:15 |
| 1st Prize Rs.100000/- 614689 | 1st Prize Rs.50000/- 523753 |
| 2nd Prize Rs.7000/- 02288 | 2nd Prize Rs.7000/- 63839 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 02364 20712 21937 33689 41003 | 02442 10691 13808 20979 22533 |
| 56131 87865 92576 97095 98450 | 40344 51227 74783 80865 88604 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0903 1121 1384 1507 3374 4047 6073 | 0191 0861 1315 3947 4599 5493 6006 |
| 6161 8160 9299 | 6590 7536 8816 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0532 0936 1004 1596 1988 2304 2626 | 0227 1725 2900 2927 3211 5440 7445 |
| 3136 7588 7819 | 8069 8810 9748 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0004 1061 3358 4730 6228 7809 8972 | 0035 1292 2682 4464 5936 7381 9051 |
| 0012 1237 3423 4790 6382 8152 9014 | 0054 1293 2784 4517 5994 7518 9071 |
| 0029 1527 3431 4819 6437 8197 9216 | 0137 1663 2788 4587 6020 7919 9190 |
| 0127 1773 3443 5106 6568 8246 9249 | 0219 1746 2901 4696 6103 8184 9330 |
| 0146 1957 3711 5144 7052 8260 9278 | 0357 1750 2932 4718 6337 8230 9415 |
| 0270 2193 3796 5174 7098 8295 9507 | 0524 1777 2964 4906 6505 8482 9534 |
| 0439 2226 3807 5570 7142 8362 9569 | 0611 1803 2989 5360 6529 8546 9555 |
| 0517 2248 3812 5854 7196 8396 9679 | 0626 1911 3412 5451 6569 8617 9664 |
| 0554 2365 4000 5928 7204 8412 9733 | 0688 1924 3593 5511 6588 8663 9784 |
| 0567 2464 4231 5969 7219 8494 9910 | 0787 2015 3682 5550 6693 8725 9949 |
| 0645 2511 4264 6008 7263 8711 | 0830 2033 3820 5644 6855 8784 |
| 0697 2723 4270 6019 7309 8760 | 1091 2256 3826 5724 7020 8786 |
| 0749 2769 4316 6070 7326 8814 | 1097 2445 4101 5747 7108 8917 |
| 0812 2793 4548 6181 7364 8815 | 1116 2527 4256 5798 7123 9022 |
| 0996 3160 4611 6203 7440 8868 | 1124 2579 4385 5927 7197 9031 |

**NALLANERAM MANI SKILL SATURDAY**
DrawDate on:15/10/22

| | |
|---|---|
| DAY - NALLANERAM SERIES Dr No:156 | DAY - MANI SERIES Dr No:15 |
| 1st Prize Rs.50000/- 116973 | 1st Prize Rs.50000/- 239823 |
| 2nd Prize Rs.7000/- 29832 | 2nd Prize Rs.7000/- 53394 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 00695 01456 27290 30039 41896 | 05954 15578 21348 46992 50742 |
| 55416 65700 70232 81510 90620 | 56992 62606 63451 71745 93509 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1019 1133 1621 2587 3941 4494 5419 | 1997 2044 2486 3100 3977 5122 5388 |
| 6389 6421 9924 | 6639 6993 9462 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0168 1469 3326 4138 5326 6817 7970 | 0137 2426 2466 5134 6997 7258 7336 |
| 8095 9488 9694 | 7695 8963 9506 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0112 2024 3633 4889 5789 7316 8218 | 0009 1136 2763 4005 5683 8020 8856 |
| 0151 2102 3670 4936 6033 7397 8700 | 0027 1150 2876 4092 5802 8058 9025 |
| 0176 2305 3710 5008 6039 7547 8761 | 0054 1386 2882 4240 5814 8074 9172 |
| 0228 2337 3777 5054 6103 7631 8982 | 0184 1406 2949 4268 5840 8164 9293 |
| 0407 2402 3845 5067 6163 7717 9191 | 0296 1473 3117 4411 5946 8221 9668 |
| 0920 2725 4336 5124 6178 7790 9195 | 0300 1482 3258 4512 6133 8250 9689 |
| 1174 2741 4415 5164 6704 7791 9431 | 0345 1844 3282 4662 6336 8331 9690 |
| 1236 2923 4452 5425 6727 7872 9852 | 0367 1879 3320 4834 6346 8344 9844 |
| 1292 2986 4466 5443 6741 8016 9898 | 0392 1887 3464 5170 6513 8382 9890 |
| 1680 3249 4495 5465 6814 8042 9970 | 0436 2114 3482 5185 6526 8410 9956 |
| 1703 3417 4557 5629 6838 8064 | 0438 2366 3524 5234 6758 8452 |
| 1738 3492 4588 5660 6976 8098 | 0511 2462 3656 5321 7017 8458 |
| 1980 3542 4684 5711 7039 8131 | 0623 2554 3680 5505 7104 8463 |
| 1983 3573 4760 5742 7061 8189 | 0800 2641 3891 5574 7439 8480 |
| 2000 3631 4841 5784 7152 8215 | 1104 2705 3956 5607 7776 8594 |

**KUMARAN VISHNU WAVE SATURDAY**
DrawDate on:15/10/22

| | |
|---|---|
| DAY - KUMARAN SERIES Dr No:156 | DAY - VISHNU SERIES Dr No:156 |
| 1st Prize Rs.50000/- 522527 | 1st Prize Rs.50000/- 838228 |
| 2nd Prize Rs.7000/- 44740 | 2nd Prize Rs.7000/- 53149 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 06558 07363 25258 29144 48284 | 04027 12621 15080 23536 27004 |
| 88742 88949 92733 96071 97240 | 48164 57606 70022 72088 84600 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0009 0856 1265 2905 3744 4561 5160 | 0975 1030 1955 2309 4959 5041 5381 |
| 7209 8049 9224 | 6336 8224 9194 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1065 5699 5822 6019 6977 7484 7517 | 2147 3074 4338 4452 4782 5935 6721 |
| 7976 8169 9766 | 7670 8741 9613 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0073 2234 3500 4757 6061 7111 9231 | 0138 0922 2998 4569 5663 7087 8836 |
| 0277 2349 3696 4893 6125 7208 9263 | 0174 1002 3083 4642 5740 7189 8979 |
| 0527 2385 3712 4915 6144 7590 9539 | 0201 1033 3177 4654 5836 7335 9002 |
| 0545 2389 3749 4953 6158 7646 9556 | 0252 1088 3209 4685 5989 7430 9136 |
| 0595 2399 3887 5012 6197 7657 9647 | 0253 1753 3294 4758 6415 7538 9248 |
| 0690 2536 3930 5024 6280 7767 9671 | 0264 1757 3399 4769 6458 7554 9294 |
| 0855 2577 4040 5040 6340 7955 9706 | 0331 1768 3467 4970 6468 7799 9424 |
| 0857 2585 4061 5176 6444 8017 9737 | 0406 1848 3530 5023 6473 7838 9581 |
| 1035 2664 4167 5221 6449 8083 9770 | 0430 1884 3577 5064 6591 7850 9716 |
| 1250 2701 4356 5250 6499 8681 9896 | 0558 2225 3598 5216 6635 7894 9942 |
| 1752 2840 4456 5334 6522 8864 | 0608 2438 3648 5239 6645 7954 |
| 1916 2968 4560 5376 6631 9077 | 0617 2592 4076 5251 6976 8051 |
| 1926 3233 4654 5483 6805 9081 | 0719 2682 4293 5324 7026 8279 |
| 1933 3356 4682 5647 6840 9092 | 0725 2689 4334 5366 7040 8337 |
| 2146 3373 4717 5896 6859 9191 | 0737 2872 4434 5439 7050 8492 |

**SWARNALAXMI LION GOLD SATURDAY**
DrawDate on:15/10/22

| | |
|---|---|
| SWARNALAXMI SERIES Dr No:156 | DAY - LION SERIES Dr No:15 |
| 1st Prize Rs.50000/- 546925 | 1st Prize Rs.50000/- 389234 |
| 2nd Prize Rs.7000/- 92423 | 2nd Prize Rs.7000/- 78795 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 13438 13739 24137 24815 35928 | 12797 23922 34150 34663 45205 |
| 46317 57922 68509 79711 81639 | 56291 67728 78528 89546 91562 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0454 1548 1730 3611 5550 5651 6287 | 0465 1042 3903 6674 6942 7311 8625 |
| 7594 7987 9116 | 8879 9115 9991 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1879 4666 5229 6571 6744 6943 7391 | 1747 1795 1812 2427 3094 3978 4748 |
| 7712 7963 8501 | 4756 5112 5738 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0098 1209 2821 4411 6298 7932 9138 | 0179 2014 3033 4603 6003 7387 9094 |
| 0312 1330 2862 4626 6681 8040 9188 | 0261 2027 3478 4716 6083 7484 9140 |
| 0323 1448 2935 4692 6717 8230 9420 | 0435 2164 3547 4727 6150 7536 9266 |
| 0395 1614 3042 4737 6958 8237 9488 | 0479 2179 3589 4974 6192 7560 9294 |
| 0482 1720 3149 4828 7167 8264 9499 | 0582 2185 3628 5069 6211 7587 9403 |
| 0521 1773 3439 4934 7237 8286 9582 | 0966 2244 3777 5267 6269 7712 9421 |
| 0527 1874 3551 4970 7272 8328 9787 | 1206 2477 3814 5455 6330 7795 9620 |
| 0723 1895 3597 4995 7314 8335 9834 | 1264 2507 3826 5592 6448 8065 9753 |
| 0725 1910 3681 5174 7326 8399 9955 | 1408 2511 4087 5605 6491 8161 9860 |
| 0764 1967 3740 5237 7405 8735 9968 | 1525 2729 4298 5626 6584 8403 9861 |
| 0788 2101 3909 5329 7412 8776 | 1662 2754 4387 5780 6613 8717 |
| 0942 2340 3982 5364 7533 8788 | 1672 2820 4402 5821 6646 8791 |
| 1017 2371 4148 5458 7668 8911 | 1817 2854 4413 5957 6911 8817 |
| 1039 2479 4242 5472 7741 8917 | 1863 2874 4581 5964 6923 9064 |
| 1158 2509 4267 6076 7902 9060 | 1976 2905 4583 5979 7346 9093 |

# దేశంలో లౌకికవాదం ఉందా?: ఏచూరి

>> రావాలన్నారు. సీపీఐ 24వ జాతీయ మహాసభలు విజయవాడలో జరుగుతున్నాయి. శనివారం రండవ రోజు దేశం నలుమూలల నుంచి వచ్చిన పార్టీ ప్రతినిధుల సభలో డి.రాజా మాట్లాడుతూ దేశంలో మైనార్టీలను. షెడ్యుల్ కులాలను భారతీయ జనతా పార్టీ నిర్వీర్యం చేస్తుందన్నారు. కోవిడ్ సమయంలో ప్రజలను కేంద్రం గాలికి వదిలేసిందన్నారు. పబ్లిక్ సెక్టార్‌లను పూర్తిగా ప్రైవేట్ పరమవుతున్నాయన్నారు. భారతీయ జనతా పార్టీ. ఆర్ఎస్ఎస్‌కు బుద్ధి చెప్పే రోజులు దగ్గర పడ్డాయన్నారు. ఈ సభలకు సంఘీభావాన్ని ప్రసాదించిన సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి స్ఫూర్తిదాయక ప్రసంగం చేసారు. దేశంలో సామాజిక న్యాయం కనుమరుగైందన్నారు. భారతీయ జనతాపార్టీ వంటి హిందుత్వ శక్తులను అడ్డుకోవడం కమూనిస్టులు వల్లే సాధ్యమన్నారు. దేశంలో అసలు లౌకికవాదం అమలవుతుందా ? అని ప్రశ్నించారు. దేశంలో రాజ్యాంగం నిర్వీర్యం అవుతుంది. భారత దేశంలో కమ్యూనిస్టు ఉద్యమం అత్యంతశక్తివంతంగా ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై పెద్ద ఎత్తున ఉద్యమిస్తున్నది కమ్యూనిష్టు పార్టీలేనన్నారు. రైతు హక్కుల చట్టాలను హరించేందుకు సాగిన ప్రజా ఉద్యమాల్లో కీలక పాత్ర వామపక్షపార్టీలదేనన్నారు. మోడీ అమిత్‌షాలు దేశంలో ప్రాంతీయ, వర్గ విభేదాలను రెచ్చగొట్టేదిశలో వ్యవహరిస్తున్నారన్నారు. దేశ, రాష్ట్ర రాజకీయాలకు కీలక నగరం విజయవాడని సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె, నారాయణ అన్నారు. విజయవాడకు సమీపంలోనే అమరావతిని రాజధానిగా ప్రకటించారన్నారు. ప్రస్తుతం అమరావతిని అనవసర వివాదంలోకి నెట్టారన్నారు. స్వార్ధ రాజకీయాలకు రాజధాని అమరావతిని బలిచేస్తున్నారన్నారు. ఏపీలో అధికార వైకాంగ్రెస్‌పార్టీ అనుసరిస్తున్న విధానాలపైన వామపక్షాలు ఐక్యంగా బలీయమైన ఉద్యమం నిర్వహించాల్సి వుందన్నారు. సీపీఐ తరుపున అమరావతికి అండగా ఉంటామన్నారు. సిపిఐ జాతీయ నేత సురవరం సుధాకర్‌రెడ్డి, ఆయా రాష్ట్రాల నుంచి వచ్చిన సీపీఐ నాయకులు, విదేశాల నుంచి వచ్చిన కమ్యూనిస్టు పార్టీల ప్రతినిధులు ఈసభలో ప్రసంగించారు. సభలో భారతదేశంలో కమ్యూనిస్టు ఉద్యమ చరిత్ర గంధ్రాన్ని సీపీఐ నాయకులు డి.రాజా, సీపిఎంనాయకులు సీతారామ్ యేచూరి ఆవిష్కరించారు.

## మూడు రాజధానులకు బిజెపి వ్యతిరేకం : కేంద్రమంత్రి మురళీధరన్


**విజయవాడ, అక్టోబరు 15, ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో మూడు రాజధానులకు బిజెపి పార్టీ వ్యతిరేకమని కేంద్రమంత్రి మురళీధరన్ స్పష్టం చేశారు. కేవలం భూదందాలు చేయడానికి సీఎం జగన్ ప్రభుత్వ త్రీ క్యాపిటల్స్ అన్నారు. ఏ రాష్ట్రానికైన ఒక్కటే రాజధాని ఉంటుందన్నారు. విజయవాడ బిజెపి రెండు రోజులపాటు పదాధికారుల సమావేశం నిర్వహిస్తున్న నేపథ్యంలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం మూడు రాజధానులు విశాఖపై ప్రేమతో కాదని, విశాఖ ప్రజలను దోచుకోవడానికి అని ఆయన ఆరోపించారు. రాష్ట్ర అభివృద్ధికి బిజెపి రూ.7,500 కోట్లు కేటాయించిందని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీత విజయమే లక్ష్యంగా క్షేత్రస్థాయి బలోపేతానికి కృషి చేస్తున్నామన్నారు. కుటుంబ పాలన నాయకత్వంలో ఏపీలో టిడిపి, వైసిపి దోచుకుతింటున్నాయని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలకు కూడ స్టిక్కర్లను మార్చి ఏపి పథకాలుగా వైసిపి నాయకులు చెప్పుకోవడం సిగ్గుచేటని మండిపడ్డారు.

# ప్రముఖ నిర్మాత కాట్రగడ్డ మురారి కన్నుమూత

**చెన్నై:** టాలీవుడ్‌లో విషాదం చోటుచేసుకుంది. ప్రముఖ నిర్మాత కాట్రగడ్డ మురారి(78) కన్నుమూశారు. శనివారం రాత్రి చెన్నైలోని తన నివాసంలో కాట్రగడ్డ మృతి చెందారు. యువచిత్ర ఆర్ట్స్ బ్యానర్‌పై గోరింటాకుసహా పలు సినిమాలను మురారి నిర్మించారు. విజయవాడలోని మొగల్రాజపురంలో 1944, జూన్ 14న ఆయన జన్మించారు. వరంగల్, హైదరాబాద్‌ల్లో ఆయన విద్యాభ్యాసం సాగింది. ఎంబిబిఎస్‌ను మధ్యలోనే వదిలేసి మద్రాస్ వెళ్లి సినీ రంగంలోకి ప్రవేశించారు. మురారి మొదట కొన్ని సినిమాలకు సహాయ దర్శకుడిగా పని చేశారు. ఆ తర్వాత యువచిత్ర ఆర్ట్స్ అనే సంస్థను ప్రారంభించి సినిమాలు నిర్మించారు. మురారి తన సినిమాల్లో సంగీతానికి ప్రాధాన్యత ఇచ్చేవారు. ఆయన సినిమాలన్నిటికీ కెవి మహదేవన్ సంగీతం అందించారు.

# రానున్న మూడు రోజులు వర్షాలు

**ప్రభాతవార్త, విశాఖపట్నం:** ఆంధ్రప్రదేశ్‌లో రానున్న మూడు రోజుల పాటు విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణశాఖ తెలిపారు. నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం.. ఏపీ, తమిళనాడు తీరాల వెంబడి విస్తరించి ఉందని పేర్కొంది. ఈనెల 18న అండమాన్ సముద్రంలో ఉపరితల ఆవర్తనం ఏర్పడే అవకాశం ఉంది. ఈ ప్రభావంతో ఈనెల 20న ఆగ్నేయ బంగాళాఖాతం పరిసరాల్లో అల్పపీడనం ఏర్పడనుంది. అదే జరిగితే పశ్చిమ వాయువ్యంగా పయనించే క్రమంలో బలపడి తీవ్ర వాయుగుండంగా మారి వాయుగుండంగా మారి ఆంధ్రప్రదేశ్ తీరం దిశగా పయనమవుతుందని వాతావరణశాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ క్రమంలో రాయలసీమతో పాటు రాష్ట్రంలోని పలు చోట్ల భారీ వర్షాలు పడే అవకాశం ఉందని అధికారులు వెల్లడించారు. ఆదివారం పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు పల్నాడు, బాపట్ల, నంద్యాల కర్నూల్, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల్లో అక్కడక్కడా మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందని అధికారుల ప్రకటించారు. మిగిలిన చోట్ల తేలికపాటి వర్షాలు పడే అవకాశం ఉందన్నారు. అదే విధంగా సోమవారం, మంగళవారాల్లో పార్వతీపురం మన్య, అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, కాకినాడ, అంబేద్కర్ కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరి జిల్లాల్లో అక్కడక్కడా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయన్నారు. వర్షాల నేపధ్యంలో కృష్ణా, పెన్నా నదులు వరద ప్రవహించే అవకాశం ఉన్నందున నదీ పరీవాహక ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. పొంగిపొర్లే వాగులు, కాలువలు దాటే ప్రయత్నం చేయరాదని, లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ అధికారులు సూచించారు.



## కరోనా సమాచారం

**ప్రపంచంలో**

మొత్తం బాధితులు
62.95 కోట్లు
మరణాలు-65.70 లక్షలు

**దేశంలో**

తాజా కేసులు -2421
మరణాలు - 8

**తెలంగాణలో**

తాజా కేసులు- 78
మృతులు -0

## వారం - వర్జ్యం

16-10-2022 ఆదివారం
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం
ఆశ్వయుజ మాసం, కృష్ణ పక్షం, కార్తి చిత్త
సప్తమి పూర్తి; ఆరుద్ర రా.01-15
వర్జ్యం ఉ.08-04 ల 09-49
రా.కా.సా.4-30 - 6-00 వ
యమగండం మ.12-00 ల 1-30 వ
దుర్ముహూర్తం సా.4-24 ల 5-12

## వార్తాఫలం

**మేషం:** శుభ వార్తలు వింటారు. సాహస నిర్ణయాలు అమలు చేస్తారు. గృహ ప్రాప్తి.

**వృషభం:** ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. వృధా ఖర్చులుంటాయి.

**మిథునం:** శ్రమకు తగిన ప్రతిఫలం లభించకపోవచ్చు. సమన్వయం పాటించండి.

**కర్కాటకం:** వాక్చాతుర్యంతో అన్ని పనులు పూర్తి చేస్తారు. నూతన వాహన యోగం.

**సింహం:** అన్ని వ్యవహారాల్లో మీదే పైచేయి. మొండి బాకీలు వసూలవుతాయి.

**కన్య:** వ్యవసాయదారులకు బాగుంటుంది. కుటుంబంలో కలతలకు ఆస్కారం.

**తుల:** సాహిత్య సభలు, సమావేశాల్లో పాల్గొంటారు. కళాకారులకు సన్మాన యోగం.

**వృశ్చికం:** మొండి బాకీలు వసూలు. విద్యార్థులకు శ్రమ అధికం.

**ధనుస్సు:** శక్తి సామర్థ్యాలకు తగిన గుర్తింపు లభిస్తుంది. క్రీడాకారులకు బాగుంటుంది.

**మకరం:** చోర భయం పొంచి వుంది. ఉద్యోగులకు స్థాన చలనం/పదోన్నతి.

**కుంభం:** అదనపు ఆదాయ మార్గాలు లభిస్తాయి. ఆలోచనలు ఫలిస్తాయి.

**మీనం:** పెట్టుబడులు లాభిస్తాయి. నూతన విషయాలు తెలుసుకుంటారు. గృహ యోగం.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్



# భక్తులు పెరిగితే

## శ్రీవారి లడ్డూ ప్రసాదం కొరతే!

## - అదనపు లడ్డూల్లో కోత

**తిరుమల,అక్టోబర్ 15ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండలవాడా వేంకటరమణా గోవిందా అంటూ భక్తితో తిరుమలకు చేరుకుని ఇష్టదైవమ్ శ్రీనివాసుడి దర్శనం చేసుకున్న భక్తులు అంతే విశ్వాసంతో,పవిత్రంగా దేవుని లడ్డూప్రసాదం భావిస్తారు. తిరుమలకు వచ్చిన ప్రతి భక్తుడు ఇష్టంగా కోరినన్ని లడ్డూలను కొనుగోలుచేసి తమ వెంట తీసుకెళ్ళడానికి ఆసక్తిచూపుతుంటారు. అలాంటిది గత రెండు నెలలుగా గోవిందుని తదర్శనార్థం వస్తున్న సామాన్యభక్తుల సంఖ్య రోజువారీగా లక్షమంది వరకు ఉంది. గత మే,జూన్‌నెల నుంచి దేశవిదేశాల నుంచి కొండకు వస్తున్న భక్తుల సంఖ్య అనూహ్యంగా పెరిగింది. పెరిగిన భక్తులకు అనుగుణంగా లడ్డూప్రసాదాల తయారీ జరగడం లేదు. ఇటీవల ముగిసిన వెంకన్న సాలకట్ల బ్రహ్మోత్సవాలకు బఫర్‌స్టాక్‌గా 9లక్షల వరకు లడ్డూలు తయారుచేసి నిల్వవుంచారు. ఈ లడ్డూలు కూడా భక్తులు కొనుగోలుచేశారు. సెప్టెంబర్ 27నుంచి అక్టోబర్ 5వరకు జరిగిన శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో తొమ్మిదిరోజులు 5.69లక్షలమంది భక్తులకు మూలవిరాట్టు దర్శనం చేయించగా, 24.89లక్షల లడ్డూలు విక్రయించారు. ప్రస్తుతం భక్తుల రద్దీ మరింతగా పెరిగింది. సాధారణరోజుల్లోనూ సరాసరి 90వేలమంది వరకు భక్తులు వెంకన్నను దర్శించుకుంటున్నారు. దీంతో ఒక్కో భక్తుడు కనీసం 5లడ్డూలు (50రూపాయలవి) కొనుగోలుచేసినా రోజుకు 4లక్షల లడ్డూలు వరకు అవసరం. అయితే ఇప్పుడు ఇందుకు భిన్నంగా మారింది. రోజువారీగా తిరుమలలో సరాసరి 50వేలమంది భక్తులు పెరిగితేనే ఒక్కో భక్తునికి 2నుంచి 4లడ్డూల వరకు పరిమితం చేస్తున్నారు. ఆపై భక్తులు అదనపు లడ్డూలు అడిగినా కౌంటర్లలో సిబ్బంది నిరాకరిస్తున్నారు. ఒక కుటుంబంలో నలుగురు ఐదుగురు సభ్యులు ఉంటే పరవాలేదుగానీ దంపతులు వచ్చి 10లడ్డూలు కోరినా ఇవ్వలేకపోతున్నారు. ఇందుకు భక్తుల రద్దీ పెరిగితే లడ్డూల కోత విధిస్తున్నారు. గత పదిరోజుల పరిస్థితి గమనిస్తే శనివారం సాయంత్రం వరకు 51వేలమంది భక్తులు వెంకన్నను దర్శనం చేసుకున్నారు. ప్రతి భక్తుడు కనీసం 5లడ్డూలు తీసుకున్నా 3లక్షల వరకు లడ్డూలు విక్రయాలు జరుగుతుంది. అయితే రోజువారీగా శ్రీవారి పోటులో 3.50లక్షల వరకు లడ్డూలు తయారీచేస్తున్నారు. శుక్రవారం రాత్రివరకు 69వేలమంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారు. గురువారం 13వతేదీ 73వేలమంది భక్తులు, 12వతేదీ 80 వేలమంది, 11న 78వేలమంది, 10వతేదీ 84వేలమంది, 9వతేదీ 81వేలమంది, 8వతేదీ 70వేలమంది భక్తులు ఇలా సరాసరి 80వేలమంది వరకు రోజువారీగా వెంకన్నను దర్శనం చేసుకున్నారు. భక్తులకు తగినన్ని లడ్డూలు ఇవ్వడంలేదు. ప్రస్తుతం ఉన్న విధానంలో వైకుంఠమ్ క్యూలైన్లలోనికి ప్రవేశించిన ప్రతి భక్తునికి ఒక ఉచిత లడ్డూ విధానం అమలవుతోంది. ఉచిత లడ్డూ తప్ప అదనపు లడ్డూలు 50రూపాయలు ఒక్కో లడ్డుకు చెల్లించి కొనుగోలుచేయాల్సిందే. భక్తుల సంఖ్య విపరీతంగా పెరిగితే ఒక్కో భక్తునికి 4లడ్డులకే కోత విధిస్తున్నారు.


## హైదరాబాద్-యశ్వంతపూర్‌ల మధ్య పండుగ ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, అక్టోబర్ 15 ప్రభాతవార్త** రానున్న దీపావళి పండుగను పురస్కరించుకుని దక్షిణ మధ్య రైల్వే తెలుగు రాష్ట్రాల మీదుగా హైదరాబాద్-యశ్వంతపూర్-హైదరాబాద్‌ల మధ్య ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. హైదరాబాద్ నుంచి యశ్వంతపూర్‌కు వెళ్లే నెంబర్ 07265 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు, ఈ నెల 18, 25 తేదీల్లో ప్రతి మంగళవారాల్లో రాత్రి 9:05 గంటలకు హైదరాబాద్ నుంచి బయల్దేరి సికింద్రాబాద్ 9:35/45, కాచిగూడ 10:10/15, ఉందానగర్ 10:45/47, షాద్‌నగర్ 11:02/04, జడ్చర్ల 11:34/35, మహబూబ్ నగర్ అర్ధరాత్రి 12:03/05, వనపర్తిరోడ్ 12:35/36, గద్వాల 01:19/20, కర్నూలు 02:48/50, ద్రోణాచలం (డోన్), తెల్లవారుజామున 04:05/10, అనంతపురం 6:15/17, ధర్మవరం 07:18/20, హిందూపురం 8:20/22, యలహంక 10:04/05, యశ్వంతపూర్‌కు బుధవారం ఉదయం 10:50గంటలకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో యశ్వంతపూర్ నుంచి హైదరాబాద్ వెళ్లే నెంబర్ 07266ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈనెల 19, 26 తేదీల్లో ప్రతి బుధవారంమధ్యాహ్నం 3:50 గంటలకు యశ్వంతపూర్ నుంచి బయల్దేరి, యలహంక సాయంత్రం 6:06/08, హిందూపురం 05:20/21, ధర్మవరం 6:20/25, అనంతపురం 7:05/07, ద్రోణాలచం (డోన్) రాత్రి 9:15/20, కర్నూలు 10:08/10, గద్వాల 11:39/40, వనపర్తి రోడ్ అర్ధరాత్రి 12:11/12, మహబూబ్ నగర్ 12:58/1:00, జడ్చర్ల 1:20/22, షాద్‌నగర్ 02:00/01, ఉందానగర్ 02:45/ 47, కాచిగూడ 03:15/ 20, సికింద్రాబాద్ 4:15/20, హైదరాబాద్‌కు గురు వారం తెల్లవారుజామున 05:45గంటలకు చేరుకుంటుంది. తిరుపతి సికింద్రాబాద్-తిరుపతిల మధ్య మరో ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు : ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని తిరుపతి- సికింద్రాబాద్-తిరుపతిల మధ్య కూడా ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైళ్లను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. తిరుపతి నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్07481 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 16న, ఆదివారం రాత్రి 9:10 గంటలకు తిరుపతి నుంచి బయల్దేరి రేణిగుంట 09:25/27, కడప 10:58, 11:00, ఎర్రగుంట్ల 11:28/30, తాడిపత్రి అర్ధరాత్రి 12:28/30, గుంతకల్లు 02:00/05, మంత్రాలయం 03:18/20, రాయచూర్ 03:48/50, తాండూరు 06:40/42, వికారాబాద్ 7:10/12, లింగంపల్లి 7:45/47, బేగంపేట 8:05/07, సికింద్రాబాద్‌కు సోమవారం ఉదయం 9:30 గంటలకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో సికింద్రాబాద్ నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 07482 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 17న సోమవారం సాయంత్రం 6:10 గంటలకు సికింద్రాబాద్ నుంచి బయల్దేరి బేగంపేట 6:30/31, లింగంప్లి 6:40/42, వికారాబాద్ 07:13/15, తాండూర్ రాత్రి 7:50/51, రాయచూర్ 10:43/44, మంత్రాలయం 11:10/11, గుంతకల్లు అర్ధరాత్రి 12:40/45, తాడిపత్రి 02:15/17, ఎర్రగుంట్ల 03:10/12, కడప 3:42/44, రేణిగుంట 05:20/22తిరుపతికి మంగళవారం ఉదయం 6:40 గంటలకు చేరుకుంటుంది.

## వారాంతంలో భారీగా పెరిగిన భక్తులు

### సర్వ దర్శనానికి 24 గంటలు

**తిరుమల,అక్టోబర్ 15 ప్రభాతవార్తప్రతినిధి:** పెరటాసి మాసం నాల్గవశనివారం...వారాంతం శని,ఆదివారాలు కలసి రావడంతో ఉదయానికి తిరుమ ల భక్తజనసంద్రంగా మారింది. వెంకన్న దర్శనానికి శనివారం ఉదయానికి భక్తులు భారీగా చేరారు. వైకుంఠం క్యూకాంప్లెక్స్ లలోని 32 కంపార్టుమెంట్లు నిండిపోయి భక్తులు వెలుపల మూడుకిలోమీటర్ల క్యూలైన్లలో బారులుతీరారు. స్వామివారి సర్వదర్శనానికి ఉదయం 7గంటలకు 18గంటలు సమయం పడుతుండగా సాయంత్రానికి మరింతగా భక్తులు పెరిగారు. 24గంటలు పైగానే సర్వదర్శనానికి భక్తులు నిరీక్షిస్తున్నారు. శనివారం సాయంత్రం 5గంటలకు 52వేలమంది భక్తులకు మహాలఘు దర్శనం చేయించారు.





## తిరుమలలో బంగారుతాపడం పనులు మొదలెట్టేదెన్నడో

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** సాక్షాత్తు ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి కొలువైన తిరుమల ఆలయంలోపల ఆనందనిలయంలోని గోపురం, బంగారువాకిలితోబాటు ఆలయ మహద్వారం బంగారు తాపడం చేయాల్సిన పనులు ఎప్పుడు మొదలవుతాయోనని టిటిడి వర్గాలు చర్చించుకుంటున్నాయి. ఈ పనులు ఇటీవల ముగిసిన సాలకట్ల బ్రహ్మోత్సవాల లోపు చేపట్టాలని మూడునెలల క్రిందటే నిర్ణయించారు. అయితే అందుకు సంబంధించి కనీసం ఊసేలేదు. దీనికితోడు మూడునెలల క్రిందట జరిగిన పాలకమండలి సమావేశంలోనూ తిరుమలలో శ్రీవారి ఆలయానికి ఎదురుగా ఉన్న బేడి ఆంజనేయస్వామి మూలవిరాట్టుకు బంగారుతాపడం చేయాలని చర్చించారు. ఇందుకు అవసరమైన నిధులు విడుదల పై కూడా పాలకమండలి ఆమోదించింది. అయితే ఈ రెండు పనులు ఇప్పటికీ తిరుమలలో మొదలుకాలేదు. ఓ వైపు రోజురోజుకూ రెట్టింపవుతున్న వెంకన్న భక్తులు,మరోవైపు అటు ఇష్టదైవం ఏడుకొండలవాడిని ఆ తరువాత బేడి ఆంజనేయస్వామినికి దర్శించుకునే వారి సంఖ్య పెరిగింది. సహజంగానే ఈ పాటికి ఈ బంగారూతాపడం పనులు మొదలు కావలసి ఉంది.అయితే ఎందుకు జాప్యం జరుగుతున్నాయనేది టిటిడి ఆలయ వర్గాలు కూడా నోరుమెదపడంలేదు. శ్రీవారి ఆలయంలో మహద్వారం నుంచి బంగారువాకిలి, గోపురం బంగారుతాపడం చేయాలని గత మార్చిలోనే టిటిడి పాలకమండలి నిర్ణయం తీసుకుంది. ఈ పనులు వైఖానస ఆగమోక్తంగానే చేపడతామని కూడా ప్రకటించారు. తిరుమలలో ప్రధానమైన శ్రీవారి ఆలయం మహద్వారం ప్రవేశం నుంచి వెండివాకిలి, బంగారువాకిలి, ఆలయ గోపురాలు ముఖ్యమైనవి, ఇందులో మహద్వారం గడపలకు, తలుపులు ఎప్పుడో కొన్ని దశాబ్దాల క్రిందట బంగారుతాపడం చేశారు. కొన్నేళ్ళ క్రిందట తాపడం పనులు చేయడంతోఇప్పుడు ఇవి చూడటానికి కొంత పేలవంగా కనిపిస్తున్నాయి. అలాగే మూలవిరాట్టు శ్రీవారు కొలువైఉన్న బంగారువాకిలిని కూడా స్వర్ణమయం చేయాలని సంకల్పించారు. కానీ ఈ పనులు ఇప్పటికీ మొదలుకాలేదు. ఈ దశలో తిరుమలకొండపై వెలసిన బేడిఆంజనేయస్వామి మూలవిరాట్టుకు బంగారుతాపడం చేసేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం గత జులైలో నిర్ణయించింది. ఇందుకు అవసరమైన సుమారు 18.75లక్షలు రూపాయలు నిధులను మంజూరుచేయడానికి పాలకమండలి ఆమోదించింది. ఈ పనులు వెంకన్న సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలు మొదలయ్యేనాటికి పూర్తిచేయాలని భావించినా అవి ఆచరణలోకి రాలేదు. ప్రస్తుతం బేడిఆంజనేయస్వామి మూలవిరాట్టుకు రాగితోతయారుచేయబడిన కవచాలును అమర్చిఉన్నారు. వీటిపై బంగారుతాపడం చేయాలని భక్తుల కోరిక మేరకు టిటిడి ఈ తాపడం పనులు చేసేందుకు సిద్ధమైంది.తిరుమలలో ఏదేని శుభకార్యాలు, పట్టువస్త్రాలు సమర్పణ, మఠాధిపతులు, పీఠాధిపతులుకు తొలుత స్వాగతం పలికేముందు, బ్రహ్మోత్సవాల్లో గొడుగులు వంటి వాటిని తొలుత బేడి ఆంజనేయస్వామి ఆలయం వద్దకు తీసుకువచ్చి ఇక్కడ ఉంచి ప్రత్యేక పూజలు చేయడం సంప్రదాయం. దీంతో బేడి ఆంజనేయస్వామికి మరింత విశిష్టత సంతరించుకుంది. ఈ పనులు ఎప్పుడు ప్రారంభమవుతాయనేది తెలియడంలేదు.

## చైల్డ్‌ఫోర్న్‌పై ఎపి సిఐడి చర్యలు

సోషల్ మీడియాలో పిల్లల అశ్లీల చిత్రాలపై ఏపీ సిఐడీ చర్యలు తీసుకుంది. ఫేస్‌బుక్,యూట్యూబ్,జీ మెయిల్ ద్వారా అప్‌లోడ్ చేస్తున్నట్లు సిఐడి గుర్తించింది. ఒక కేసులో 12 మంది నిందితులుండగా వారిలో ముగ్గురు మహిళలున్నారు. అశ్లీల చిత్రాలు అప్‌లోడ్ చేసిన వారు విజయవాడకు చెందిన వ్యక్తులుగా గుర్తించారు. ఏపీ సిఐడీ పంపిన సమాచారం మేరకు విజయవాడ సైబర్ క్రైం పోలీసులు రంగంలోకి దిగారు. ముగ్గురు మహిళలు సహా 12 మందిపై కేసు నమోదు చేశారు. 67బి,ఐటీఏ 2000,2008 సెక్షన్ల క్రింద కేసు నమోదు చేశారు.

# ఎపికి అన్ని ప్రాధాన్యతా రంగాల్లో సహకారం అందిస్తాం

## బ్రిటిష్ డిప్యూటీ హైకమిషనర్ గారెత్ విన్ ఓవెన్




సీఎం జగన్‌తో భేటీ అయిన బ్రిటిష్ డిప్యూటీ హైకమీషనర్ గారెత్ విన్ ఓవెన్ సహబృందం

**విజయవాడ,అక్టోబరు15,ప్రభాతవార్తప్రతినిధి:** విద్య,వైద్యరంగాల్లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేస్తోన్న కృషి,అనుసరిస్తున్న విధానాలు అద్భుతంగా ఉన్నాయని బ్రిటిష్ డిప్యూటీ హైకమీషనర్ గారెత్ విన్ ఓవెన్ వ్యాఖ్యానించారు.రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామని వెల్లడించారు.సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌ను బ్రిటిష్ డిప్యూటీ హైకమీషనర్ గారెత్ విన్ ఓవెన్ కలుసుకున్నారు.ఆయనతో సమావేశమై పలు అంశాలపై సీఎం జగన్‌తో ఆయన చర్చించారు.విద్యా,వైద్యం,వ్యవసాయరంగాల్లో ఏపీ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు గురించి సీఎం జగన్ బ్రిటిష్ డిప్యూటీ హైకమీషనర్ గారెత్ విన్ ఓవెన్‌కు వివరించారు.నాడు,నేడు ద్వారా విద్యా,వైద్యరంగాల్లో తీసుకుని వస్తున్న మార్పులు,సంస్కరణలను వివరించారు.కీలకంగా నైపుణ్య, విద్యా,ఉపాధి.ఐటి రంగాల్లో అభ్యున్నతికి చేస్తున్న కృషిని వివరించారు.ఏపీలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలు,అలా ముందుకు వచ్చే వారికి తమ ప్రభుత్వం సహకరిస్తుందని వివరించారు,ఐటి రంగంలో తాము తీసుకుని వచ్చిన సంస్కరణలను వివరించారు.విద్యారంగంలో డిజిలైటేషన్,అంతర్జాల వ్యవస్థలకు సంబంధించి ఉపాధ్యాయులకు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా బ్రిటిష్ డిప్యూటీ హైకమీషనర్ గారెత్ విన్ ఓవెన్ వ్యాఖ్యానిస్తూ యూకెలో అమలవుతున్న ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ ఇక్కడ కుడా అమలు చేయాలన్న ప్రణాళిక చాలా బావుందని ప్రశంసించారు.తాము ఆ విషయంలో సహకారం అందిస్తామన్నారు.ఏపీ ప్రభుత్వానికి ఐటి రంగంలోగాని,పారిశ్రామిక పెట్టుబడులు,ఇతర రంగాల్లోను తాము సహకారం అందిస్తామని వివరించారు.ఈ సమావేశంలో బ్రిటీష్ కమిషన్ ట్రేడ్,ఇన్వెస్టిమెంట్ హెడ్ వరుణ్‌మాలి,పొలిటికల్ ఎకానమీ అడ్వైజర్ నళిని రఘురామన్,సీఎం ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డాక్టర్ కె ఎస్ జవహర్‌రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## హఠాత్తు నిర్ణయంతో భక్తుల అసంతృప్తి

## గంటల్లోనే నిర్ణయం మార్పు



**శ్రీకాళహస్తి,అక్టోబర్ 15 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తీశ్వరాలయంలో రోజుకొక నిర్ణయంతో భక్తులు తీవ్ర అసంతృప్తికి గురౌతున్నారు. దేవస్థానం తీసుకునే నిర్ణయం ముందుగా ప్రకటించకుండా హఠాత్తుగా నిర్ణయాలు అమలు చేయటంతో భక్తులు తీవ్ర సమస్యలకు గురౌతున్నారు.ఈ నేపధ్యంలో శనివారం ఉదయం హఠాత్తుగా 'అంతరాలయ దర్శనానికి' కేవలం పంచెలు ధరించిన వారినే అనుమతిస్తామనటంతో ఆలయానికి వచ్చిన భక్తులు గందగోళానికి గురయ్యారు.ఈ నేపధ్యంలో శనివారం దర్శనానికి వచ్చిన ఓ మాజీ ధర్మకర్తల సభ్యుడు దేవస్థానం అధికారుల నిర్ణయాలపై సిబ్బందితో ఘర్షణ పడ్డారు.రాత్రికి రాత్రే నిర్ణయం ఉదయం అమలు చేయటం వల్ల భక్తులు ఇబ్బందులకు గురౌతున్నారని నిలదీసారు.ఏదేనా నిర్ణయం తీసుకునే ముందు ధర్మకర్తల మండలిలో చర్చించారు. ధర్మకర్తల మండలి దృష్టికి అధికారులు తెచ్చారు. సాధ్యాసాధ్యాలను పరిగణలోకి తీసుకున్నారా? తాము తీసుకున్న నిర్ణయాన్ని ప్రజలకు మీడియా ద్వారా భక్తులకు ముందుగా తెలిపారా? అని నిలదీసినట్లు సమాచారం.

హఠాత్తు నిర్ణయం:గంటల్లోనే ఉపసంహరణం: శ్రీకాళహస్తీశ్వరాలయంలో శనివారం ఉదయం హఠాత్తుగా అంతరాలయానికి పంచెలు ధరించిన' వారినే అనుమతించాలని అధికారులు ఆదేశించారు. ఉన్నతాధికారుల ఆదేశాలను సిబ్బంది తూచ తప్పక ఆచరించారు. ఎవ్వరిని అంతరాలయంలోనికి అనుమతించలేదు. అయితే ఓ కీలక నిర్ణయం తీసుకున్నపుడు అధికారులు కనీసం మీడియాకు అయినా చెప్పకనే అమలు చేసే సంప్రదాయం శ్రీకాళహస్తీశ్వరాలయంలో చోటు చేసుకుంది. ఇలాంటి నిర్ణయం కాణిపాకంలో తీసుకున్న ఇట ఇంటి ముఖం పట్టారు. అంతరాలయంలోనికి 'విఐపిల'నుమాత్రమే అనుమతిస్తారు. వారిని బోర్డు సభ్యులు వారి అనుచరులు, దళారులు మాత్రమే తీసుకెళతారు.ఇక ప్రోటోకాల్ అధికారులు ఇక్కడ దర్శనానికి వస్తారు. అలాంటి వారికి ఈ నిబంధన ప్రతిబంధకంగా మారింది.ఇక్కడి ఆలయంలో పూర్వ కాలం నుంచి అభిషేకాలల్లో పాల్గొనే భక్తులు తప్పని సరిగా పంచెధరించాలని నిర్ణయించారు.ఈ మేరకు ఏ విఐపి వచ్చినా ఆలయంలోనికి ప్రవేశించే ముందే అభిషేకం అయితే ఇలా పాల్గొనాలని సూచిస్తారు. ఇక తమిళనాడులోని ఆలయాల్లో ఈ నిబంధన అమలులో ఉంది. కానీ శ్రీకాళహస్తీశ్వరాలయంలో సంస్కరణలను చేపట్టడం అభినందనీయమే. అయితే ఆ నిర్ణయాన్ని ముందుగానే ప్రకటించి భక్తులకు తెలియజేసి ఆచరిస్తే మంచిదే.కానీ ఎవ్వరికి తెలియజేయక రాత్రికి రాత్రి నిర్ణయం తీసుకొని ఉదయం అమలు చేయటంతో విమర్శలు ఎదుర్కోవాల్సి వస్తుంది. శ్రీకాళహస్తీశ్వరుని భక్తి భావంతో దర్శించుకోవటానికి వచ్చే భక్తులకు నిబంధనలు విధించటం అభినందనీయమే. అయితే ఇక్కడ పని చేసే ఉద్యోగులకు డ్రెస్ కోడ్ వర్తించదా? అమలుకు సంబంధించి అధికారులు ఎందుకు పెదవి విప్పటం లేదని ప్రశ్నిస్తున్నారు. ఇక్కడ ఎవరు దేవస్థానం ఉద్యోగో? ఎవరు దళారినో? ఎవ్వరికి అంతుపట్టడం లేదు. శనివారం ఆలయంలో అంతరాలయంలోనికి పంచెలతో ప్రవేశం గంటల్లోనే అధికారులు విరమించుకున్నారు. మరి ఇలాంటి వివాదాస్పద నిర్ణయాలు ఎందుకు తీసుకుంటారో అని చర్చించుకుంటున్నారు.

### పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా

## స్టేడియం పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి : డిసిపి విశాల్ గున్ని



**విజయవాడ క్రైం, అక్టోబరు 15,ప్రభాతవార్త:** పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 21న ఇందిరాగాంధీ మున్సిపల్ స్డేయంలో జరుగబోతున్న పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా స్టేడియం పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా తగు చర్యలు తీసుకోవాలని డిసిపి విశాల్ గున్ని అ ధికారులను ఆదేశించారు.శనివారం ఆయన ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో జరుగుతున్న భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి వివిఐపిలు,విఐపిలు స్టేడియంకు వస్తారని పేర్కొన్నారు. కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించి అధికారులకు పలు సూచనలు సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి అడ్మిన్ డిసిపి పి.వెంకటరత్నం,సెంట్రల్ ఏసిపి ఖాదర్ భాషా,సిఎస్‌డబ్ల్యూ ఏసిపి వివిఎస్ వాసన్,హెడ్ క్వార్టర్ ఏసిపి చెంచిరెడ్డి,ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## అంతరిక్ష పరిశోధనలతోనే వివిధ రంగాల అభివృద్ధి : షార్ డైరెక్టర్ ఎ.రాజరాజన్



షార్‌లో ఎన్‌సీసీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతున్న డైరెక్టర్ రాజరాజన్, బ్రహ్మ ప్రకాష్ హాలులో హాజరైన ఎన్‌సీసీ విద్యార్థులు

**శ్రీహరికోట (తడ), అక్టోబర్ 15 ప్రభాతవార్త** ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా అంతరిక్ష పరిశోధనలు అన్ని రంగాల అభివృద్ధికి కారణమవుతున్నాయని షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్ పేర్కొన్నారు. శనివారం ఆయన శ్రీహరికోటలోని బ్రహ్మప్రకాష్ హాలులో ఎన్‌సీసీ విద్యార్థుల బృందాన్ని ఉద్దేశించి మాట్లాడారు. బెంగళూరు, గోవా ప్రాంతాల నుంచి 367 మంది ఎన్‌సీసీ విద్యార్థులు శనివారం శ్రీహరికోటను చేరుకొని ఇక్కడ వివిధ ప్రదేశాల్లో పర్యటించారు. అనంతరం షార్ డైరెక్టర్ మాట్లాడుతూ ప్రపంచ, దేశ వ్యాప్తంగా జరుగుతున్న అంతరిక్ష ప్రయోగాల గురించి వివరించారు. అందులో శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ స్పేస్ సెంటర్‌కు ఉన్న ప్రాధాన్యతను వివరించారు. ఇక్కడ జరుగుతున్న పరిశోధనల గురించి ఆయన స్పష్టంగా చెప్పారు. ఎంఎస్‌ఏ గ్రూప్ డైరెక్టర్ గోపీకృష్ణ, సీనియర్ శాస్త్రవేత్తలు, షార్ అధికారులు పాల్గొన్నారు. ఈ ఎన్‌సీసీ బృందం షార్‌లోని ప్రయోగ వేదికలు, పరిశోధన కేంద్రాలు, మిషన్ కంట్రోల్ సెంటర్, స్పేస్ మ్యూజియంలను సందర్శించి తమ పర్యటన ఎంతో సంతృప్తి కలిగించిందని కొనియాడారు.

## ఇపిడిసిఎల్ ప్రాజెక్ట్స్ డైరెక్టర్‌గా ఎవివి సూర్యప్రతాప్

**విశాఖపట్నం (అల్లిపురం), అక్టోబర్ 15, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ తూర్పుప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ప్రాజెక్ట్స్ డైరెక్టర్‌గా ఏవివి సూర్యప్రతాప్‌ను నియమిస్తూ ఆంధ్రప్రదేశ్ ఇంధనశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ కె.విజయానంద్ శనివారం ఆదేశాలు జారీ చేశారు. ఏవివి సూర్యప్రతాప్ ఏపిఈపీడీసిఎల్ డైరెక్టర్‌గా ప్రమాణ స్వీకారం చేసిన నాటి నుంచి రెండేళ్ళపాటు ఈ పదవిలో కొనసాగుతారు. సూర్యప్రతాప్ ప్రస్తుతం ఈపిడిసిఎల్ హెచ్‌ఆర్‌డి సిజిఎంగా విధులు నిర్వర్తిస్తున్నారు. ఈ సందర్భంగా సంస్థ కార్పొరేట్ కార్యాలయంలో సిఎండి కె.సంతోషరావును మర్యాదపూర్వకంగా కలిశారు. డైరెక్టర్‌గా నియమితులైన సూర్యప్రతాప్‌కు సంస్థ డైరెక్టర్లు బి.రమేష్‌ప్రసాద్, డి.చంద్రం, సిజిఎంలు, ఇతర అధికారులు శుభాకాంక్షలు తెలిపారు.



ఎసిబి అధికారులు రిమాండుకు పంపిన సిఐ,ఎస్ఐలు

## సిఐ,ఎస్ఐలను అరెస్ట్ చేసిన ఎసిబి అధికారులు

### - రిమాండుకు తరలింపు

### - కృష్ణాజిల్లా పమిడిముక్కల సిఐ , తోట్లవల్లూరు ఎస్ఐలపై లంచం తీసుకున్నట్లు అభియోగాలు

**విజయవాడ క్రైం, అక్టోబరు 15,ప్రభాతవార్త:** కృష్ణాజిల్లా పమిడిముక్కల సిఐ ముక్తేశ్వరరావు,తోట్లవల్లూరు ఎస్ఐ అర్జున్‌లను ఎసిబి అధికారులు అరెస్ట్ చేశారు. ఓ హత్య కేసుకు సంబంధించి సిఐ,ఎస్ఐలపై ఆరోపణలు రావడంతో జిల్లా ఎస్‌పి జాషువా విచారణ జరిపించారు. ఆరోపణలు రుజువుకావడంతో వీరిద్దరిని వీఆర్‌కు పిలిపించారు. ఒక హత్య కేసుకు సంబంధించిన నిందితుడు వేరే హత్య కేసుకు సంబంధించి సిఐ ముక్తేశ్వరరావుకు,ఎస్ఐ అర్జున్‌కు లక్షల్లో లంచం ఇచ్చానని తన వాంగ్మూలంలో పేర్కొనడంతో జిల్లా పోలీసులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. దాంతో సమాచారాన్ని ఎసిబి అధికారులకు చేరవేశారు. విచారణ అనంతరం వీరిద్దరూ లంచం తీసుకున్నట్లుగా నేరం రుజువుకావడంతో ఎసిబి అధికారులు వీరిని ఎసిబి కోర్టులో హాజరుపర్చారు. అనంతరం ఎసిబి న్యాయమూర్తి ఆదేశాల మేరకు వీరిద్దరిని రిమాండుకు తరలించారు.

## శివయ్య సేవలో రష్యా వాసులు పూజలు

**శ్రీకాళహస్తి, అక్టోబర్ 15 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న రాహుకేతుదోష నివారణ పూజలకు దేశ నలుమూలల నుంచే కాకుండా ప్రపంచదేశాల నుంచి భక్తులు వస్తున్నారు. విదేశాల నుంచి వచ్చే భక్తులు భక్తి శ్రద్ధలతో ఇక్కడ రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకుంటున్నారు.ఈ నేపధ్యంలో శనివారం రష్యాకు సంబంధించిన 25 మంది భక్తులు వచ్చారు. వారు ఇక్కడి ఆలయంలోని శిల్పకళను చూసి నివ్వెరబోయారు.ఆశ్చర్యం వ్యక్తం చేసారు. ఈ నేపధ్యంలో ఇక్కడ రాహుకేతుదోష నివారణ పూజలను చూసి తాము కూడా చేయించుకోవాలని దీని మహిమ ఏమిటన్నది అడిగి తెలుసుకున్నారు. ఈ పూజలకు సంబంధించిన సమాచారాన్ని తీసుకున్న వారు పూజలు చేయించుకోవాలని కోరారు.దాంతో అధికారులు వారికి ఏర్పాట్లు చేసారు. పూజలు చేయించుకున్న వారిలో ఆండ్రివ్ కాన్‌స్టాయిన్ దంపతులు పాల్గొన్నారు.

ప్రస్తుత ఖరీఫ్ (వానాకాలం సాగు) సీజను ఆశ నిరాశల మధ్య కొట్టుమిట్టాడుతోంది. ఖరీఫ్‌సాగు సీజను ముగియగా, దానికి సంబంధించి దిగుబడి అయిన వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్ ప్రారంభమైంది. దేశవ్యాప్తంగా కొన్ని చోట్ల అతి భారీవర్షాలు, మరికొన్ని చోట్ల కరవు పరిస్థితుల నేపథ్యంలో ఈ ఖరీఫ్ సీజను రైతులకు పెద్ద సవాల్‌గా నిలుస్తోంది. ఈ సీజనులో ఆహారధన్యాలఉత్పత్తి తగ్గే ప్రమాదం ఏర్పడింది. సాగు విస్తీర్ణంతగ్గగా, దీనికి తగినట్లుగా కొన్నిరాష్ట్రాల్లో కురిసిన భారీ వర్షాలతో వివిధ పంటలు దెబ్బతిన్నాయి. వరి, పత్తి, మిర్చి, మొక్కజొన్న తదితర పంటలు నీటి పాలయ్యాయి. ఇక వాతావరణ మార్పుల కారణంగా వివిధ పంటలపై పురుగులు దాడి చేస్తున్నాయి. తెగుళ్ల బారినపడి లక్షలాది రూపాయలు ఖర్చుచేసి ఎన్ని మందులు వాడినా ఫలితం కనిపించక పంట దెబ్బతింటోంది. దీంతో రైతులు మరింత అప్పుల పాలుకావాల్సి వచ్చింది. కాగా తుఫాన్లు, వరదలు, అకాల వర్షాలు, వడగళ్ల వానలు, సహజంగా జరిగే అగ్ని ప్రమాదాలు, తెగుళ్ల వంటి వాటి వల్ల జరిగే పంట నష్టాలకు బీమా రైతులకు తోడ్పాటునిస్తుంది. అయితే రెండేళ్లుగా బీమా పథకాన్ని అమలు చేసేందుకు తెలంగాణ వ్యవసాయ శాఖ ఆసక్తి చూపలేదు. ఆంధ్రప్రదేశ్, బీహార్, పశ్చిమ బెంగాల్, గుజరాత్, జార్ఖండ్ తదితర కొన్ని రాష్ట్రాలు కేంద్ర బీమా పతకంస్థానంలో తమ సొంత పథకాలను ప్రారంభించి అమలు చేస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో రైతులకు కేవలం ఒక్క రూపాయి ప్రీమియంతోనే పంటల బీమాను అమలు చేస్తోంది. కానీ తెలంగాణలో మాత్రం కేంద్ర బీమా పథకాన్ని అమలు చేయకుండా, సొంత బీమా పథకాన్ని తీసుకురాక పోవడంతో పంటలు దెబ్బతిన్న రైతుల పరిస్థితి అగమ్య గోచరంగా తయారైంది. ఇటువంటి కష్టాల్లో కొట్టుమిట్టాడుతున్న అన్నదాతలకు మిగిలిన పంటలకు ఏ మేరకు మద్దతు ధర వస్తుందనేది కలవరానికి గురి చేస్తోంది.

# ఆశ నిరాశల మధ్య ఖరీఫ్

**సిహెచ్ వి వి రఘుబాబు**

ఈ ఖరీఫ్ సీజనులో వరి తదితర ఆహార ధాన్యాలను ఎక్కువగా పండించే రాష్ట్రాల్లో ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా 2022-23 ఖరీఫ్ సీజనుకు దేశవ్యాప్తంగా మొత్తం ఆహార ధాన్యాల ఉత్పత్తి 149.92 మిలియన్ టన్నులకు తగ్గనుంది. ఆహార ధాన్యాల్లో ప్రధానమైన వరిసాగు విస్తీర్ణం దేశంలో 6శాతం తగ్గింది. ఫలితంగా బియ్యం ఉత్పత్తి 104.99 మిలియన్ టన్నులకు పడిపోయే అవకాశం ఉంది. గత ఏడాది ఇదే ఖరీఫ్ సీజనులో 111.76 మిలియన్ టన్నులుగా ఉంది. జార్ఖండ్‌లో ఈ ఖరీఫ్ సీజనులో 23.42 లక్షల ఎకరాలలో వరిసాగు తగ్గింది. మధ్యప్రదేశ్‌లో 15.80 లక్షల ఎకరాలు, పశ్చిమబెంగాల్‌లో 9.12 లక్షల ఎకరాలు, ఉత్తరప్రదేశ్‌లో 6.20 లక్షల ఎకరాలు, బీహార్‌లో 4.92 లక్షల ఎకరాల్లో వరి సాగు తగ్గింది. అయితే ఇదే సమయంలో తెలంగాణలో వరి సాగు 154 శాతం మేర సాగు కావడం విశేషం. ఇక్కడ వరి సాధారణ విస్తీర్ణం42.04 లక్షల ఎకరాలు కాగా, 64.55 లక్షల ఎకరాల్లో సాగైంది. ఇది గత ఏడాది కంటే 2 లక్షల ఎకరాల కంటే ఎక్కువ. ఆంధ్రప్రదేశ్‌లో 36 లక్షల ఎకరాల్లో వరి సాగైంది. దేశ వ్యాప్తంగా ఈ ఖరీఫ్ సీజన్‌లో పప్పు ధాన్యాల ఉత్పత్తి గత ఏడాది స్థాయి అయిన 8.37 మిలియన్ టన్నులకు చేరుకుంది. కందిపప్పు, మినపప్పు ఉత్పత్తి స్వల్ప తగ్గుదల ఉంది. తృణ ధాన్యాల ఉత్పత్తి ఈ ఖరీఫ్ సీజనులో 35.91 మిలియన్ టన్నుల నుండి 36.56 మిలియన్ టన్నులకు చేరుకునే వీలుంది. ఈ కాలంలో మొక్కజొన్న ఉత్పత్తి 22.63 మిలియన్ టన్నుల నుండి రికార్డు స్థాయిలో 23.10 మిలియన్ టన్నులకు చేరుకుంది. ఇక ప్రధాన వాణిజ్య పంట పత్తి సాగు అయితే రికార్డు స్థాయిలో నమోదైంది. ప్రస్తుత 2022-23 సంవత్సరంలో పత్తి ఉత్పత్తి 34.19 మిలియన్ బేళ్లకు పెరుగుతుందని అంచనా. ఇది గత సంవత్సరం 31.20 మిలియన్ బేళ్లుగా ఉంది. అలాగే చెరుకు ఉత్పత్తి ఈ కాలంలో 431.8 మిలియన్ టన్నుల నుండి రికార్డు స్థాయిలో 465.05మిలియన్ టన్నులకు చేరుకోనుంది. తెలంగాణలో ఈ వానాకాలం సీజనులో అన్ని పంటలూ కలిపి 1.36 కోట్ల ఎకరాలు సాగయ్యాయి. ఇది గత ఏడాది కంటే 6 లక్షల ఎకరాలు ఎక్కువ. ఇందులో ఆహార ధాన్యాలు 77.78 లక్షల ఎకరాల్లో సాగు కాగా, వీటిలో ప్రధానంగా వరి రికార్డు స్థాయిలో 64.54 లక్షల ఎకరాల్లో వేశారు. కందులు, పెసర్లు, మినుములు వంటి పప్పు ధాన్యాలు 6.59 లక్షల ఎకరాలు, మొక్కజొన్న 6.21 లక్షల ఎకరాలు, పత్తి 50 లక్షల ఎకరాలు, సోయాబీన్ 4.33 లక్షల ఎకరాల్లో సాగయ్యాయి. ఆంధ్రప్రదేశ్‌లో ఈ సీజనులో 1.15 కోట్ల ఎకరాల్లో వివిధ పంటల



సాగయ్యాయి. వీటిలో ఆహార ధాన్యాలు 47.50లక్షల ఎకరాలు కాగా, ఇందులో వరి ఒక్కటే 36 లక్షల ఎకరాల్లో సాగైంది. అలాగే పత్తి 15.62 లక్షల ఎకరాలు, వేరుశెనగ 12.67 లక్షల ఎకరాలు, కంది 5.87 లక్షల ఎకరాల్లో సాగు చేశారు. కాగా అతి భారీవర్షాలు, వరదల కారణంగా తెలంగాణ వ్యాప్తంగా దాదాపు 14 లక్షల ఎకరాల్లో పత్తి, వరి, సోయా, మిర్చి, మొక్కజొన్న తదితర పంటలుదెబ్బతిన్నాయి. మరో 2.5 లక్షల ఎకరాల్లో పంటలపై ఇసుక, బురద మేటలు వేశాయి. విత్తిన, మొలక దశలో ఉన్న వివిధ రకాల పంటలు నీటిలో నానిపోయాయి. మొలక దశలో ఉన్న సమయంలో కుండపోత వర్షాలతో పత్తి పంటలో వరద నీరు నిలిచిపోయింది. పత్తి, సోయా, మొక్కజొన్న వంటి పైర్లు చిన్న మొక్కల దశలో ఎక్కువ రోజులు నీటిలో మునిగి ఉన్న కారణంగా అధిక తేమను తట్టుకోలేక అవి చనిపోయాయి. మొక్కజొన్న మొలక దశ నుండి మొక్కల ఎత్తు దశలో ఉండగా ముంపు నీటిని తట్టుకునే పరిస్థితి లేకుండా పోయింది. చేలల్లో నీరు చేరడంతో పెసర, కంది తదితర ఆరుతడి పంటలు మురిగి పోయాయి. ఈవిధంగా వర్షాలతో దెబ్బతిన్న పంటల విలువ సుమారు 1.200 కోట్ల రూపాయల వరకూ ఉంటుందని అంచనా. దీనికి తగినట్లుగా పంటల మద్దతు ధరలు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని రైతులకు గిట్టుబాటయ్యే పరిస్థితి లేకుండా పోయింది. పంటల సాగు నిమిత్తం రైతులు పెడుతున్న పెట్టుబడి వ్యయానికి, మద్దతు ధరలకు ఎక్కడా పొంతన కుదరడం లేదు. డీజిల్, ఎరువుల ధరలు కారణంగా ఒక్క ఏడాదిలోనే రైతుల పెట్టుబడి వ్యయం దాదాపు 30 శాతం పెరిగింది. కానీ పెంచిన మద్దతు ధరకేవలం 6 శాతం లోపే ఉన్నాయి. పంటల సాగు నిమిత్తం అయ్యే ఖర్చులను లెక్కలోకి తీసుకోకుండా మద్దతు ధరలను నిర్ణయిస్తుండడంతో అన్నదాతలు దగాకు గురవుతున్నారు. వ్యవసాయ ఉత్పత్తులను అమ్ముకునే వ్యాపారులు తాము కొనుగోలు చేసిన దానిపై రవాణా, శ్రమ, లాభం వంటి వాటిని పరిగణలోకి తీసుకుని వాటికి ధరలను నిర్ణయిస్తూ లాభాలను ఆర్జిస్తుండగా, వాటిని పండించితే రైతులకు మాత్రం మద్దతు ధరలు నిర్ణయించుకునే అధికారం లేకపోవడంతో వారికి కనీసం పెట్టుబడివచ్చే పరిస్థితి లేకుండాపోయింది. వరి మద్దతు ధర గత ఏడాది కంటే పెరిగింది క్వింటాలుకు కేవలం రూ.100 మాత్రమే. గత ఏడాది రూ.1,940 ఉండగా, ఇప్పుడు రూ.2,040 మద్దతు ధరగా ఉంది. మద్దతు ధర ప్రకటించిన వాటిల్లో గరిష్టంగా నువ్వులకు రూ.523 పెంచగా, కనిష్టంగా మొక్కజొన్నకు రూ.92 పెరిగింది. వ్యవసాయ ఉత్పత్తుల వ్యయం, ధరల కమిషన్ (సిఎసిపి) ప్రతీ ఏటా పంటలకు మద్దతు ధర ఎంత ఉండాలో నివేదికను ఇస్తుంది. ఇది అసమగ్రమే అయినా దీన్ని సైతం కేంద్రం పరిగణనలోకి తీసుకోవడం లేదు. 2022 నివేదికలో క్వింటా వరిధాన్యం పండించడానికి రైతుకు అయ్యే సమగ్ర ఖర్చుకు అదనంగా 50శాతం మేర మద్దతు ధరను ప్రకటించాలని స్పష్టం చేసింది. అయితే దీన్ని పట్టించుకోకుండా కేవలం ఉత్పాదకాలకు పెట్టే ఖర్చు, దానికి రైతు కుటుంబ శ్రమను మాత్రమే పరిగణలోకి తీసుకుని మద్దతు ధరను నిర్ణయించింది. క్వింటా సాధారణ రకం వరిధాన్యాన్ని ఉత్పత్తి చేయడానికి రైతుచేసే సమగ్ర వ్యయం రూ.1,805గా పేర్కొనగా, దానికి 50 శాతం కలిపి మద్దతు ధరను నిర్ధారిస్తే క్వింటా వరి ధాన్యం మద్దతు ధర రూ.2,707.50 అవుతుంది. కానీ ఉత్పాదకాలకు పెట్టే ఖర్చు, రైతు కుటుంబ శ్రమను కలిపి రూ. 1,360లనే ప్రామాణికంగా తీసుకుని క్వింటా వరికి రూ. 2,040 నిర్ణయించడంతో క్వింటాలుకు 667.50 రూపాయల మేర కోత పడుతోంది. ఎకరా నికి 20 క్వింటాళ్ల ధాన్యం దిగుబడి వస్తే రైతుకు రూ.13,350 నష్టం వస్తుంది. ఈ విధంగా ఈ ఖరీఫ్ సీజనులో ఆంధ్రప్రదేశ్‌లో వరి రైతులకు కలిగే నష్టం సుమారు రూ.5 వేలకోట్లు, తెలంగాణలో రూ.9,100 కోట్లు ఉంటుందని అంచనా. ఒక్క సోయా బీన్ మినహా మిగిలిన అన్ని పంటలదీ ఇదే పరిస్థితిగా ఉంది. పెసరలు క్వింటా సాగుకు రూ.10,217 వ్యయం అవుతుంటే మద్దతు ధర మాత్రం రూ. 7,755 ఉంది. గత ఏడాదితో పోలిస్తే పెసరకు మద్దతు ధర 6.5 శాతమే పెరిగింది. అలాగే కంది క్వింటా సాగుకు రూ.12,016 ఖర్చవుతుండగా, మద్దతు ధర రూ.6,600, వేరుశెనగకు రూ.6,615 రూపాయలు వ్యయం చేస్తుండగా, 5.4 శాతం రూ.5,850, జొన్నకు రూ.12,595 ఖర్చవుతుండగా, 8.4 శాతం రూ. 2,970, పత్తికి రూ.6,500 వ్యయం చేస్తుండగా, 6.1 శాతంగా రూ.6,080, మొక్కజొన్న పంటకు రూ.2,258 పెట్టుబడి పెడుతుండగా, 4.9 శాతంగా రూ.1,962 మద్దతు ధరలు ఉన్నాయి. అయితే సోయాబీన్ సాగుకు మాత్రం ప్రాధాన్యత నిచ్చింది. సోయాబీన్‌కు రూ.3,664 ఖర్చు చేస్తుండగా, 8.8 శాతం మేర మద్దతు ధరను రూ.4,300 ఉంది. ఈవిధంగా అత్యధికంగా సాగు చేసే పంటలకు నామమాత్రంగానే మద్దతు ధర ఉండటంతో ఈ ఖరీఫ్ రైతులకు ఎంత వరకూ కలిసొస్తుందనేది అనుమానమే అవుతోంది. ●

# పిల్లిపోరు,పిల్లిపోరు..

మహారాష్ట్ర

**ఎ.వి.వి ప్రసాద్**

ఉద్ధవ్ థాకరే, ఏక్‌నాథ్ షిండేల మధ్య నలుగుతున్న శివసేన పార్టీని తాజాగా వచ్చిన ఉప ఎన్నికలు కొత్త మలుపు తిప్పాయి. పార్టీ నాదంటే నాదని వారిద్దరు తన్నుకొంటున్న దశలో ఉపఎన్నిక రావడంతో, ఎవరు ఏ పేరుతో పోటీకి దిగాలనేసంశయం ఏర్పడింది. మా నాన్న స్థాపించిన పార్టీ గనుక నాకే చెందాలంటూ ఉద్ధవ్ హైకోర్టుకు వెళ్లారు. వారసత్వంగాపార్టీ తనకే చెందాలన్నది ఆయన డిమాండ్. అయితే మెజారిటీ శివసైనికులు తనతో ఉన్నందున పార్టీపై హక్కు తనకే ఉన్నదని షిండే పోరాటం. ఇద్దరూ కోర్టులో తేల్చుకుందామనుకుంటుండగా ఉపఎన్నిక రావడంతో పిల్లిపోరు, పిల్లిపోరు పిట్ట తీర్చిందన్నట్లుగా ఎన్నికల కమిషన్ వారిద్దరికి కొత్తపేర్లు, కొత్త గుర్తులు కేటాయించడంతో కథ కొత్త మలుపు తిరిగింది. వారిద్దరిలో ఎవరు శివసేనాధిపతులన్నది ఇక ఓటర్లు తేల్చవలసి ఉంది. అసలు శివసేన పేరుగాని, ఆ పార్టీ ఎన్నికల గుర్తు అయిన విల్లంబులను పక్కన పెట్టి ఆ రెండు వర్గాలకు కొత్త పేర్లను, కొత్త ఎన్నికల గుర్తులను ఇసి కేటాయించడంతో వారిప్పుడు కొత్తగా ఓటర్ల వద్దకు వెళ్లవలసిన పరిస్థితి ఏర్పడింది. కొన్ని దశాబ్దాల క్రితం బాల్‌థాకరే 1966లో శివసేన పార్టీ ఏర్పాటు చేసిన తర్వాత మహారాష్ట్రలోనే గాక, జాతీయంగా కూడా ఆ పార్టీ పలురికార్డులనే సృష్టించింది. పార్టీ స్థాపకుడుగా బాల్‌థాకరే చక్రం తిప్పినా, ముఖ్యమంత్రి పదవి కోసం ఆయన ఏనాడూ అర్రులు చాచలేదు. అయితే ఆయన మరణాంతరం పార్టీకి అధ్యక్షుడైన ఉద్ధవ్ ముఖ్యమంత్రి పదవికూడాస్వీకరించడంతో పార్టీలో క్రమంగా పెరిగిన వ్యతిరేకత చివరికి ముక్కలయ్యే పరిస్థితి తెచ్చిపెట్టింది. ఇప్పుడు అదికూడాదాటి, పార్టీపేరును కూడా ఎవరూ ఉపయోగించుకోలేని పరిస్థితి ఏర్పడడంతో వారిద్దరికి ఈ ఉపఎన్నికల నుంచే కొత్త చిక్కులు మొదలయ్యాయనిపిస్తుంది. మరో రెండు వారాలలో జరిగే అంధేరీ నియోజక వర్గం ఉపఎన్నిక, తర్వాత జరిగే ముంబయి కార్పొరే షన్ఎన్నికలే ఇప్పుడు ఉద్ధవ్, షిండే వర్గాలకు అసలైన పరీక్షలు. పార్టీ పేరు, విల్లంబుల గుర్తు తనకే వస్తాయని భావించిన ఉద్ధవ్ తొలుత ఆ విధంగానే ప్రచారబరిలోకి దిగారు. తాను అధికారంలో ఉన్న కారణంగా ఓటర్లు తనవెంటే ఉంటారని భావించిన షిండే ఇసి కూడా తనకేమద్దతు ఇస్తుందని భావించారు. అయితే రెండు వర్గాలను సమదూరంపెట్టి ఇసి చాలా తెలివైన నిర్ణయమేతీసుకొంది. నాలుగు నెలల క్రితం ఏక్‌నాథ్‌షిండే తిరుగుబాటులో శివసేనరెండుగా చీలిపోయింది. శివసేన, బిజెపి మధ్య పెరిగిన వైషమ్యాలు గతంలోనే ఆ రెండు పార్టీల మధ్య పొత్తును విచ్ఛిన్నం చేశాయి. సిద్ధాంత రీత్యా ఆ రెండు పార్టీలు అనేక విషయాలలో ఏకోన్ముఖంగా సాగుతూంటాయి.



ఉద్ధవ్ థాకరే

తొలుత అలాగే సాగినా, ఉద్ధవ్‌తో వచ్చిన విభేదాల వల్ల బిజెపి దూరం జరిగింది. అయితే శివసేనలో చీలికకు బిజెపియే కారణమనే అభిప్రాయం కూడా ఉంది. తర్వాత దానికి తగినట్లుగానే షిండే వర్గంతోకలిసి ప్రభుత్వం ఏర్పడింది. ఎక్కువసీట్లున్న బిజెపి, తక్కువసీట్లున్న షిండేవర్గంతో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసినా, సమస్యలు మాత్రం సహజీవనం చేస్తూనే ఉన్నాయి. పైకి అధికార దర్పంతో కనిపించినా, షిండేవర్గం భయపడుతూనే కాలం గడుపుతోంది. శివసేనపై అధికారం పూర్తిగా తనకు దఖలు పడితే ఆ ధైర్యంతో ఆయన కొన్ని కచ్చితమైన నిర్ణయాలు తీసుకోవచ్చు. కానీ శివసేనపార్టీ అటు ఉద్ధవ్‌కు వెళ్తుందో, లేక తనకువస్తుందో తెలియక సమతమవుతున్న షిండేకు ఇసి తీసుకొన్న తాజా నిర్ణయం కొత్త తలనొప్పిని తీసుకువచ్చినట్లుగానే కనిపిస్తోంది. ఎన్నికల కమిషన్ ఉద్ధవ్ థాకరే వర్గానికి 'శివసేన-ఉద్ధవ్ బాలా సాహెబ్ థాకరే'గా పేరు కేటాయించి, షిండేవర్గానికి, 'బాబా సాహెబంచి శివసేన'గా పేరు నిర్ధారించింది. ఉద్ధవ్ వర్గానికి కాగడా గుర్తుఇచ్చి, షిండేవర్గానికి రెండు కత్తులు, డాలు గుర్తు కేటాయించింది. వీటిలో ఉద్ధవ్‌వర్గానికి కేటాయించిన పేరు, గుర్తులు ఆకర్షణీయంగా ఉండడం, షిండే గ్రూపు పేరు, గుర్తులు కొంత ఇబ్బందికరంగా ఉండడంతో ఎన్నికల ఫలితం ఏవిధంగా ఉంటుందనే ఆలోచన మొదలైంది. అంధేరీ నియోజకవర్గం ఫలితం ఏవర్గానికి అనుకూలంగా వస్తే ఆ వర్గానికి పైచేయి అవుతుందనీ, వారిదే అసలు శివసేనగా కార్యకర్తలు భావించవచ్చనీ అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఈ కారణంగానే కొత్తపేరు, గుర్తుల పట్ల షిండే గ్రూపు అసంతృప్తితోఉన్నట్లు తెలుస్తోంది. అంధేరీ తూర్పునియోజకవర్గం ఉపఎన్నికలో ప్రధానంగా బలాబాలాలు తేల్చుకోనున్నవి ఈ రెండువర్గాలే. ఆ నియోజకవర్గం ఉపఎన్నిక అనడంకంటె, ఇది శివసేనరెండు వర్గాల బలపరీక్ష అనవచ్చు. విజయ దశమికి ఉద్ధవ్, షిండేవర్గాలు పోటాపోటీ ప్రదర్శనలు జరిపినప్పుడే ఉపఎన్నిక చాలారసవత్తంగా ఉంటుందనే విషయం అందరికి అర్థమైంది. ఉద్ధవ్‌వర్గానికి చెందిన ఎమ్మెల్యే మరణించడంతో ఆయన భార్యనే బరిలోకి దింపారు. అయితే ఆమె పోటీ చివరివరకు సందిగ్ధంగానే ఉంది. ఆమెపోటీలోకి దిగకుండా షిండేవర్గంఎన్ని అవరోధాలు కల్పించాలో అన్నీకల్పించినా, చివరకు హైకోర్టు జోక్యంతో లతికె పోటీ ఖాయమైంది. ఇది ఉద్ధవ్‌కుకొంత ఆశాజనకంగా కనిపించింది. ఆమె విజయం సాధిస్తే తనగ్రూపు బలోపేతమవుతుందని థాకరే ఆలోచన. ఆ సీటు తమదేఅయినా షిండేగ్రూపు విజయం సాధిస్తే లెక్కలుమారుతాయని ఆయన భావిస్తున్నారు. మరాఠా రాజకీయాలను అర్థశతాబ్దంపైగా శాసించిన బలమైన పార్టీ ఇవాళ ఉనికిని నిరూపించుకోవలసిన పరిస్థితి ఏర్పడింది. అంధేరీలో సాధించే విజయంఏగ్రూపుకైనా, శివసేన భవిష్యత్ కార్యాచరణకు అదే దారిచూపుతుంది. అంధేరీ విజయం షిండేగ్రూపునకు మారితే శివసైనికులు మరింత ఎక్కువగా ఆవైపుచూడవచ్చు. ఏదిఏమైనా ఈ ఎన్నికల రెండువర్గాలకు తొలి బలపరీక్ష. పిల్లిపోరు, పిల్లి పోరును ఈ ఉపఎన్నిక పరిష్కరిస్తుందనడంలో ఎటువంటి సందేహం లేదు. ●

# 'నాటో' వ్యూహాలకు పుతిన్ చెక్!

రష్యా

**గన్ని మోహన్**

నాటో సభ్యత్వం కోసం దరఖాస్తు చేసిందన్న ఒకే ఒక్క అక్కసుతోనే ఉక్రెయిన్‌పై దాడికి పూనుకున్న రష్యా గడచిన ఏడెనిమిది నెలలుగా విధ్వంసం సృష్టిస్తున్న సంగతి తెలిసిందే. ఉక్రెయిన్ నుంచి రష్యా స్వాధీనంలో ఉన్న క్రిమియాకు వెళ్లేందుకు ఏర్పాటు చేసిన అతిపొడవైన వంతెనను పేల్చివేసిందన్న కక్షతో ఇపుడు రష్యా అధ్యక్షుడు పుతిన్ తన అసలు నియంతృత్వ ధోరణిని ప్రదర్శించారు. రాజధాని నగరం క్యీవ్‌పై ఇరాన్ తయారీ డ్రోనుల, బాంబులు, క్షిపణులతో మోతమోగిస్తున్నారు. ఒకదశలో ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోదిమిర్ జెలెన్‌స్కీ అధ్యక్ష భవనంపైనా దాడులు జరిగాయని, ఉక్రెయిన్ అధ్యక్షుడి పరిస్థితిపై సర్వత్రా ఉత్కంఠ నెలకొన్న తరుణంలో జెలెన్‌స్కీ విడుదల చేసిన విడియోతో కొంతమేర ప్రపంచానికి ఊరట లభించింది. నాటో సైనిక కూటమిపైనా, అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్ ఇతర యూరోపియన్ దేశాల కూటమిపైనా రష్యా అధ్యక్షుడు ఇపుడు ఒంటికాలిపై లేస్తున్నారు. ఈ దేశాల మద్దతులేకుండా ఉక్రెయిన్‌ను ఏనాడో తన ఆధీనంలోకి తెచ్చుకునేవాడినన్న భావనలో ఉన్నారు. ఇప్పటికీ యుద్ధంలో స్వాధీనం చేసుకున్న ప్రాంతాలను మళ్లీ ఉక్రెయిన్ స్వాధీనం చేసుకుంటున్న తరుణంలో హఠాత్తుగా మొత్తం నాలుగు నగరాలను రష్యాలో విలీనం చేసుకున్నట్లుప్రకటించిన పుతిన్ ఈ ప్రాంతాలపై దాడులకు పూనుకుంటే రష్యాతో యుద్ధం చేసినట్లే భావిస్తామని ప్రకటించి ప్రపంచాన్ని మరోసారి ఆశ్చర్యానికి గురిచేసారు. ఉక్రెయిన్‌లో ఉన్న లుహాన్స్క్, డోనెట్స్క్, ఖెర్సన్, జపోరిజ్జియా ప్రాదేశిక ప్రాంతాలను రష్యాలో విలీనం చేసేసుకున్నారు. 2014లో ఉక్రెయిన్ నుంచి సైనిక చర్యతోనే క్రిమియాను కూడా కలుపుకున్న పుతిన్ ఇపుడు ఉక్రెయిన్‌పై మొత్తం పట్టుసాధించేందుకు తన శాయాశక్తులు ఒడ్డుతున్నారు. అతిచిన్న స్వతంత్ర దేశంగా భాసిల్లుతున్న ఉక్రెయిన్‌పై ఇంత అమానుష దాడికి ఎందుకు? ఉక్రెయిన్‌పై పుతిన్‌కు ఉన్న కక్ష దేనికి? అవసరమైతే అణుయుద్ధం తప్పదన్న భావనను పాశ్చాత్యదేశాలకు పరోక్షంగా హెచ్చరికలు జారీచేయడం వెనుక ఆంతర్యం ఏమిటి అన్న అంశాలు ఇపుడు ఎవ్వరికీ అంతుబట్టకపోయినా ఉక్రెయిన్ నాటోలో సభ్యత్వం తీసుకుంటే రష్యా భౌగోళిక సార్వభౌమత్వానికి విఘాతం కలుగుతుందన్న ఏకైక భావనతోనే ఇలా వ్యవహరిస్తోంది. ఇప్పటికే నెదర్లాండ్స్, ఫిన్‌ల్యాండ్, స్వీడన్ దేశాలు సభ్యత్వం కోసం దరఖాస్తు చేసాయి. పొరుగున ఉన్న దేశాలు వ్యతిరేకించినా నాటో సభ్యత్వానికి ఈ దేశాలకు సానుకూలత లభించింది. ఇపుడు ఉక్రెయిన్ పట్ల



పుతిన్

నాటోసైతం సైనికసాయం, ఆర్థికసాయం, రక్షణసాయం అందిస్తున్నప్పటికీ సభ్యత్వం ఎందుకు అనుమతించడం లేదన్నది ఎవ్వరికీ అంతుబట్టడంలేదు. ఇక సభ్యత్వం మాట అటుంచితే చైనా తరహాలోనే మిత్రదేశంగా ఉన్న రష్యా అధ్యక్షుడికిసైతం ఇపుడు సామ్రాజ్య విస్తరణ కాంక్ష పెరిగిందా? అన్న అనుమానాలు కలుగుతున్నాయి. పాత రష్యా కూటమిని పునరుద్ధరించే పనిలో ఉన్నట్లు తెలుస్తోంది. ఇందుకోసం ఉక్రెయిన్ తర్వాత మరే ఇతర దేశాలపై రష్యా ఫోకస్ ఉంటుందన్నదే ఇపుడు అందరినోటా నలుగుతున్న ప్రశ్న. అదే జరిగితే ప్రపంచ విపత్తుకు దారితీస్తుంది. ప్రపంచ దేశాల్లో మరింత ఆందోళన పెరుగుతుంది. ద్రవ్యోల్బణం పెరుగుదల, ఆర్థికవ్యవస్థలు కుప్పకూలడం వంటివి మనం మరోసారి చవిచూడాల్సి ఉంటుందని ఆర్థికరంగ నిపుణులు హెచ్చరికలు చేస్తున్నా పుతిన్ మాత్రం తనధోరణిని తాను వీడటంలేదు. ఇపుడు తాజాగా నాటో బలగాలు ఉక్రెయిన్‌కు మద్దతుగా యుద్ధంలో పాల్గొంటే అదిప్రపంచ విపత్తుకు దారితీస్తుందని చెప్పడంతోపాటు ఉక్రెయిన్‌పై యుద్ధం కొనసాగించడంలో తనకు ఎలాంటి పశ్చాత్తాపం లేనేలేదని స్పష్టం చేయడం వంటివి చూస్తే ఉక్రెయిన్‌ను మొత్తం తన గుప్పిట్లోకి తీసుకునే లక్ష్యంతోనే ఉన్నట్లు తెలుస్తోంది. పైకి మాత్రం ఉక్రెయిన్‌ను నాశనం చేయడం రష్యా లక్ష్యం కాదని చెపుతున్న పుతిన్ నలువైపులా దాడులతో ఉక్రెయిన్‌ను ధ్వంసం చేస్తున్నారన్నది నిర్వివాదాంశం. ఉక్రెయిన్‌లోని కొన్ని భాగాలను రష్యా విలీనం చేసుకున్న తర్వాత జెలెన్‌స్కీ నాటోకోసం మళ్లీ దరఖాస్తు చేయడంతో ఖచ్చితంగా నాటోవైపు నుంచి తనకు ముప్పు ఉంటుందని భావించిన రష్యా అధ్యక్షుడు నాటో సైనిక కూటమితోపాటు పశ్చిమ దేశాలకు సైతం తీవ్రస్థాయి హెచ్చరికలు చేస్తున్నారు. ఇందులో భాగమే నాటో యుద్ధంలోకి వస్తే ప్రపంచ విపత్తు అన్న ప్రకటన. అంతేకాకుండా ఈ హెచ్చరికలతోపాటు ఇప్పటికే అగ్రరాజ్యాలకు ఉక్రెయిన్‌పై సైనిక చర్యకు పశ్చిమ దేశాల మద్దతును ఉపసంహరించకుంటే అవసరమైతే రష్యా రక్షణకు అణుయుద్ధం అయినా తప్పదని సంకేతాలిచ్చారు. హిరోషిమా, నాగసాకి అణు విధ్వంసం మరోసారి గుర్తుకు తెస్తున్నట్లుగా పుతిన్ వైఖరి ఉంది. ఎవరు ఎలాపోయినా సరే తనపని తాను చేయాల్సిందే, తనలక్ష్యం తాను సాధించాల్సిందే అన్నట్లుగా ఉంది ప్రస్తుతం పుతిన్‌వైఖరి. ఇపుడు ఉక్రెయిన్‌పై చేస్తున్న యుద్ధం ఒకవిధంగా చెప్పాలంటే నాటోకు వ్యతిరేకంగా చేస్తున్న యుద్ధంగానే పరిగణించాల్సి వస్తోంది. అదే జరిగితే నాటో ఇక ప్రత్యక్ష కార్యాచరణకు దిగక తప్పదన్నది జగమెరిగిన సత్యం. ఏది ఎలా ఉన్నా ప్రపంచంలో ఎక్కడో ఉన్న ఒక చిన్న దేశంపై రష్యా సాగిస్తున్న యుద్ధకాండను ప్రపంచదేశాలు ముక్త కంఠంతో ఖండించడం కంటే ఉక్రెయిన్‌కు మద్దతుగా మొత్తం కదిలిరాకుంటే ఏడెనిమిదినెలలుగా సాగుతున్న ఈ యుద్ధకాండ మరికొంతకాలం కొనసాగక తప్పదు. అదే జరిగితే ఉక్రెయిన్‌ను రష్యా భూస్థాపితం చేయాలనుకుంటున్నదని ఆదేశ అధ్యక్షుడు జెలెన్‌స్కీ చేస్తున్న వ్యాఖ్యలకు మరింత బలం చేకూరినట్లవుతుంది. ●

# అంగన్‌వాడీలపై తగ్గుతున్న పర్యవేక్షణ

**డా.యం.సురేష్‌బాబు**

రాష్ట్రాలలో సుపరిపాలన అందించడానికి వినూత్న పథకాలు ప్రవేశపెడుతున్నామని చెబుతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆచరణలో అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నాయి. కొన్నిరాష్ట్రాల్లో ప్రభుత్వశాఖల్లో అవినీతిని అంతం చేసేందుకు ఐఐఎం అహ్మదాబాద్ మధ్య అవగాహన ఒప్పందాలు కుదుర్చుకున్నారు. అవినీతిరహిత పాలన అందించేందుకు సూచనలు, సలహాలు ఇవ్వడానికి ఇలాంటి కన్సల్టెన్సీలకు కోట్లు ఖర్చుపెడుతున్నారు. కిందిస్థాయి నుంచి పై స్థాయి వరకు అన్నిప్రభుత్వశాఖల్లో ఎక్కడెక్కడ అవినీతి జరుగుతోంది? ఎక్కడ ఆస్కారం ఉంది? దాన్ని కంట్రోల్ చేయడానికి ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలు ఏమిటి? ఇలాంటి అంశాలపై ఎక్కడో కూర్చొని ఒక రిపోర్టు ఇవ్వడం జరుగుతుంది. ప్రభుత్వం చెల్లించాల్సిన బిల్లులు, సంక్షేమం కోసం విడుదల చేయాల్సిన నిధులలో తీవ్ర జాప్యం జరుగుతున్నా పట్టించుకునేవారు కరవయ్యారు. 34 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో 33.23 లక్షల మంది పౌష్టికాహార లోపంతో బాధపడుతున్నారని పోషక ట్రాక్‌యాప్‌లో పొందుపరచిన సమాచారం. అంతేకాకుండా గర్భస్థ శిశువుతో పాటు తల్లుల మరణాలు కూడా ఎక్కువగా ఉన్నాయి. మూడు పూటలు పిల్లలకు సరిపడ తిండిలేక న్యూమోనియాతో బాధపడుతూ 28.9 శాతం పిల్లలు ప్రతియేటా చనిపోతున్నారు. గర్భిణీ స్త్రీలు పౌష్టికాహార లోపంతో శరీరంలో కాల్షియం, ఐరన్ లోపం వల్లప్రసవం కాకుండా 32శాతంమంది చనిపోతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో నిరుపేదలు పిట్టల్లా రాలిపోతున్నారు. అయినప్పటికీ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలు పేదలకు పూర్తిస్థాయిలో ఆదుకోవడం లేదని తెలుస్తోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహాయంతో ప్రజాపంపిణీ వ్యవస్థద్వారా మన రాష్ట్రంలో రూపాయికే కిలోబియ్యం పంపిణీ చేస్తున్నామని, దీనివల్ల ఆకలి చావులను నివారించవచ్చునని ప్రభుత్వం చెబుతున్నది. కానీ రూపాయికి కిలో బియ్యం పంపిణీ చేసినప్పటికీ వాటికితోడు నిత్యావసర వస్తువులు అందుబాటులో లేవు. పైగా రాష్ట్రవ్యాప్తంగా 49 శాతం మంది కుటుంబాలకు మూడు పూటలతిండి దొరకడం లేదని సమాచారం. ఒకవేళ దొరికినా అన్నం కారంపొడి వేసుకొని తింటున్నారని పలు అధ్యయన నివేదికల్లో బయటపడింది. దీంతో ఆయా కుటుంబాలుపౌష్టికాహార లోపంతో బాధపడుతున్నట్లు తెలిసింది. అంగన్‌వాడీ కేంద్రాల్లో కూడా పిల్లలకుసరైన పోషక విలువలున్నఆహారం అందించడం లేదని తేలింది. చాలావరకు అంగన్ వాడీ కేంద్రాలు పెద్దగా నడవడం లేదని, ఈ కేంద్రాలకు సరఫరా చేసే ఆహారంలో నాణ్యత లేదని పలువురు ఆరోపించారు. ఐసిడిఎస్ ప్రాజెక్టు మితిమీరిన అవినీతిఉండటంవల్ల గర్భిణీలు, పిల్లలకు పౌష్టికాహారం అందక మృత్యువాత పడుతున్నారని తెలిసింది. దేశం అభివృద్ధి చెందాలంటే ప్రజలు ఆరోగ్యంగా ఉండాలనేది అక్షరసత్యం. ఆరోగ్యవంతమైన ప్రజలు ఉన్నప్పుడే ఆరోగ్యవంతమైన సమాజం, రాష్ట్రం, దేశం ఉంటుంది. అందరూ ఆరోగ్యంగా ఉండాలంటే ఆహారమే ప్రధానపాత్ర పోషిస్తోంది. పోషకాహారం, ఆహారం ఈ రెండూ కవల పిల్లల వంటివి. శరీరం విధులు నిర్వహించేందుకు కావాల్సినశక్తిని అందిస్తూ ఎదుగుదలకు, ఆరోగ్యంగా ఉండటానికి, రోగాలతో పోరాడటానికి అవసరమైన శక్తినిఅందించేనిజమైన పోషకాహారం. ఎదిగే వయసులో తగినంత పోషకాహారం లభించకపోతే ఆ ప్రభావం జీవితాంతం ఉంటుంది. పిల్లలకు శరీర పెరుగుదల చాలా ఎక్కువగా ఉంటుంది. కనుక వారి ఆహారం పట్ల ప్రధానశ్రద్ధపెట్టాలి. పోషకాహార లోపంగల పిల్లలకు రెట్టింపు ఆహారం ఇవ్వాలి. మన పిల్లలు పోషకాహారలోపం లేకుండా ఉన్నప్పుడే మనదేశం మంచి ఆరోగ్యకరమైన దేశంగా అభివృద్ధి చెందుతుంది. బడికివెళ్లే వయసు కంటే ముందున్న శైశవ దశలో పిల్లలు ఎక్కువగా పోషకాహార లోపం, అనారోగ్యానికి గురయ్యే అవకాశాలు ఉంటాయి. వీరిలో పోషకాహారలేమి, అంటువ్యాధులను ఆకర్షిస్తాయి. పోషకాహారలోపం ఉన్నప్పుడు అంటురోగాల తీవ్రత ఎక్కువగా ఉంటాయి. పోషకాహార లోపం వల్ల పల్లెల్లో ఎక్కువగా డయేరియా, శ్వాసకోశ వ్యాధులు వచ్చే అవకాశాలున్నాయి. అంతేగాక పోషకాహార లోపం వల్ల రక్తహీనత, పొంగు, ఆటలమ్మ మొదలైన అంటువ్యాధుల బారిన పిల్లలు పడతారు. శరీరానికి కావాల్సినపోషకాలు, పిండిపదార్థాలు, మాంసకృతులు, కొవ్వు, విటమిన్లు, ఖనిజ లవణాలు, వీటితోపాటు శరీరానికి నీరు కూడా ఎంతోఅవసరం. అంగన్‌వాడీ కేంద్రాలకు సప్లయ్ చేస్తున్న బాలామృతం, అటుకులు, జొన్నపిండి, రాగిపిండి, చిక్కీ, బెల్లం ఖర్జురాలు, పాలు, గుడ్లు అన్నీ సెంట్రలైజ్డ్ ప్రొక్యూర్మెంట్ ద్వారా



ఆరునెలల క్రింద సేకరించి వీటిని ప్రాసెస్ చేసి ప్యాకెట్ల ద్వారా సరఫరా చేస్తున్నారు. వీటి షెల్ఫ్‌టైమ్ చాలా తక్కువ. మారుమూల గ్రామాలకు చేరేలోపు ఇవి ఎక్స్పైయిర్ అవుతున్నాయి. అంగన్ వాడీ టీచర్లకు 2017నుండి ఇప్పటిదాకా ట్రావెలింగ్ అలవెన్సులు ఇవ్వలేదు. ఇక వంట చేయడానికి ప్రతి పిల్లవాడికి రూపాయి, గర్భిణీ స్త్రీలకు రెండు రూపాయల పావలా ఇస్తున్నామని చెప్పి సంవత్సరాలు దాటినా ఇంతవరకు ఒక్క రూపాయి విడుదల చేయలేదు. తెలంగాణ రాష్ట్రంలో సుమారు 35వేల568 అంగన్ వాడీల్లో 12824 అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి. 2021 ఏప్రిల్ నుంచి సుమారు 33 కోట్ల రూపాయల అద్దె బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయి. దీంతో సంబంధిత యజమానులు తమ భవనాలు ఖాళీచేయాలని ఒత్తిడి చేస్తున్నారు. ఇదే విషయం అధికారులకు చెబితే క్రమశిక్షణ అతిక్రమణ, విధుల్లో నిర్లక్ష్యం పేరిట మెమోలు జారీచేస్తామని హెచ్చరించడంతో వెనక్కు తగ్గుతున్నారు. రాష్ట్రంలోని అంగన్‌వాడీ కేంద్రాలకు అద్దెకష్టాలు ఎదురవుతున్నాయి. నెలలతరబడి అద్దె నిధులు రాకపోవడంతో అంగన్ వాడీ కేంద్రాలు కొనసాగుతున్న భవనయజమానులు ఖాళీ చేయాలని ఒత్తిడిచేస్తున్నారు. బాలింతలు, గర్భిణులు, పిల్లలకు పౌష్టికాహారానికి ఆటంకం కలగకుండా కొంత మంది అంగన్‌వాడీసిబ్బంది తమ వేతనాల నుంచి అద్దెలు చెల్లిస్తున్నారు. అంగన్‌వాడీకేంద్రాల నిర్వహణకు అదనపు నిధులు ఇవ్వాలంటూ ఇప్పటికే ఆర్థికశాఖకు ప్రతిపాదనలు పంపినా నేటికీ ఆమోదం లభించలేదు. అంగన్ వాడీలను దగ్గర్లోని ప్రభుత్వ, పరిషత్ పాఠశాలలకు మార్చాలని ఇటీవల ప్రభుత్వం నిర్ణయించింది. అద్దె భవనాల్లో అంగన్‌వాడీ కేంద్రాలకు బదలీల్లో తొలి ప్రాధాన్యం ఇవ్వాలని ఇటీవల మంత్రి ఆధ్వర్యంలోని ఉన్నతస్థాయి కమిటీ సూచించింది. పాఠశాలలోనే ఒక గదిని అంగన్‌వాడీ కేంద్రానికి కేటాయించాలని తెలిపింది. ఒకే గదిలోవంట, పిల్లలకు ఆటపాటలు సాధ్యంకాదని, బాలింతలు, గర్భిణులు దూరంగా ఉన్న పాఠశాలలకు రాలేరని అంగన్ వాడీ సిబ్బంది పేర్కొంటున్నారు. కేంద్రాలకు శాశ్వత భవనాలు నిర్మించి, ఆధునిక హంగులతో పిల్లలకు అవసరమైన పరికరాలు అందుబాటులో ఉంచాలని కోరుతున్నారు. ఐసిడిఎస్ అక్రమార్కులకు కల్పతరువుగా మారింది. పథకాలలో అంతులేని అవినీతి కొనసాగుతోంది. తొలి నుంచి ఈ పథకాలను కొందరు ఆదాయ వనరులుగా మార్చుకొని దోపిడీ చేస్తున్నారు. నాసిరకం పౌష్టికాహారం సరఫరా చేయడంతోపాటు కుళ్లినగుడ్లు, కాలంచెల్లిన పాలు పంపిణీ చేసి కాసులు దండుకుంటున్నారు. గర్భిణులు, బాలింతలు, పిల్లల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. చివరకు ఈ అక్రమాలకు అడ్డుకట్ట వేయాల్సిన అధికారులు సైతం వంతపాడుతుండడంతో అక్రమార్కులు మరింత బరితెగించి దోపిడీ సాగిస్తున్నారు. గర్భిణులు, బాలింతలు, పిల్లలకు పౌష్టికాహారం అందించి ఆరోగ్యంగా ఉంచాలని ప్రభుత్వం ఐసిడిఎస్ ద్వారా ఈ పథకాలు తీసుకొచ్చింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇందుకోసం కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నాయి. రెండు తెలుగు రాష్ట్రాల్లో పాల సరఫరాకే యేటా రూ.82కోట్లకుపైగా వ్యయం చేస్తున్నారంటే ఏస్థాయిలో అంగన్‌వాడీపథకాలకు ప్రాధాన్యత ఉందో తెలుస్తుంది. పౌష్టికాహారం కింద ప్రస్తుతం పోషకాహార కిట్లు పంపిణీ చేస్తున్నారు. ఒక కేజీ అటుకులు, ఒక కేజీ రాగిపిండి, ఒక కేజీ జొన్నిపిండి, పావుకిలో బెల్లం, పావుకిలో కర్జూరం, వేరుశనగ బర్ఫీలు అందచేస్తున్నారు. ఈసరుకులను కాంట్రాక్ట్ ఏజెన్సీ సరఫరాచేస్తోంది. అయితే నాసిరకం సరకులు సరఫరా చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అటుకులు దుర్వాసనవస్తున్నాయని, తినలేకపోతున్నామని పిల్లలు గర్భిణీలు అంగన్‌వాడీ వర్కర్ల వద్ద వాపోతున్నారు. అయినా వాటిని ఉన్నతాధికారులు పట్టించుకోవడం లేదు. దీంతో ఆ నాసిరకం సరుకులనే లబ్ధిదారులు తీసుకొని తినాల్సివస్తుంది. కొందరైతే కొన్ని సరుకులు తినలేక పశువులకు వేస్తున్నట్లు కూడా ప్రచారం జరుగుతోంది. చాలా గ్రామాల్లో అంగన్‌వాడీ కేంద్రాలు కాలం చెల్లిన బాలామృతం చెత్తకుండీలలో పడేయడం జరుగుతోంది. కోడిగుడ్లు, పాల సరఫరాలోను అనేక అక్రమాలు, అవినీతి జరుగుతున్నాయని తెలుస్తోంది. ఒక్కో లీటర్ రూ.37తో కొనుగోలుచేసి సరఫరా చేస్తున్నారు. అనేక కేంద్రాలలో కాలంచెల్లిన పాలను అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా లబ్ధిదారులకు అందచేస్తున్నారు. పర్యవేక్షణ అధికారులు ప్రేక్షకపాత్ర పోషిస్తుండడంపై తీవ్రవిమర్శలు వ్యక్తంఅవుతున్నాయి. కేవలం అంగన్ వాడీ సిబ్బందిని బలిపశువులని చేసి కాంట్రాక్టర్‌లను వదిలేస్తున్నారన్న ఆరోపణలు లేకపోలేదు. ఉన్నతాధికారులు సైతం ఈ అక్రమ వ్యవహారాలపై పూర్తిస్థాయిలో దృష్టి సారించకపోవడం వల్ల అంగన్‌వాడీ పథకాలలో అంతులేని అవినీతి యధేచ్ఛగా సాగుతోందన్న ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. ●

# పుట్టిన వెంటనే ఇకపై ఆధార్, బర్త్‌సర్టిఫికెట్!

**న్యూఢిల్లీ, అక్టోబరు 15:** ఆధార్‌వ్యవస్థను మరింత విస్తృతం చేసేపనిలో భాగంగా యుఐడిఎ సంస్థ ఇక పుట్టిన వెంటనే ఆధార్ నమోదు, ధృవపత్రం జారీచేసేందుకు సిద్ధం అవుతోంది. ఆధార్‌కార్డు అంటే ఈరోజు మన సాధారణ గుర్తింపు, బ్యాంకింగ్ అవసరాల నుంచి ప్రభుత్వ పథకాల దాకా దేనికైనా ఆధార్ కావాల్సిందే.




దేశ వ్యాప్తంగా ఆధార్‌నమోదును విస్తృతంగా చేపట్టిన కేంద్ర ప్రభుత్వం అటు కొత్తగా సంస్కరణలు తీసుకువచ్చింది. కొత్తగా జన్మించే శిశువులకు ఆధార్ నమోదు విష యంలో ఇబ్బందులు పడకుండా బర్త్ సర్టి ఫికేట్లతోపాటే ఆధార్ నమోదుచేసేలా చర్యలు చేపట్టింది. ఇప్పటికే 16 రాష్ట్రాల్లో పిల్లలకు బర్త్‌సర్టిఫికేట్‌తోపాటే ఆధార్ నమోదుచేసి ఇచ్చేందుకు ఏడాదికింద తొలుత పైలట్‌ప్రాజెక్టును చేపట్టిన కేంద్ర ప్రభుత్వం తర్వాత వివిధ రాష్ట్రాలకు విస్తరించుకుంటూ వచ్చింది. ఇప్పటివరకూ సుమారు 16 రాష్ట్రాల్లో ఈవిధానం అమలుచేస్తుంటే త్వరలోనే మొత్తంగా దేశంలోని అన్ని రాష్ట్రాలు కేంద్రపాలితప్రాంతాల్లో పూర్తిస్థాయిలో అమలుచేయాలని కేంద్రం నిర్ణయించింది. ఈమేరకు విశిష్ట గుర్తింపుప్రాధికారసంస్థయుఐడిఎఐ ఏర్పాట్లుచేసింది. ప్రస్తుతం ఐదేళ్లలోపు వయసు ఉన్న పిల్లలకు ఆధార్‌నమోదుకోసం ఎలాంటి బయోమెట్రిక్ తీసుకోవడంలేదు. తల్లితండ్రుల ఆధార్‌నంబర్లు, చిరునామాలు పిల్లల ఫోటోనుమాత్రమే తీసుకుంటున్నారు. శిశువులకు ఆధార్‌విషయంలోనూ ఇదేవిధానాన్ని అనుసరించనున్నారు. బర్త్‌సర్టిఫికేట్ ఇచ్చే సమయంలోనే తల్లితండ్రుల ఆధార్‌తీసుకుని ఆ వివరాలు ఆధారంగా చిన్నారులకు ఆధార్‌జారీ చేయనున్నారు. పిల్లలు ఐదేళ్ల వయసుకు వచ్చాక బయోమెట్రిక్ నమోదుచేయించాల్సి ఉంటుంది. మళ్లీ 15 ఏళ్ల వచ్చాక బయోమెట్రిక్ వివరాలను విధిగా అప్‌డేట్‌చేసుకోవాలి.

# మూడోసారి అధ్యక్ష పదవి కోసం జిన్‌పింగ్ తహతహ



## నేడు చైనా కమ్యూనిస్టు పార్టీ సర్వ ప్రతినిధుల సభ

**బీజింగ్, అక్టోబరు 15:** చైనా కమ్యూనిస్టుపార్టీ సమావేశాలనుంచే ప్రస్తుత అధ్యక్షుడు జిన్‌పింగ్ మూడోసారి ఎన్నికయ్యేందుకు సన్నాహకాలు అన్నీ పూర్తి అయ్యాయి. ఐదేళ్లకోసారి జరిగే చైనా కమ్యూనిస్టుపార్టీ (సిపిసి) 20వ విడత సమావేశంలో ఆదివారంనుంచి ప్రారంభం అవుతున్నాయి. ఇప్పటికే ఈనెల 12వ తేదీ 400 మంది ప్రతినిదులతో జరిగిన అంతర్గత సమావేశంలోనే జిన్‌పింగ్‌మూడోసారి అధ్యక్షుడయ్యేందుకు అవసరమైన అన్ని ప్రామాణికాలపైనా చర్చలుజరిపారు. 2012నుంచి అధికారపగ్గాలు చేపట్టిన జిన్‌పింగ్ తనకు అనుకూలంగా రాజ్యాంగసవరణలు కూడా చేసేసారు. 2018లో పార్టీలో రెండుపర్యాయాలకంటే అధ్యక్షపదవి ఏ ఒక్కరూ చేయకూడదన్న నిబంధనను సవరించుకుని తనకు అనుకూలంగా మార్చుకున్నారు. చైనాలో అవినీతిపై ఉక్కుపాదం పేరిట జిన్‌పింగ్‌చేపట్టిన అవినీతి వ్యతిరేక జాతా అనేక మంది రాజకీయ ప్రత్యర్థులను అణిచివేసేందుకు జిన్‌పింగ్ ఉపయోగించారు. ఈ దశాబ్దకాలంలో సుమారు 48 లక్షలమంది అధికారులు సిబ్బందిపై చర్యలు తీసుకున్నారు. ఉన్నతస్థానాల్లో తనకు అనుకూలమైనావారిని నియమించుకోవడం, తనకు ప్రతికూలంగా ఉన్నవారిని అవినీతివిచారణ కేసులతో జైళ్లపాలు చేసారన్న ఆరోపణలు జిన్‌పింగ్ ఎదుర్కొన్నారు. ప్రపంచదేశాల్లో తిరుగులేని నేతగా జిన్‌పింగ్ కొనసాగుతున్నా స్వదేశంలో మాత్రం నిరసనలు ఎదుర్కొంటున్నారు. జీరో కొవిడ్‌పాలసీ వల్ల దేశంలో ఆర్థికవ్యవస్థ మందగించిందని, నిరుద్యోగం 19శాతానికిపెరిగిందన్న విమర్శలు వెల్లువెత్తాయి. భావప్రకటనా స్వేచ్ఛను అణిచి వేయడం, మీడియాను కూడా తన అధీనంలోకి తెచ్చుకోవడం వంటి చర్యలతో జిన్‌పింగ్ చైనాలో అత్యంత క్రూరంగా వ్యవహరించారని పరిశీలకుల అంచనా. ప్రస్తుతం 69 ఏళ్ల జిన్‌పింగ్‌తోపాటు ఇప్పటి వరకూ కొనసాగిన అందరు ఉన్నత స్థాయి నాయకులను కొనసాగిస్తారని అంచనా. ఆయనతోపాటు నెంబర్‌టూగా ఉన్న లి కెకియాంగ్‌కూడా మళ్లీ అధికారంలోకి వస్తారు. విదేశాంగమంత్రి వాంగ్‌యిని మాత్రం మారుస్తారన్న ప్రచారంజరుగుతోంది. చైనా రాజధానికి వాయవ్యంవైపున ఉన్న వంతెన మార్గాల్లో జిన్‌పింగ్‌కు వ్యతిరేకంగా బ్యానర్లను వేలాడదీసారు. కొవిడ్‌పాలసీపైనా, మరికొన్ని అంశాలపై జిన్‌పింగ్‌కు వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలురాసారు. హైదియన్ జిల్లాలోని వంతెనపై ఈ బ్యానర్లు దర్శనమిచ్చాయి. యూనివర్సిటీలకు కేంద్రంగా ఉన్న ఈ జిల్లాలో ఆహారం, కొవిడ్‌పరీక్షలే కాదని, సంస్కరణలు ఎంతమాత్రం సాంస్కృతిక విప్లవం కాదని, స్వేచ్ఛ అణచివేయడం కాదని, లాక్‌డౌన్లు స్వతంత్రతపై ఉక్కుపాదానికి నిదర్శనమని అనానరు. ఒక నాయకుడికి హుందాతనం కల్లబొల్లి హామీలు, అవాస్తవాలు కాదని, పౌరులు బానిసలు కాదన్న పేరిట నినాదాలురాసిన బ్యానర్లు లెక్కకుమించి వేలాడదీసారు. జీరోకొవిడ్‌పాలసీకి వ్యతిరేకంగాను, జిన్‌పింగ్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తున్న బ్యాటరీ ఆధారిత లౌడ్‌స్పీకర్లు అనేకచోట్ల కనిపించాయి. ఈ సంఘటనలతో బీజింగ్‌లో భద్రతా చర్యలను మరింతపెంచారు. బీజింగ్‌లోని కొన్ని ప్రాంతాలను ఒకవిధంగా షట్‌డౌన్‌చేసారు. అనేక ఓవర్‌పాస్‌లవద్ద లెక్కకుమించిన పోలీసులు మొహరించారు. అవినీతినిర్మూలన కార్యాచరణకింద ఈ దశాబ్దంలో లక్షలాదిమందిపై చర్యలు తీసుకున్న జిన్‌పింగ్ ఆరుగురు సీనియర్ సెక్యూరిటీ అధికారులకు మరణ శిక్షను కూడా విధించారు. వారిలో ఒక మాజీ న్యాయశాఖమంత్రికూడా ఉన్నారు. దీనికితోడు ఇపుడు చైనాపై అమెరికాతోపాటు యూరోపియన్ యూనియన్ దేశాలు కూడా గుర్రుగా ఉన్నాయి. భారత్, జపాన్‌తోపాటు ఈ దేశాలనుంచి కూడా ఎదురవుతున్న నిరసన ఇపుడు చైనా సార్వభౌమత్వానికిసైతం మచ్చతెచ్చేదిగా ఉందని కొందరిలో భావన కలుగుతోంది. రాజ్యాంగసవరణల ద్వారా జిన్‌పింగ్ అవసరమైతే శాశ్వత అధ్యక్షుడిగా కొనసాగే వెసులుబాటు ఇపుడు కలుగుతోంది. ముచ్చటగా ఇపుడు మూడోసారి జిన్‌పింగ్ అధ్యక్షపదవిని ఆశిస్తున్నారు. ఐదేళ్లకోపర్యాయజరిగే ఈ కమ్యూనిస్టుసమావేశాల్లోనే మిలిటరీ అధ్యక్షబాధ్యతలు, మొత్తం రక్షణరంగ బాధ్యతలను కూడా అధ్యక్షుడిగా నిర్ణయం జరిగాక జిన్‌పింగ్‌కు మళ్లీ సంక్రమిస్తాయి. ఇప్పటికే తనకు ప్రతికూలంగా వ్యవహరించిన మిలిటరీ అధికారులనుసైతం జిన్‌పింగ్ అత్యంత నిరంకుశంగా అణిచివేసిన సంగతి తెలిసిందే. మొత్తంగాచూస్తే జిన్‌పింగ్ మరోసారి చైనా అధ్యక్షుడుగా కొనసాగేందుకు శక్తివంచలేకుండా వ్యూహాలను అమలుచేస్తున్నారు. ఆదివారంనాటి సమావేశాల్లోనే చైనాపరంగా ఒకనిర్ణయం వెలువడుతుందని అంచనా. ఇపుడు ప్రపంచదేశాలన్నీ ఈ కమ్యూనిస్టుపార్టీఆఫ్‌చైనా ఐదేళ్లకోసారి జరిగే సమావేశాల తీర్మానాలకోసమే ఎక్కువ ఉత్కంఠతో ఎదురుచూస్తున్నాయి.



## ఎపి విభజనకు వైసిపి కూడా మద్దతు కాంగ్రెస్ సీనియర్‌నేత జైరామ్ రమేష్

**న్యూఢిల్లీ, అక్టోబరు 15:** ఆంధ్రప్రదేశ్ విభజనకు కాంగ్రెస్‌పార్టీయే కారణమని, ఎపిని కాంగ్రెస్ పార్టీ విభజించిందన్న వైసిపి రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డికి కాంగ్రెస్ సీనియర్‌నాయకుడు కేంద్రమాజీ మంత్రి జైరామ్ రమేష్ కౌంటర్ ఇచ్చారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్‌జోడో యాత్ర ఎపిలోప్రవేశిస్తున్న నేపథ్యంలో ట్విట్టర్‌ద్వారా విజయసాయి విమర్శలు చేసారు. ఎనిమిదేళ్లక్రితం ఎపిని కాంగ్రెస్ విభజించిన విషయాన్ని రాహుల్‌కు రాష్ట్రప్రజలు గుర్తుచేయాలని అన్నారు. ఎపిలో కాంగ్రెస్‌కు మిగిలింది ఏమీలేదని ఎద్దేవాచేసారు. విజయ సాయి వ్యాఖ్యలకు జైరామ్ రమేస్ కౌంటర్ ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ విభజనకు అనుకూలంగా అప్పటి కేంద్రహోం మంత్రి సుశీల్‌కుమార్‌షిండేకు వైసిపి లేఖరాసిందని చెప్పారు. 2012 డిసెంబరులో వైసిపి తరపున మీ సీనియర్‌సహచరులు లేఖరాసారని తెలిపారు. మీ పార్టీ అధినేత జగన్ ఆమోదంతోనే ఈ లేఖరాసారని వివరించారు. ఆవిషయం మీకు గుర్తులేదా అని ప్రశ్నించారు. మైసూరారెడ్డి, కెకెమహేంద్రర్‌రెడ్డిల సంతకాలతో ఉన్న లేఖను జైరామమ్‌రమేష్ ట్విట్టర్‌లోషేర్ చేసారు. అంతేకాదు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రానికి మద్దతు తెలిపిన జగన్ అంటూ ఎకనమిక్ టైమ్స్‌లో వచ్చిన వార్తను కూడా జైరామ్ పోస్టుచేసారు. ఇపుడు వీటిపై ఏం చెపుతారు విజయసాయిజీ అంటూ ఎద్దేవాచేసారు.

## ప్రపంచదేశాల్లో 62.95 కోట్లకు పెరిగిన కేసులు 65.70 లక్షలకు చేరుకున్న మృతులు

**జెనీవా, అక్టోబరు 15:** ప్రపంచదేశాల్లోకరోనా కేసులు 63 కోట్లకు చేరుకుంటున్నాయి. శనివారం నాటికి 62.95 కోట్లకుపైగా కరోనా కేసులునమోదుకాగా వారిలో 65.70 లక్షలమంది చనిపోయారు. మరో 41,688 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 60.85 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.44 కోట్లమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 23.12 కోట్లకుపైగా కరోనాబాధితులుంటే వారిలో 19.30 లక్షలమంది చనిపోయారు. మరో 10,046 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 22.36 కోట్లకు పైగా నమోదుకాగా మరో 57.47 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడు తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.72 కోట్లకుపైగా కరోనాబాధితులుంటే వారిలో 15.46 లక్షలమంది చనిపోయారు. మరో 7873 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 1.12కోట్లకుపైగా నమోదుకాగా మరో 32.64 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తంకేసులు 19.16 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 14.83 లక్షలమంది చని పోయారు. మరో 12, 485 మందిపరిస్థితి ఆందోళన కరంగా మారింది. రికవరీలు 18.57 కోట్లకు పైగా నమోదు కాగా మరో 45.14 లక్షల మంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.42కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 13.31 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో ఆసుపత్రుల్లో చేరి సతమతం అవుతున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.26 కోట్లకుపైగా కరోనాబాధితులుంటే వారిలో 2,57,736 మందిచనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4.04,047 మంది ఇప్పటికీ మృత్యువుకు చేరు వగా ఉన్నారు. ఇక 19 ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.25 కోట్లమందికిపైగా కరోనా బాధితు లుంటే వారిలో 21,282 మంది చని పోయారు. రికవరీలు 1.23 కోట్లకు పైగా నమోదుకాగా మరో 1, 62, 128 మంది ఆసుపత్రుల్లో ఐసి యుల్లో కొనసాగుతున్నట్లు ఆదేశాలు ప్రకటించాయి.



## పన్నులకోత నిర్ణయం తప్పే బ్రిటన్ కొత్త ఆర్థిక మంత్రి జెరేమీ హంట్

**లండన్, అక్టోబరు 15:** బ్రిటన్‌కొత్తప్రధాని లిజ్‌ట్రస్ ప్రభుత్వం వివాదాస్పద పన్నులకోట ప్రణాళికలు ప్రకటించి తప్పుచేసిందని బ్రిటన్ కొత్త ఆర్థిక మంత్రి జెరెమీహంట్ పేర్కొన్నారు. దీనివల్లనే ఆర్థిక మార్కెట్లలో పతనం పెరిగిందని, అందువల్లనే తనకంటే ముందుపనిచేసిన ఆర్థికమంత్రి క్వాసి క్వార్టెంగ్‌ను తొలగించాల్సి వచ్చిందన్నారు. పన్నులపరంగా నిర్ణయాలు తీసుకునేముందు విస్తృత స్థాయిలో చర్చలుజరగాలని, సంపన్నులు పన్నుల చెల్లించగలిగే స్థితిలో ఉన్నపుడు వారికి పన్నురేటు కోత విధించడం పెద్ద తప్పిదమేనని హంట్ మీడియాకు వెల్లడించారు. ఆర్థిక మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఆయన మొదటిరోజు విధులకు హాజరయ్యారు. గుడ్డిగా పన్నులకోత విధించడం ఆర్థిక వ్యవస్థకు మంచిది కాదన్నారు. కొన్ని పన్నులు పెరుగుతాయని, ప్రభుత్వ వ్యయం కూడా పెరుగుతున్నందున గతంలో తీసుకున్న సమస్యాత్మక నిర్ణయాలపై పునఃపరిశీలనచేయాల్సిన అవసరం ఉందన్నారు. అంతేకాకుండా బ్రిటన్ ఆర్థికవ్యవస్థను పూర్తిస్థాయిలోమెరుగుపరచాల్సిన అవసరం ఉందన్నారు. రానున్న రోజుల్లో కొన్ని కఠిన నిర్ణయాలు తీసుకుంటామన్నారు. అన్ని శాఖల్లోను ప్రభుత్వ వ్యయం పెరగదని, ప్రభుత్వశాఖలు వాటి సామర్థ్యం మేరకు నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. కొన్ని పన్నులను ఎట్టిపరిస్థితుల్లోను తగ్గించలేమని, ప్రజలు కోరుకున్నంత సత్వరమే తగ్గించడం సాధ్యం కాదన్నారు. కొన్ని పన్నులు పెంచక తప్పదన్నారు. రానున్న రోజుల్లో కొంత కష్టతరమైన వాతావరణం ఎదుర్కొనక తప్పదని జెరేమీ హంట్ స్పష్టంచేసారు.

## మన బాహుబలి రాకెట్ ద్వారా అంతరిక్షంలోకి అగ్రరాజ్యం ఉపగ్రహాలు

### ప్రయోగ వేదికకు క్షేమంగా చేరిన జీఎస్‌ఎల్‌వీ మార్క్3 రాకెట్ - 23 తెల్లవారుజామున ప్రయోగం - యూకేకు చెందిన 36 ఉపగ్రహాలు నింగిలోకి

**శ్రీహరికోట (తడ), అక్టోబర్ 15 ప్రభాతవార్త:** అంతరిక్ష పరిశోధనలో భారత శాస్త్రవేత్తలు బ్రిటన్‌కు చెందిన ఉపగ్రహాలను ప్రయోగిస్తున్నారు. ఒకప్పుడు అగ్రరాజ్యాలపై ఆధారపడిన మన అంతరిక్ష విజ్ఞానం ప్రస్తుతం ఆ దేశాల ఉపగ్రహాలను వారి అవసరాల కోసం ప్రయోగించగలుగుతున్నాం. పూర్తి వాణిజ్య ప్రయోజనం కోసం ఒకేసారి 36 యూకే ఉపగ్రహాలను మన తెలుగు నేల శ్రీహరికోట నుంచి ఈ నెల 23న తెల్లవారుజామున ప్రయోగిస్తున్నారు. యూకేకు చెందిన గ్లోబల్ కమ్యూనికేషన్స్ నెట్‌వర్క్ వన్ వెబ్ సంస్థ ఇదివరకే మన ఇస్రోతో ఒప్పందం కుదుర్చుకొని ఉంది. ఒక్కోసారి 36 ఉపగ్రహాల చొప్పున మూడుసార్లు మూడు జీఎస్‌ఎల్‌వీ మార్క్3 రాకెట్ల ద్వారా ఈ ఉపగ్రహాలను ప్రయోగిస్తున్నాం. శ్రీహరికోటలోని సెకండ్ లాంచ్ ప్యాడ్‌పై ప్రస్తుతం యూకే ఉపగ్రహాల శ్రేణిని శీర్షభాగాన ఉంచుకొని మన బాహుబలి రాకెట్ జీఎస్‌ఎల్‌వీ మార్క్3 నింగికి నిచ్చెన వేయడానికి సిద్ధంగా ఉంది. శనివారం ఉదయం ఈ రాకెట్ ఇంటిగ్రేషన్ ఫెసిలిటీ నుంచి లాంచ్ ప్యాడ్‌కు క్షేమంగా చేరుకుంది. షార్ డైరెక్టర్ ఎ.రాజరాజన్‌తో పాటు ఇతర శాస్త్రవేత్తలు, ఇస్రో అధికారుల సమక్షంలో రాకెట్‌ను లాంచ్‌ప్యాడ్‌కు తరలించారు. లియో బ్రాడ్‌బ్యాండ్ కమ్యూనికేషన్ శాటిలైట్లు వన్‌వెబ్ సంస్థ రూపొందిస్తోంది. గతంలో యూకేకు చెందిన ఉపగ్రహాలను ఫ్రెంచి గయానా నుంచి ప్రయోగించే వారు. అయితే ఈ వాణిజ్య మార్కెట్ మనకు దగ్గరైంది. భూమికి 550 కిలోమీటర్ల దూరంలోని వృత్తాకార కక్ష్యలో ఈ ఉపగ్రహాల శ్రేణిని విడిచిపెడితే దగ్గర దూరం నుంచి ఎక్కువ వేగం కలిగిన ఇంటర్నెట్ సేవలు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది. గతంలో పెద్ద రాకెట్ల ద్వారా భూమికి 36వేల కిలోమీటర్ల దూరంలోని కక్ష్యలో కమ్యూనికేషన్ ఉపగ్రహాలను విడిచిపెట్టేవారు. అయితే ఇప్పుడూ దగ్గర దూరం కావడంతో సిగ్నల్స్ బాగా వస్తాయని వీటిని రూపొందించే వారు అంచనా వేస్తున్నారు. యూకే దేశ సమయాన్ని బట్టి మన కాలమానం అర్ధరాత్రి 12.07 గంటలకు ఈ రాకెట్ ప్రయోగం నిర్వహిస్తున్నారు. కేవలం 22 నిమిషాల వ్యవధిలో 36 ఉపగ్రహాలను ఒక్కొక్కటిగా అంతరిక్షంలో విడిచిపెట్టి ప్రయోగాన్ని పూర్తి చేసేలా ప్రణాళికలు రచించారు. ఈ ప్రయోగం విజయవంతమైన తర్వాత మరో రెండు జీఎస్‌ఎల్‌వీ మార్క్3 రాకెట్లను సిద్ధం చేసుకొని మిగిలిన 72 యూకే ఉపగ్రహాలను ప్రయోగించనున్నారు. ఇప్పటికే ఉపగ్రహాలను మోసుకెళ్లడానికి ఎస్‌ఎల్‌వీ, ఎఎస్‌ఎల్‌వీ, పీఎస్‌ఎల్‌వీ, జిఎస్‌ఎల్‌వి, జిఎస్‌ఎల్‌వి మార్క్3, ఎస్‌ఎల్‌ఎల్‌వి తరహా రాకెట్లను రూపొందించిన భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ న్యూ జనరేషన్ లాంచ్ వెహికల్ నిర్మాణానికి శ్రీకారంచుట్టనుంది. పీఎస్‌ఎల్‌వీ రాకెట్ల తరహాలో ఈ సరికొత్త రాకెట్‌లో చిన్నదైన క్రయోమోటారును అమర్చి ప్రయోగించే అవకాశముంది. రాకెట్‌లోని కొన్ని దశలను తిరిగి పున:ప్రయోగం చేసుకునేలా దీన్ని రూపొందిస్తున్నారు. దీనివల్ల ఖర్చు, సమయం కలిసొస్తాయని, మన దేశీయ ఉపగ్రహాలతో పాటు వివిధ దేశాలకు చెందిన ఉపగ్రహాలను పదే పదే ప్రయోగించి వాణిజ్య లాభాలను ఆర్జించవచ్చని అంచనా వేస్తున్నారు. ఈలోగా ప్రైవేటు వారికి అప్పగించిన ఐదు పీఎస్‌ఎల్‌వీ రాకెట్ల నిర్మాణం కూడా పూర్తయి శ్రీహరికోట నుంచి వివిధ ఉపగ్రహాలను అంతరిక్షంలోకి ప్రయోగించనున్నారు. హెచ్‌ఏఎల్, ఎల్‌అండ్‌టీ సంస్థలకు ఈ ప్రైవేటు రాకెట్ల తయారీని ఇస్రో, ఎన్‌ఎస్‌ఐఎల్‌లు అప్పగించి ఉన్నారు.



## టర్కీ బొగ్గుగనుల్లో పేలుడు, 40 మంది కార్మికుల మృతి

**అంకారా, అక్టోబరు 15:** ఉత్తర టర్కీలోని ఒక బొగ్గుగనిలో చోటుచేసుకున్న పేలుడులో మృతులసంఖ్య 40కి పెరిగింది. బొగ్గువెలికితీసేక్రమంలో మొత్తం 110 మంది కార్మికులు గనుల్లో పనిచేస్తున్నారు. టర్కీలోని అమస్రా పట్టణంలోని ప్రభుత్వపరిధిలో ఉన్న టిటికె అమస్రా మ్యూస్సీ ముదుర్లుగు మైన్ సంస్థలో ఈప్రమాదంచోటుచేసుకుంది. నల్లసముద్రంతీర ప్రాదేశిక ప్రాంతంలో ఈ పట్టణం ఉంది. బార్టిన్‌ప్రావిన్స్‌లోని




ఈ ప్రమాదంజరగడంతో కుటుంబాలన్ని వణుకుతున్న చలిలో తమ వారికోసం అలాగే వేచి ఉన్నాయి. అంతర్గత వ్యవహారాలమంత్రి సులేమాన్ సోయిలు మాట్లాడుతూ సుమారు 40 మంది చనిపోయినట్లు ధృవీకరణజరిగిందని, మరో 11 మంది తీవ్రంగా గాయపడితే వారిని ఆసుపత్రులకు తరలించామన్నారు. 58 మంది కార్మికులను అతికష్టంమీద గనులనుంచి బయటికిరాగలిగారని చెప్పారు. ఇక మిగిలినవారి పరిస్థితి తెలియరాలేదు. ఇంధనశాఖ మంత్రి ఫతీ డాన్‌మెజ్ మాట్లాడుతూ పునరావాసచర్యలు పూర్తి అయ్యాయని గనుల్లోని గ్యాలరీలో ఇప్పటికీ మంటలు చెలరేగుతున్నట్లు తెలిపారు. డజనుమందికిపైగా కార్మికులు ఈ గనుల్లో చిక్కుకున్నారని మంటలను ఆర్పివేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. మండేగుణం కలిగిన గ్యాస్ గనుల్లో కనిపించిందని, గనుల తవ్వకంలో రాపిడికి ఈ గ్యాస్ మండలి మంటలు చెలరేగినట్లు భావిస్తున్నట్లు డాన్‌మెజ్ చెప్పారు. పగటిపూట విధుల్లో ఉండే ఒకకార్మికుడు ఈ వార్త విని గనులవద్దకు పరిగెత్తానని, అక్కడ భయానక దృశ్యం కనిపించిందని, దాన్ని వర్ణించలేమని చెప్పాడు. వారంతా నాస్నేహితులని వారందరికీ కుటుంబంపై కలలు ఉన్నాయని 14 ఏళ్లుగా ఈ గనిలో కార్మికుడుగా పనిచేస్తున్నట్లు చెప్పుకొచ్చాడు. ప్రమాదం ప్రాంతంలో అంబులెన్స్‌లను సిద్ధంచేసారు. రక్షణబృందాలు ఆప్రాంతానికి తరలించారు. ఇతర ప్రావిన్స్‌లనుంచి కూడా అక్కడకెఉ చేరుకున్నాయని టర్కీ ఉపద్రవ నివారణ సంస్థ వెల్లడించింది. టర్కీ అధ్యక్షుడు రెసెప్ తయ్యిప్ ఎర్డొగాన్ అమాస్రా పట్టణాన్ని సందర్శించి పరిస్థితిని అడిగితెలుసుకున్నారు. అలాగే ఈ సంఘటనపై రెచ్చగొట్టేవిధంగా ఆన్‌లైన్‌పోస్టులుపెట్టినందుకుగాను 12 మందిపై చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. 2014లో ఒకపర్యాయం టర్కీలో ఇదేవిధంగాజరిగింది. 301 మంది చనిపోయారు. పశ్చిమ టర్కీలోని సోమా పట్టణంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది.




## బీహార్ సిఎంకు తృటిలో తప్పిన ప్రమాదం

**పాట్నా, అక్టోబరు 15:** బీహార్‌ముఖ్యమంత్రి నితీష్‌కుమార్‌కు తృటిలో పెనుప్రమాదం తప్పింది. మరికొందరితోకలిసి ఆయన పడవలో ప్రయాణిస్తున్న సమయంలో ప్రమాదం సంభవించింది. గంగా నదిలో నిర్మాణంలో ఉన్న జెపిసేతు వంతెన పిల్లర్‌ను పడవ ఢీకన్నది. అయితే ప్రమాదంనుంచి అందరూ సురక్షితంగా బయటపడ్డారు. గంగానదిలో ఉన్న చాత్‌పూజా ఘాట్‌లను పరిశీలించేందుకు వెళ్లిన సమయంలోనే ఈప్రమాదం జరిగింది. ప్రమాదంలో ఎవ్వరికీ ఎలాంటి హాని జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఈ ప్రమాదంపై పాట్నా జిల్లాకలెక్టర్ మాట్లాడుతూ పడవలో చిన్న సాంకేతిక సమస్య తలెత్త డంవల్ల ఈఘటన జరిగిందన్నారు. ప్రమాదం జరిగిన తర్వాత ముఖ్యమంత్రి నితీష్ కుమార్‌తోపాటు అందులో ఉన్న ఇతర ప్రముఖులు అందరినీ మరొక స్టీమ్‌బోట్‌లోకి తరలించామని కలెక్టర్ వివరించారు.

## అత్యంత ప్రమాదకర దేశాల్లో పాకిస్థాన్ ఒకటి అమెరికా అధ్యక్షుడు జోబైడెన్

**వాషింగ్టన్, అక్టోబరు 15:** ప్రపంచంలోని అత్యంత ప్రమాదకర దేశాల్లో పాకస్థాన్ ఒకటని అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ అన్నారు. పాక్ వద్ద ఉన్న అణ్వాయుధాల పట్ల ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కాలిఫోర్నియాలో జరిగిన డెమోక్రటిక్ కాంగ్రెస్ ప్రచార కమిటీ సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.



చైనా, రష్యా, పాకిస్థాన్‌తో అమెరికా దౌత్య సంబంధాల గురించి వివరిస్తూ బైడెన్ ఈ వ్యాఖ్యలు చేశారు. పాకిస్థాన్ 1998 నుంచి అణ్వాయుధ ప్రయోగాలు జరుపుతోంది. పాక్ వద్ద ఉన్న అణ్వాయుధాలు ఉగ్రవాదుల చేతుల్లోకి వెళ్లే ప్రమాదమున్నదని గత కొంతకాలంగా పాశ్చాత్య దేశాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఇప్పటికే రష్యా, చైనా వల్ల తమ దేశానికి ప్రమాదమున్నదని అమెరికా ఇటీవల విడుదల చేసిన తమ దేశ భద్రతకు సంబంధించిన వ్యూహ పత్రంలో పేర్కొన్నది.

పాకిస్థాన్‌కు ఎఫ్..16 యుద్ధ విమానాలకు మరమ్మతులు చేయడం, విడి భాగాలను సరఫరా చేయడం, సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్ ఆధునీకరణ, ఎలక్ట్రానిక్ పోరాట సామర్థ్యాన్ని పెంపొందించుకోవడంలో సహాయ పడాలని గత నెలలో అమెరికా నిర్ణయించింది. ఈ ఒప్పందం విలువ 45 కోట్ల డాలర్లు. అమెరికా నిర్ణయం పట్ల భారత్ నుంచి తీవ్ర అభ్యంతరం వ్యక్తమైంది. దాంతో, అమెరికా వివరణ ఇచ్చింది. ఉగ్రవాదంపై పోరులో భాగంగానే పాక్‌కు తమ సహకారమందిస్తున్నామని తెలిపింది.

## షోపియాన్‌లో కాశ్మీరీపండిట్ కాల్చివేత

**కాశ్మీర్, అక్టోబరు 15:** దక్షిణ కాశ్మీర్‌లోని షోపియాన్ జిల్లాలోని చౌద్రీగుండ్‌ప్రాంతంలో మిలిటెంట్లు ఒక కాశ్మీరీ పండిట్‌ను కాల్చి చంపారు. బాధితుడి నివాసగృహంలోని పచ్చిక బయళ్లపై ఉగ్రవాదులు కాల్పులుజరిపారని ప్రాథమిక నివేదికలు వెల్లడించాయి. షోపియాన్‌లో చౌదరిగుండ్ పండ్లతోటకు వెళుతుండగా ఉగ్రవాదులు పౌరుడిపై కాల్పులుజరిపారని పోలీసులు తెలిపారు. సమాచారం తెలుసుకున్న వెంటనే పోలీసులురక్షణ దళాలు ఆప్రాంతాన్ని చుట్టుముట్టారు. శోధన పురోగతిలో ఉందని తెలిపారు. బాధితుడిని తారక్‌నాథ్‌భట్‌కుమారుడు పూరన్‌క్రిషన్‌భట్‌గా గుర్తించారు. ఈ ఏడాదిలోనే కాశ్మీరీ మైనార్టీ వర్గానికి చెందిన అనేకమంది సభ్యులను మిలిటెంట్లు కాల్చి చంపారని, వీరిలో ఒక పాఠశాల ఉపాధ్యాయుడు, ప్రభుత్వ ఉద్యోగి కూడా ఉన్నట్లు భద్రతా బలగాలుప్రకటించాయి. తరచూ కాశ్మీరీ పండిట్‌లపై జరుగుతున్న దాడులతో భయకం పితులవుతున్న నాలుగువేలమందికిపైగా కాశ్మీరీపండిట్‌లు రాష్ట్రం వీడివెళ్లిపోయేందుకు సంసిద్ధులవుతున్నారు. ఈహత్యల కారణంగా పండిట్లు తీవ్ర నిరాశలో ఉన్నారు. కాశ్మీర్‌లో తమ పిల్లల భవిష్యత్తు సందిగ్ధంగా ఉందని ఉపాధ్యాయుని హత్య మరింత కృంగదీసిందని వారు వాపోతున్నారు. ప్రభుత్వం కఠిన కార్యాచరణ అమలుచేయకపోతే భారీఎత్తున జమ్ముకి వలసపోవాల్సిందేనని వారంతా చెపుతున్నారు. శ్రీనగర్‌లోయలోనే ఈ తరహా మిలిటెంట్లప్రాబల్యం కాశ్మీరీ పండిట్లపై ఎక్కువ ఉంది. ఇప్పటికే ట్రాన్సిట్ క్యాంపుల్లో నివసిస్తున్న వారికి మరింతభద్రత కల్పించారు. కుపావరాలోని నట్నుసా, గందర్‌బల్‌లోని తుల్మల్లా, పుల్వామాలోని హాల్; బారాముల్లాలోని ఖాన్‌పూర్, అనంత్‌నాగ్‌లోని మట్టన్, కుల్గాంలోని వెస్సులో అన్ని క్యాంపులవద్ద కూడా భద్రత కట్టుదిట్టంచేసారు. ఇందిరానగర్, షేక్‌పోరాలోని పండిట్ ఉద్యోగుల ఇళ్లకు వెళ్లే మార్గాల్లో మొబైల్ బంకర్లు ఏర్పాటుచేసారు. 1990 మిలిటెన్సీ నేపథ్యంలో కాశ్మీరీ పండిట్లు భారత ఎత్తున వలసలుపోయారు. అప్పటిప్రధాని మన్మోహన్‌సింగ్ 2008లో పండిట్లను స్వస్థలాలకు తిరిగిరావడానికి ఒక ప్రణాళికరూపొందించారు. వసలదారులకు ఆరువేలకుపైగా ఉద్యోగాలిచ్చారు. 3800 మంది కాశ్మీర్‌లోని వివిధ విభాగాల్లో ఉద్యోగాల్లో జాయిన్ అయ్యారు. డిసెంబరు 2020 వరకూ ప్రశాంతంగానే ఉంది.

## ఒక్కరోజులో కరోనా కేసులు 2421, మృతులు 8 దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,26,427

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, అక్టోబర్15:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 2421 కేసులు నమోదయ్యాయి. 8 మంది మరణించారు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,26,427కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,40,70,935 మంది కోలుకోగా 26,618మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,28,874కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.76 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,26,797కి చేరగా, 79,75,667మంది వరకు కోలుకున్నారు. 1,48,371మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,16,187కి చేరింది. అందులో 67,40,124మంది కోలుకున్నారు. 71,290మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,66,542కి చేరింది. అందులో 40,23,300మంది కోలుకున్నారు. 40,292మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,88,449కి చేరింది. అందులో 35,46,178మంది కోలుకున్నారు. 38,048మంది మరణించారు.

## 17న తల్లిదండ్రుల సమావేశం

**పద్మనాభం, అక్టోబర్ 15 ప్రభాతవార్త**

పద్మనాభం మండలం మద్ది గ్రామ జిల్లా పరిషత్ హైస్కూల్లో 17న ఉదయం 9.30కు తల్లిదండ్రుల సమావేశం జరుగుతుందని ప్రతి విద్యార్థి విద్యార్థినుల తల్లిదండ్రులు తప్పకుండా సమావేశానికి హాజరై ఉండాలని మద్ది గ్రామ హై స్కూల్ హెచ్ఎం ముద్రగడ సన్యాసిరావు తెలిపారు.

## మిస్సైల్ మ్యాన్ కలాంకు ఘన నివాళులు

**ఆనందపురం, అక్టోబర్ 15, ప్రభాతవార్త**



అద్భుత మేధావిగా, మిస్సైల్ మాన్‌గా పేరుగాంచిన మాజీ రాష్ట్రపతి స్వర్గీయ అబ్దుల్ కలాం జయంతిని వేములవలసలో వేడుకగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన స్థానిక పంచాయితీ ఉప సర్పంచ్ కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్ కలాం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మానవత్వానికి నిలువెత్తు నిదర్శనం కలాంగా అభివర్ణించారు. క్రమ శిక్షణకు మారుపేరే కాకుండా అంకిత భావం, అకుంఠిత దీక్ష, అందరికీ ఆదర్శప్రాయం అన్నారు. ఎన్నో ఉన్నత పదవులు చేపట్టినప్పటికీ ఎవరి వద్ద ఏమీ ఆశించకుండా ప్రజాసేవే పరమావధిగా భావించిన కలాంను నేటితరం నాయకులు, అధికారులు స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. డాబు, దర్పం ప్రదర్శించకుండా అతని వ్యవహార శైలి ఉండేదని అదే అతనికి పేరు తెచ్చి పెట్టిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్ తన తండ్రి భీమిలి మాజీ ఏఎంసీ చైర్మన్ కోరాడ నాగభూషణరావు ఆర్థిక సహాయంతో సమకూర్చిన విద్యా సామాగ్రిని నిరుపేద విద్యార్థులకు అందజేశారు. అబ్దుల్ కలాం ను గుర్తు చేసుకుంటూ పిల్లల తల్లిదండ్రులు గ్రామ పెద్దల మధ్య కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.

## మండలంలో పర్యటించిన కేంద్రమంత్రి మురళీధరన్

**యలమంచిలి, అక్టోబర్ 15 ప్రభాతవార్త**



శనివారం నాడు అచ్యుతాపురం ఒక ప్రైవేటు కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరైన మురళీధరన్ అనంతరం రాంబిల్లి విచ్చేసిన ఆయన మండల కేంద్రమైన రాంబిల్లిలో గల అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మండలంలో పర్యటించి, పార్టీ నాయకులతో మాట్లాడుతూ పార్టీ కోసం శ్రమించి పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు, డైరెక్టర్ కాశీ, జిల్లా అధ్యక్షులు గండి వెంకట సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి బివిఎస్ వర్మ, నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాజాన సన్యాసినాయుడు రవిరాజు వేగి నాయుడు, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి నాగమంత్ర శ్రీను, మండల అధ్యక్షుడు ఉమ్మడి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## జలమయమైన రహదార్ల పరిశీలన

**భీమునిపట్నం, అక్టోబర్ 15, ప్రభాతవార్త**



శుక్రవారం రాత్రి నుండి ఏకధాటిగా కురిసిన వర్షానికి భీమిలిలో పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. శనివారం ఉదయం స్థానిక జోనల్ కమిషనర్ వెంకట రమణ స్థానికంగా జలమయమైన ప్రాంతాల్లో పర్యటించారు. దీనిలో భాగంగా మినీ స్టేడియం వద్ద ఉన్న గెడ్డలను పరిశీలించారు. ఇతని వెంట ఇన్‌చార్జ్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ రామ శర్మ, సచివాలయం సిబ్బంది శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## పించనర్ల నూతన కార్యవర్గం ఎన్నిక

**భీమునిపట్నం, అక్టోబర్ 15, ప్రభాతవార్త**



భీమిలి తాలూకా సంఘ నూతన కార్యవర్గం స్థానిక మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు భవనం ప్రాంగణంలో ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా టి.భీమారావు, కార్యదర్శిగా ముంజేటి ఆనంద రావు, కోశాధికారిగా పి.రామకృష్ణ, అసోసియేట్ అధ్యక్షులుగా వి.పార్వతి, ఉపాధ్యక్షులుగా పి.జాన్ కేశ్వరరావు, కే సత్యనారాయణ, జి నారాయణ, సంయుక్త కార్యదర్శులుగా యు.వి.ఎన్. మూర్తి, వి.అప్పారావు, డి.పోల్లిరాజు, తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అధ్యక్షులుగా ఎన్నికైన భీమారావు మాట్లాడుతూ పరిష్కారంకాని సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామన్నారు. తరుచూ ఇలాంటి మెడికల్ క్యాంపులు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా పెన్షనర్ సంఘ అధ్యక్షులు డి ప్రసాద్‌రావు, సంయుక్త కార్యదర్శి టీవీ రమణమూర్తి, ఎల్.విశ్వేశ్వరరావు, బి.వెంకటేశ్వర్లు, ఎంవిటి సాయిబాబా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు సీనియర్ పెన్షనర్లను సన్మానించారు.

## మాతా శిశు మరణాలు జరిగితే చర్యలు తప్పవు

### విధినిర్వహణలో అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు -ఐసిడిఎస్ సూపర్ వైజర్, అంగన్వాడీ టీచర్‌కు 15 రోజులు జీతం కట్ : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ హెచ్చరిక

**పాడేరు అక్టోబరు 15 ప్రభాతవార్త**



మాతా శిశు మరణాలు జరిగితే సంబంధిత సిబ్బంది పై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ హెచ్చరించారు. శనివారం ఆయన కార్యాలయంలో గెమ్మిలి, ఈదుల పాలెం, రూడకోట, కొరుకొండ ప్రాధమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో జరిగిన మాతృ మరణాలపై వైద్యాధికారులు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు, అంగన్వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలతో సమీక్షించారు. గెమ్మిలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వెదురుపల్లి అంగన్వాడీ కేంద్రం నుండి ఒడ్డు మామిడి గ్రామానికి చెందిన గర్భవతుకు పోషకాహారం సరఫరా చేస్తున్నారా. ఒడ్డు మామిడి గ్రామంలో గర్భవతి మృతి చెందిన విషయాన్ని వైద్యాధికారులకు సమాచారం అందించలేదని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఎం.లక్ష్మికి, అంగన్వాడీ టీచర్ జి.మణికి 15 రోజుల జీతం నిలుపుదల చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఆశా కార్యకర్తలు, అంగన్వాడీలు గ్రామంలో రాత్రి వేళల్లో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జిల్లాలోని అంబులెన్సులు అన్ని మరమ్మతులు చేయడం జరిగిందని చెప్పారు. అంబులెన్సుల సమస్య ఉంటే జిల్లా అధికార యంత్రాంగం దృష్టికి తీసుకుని రావాలని సూచించారు. రూడ కోట ప్రాధమిక ఆరోగ్య కేంద్రానికి అవసరమైన అత్యవసర మందులు కొనుగోలు చేయడానికి రూ.25 వేలు మంజూరు చేశామని వెంటనే నిధులు బదిలీ చేయాలని కలెక్టర్ కార్యాలయం అధికారులను ఆదేశించారు. రూడకోట ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో జరుగుతున్న నాడు నేడు పనుల పురోగతిపై ఆరా తీశారు. బర్త్ వెయిటింగ్ హాలు, కార్యకర్తల నిర్మాణాలను అడిగి తెలుసుకున్నారు. నాడు నేడు పనుల పర్యవేక్షణ, పి.హెచ్.సిలలో మౌలిక సదుపాయాల కల్పనకు జిల్లా కలెక్టర్ నేతృత్వంలో జిల్లా క్వాలిటీ అష్యూరెన్స్ కమిటీ ఏర్పాటు చేసామన్నారు. కమిటీలో జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి, డిసిహెచ్ఎస్, అదనపు జిల్లా వైద్యాధికారి, పిడియాట్రిషన్, జనరల్ సర్జన్ తదితర 15 మంది సభ్యులు ఉంటారని చెప్పారు. ఎంపిక చేసిన ఆసుపత్రులలో కమిటీ సూచనల మేరకు మౌలిక సదుపాయాలు కల్పిస్తామని చెప్పారు. కొత్తగా నియమించిన వైద్యులు వెంటనే విధుల్లో చేరాలని సూచించారు. ఇక మీదట తామే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు తనిఖీ చేస్తారని చెప్పారు. ఆసుపత్రులలో మందులు కొరత ఉంటే తన దృష్టికి, లేదా ఐటిడిఎ పిఒ దృష్టికి తీసుకుని వస్తే పరిష్కరిస్తామని చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యాధికారి డా.బి.సుజాత, అదనపు జిల్లా వైద్యాధికారి డా.లీలా ప్రసాద్, వైద్యాధికారులు, సూపర్‌వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

## అంధబాలికల పాఠశాలకు దివీస్ సంస్థ సహాయం

**తగరపువలస, అక్టోబర్ 15 ప్రభాతవార్త**



ప్రతీ విద్యార్థి సరైన మోతాదులో నీరు తాగినప్పుడు మాత్రమే రోజంతా ఉత్సాహం తో ఉండడంతో పాటు, తమ ఆరోగ్యంను కాపాడు కోవచ్చు నీ దివీస్ లేబరేటరీస్ కార్పోరేట్ సామాజిక బాధ్యత అధికారి ఇ.ఎస్. నాగరాజు తెలిపారు. సాగర్ నగర్‌లో ఉన్న అంధ బాలికల పాఠ శాలలో శనివారం పౌష్టికాహార పంపిణీ కార్యక్రమం దివీస్ లేబరేటరీస్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భీమిలి మండలంలో ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలలో పిల్లల్లో పౌష్టికాహార లోపంను నివారించేందుకు ఒక హార్లిక్స్ పేకెట్‌ను గత నాలుగు సంవత్సరాలుగా ఇస్తున్నామనీ, అంధ బాలికలకు ఇవ్వనున్నట్లు తెలిపారు. వీటికి రూ.60 వేలు ఖర్చు అయినట్లు చెప్పారు. అంతే కాకుండా ప్రతీ ఒక్కరూ నీరు తప్పనిసరిగా త్రాగాలనీ, నీరు త్రాగక పోవడం వలన అనా రోగ్యంనకు గురవుతారనీ చెప్పారు. దీనిపై నిపుణుల సూచనల ప్రకారం ప్రతీ విద్యార్థికి ఒక స్టీల్ బాటిల్ అందించి నిర్ణీతసమయంలో నీరు తాగేందుకు ప్రోత్సాహం అందిస్తున్నామనీ చెప్పారు. ఈ సందర్భంగా రూ.11 విలువచేసే స్టీల్ వాటర్ బాటిల్స్‌ను పాఠశాల ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపాల్ తిరుమల ప్రసాద్ చేతుల మీదుగా విద్యార్థులుకు అందజేశారు. పాఠశాలకు వాటర్ బెల్‌కు సమ యం కేటాయిస్తామనీ, అదేవిధంగా హార్లిక్స్ తీసుకునేవిధంగా ప్రణాళిక రూపొందిస్తామనీ అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో దివీస్ అధికారులు కె.నరసింహారావు, ఎన్.బాలకృష్ణ, పాఠ శాల ఉపాధ్యాయులు కమల, శాంత, అనూరాధ, సుబ్రహ్మణ్యం, దాస్‌బాబు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ చేతులు పరిశుభ్రతా దినోత్సవం

**పి.ఎం.పాలెం, అక్టోబర్ 15 ప్రభాతవార్త**

డా.కె.విజయలక్ష్మి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి పి.ఎం.పాలెం పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని శనివారం సందర్శించి అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. వెల్లంకి వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్‌ను సందర్శించి సిబ్బంది అందరికి త్వరలో ప్రారంభం కానున్న ఫ్యామిలీ ఫిజిషియన్ కాన్సెప్ట్ గురించి అవగాహన కల్పించారు. అంతర్జాతీయ చేతులు పరిశుభ్రతా దినోత్సవం సందర్భంగా సిబ్బంది అందరికి చేతులను, చేతి వ్రేళ్ళను ప్రతీసారీ నీళ్ళతో ఏ విధంగా శుభ్రపర్చుకోవాలో అవగాహన కల్పించారు. డా.ఎన్.రమారెడ్డి, డి.పి.ఎం.ఒ, డా.బద్రినాద్, మెడికల్ ఆఫీసర్, గాజువాక, శశి భూషణ్, డి.పి.ఒ, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## పనిమనిషి వద్ద నుండి బంగారు వస్తువులు రికవరీ..అరెస్ట్

**భీమునిపట్నం, అక్టోబర్ 15, ప్రభాత వార్త**



భీమిలి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎన్ఆర్ఐ హాస్పిటల్‌లో పనిచేస్తున్న డాక్టర్ సౌమ్య ఇంట్లో పనిచేస్తున్న అరుణ ఇంట్లో పనిమనిషిగా నటిస్తూ కబోర్డ్‌లో దపదపాలుగా సుమారు 8 తులాల బంగారు ఆభరణాలను దొంగిలించింది. అరుణ అనే వ్యక్తి ఆరోగ్యం బాగోలేనప్పుడు డ్వాక్రా రుణం కట్ట లేక పోవడం వలన వాళ్ళు ప్రెజర్ చేయడం వలన దొంగతనం చేయాలని దుర్భుతుతో డాక్టర్ గారింట్లో పనిమనిషిగా చేరి దపతపాలుగా ఎనిమిది తులాల బంగారు ఆభరణాలను దొంగలించింది. దానికి సహకరించిన ఆమె భర్త రాహుల్‌ని కూడా భీమిలి పోలీసులు అరెస్టు చేసి వస్తువులను రికవరీ చేయడం జరిగిందని తెలిపారు.

## నిష్పక్షపాతంగా సమగ్ర భూ సర్వే : జేసీ శివ శ్రీనివాసరావు

**ముంచంగిపుట్టు, అక్టోబర్ 15 ప్రభాతవార్త**



మొదటి విడుతలో నిర్వహిస్తున్న భూ రీ సర్వేను నిష్పక్షపాతంగా నిర్వహిస్తామని జిల్లా జాయింట్ కలెక్టర్ జె.శివ శ్రీనివాసరావు అన్నారు. మండలంలో గల ఏనుగురాయి పంచాయితీ వర్తపుట్టు, జర్జుల పంచాయితీ కడింగుబీరు గ్రామాల్లో అత్యాధునిక టెక్నాలజీ, డ్రోన్లతో జరుగుతున్న భూ సర్వేను శనివారం సాయంత్రం జిల్లా జెసీ శివశ్రీనివాసరావు పరిశీలించారు. గ్రామాల సరిహద్దులు, రైతుల భూములు, ప్రభుత్వ భూములు గుర్తిస్తూ సర్వేను చేయాలని రెవెన్యూ సిబ్బందికి జేసీ సూచించారు. ఆర్ఐలు రవికుమార్, మోహన్‌రావు, విఆర్వోలు,సర్వేయర్లు పాల్గొన్నారు.

## మంత్రుల కార్లపై జనసేన కార్యకర్తల దాడి

### - మంత్రి రోజా కారుపై చీపుర్లు, చెప్పులతో దాడి

### - ఘటనపై పోలీసుల దర్యాప్తు

**(విశాఖ క్రైమ్, ప్రభాతవార్త)**



విశాఖలో పొలిటికల్ హీటెక్కింది. శనివారం వైసీపీ, టిడిపి, జనసేన, మూడు కార్యక్రమాలు చేపట్టాయి. దీంతో విశాఖలో హైటెన్షన్ నెలకొంది. విశాఖ గర్జన కోసం వైసీపీ లక్ష మంది 3.4 కిలోమీటర్ల పాదయాత్ర చేపట్టింది. మరోవైపు జనసేన అధినేత విశాఖలో పర్యటించారు. విశాఖ గర్జనకు పోటీగా టిడిపి సేవ్ ఉత్తరాంధ్ర సమావేశం నిర్వహించడానికి ఉత్తరాంధ్ర నుంచి టిడిపి ప్రజాప్రతినిధులు, నేతలు చేరుకున్నారు. ఒక్కసారిగా మూడు పార్టీల కార్యక్రమాలు ఉండటంతో పోలీసులు ముందస్తుగానే అప్రమత్తమై భద్రతను కట్టుదిట్టం చేశారు. ఇదిలా వుండగా విశాఖ గర్జనకు హాజరైన మంత్రులు కార్యక్రమం పూర్తి చేసుకొని తిరిగెళ్తుండగా విశాఖ ఎయిర్‌పోర్టు దగ్గర జనసైనికులు మంత్రుల కార్లపై దాడికి దిగారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ విశాఖ పర్యటన నేపథ్యంలో విమానాశ్రయం వద్దకు చేరుకొన్న జనసైనికులు మంత్రులు జోగి రమేష్, రోజా, టిటిడి ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి కార్లపై విరుచుకుపడడంతో మంత్రులు, నేతలు బిత్తరపోయారు. కార్లపై కర్రలు, రాళ్లతో దాడి చేయడంతో పాటుగా మంత్రులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దీంతో తీవ్ర ఉద్రిక్తత ఏర్పడింది. జనసేన కార్యకర్తల దాడిలో జోగి రమేష్ కారు అద్దాలు ధ్వంసం అయ్యాయి. జనసైనికుల దాడిలో వైసీపీ కార్యకర్త దిలీప్‌కు గాయాలయ్యాయి. దీనితో మంత్రి జోగి రమేష్ స్పందించి ఇది మంచి పద్ధతి కాదంటూ పేర్కొన్నారు. జనసైనికులు జరిపిన దాడిపై పవన్ కళ్యాణ్ సమాధానం చెప్పాలని పలువురు డిమాండ్ చేశారు. ఈ సంఘటనపై విశాఖ నగర పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



### మంత్రి రోజా కారుపై చీపుర్లు, చెప్పలతో దాడి..

విశాఖ ఊహించని రీతిలో వైసీపీకి జనసేన షాక్ ఇచ్చింది. విశాఖ గర్జన ముగించుకొని తిరిగి వెళ్తున్న మంత్రులపై జనసేన కార్యకర్తలు విరుచుకుపడ్డారు. మంత్రులు జోగి రమేష్, రోజా కార్ల అద్దాలను జనసైనికులు ధ్వంసం చేశారు. కార్లపై పిడిగుద్దులతో జనసైనికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఊహించని అటాక్‌తో మంత్రులు, వైసీపీ నేతలు బిత్తరపోయారు. రోజా కారుపై జనసేన మహిళా కార్యకర్తలు చెప్పులు, చీపుర్లను విసిరారు.



## వై.వి.సుబ్బారెడ్డిని కలిసిన వీసం

**నక్కపల్లి, అక్టోబర్15,ప్రభాతవార్త:**



వైకాపా రీజనల్ కోఆర్డినేటర్, టీటీడీ ఛైర్ మన్ వై.వి.సుబ్బారెడ్డిని రాష్ట్ర కాపుకార్పోరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ శనివారం విశాఖలో కలిశారు. ఈ మేరకు వై.వి దృష్టికి పార్టీకి సంబంధించిన పలు విషయాలను తీసుకువెళ్లారు. వికేంద్రీకరణకు మద్దతుగా వీసం చేస్తున్న కార్య క్రమాల పట్ల తెలుసుకున్న వై.వి. ఈమేరకు వీసంను అభినందించారు. భవిష్యత్‌లో జరిగే కార య్రక్రమాల్లో భాగస్వాములు అయి విజయవంతం చేయాలని వై.వి.చెప్పారు. ఇదిలా ఉండగా విశాఖలో జరిగిన గర్జన సభకు పెద్దఎత్తున నక్కపల్లి నుంచి పార్టీ శ్రేణులు హాజరయ్యారు. అందులో భాగంగా వీసం రామకృష్ణ, ఎమె ్మల్సీ వంశీకృష్ణ యాదవ్, ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీను, మాజీ మంత్రి పసుపులేటి బాలరాజులను కలిశారు. వీసంతోపాటు కొప్పిశెట్టి హరిబాబు, గొర్ల గోవిందు, తల్లా భార్గవ్‌లు ఉన్నారు.



### విశాఖ గర్జనకు తరలివెళ్లిన వైకాపా కార్యకర్తలు :

విశాఖ రాజదానికి మద్దతుగా వికేంద్రీకరణలో భాగంగా విశాఖలో నిర్వహించిన ప్రజాగర్జన సభకు నక్కపల్లి, ఎస్.రాయవరం మండలాల నుంచి ఎమ్మెల్యే గొల్లబాబూరావు నాయకత్వంలో పెద్దఎత్తున పార్టీ శ్రేణులు తరలివెళ్లారు. విశాఖ గర్జన సభకు ప్రత్యేక వాహనాల్లో ర్యాలీగా చేరుకున్నారు. సింహాచలం దేవస్థానం ప్రత్యేక ఆహ్వానితురాలు జనపరెడ్డి శేషారత్నంతోపాటు వైకాపా నాయకులు లొడగల చంద్రరావు, గొర్లనర్సింహమూర్తి, శీరం నర్సింహమూర్తి, గొర్ల బాబూరావు, మాజీ ఎంపిపి బొల్లం బాబ్జీ, బచ్చల రాజు, యలమంచిలి తాతబాబుతో సహా పలువురి నాయకత్వంలో సభకు తరలివెళ్లారు. వీరితోపాటు ఎస్.రాయవరం మాతా గురునాధరావు, చేకూరి శ్రీరామచంద్రరాజు, మామిడి చంటి, శ్రీపతిరాజు, పోలిశెట్టిపెద ఈశ్వరరావుల నాయకత్వంలో కార్యకర్తలు సభలో పాల్గొన్నారు.

## గాజువాక, పశ్చిమం నుంచి విశాఖ గర్జనకు భారీగా తరలివెళ్లిన నాయకులు

**గాజువాక, అక్టోబర్15, ప్రభాతవార్త**



వికేంద్రీకరణకు మద్దతుగా జేఏసీ ఆధ్వర్యంలో శనివారం నగరంలో నిర్వహించిన విశాఖ గర్జనకు గాజువాక, పశ్చిమనియోజకవర్గాల నుండి వైసీపీ నాయకులు, స్థానిక ప్రజలు, ప్రజా సంఘాల నాయకులు భారీగా తరలివెళ్లారు. మూడు రాజధానులకు మద్దతు పలుకుతూ నినాదాలు చేశారు. ఒక్క రాజధాని వద్దు మూడు రాజధానులే ముద్దు అంటూ నినాదించారు.



జీవీఎంసీ 58వ వార్డులో వార్డు కార్పొరేటర్ గులివిందల లావణ్య ఆధ్వర్యంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, ప్రజలు విశాఖ గర్జనకు వెళ్లారు.

60వ వార్డు నుండి వార్డు కార్పొరేటర్ పీవీ సురేష్ ఆధ్వర్యంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు భారీగా వెళ్లారు. అలాగే విశాఖ నగర ప్రధానకార్యదర్శి శరగడం పత్నీరావు ఆధ్వర్యంలో విశాఖ గర్జనకు వెళ్లే ముందు వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి అనంతరం బయలుదేరి వెళ్లారు. కార్యక్రమంలో విశాఖ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చుక్కా వరలక్ష్మి పాల్గొన్నారు.




40వ వార్డు నుండి వార్డు కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో స్థానిక ప్రజలు భారీగా విశాఖ గర్జనకు చేరుకున్నారు.



87వ వార్డు నుండి జిల్లా కార్యదర్శి బొడ్డ గోవింద్ ఆధ్వర్యంలో స్థానిక ప్రజలు, నాయకులు, కార్యకర్తలు భారీగా విశాఖ గర్జనకు వెళ్లారు.

68వ వార్డు నుండి వార్డు కార్పొరేటర్ గుడివాడ అనూష లతీష్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు భారీగా విశాఖ గర్జనకు బయలుదేరి వెళ్లారు.




69వ వార్డు నుండి ఏపీ ఔట్‌సోర్సింగ్ డైరెక్టర్, వార్డు వైసీపీ అధ్యక్షులు బోగాది సన్యాసిరావు ఆధ్వర్యంలో భారీగా వార్డు ప్రజలు, నాయకులు, కార్యకర్తలు విశాఖ గర్జనకు బయలుదేరి వెళ్లారు.

## పవన్ కళ్యాణ్ పర్యటన నుంచి ప్రజల దృష్టి మళ్ళించేందుకే వైసీపీ నాటకాలు

### జనసేన నేత నాదేండ్ల మనోహర్

**ప్రభాతవార్త, విశాఖపట్నం**



విశాఖ విమానాశ్రయంలో మంత్రులపై జనసేన పార్టీ కార్యకర్తలు దాడి చేశారని మంత్రులు చెప్పడం విడ్డూరంగా ఉందని జనసేన పార్టీ కీలకనేత నాదేండ్ల మనోహర్ అనా న్నరు. శనివారం రాత్రి ఆయన మీడియాతో మాట్లాడుతూ మంత్రుల కార్లపై దాడి జరిగినట్టు, జనసేన కార్యకర్తలే దీనికి బాధ్యులని పోలీసు శాఖ నిర్ధారించలేదన్నారు. దాడి సంస్కృతిని జనసేన పార్టీ ఎప్పుడూ ప్రోత్స హించదన్నారు. ఈ విద్యలో వైసీపీ వాళ్ళు ఆరితేరిపోయారన్నారు. విశాఖ విమానాశ్రయంలోనే ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి కోడి డ్రామాకు తెరతీసి హడావుడి చేశారని ఆరోపించారు. ఆ కేసు ఏమైందో ఇప్పటికీ ఎవ్వరికీ తెలియదన్నారు. అదే పంథాలో ఇద్దరు రాష్ట్ర మంత్రులు, ఒక పవిత్ర పదవిలో ఉన్న పెద్దాయన మీద దాడి జరిగినట్టు ప్రచారం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. మంత్రుల మీద దాడి జరిగితే వాళ్ళకు రక్షణగా ఉన్న పోలీసులు ఏం చేస్తున్నట్టు అని ప్రశ్నించారు. ఇదే నిజమైతే రాష్ట్రంలో పోలీసు శాఖ వైఫల్యంగానే భావించాల్సి ఉంటుందనా న్నరు. జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పర్యటనకు భారీ జనసందోహం వచ్చిందని.. రేపటి జనవాణి కార్యక్రమం నుంచి ప్రజల దృష్టిని, మీడియా దృష్టిని మళ్ళించేందుకే వైసీపీ కొత్త నాటకానికి తెర తీసిందన్నారు. విశాఖ వాసులకు, రాష్ట్ర ప్రజలకు వాస్తవాలు ఏమిటో తెలుసన్నారు. మంత్రుల కాకమ్మ కథలను ఎవరూ నమ్మే పరిస్థితి లేదన్నారు. పవన్ పర్యటనలో తగిన బందోబస్తు ఏర్పాటు చేయాలని కోరుతూ తమ పార్టీ రాష్ట్ర డీజీపీకి, విశాఖ కమిషనర్‌కు ముందుగానే లేఖలు రాసామన్నారు. అయినా పోలీసులు తగిన విధంగా స్పందించలేదన్నారు. నామ మాత్రంగానే పోలీసు సిబ్బందిని కేటాయించడం వెనుక అధికారులపై ఒత్తిడి ఉందని ఆయన ఆరోపించారు. ఎయిర్‌పోర్టు నుంచి పవన్ కళ్యాణ్ ఊరేగింపుగా వస్తుంటే మార్గంలో రోడ్డు కిరువైపులా ఉన్న వీధి దీపాలను వెలగకుండా పవర్ కట్ చేశారన్నారు. దీన్నిబట్టి ప్రభుత్వ వైఖరి ఎలా ఉందో ప్రజలు గ్రహిస్తున్నారని నాదేండ్ల మనోహర్ అన్నారు



# ఆంధ్రా అభివృద్ధికి ఏకైక నగరం మన విశాఖ

**- ఒకవైపు అంతర్జాతీయ విమానాశ్రయం- ప్రకృతి సిద్ధమైన సీపోర్టు - ఆరు వరసల జాతీయ రహదార్లు కలిగిన ఏకైక నగరం మన విశాఖ - స్వాతి ప్రమోటర్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రమేష్‌రెడ్డి వెల్లడి**

అల్లిపురం, అక్టోబర్ 15, ప్రభాతవార్త

ఆంధ్రా అభివృద్ధికి ఆస్కారం ఉన్న ఏకైక నగరం మన విశాఖే ఒకవైపు ఇంటర్‌నేషనల్ విమానాశ్రయం, ప్రకృతి సిద్ధమైన సముద్రం, ఆరు వరసల జాతీయ రహదార్లు కలిగిన ఏకైక నగరం మన విశాఖే అని స్వాతి ప్రమోటర్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రమేష్‌రెడ్డి తెలిపారు. పట్టణీకరణకు, పర్యాటక అభివృద్ధికి ఆస్కారం ఉన్న ఏకైక నగరం మన విశాఖపట్నం విద్యారంగం, వైద్యరంగం పుష్కలంగా అభివృద్ధి చెందిన నగరం కూడా మన విశాఖే సువిశాలమైనటువంటి అంతర్గత, బాహ్య రహదారులు కలిగిన నగరం కూడా మన విశాఖే అని, సువిశాల సుందర సముద్రతీరం తో పాటు చూపర్లను కట్టి పడేసే ఆంధ్రా ఊటీ (అరుకు) కూడా విశాఖ సొంతమే ఏ వర్గం వారైనా ఏ ప్రాంతం వారైనా ప్రశాంతంగా నివసించగల ఏకైక కాస్మోపాలిటియన్ సిటీ మన విశాఖ, ఎంత అభివృద్ధి మిగతా11లో



# 'గర్జన' సక్సెస్



**- ఉరిమిన ఉత్సాహం.. - ఉరకలెత్తిన జనం**
**- ఎడతెరిపిలేని వానలో ఎలుగెత్తిన గొంతులు**
**- విశాఖకు జై కొట్టిన మూడు ప్రాంతాల నేతలు**

ప్రభాతవార్త, విశాఖపట్నం

విశాఖను రాజధానిగా చేసుకోవాలన్న పట్టుదల.. వెనకబాటుతనం నుంచి బయటపడాలన్న పంతం.. ఉత్తరాంధ్ర వాసుల్లో బలంగా కనిపించింది. ఎడతెరిపిలేని వర్షాన్ని కూడా లక్ష్యపెట్టకుండా లక్ష్యం దిశగా వయోభేదం లేకుండా జనం ఉద్యమ బాట పట్టడం కనిపిం చింది. వెరసి మూడు రాజధానులకు మద్దతుగా చేపట్టిన విశాఖ గర్జన గ్రాండ్ సక్సెస్ అయ్యింది. ఉత్తరాంధ్ర, దక్షిణ కోస్తా, రాయలసీమ ప్రాంతాల నుంచి తరలివచ్చిన హేమా హేమీలు విశాఖను పరిపాలనా రాజధానిగా చేయాలన్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నిర్ణయా న్ని బలపరుస్తూ దీనికి అడ్డు పడుతూ బాబు చేస్తున్న చేష్టలను దయ్యుబడుతూ నాయకులు చేసిన ప్రసంగాలు ఉద్యమకారులను మరింత మిగతా11లో

## జన సునామీ

**వికేంద్రీకరణకు మద్దతుగా నాన్ పొలిటికల్ జేఏసీ నిర్వహించిన విశాఖ గర్జన సభకు పూర్తి మద్దతు తెలిపిన వైఎస్సార్‌సీపీ**

ప్రభాతవార్త, విశాఖపట్నం

ఒక్కొక్కటిగా రాలిన చినుకు పెనువర దైనట్టు.. కదిలిన ఒక్కొక్క కదమై జన తుఫానులా మారింది. ఆ అడుగులే కెర టాలై విశాఖ తీరం జన సునామీతో హోరెత్తిపోయింది. ఒకటే రాజధాని వద్దు మూడు ముద్దు అంటూ చేసిన జన విశాఖ గర్జన రాష్ట్ర మంతటా మార్మో గింది. ఆ జన సునామీ ముందు జడివాన సైతం చిన్న బోయింది. వెరసి వికేంద్రీకరణకు మిగతా11లో










**వైసీపీ నుంచి ఉత్తరాంధ్రను కాపాడుకొందాం: టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు**

--------

**ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టేందుకు రాజధానుల ప్రకటనలు: మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు**

## విద్వేషాలు సృష్టించేందుకే..
# మూడు రాజధానులు

విశాఖపట్నం, అక్టోబర్ 15, ప్రభాతవార్త

వికేంద్రీకరణ పేరిట ప్రాంతాల మధ్య చిచ్చురేపుతూ... ప్రజల్లో విద్వేషాలు సృష్టిం చడం కోసమే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం మూడు రాజధానుల అంశాన్ని ప్రకటించిందని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు ఆరోపించారు. పేటీఎం బ్యాచ్ ప్రజల్ని తప్పు దోవ పట్టిస్తున్నాయని, ప్రజల వద్దకే పాలన తీసుకొచ్చింది తమ పార్టీ అధినేత చంద్రబాబు అని గుర్తుచేశారు. శనివారం రామ్‌నగర్‌లో వున్న టీడీపీ కార్యాలయంలో వికేంద్రీకరణకు సంబంధించి నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా అచ్చెన్నాయుడు మాట్లాడుతూ, అన్ని ప్రంతాలకు సమాన దూరంలో ఉండాలనే తాము అమరావతిని రాజధానిగా నిర్ణయిం చామని పేర్కొన్నారు. అమరావతిని రాజధానిగా అప్పట్లో అంగీకరించిన జగన్ ఇప్పుడు ఎందుకు వ్యతిరేకిస్తున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. అదే విధంగా 2024లో మిగతా11లో



## విశాఖలో భూ రాబందులంతా పచ్చ నేతలే

**ట్వీట్టర్ వేదికగా విజయసాయిరెడ్డి**



విశాఖపట్నం, అక్టోబర్ 15, ప్రభాతవార్త

రాష్ట్రంలో వైఎస్సా ర్‌సీ పీ ప్రభుత్వం అధికా రం లోకి వచ్చాక విశాఖ జిల్లా లో 43 0. 81 ఎక రాల ప్రభుత్వ భూ ము ల ను కబ్జాకోరుల చెర నుంచి విడిపిం చిందని, వీటిలో అగ్రభా వం టీడీపీ నేతలు క బ్జా చేసినవేనని వైఎస్సా ర్‌సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు వి.విజయ సాయిరెడ్డి పేర్కొన్నారు. శని వారం ఆయన ట్వీట్టర్ వేదికగా పలు అంశాలను వెల్లడించారు. ఆక్రమించుకున్న భూముల మార్కెట్ విలువ రూ.5 మిగతా11లో

# పవన్‌కళ్యాణ్‌కు ఘనస్వాగతం

**అభివాదం చేసుకుంటూ వాహనం ఎక్కిన పవన్**
**-నినాదాలతో హోరెత్తిన ఎయిర్‌పోర్టు ప్రాంగణం**

విశాఖపట్నం, అక్టోబర్ 15, ప్రభాతవార్త

మూడు రోజుల పర్యటన నిమిత్తం నగరానికి వచ్చిన జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌కు శనివారం సాయ ంత్రం విశాఖ ఎయిర్‌పోర్టులో ఘన స్వాగతం లభించింది. ఆయనకు ఘన స్వాగతం పలికేందుకు మధ్యాహ్నం మూడు మిగతా11లో





**రాష్ట్రంలో మూడు రోజుల పాటు**
## విస్తారంగా వర్షాలు

ప్రభాతవార్త, విశాఖపట్నం

ఆంధ్రప్రదేశ్‌లో రానున్న మూడు రోజుల పాటు విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణశాఖ తెలిపారు. నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం.. ఏపీ, తమిళనాడు తీరాల వెంబడి విస్తరించి ఉందని పేర్కొంది. ఈనెల 18న అండమాన్ సముద్రంలో ఉపరితల ఆవర్తనం ఏర్పడే అవకాశం ఉంది. ఈ ప్రభావంతో ఈనెల 20న ఆగ్నేయ బంగాళాఖాతం పరిసరాల్లో అల్పపీడనం ఏర్పడనుంది. అదే జరిగితే పశ్చిమ వాయువ్యంగా పయనించే క్రమంలో బలపడి తీవ్ర మిగతా11లో

## గర్జనను డైవర్ట్ చేయడమే లక్ష్యంగా దాడులు

**ఈ దాడులు ఉద్దేశపూర్వకమే-శిఖండిలా పవన్‌కళ్యాణ్**

**పార్టీ నేతలపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం : మంత్రి గుడివాడ అమర్‌నాథ్**



విశాఖపట్నం, అక్టోబర్ 15, ప్రభాతవార్త

విశాఖలో ఎగ్జిక్యూటివ్ క్యాపిట ల్ కోసం జేఏసీ ఆధ్వర్యం లో భారీగా గర్జన ర్యాలీ విజయవం తం అవ్వడంతో... గర్జనను డైవ ర్ట్ చేయడమే లక్ష్యంగా జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ లక్ష్యంగా పెట్టుకున్నట్టు తెలు స్తోందని రాష్ట్ర పరిశ్రమల శాఖా మంత్రి గుడివాడ అమర్‌నాథ్ స్పష్టం చే శారు. ఉద్దేశపూర్వకంగానే దాడు లు చేయిస్తూ... మిగతా11లో

## మంత్రులు, సుబ్బారెడ్డిపై దాడి హేయం

**మాజీ మంత్రి, ఎమ్మెల్యే అవంతి శ్రీనివాస్**

ప్రభాతవార్త, విశాఖపట్నం

వికేంద్రీకరణకు మద్ధతుగా జేఏసీ పిల ుపు మేరకు శనివారం విశాఖ గర్జన కార్య క్రమంలో పాల్గొని తిరుగు ప్రయా ణంలో ఉన్న రాష్ట్ర మంత్రులు, తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ వైవి సుబ్బారెడ్డిలపై జనసేన కార్యకర్తలు దాడి హేయమైన చర్య అని, దీనికి జనసేన అధినేత పవన్ కల్యాణ్ బాధ్యత వహిం చాల్సి ఉందని మాజీ మంత్రి, భీమిలి ఎమ్మెల్యే అవంతి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. దేవుడి లాంటి వ్యక్తి సుబ్బారెడ్డి కారుపై మిగతా11లో



# గర్జించిన ఉత్తరాంధ్ర ప్రజలు, నాయకులు



అల్లిపురం, అక్టోబర్ 15, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ పరిపాలనా వికేంద్రీకరణకు మద్దతుగా చేపట్టిన విశాఖ గర్జన విజయంతమైంది. ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి యువత, మహిళలు భారీగా తరలివచ్చిన నాన్ పొలిటికల్ జేఏసీ ర్యాలీలో పాల్గొన్నారు. జోరు వానను సైతం లెక్కచేయక ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా విశాఖ రాజధానికి మద్దతుగా ర్యాలీలో పాల్గొని తమ గళం విన్పించారు. విశాఖ పరిపాలనా రాజధానిగా వుండాలని తమ ఉద్దేశ్యాయన్ని తెలిపారు. ఈకార్యక్రమంలో వైసీపీ మంత్రులు, నేతలు పాల్గొన్నారు. అంతకుముందు ఉత్తరాంధ్ర కళాకారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

# సినీ నటుడు సుమన్‌కు ఘన సత్కారం

**-ప్రౌడ్ ఆఫ్ ఇండియా పేరిట అవార్డు బహూకరణ - ప్రతిభకు ప్రోత్సాహం**

**గోడపత్రిక ఆవిష్కరణ - వైజాగ్ జర్నలిస్టుల ఫోరం ఆధ్వర్యంలో నిర్వహణ**

అల్లిపురం, అక్టోబర్ 15, ప్రభాతవార్త



ప్రముఖ సినీ నటుడు కరాటే క్రీడా కారుడిగా ప్రపంచం గర్వించే అత్యున్నతస్థాయికి ఎదిగిన సుమన్‌ను ఆదివారం ఘనంగా సన్మానించనున్నట్లు వైజాగ్ జర్నలిస్టుల ఫోరం అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు కార్యదర్శి దాడి రవికుమార్, మీడియా అవార్డుల కమిటీ ఛైర్మన్ ఆర్ నాగరాజు పట్నాయక్‌లు సంయుక్తంగా తెలిపారు. ఈమేరకు శనివారం డాబాగార్డెన్స్ విజేఎఫ్ క్లబ్‌లో వీరు పాత్రికేయులతో మాట్లాడుతూ ఆదివారం ఉదయం తొమ్మిదిన్నర గంటలకు సుమన్‌ను ప్రౌడ్ ఆఫ్ ఇండియా అవార్డుతో సత్కరిస్తామన్నారు. సినిమా, సామాజిక రంగంలో దేశవ్యాప్తంగా అందిస్తున్నారన్నారు. అటువంటి వ్యక్తి సేవలను ప్రతిభ గుర్తించి వైజాగ్ జర్నలిస్టుల ఫోరం అత్యున్నతమైన ఈ పురస్కారం ప్రధానం చేయడం జరుగుతుందన్నారు. ఇదే కార్యక్రమంలో ఈనెల 30న ఏయూ వైవిఎస్ మూర్తి ఆడిటోరియంలో నిర్వహించనున్న ప్రతిభ ప్రోత్సాహం కార్యక్రమాలకు సంబంధించిన గోడపత్రికను సుమన్ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరుగుతుందన్నారు. ఈయేడాది 32మంది జర్నలిస్టులకు మీడియా అవార్డులను 150 మంది జర్నలిస్టుల పిల్లలకు ఉపకారవేతనాలు అతిధులు చేతులమీదుగా ఆరోజు పంపిణీ చేయనున్నట్లు వివరించారు. కావున ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వైజాగ్ జర్నలిస్టు పాలక వర్గం కోరింది. ఈ సమావేశంలో కార్యవర్గ సభ్యులు అంతా పాల్గొన్నారు.

# జోరు వానలో విశాఖ గర్జనలో పాల్గొన్న గిరిజన సహకార సంస్థ ఛైర్‌పర్సన్ స్వాతి రాణి

అల్లిపురం, అక్టోబర్ 15, ప్రభాతవార్త



వికేంద్రీకరణకు మద్దతుగా విశాఖ గర్జన ర్యాలీలో హోరు వానలో వికేంద్రీకరణకు మద్దతుగా బహిరంగ ర్యాలీలో సహకార సంస్థ ఛైర్‌పర్సన్ డాక్టర్ శోభాస్వాతిరాణి, అరుకు ఎంపీ గొడ్డేటి మాధవి, వైజాగ్ జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ సుభద్ర, పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

**విశాఖ గర్జన ర్యాలీలో పాల్గొన్న**

# వైసీపీ మహిళా నాయకురాలు పేడాడ

అల్లిపురం, అక్టోబర్ 15, ప్రభాతవార్త




విశాఖ పరిపాలన రాజధానిగా వుండాలని మద్దతు తెలుపుతూ వైసీపీ జేఏసీ ఆధ్వర్యంలో శనివారం విశాఖ గర్జన ర్యాలీ ఘనంగా నిర్వహించారు. వరుణుడు అడుగడుగునా అడ్డతగిలిన లెక్క చేయకుండా ప్రజలందరూ జన సంద్రంలా తరలివచ్చారు. ఈకార్యక్రమంలో మంత్రులు, సీనియర్ నాయకులు, నాయకులు, అధిక సంఖ్యలో ప్రజలు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ ర్యాలీలో వైసీపీ మహిళా నాయకురాలు పేడాడ రమణికుమారి తదితర మహిళలు పాల్గొన్నారు.



# విశాఖ ఎయిర్‌పోర్టు వద్ద జనసేన కార్యకర్తల వీరంగం

అల్లిపురం, అక్టోబర్ 15, ప్రభాతవార్త

విశాఖపట్నం ఎయిర్‌పోర్టు వద్ద జనసేన కార్యకర్తలు వీరంగం సృష్టించారు. కర్రలు, రాళ్ళతో దాడులకు తెగబడ్డారు. వైసీపీ ఉత్తరాంధ్ర ఇన్‌చార్జి టీటీడీ ఛైర్మన్ వై.వి. సుబ్బారెడ్డి, మంత్రులు రోజా, జోగి రమేష్ కార్లపై దాడులకు దిగి అద్దాలు ధ్వంసం చేశారు. జనసేన కార్యకర్తల తీరుతో ఎయిర్‌పోర్టు వద్ద తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి, గర్జన సభ నుంచి ఎయిర్‌పోర్టుకు వెళ్తుండగా జనసేన కార్యకర్తలు దాడులకు పాల్పడ్డారు. ఈనేపథ్యంలో మంత్రి రోజా సమాయకుడికి గాయాలయ్యాయి. జనసేన కార్యకర్తలు తనపై రాళ్ళు, కర్రలతో దాడి చేశారని ఈ సంఘటనలో తమవారికి గాయాలయ్యాయని జోగి రమేష్ పేర్కొన్నారు. తన కారు అద్దాలు ధ్వంసమైనట్లు తెలిపారు. ప్రజాస్వామ్యంలో ఇది మంచి పద్ధతి కాదన్నారు. గర్జనను పక్కదారి పట్టించేందుకే తాగుబోతులతో తమపై దాడులు చేయించారని ధ్వజమెత్తారు. మాతో పెట్టుకుంటే పవన్‌కళ్యాణ్ రాష్ట్రంలో తిరగలేరని హెచ్చరించారు.

# మంత్రులు కారు మీద దాడి ఘటనపై స్పందించిన బిజెపి విష్ణువర్ధన్‌రెడ్డి



అల్లిపురం, అక్టోబర్ 15, ప్రభాతవార్త

మంత్రులు కారు మీద దాడి ఘటనపై బిజెపి విష్ణువర్ధన్‌రెడ్డి స్పందించారు. మంత్రుల కారులపై జనసేన దాడి చేసినట్లు పోలీసులు నిర్ధారించలేదు. వైసీపీ నాయకులు మాత్రమే ప్రకటనలు చేస్తున్నారు. దాడుల సంస్కృతి మంచిది కాదు మేము దానికి వ్యతిరేకం పవన్‌కళ్యాణ్ వస్తుంటే రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. రాష్ట్రంలో శాంతి భద్రతలు దిగజారిందని చెబుతారా అని ప్రశ్నించారు. మంత్రులకు రక్షణ కల్పించా ల్సిన బాధ్యత ప్రభుత్వంపైనే ఉందని అన్నారు. ఈ ఘటనపై పూర్తి వివ రాలు తెలియాలి నిజాలు రావాలి అని అన్నారు. దాడి ఎవరు చేసిన సరైన విధానం కాదు అని అన్నారు. నిజంగా దాడి జరిగి ఉంటే అది ప్రభుత్వ, పోలీసుల వైఫల్యమే అని అన్నారు.

# ఈపిడిసిఎల్ ప్రాజెక్ట్స్ డైరెక్టర్‌గా ఏవివి సూర్యప్రతాప్

విశాఖపట్నం (అల్లిపురం), అక్టోబర్ 15, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ తూర్పుప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ప్రాజెక్ట్స్ డైరెక్టర్‌గా ఏవివి సూర్యప్రతాప్‌ను నియమిస్తూ ఆంధ్రప్రదేశ్ ఇంధనశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ కె విజయానంద్ శనివారం ఆదేశాలు జారీ చేశారు. ఏవివి సూర్యప్రతాప్ ఏపిఈపీడిసిఎల్ డైరెక్టర్‌గా ప్రమాణ స్వీకారం చేసిన నాటి నుంచి రెండేళ్ళపాటు ఈ పదవిలో కొనసాగుతారు. సూర్యప్రతాప్ ప్రస్తుతం ఈపిడిసిఎల్ హెచ్ఆర్ డిసిజిఎంగా విధులు నిర్వర్తిస్తున్నారు. ఈ సందర్భంగా సంస్థ కార్పొరేట్ కార్యాలయంలో సిఎండి కె.సంతోషరావుని మర్యాద పూర్వకంగా కలిసారు డైరెక్టర్‌గా నియమితులైన సూర్య ప్రతాప్‌కు సంస్థ డైరెక్టర్లు బి రమేష్‌ప్రసాద్, డి చంద్రం, సిజిఎంలు, ఇతర అధికారులు శుభాకాంక్షలు తెలిపారు.

# విశాఖ మహిళా కళాశాలలో 18న మినీ జాబ్‌మేళా

అల్లిపురం, అక్టోబర్ 15, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ పాంప్లాయిమెంట్ ఆఫీస్, సీడాప్ సంస్థల సంయుక్తంగా విశాఖ గవర్నమెంట్ డిగ్రీ కళాశాల ఫర్ ఉమెన్స కాలేజీలో అక్టోబర్ 18 మంగళవారం నాడు మినీ జాబ్‌మేళ నిర్వహించబడుతుందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.శోభారాణి తెలిపారు. ఇంటర్ ఎదైనా డిగ్రీలో ఉత్తీర్ణత అయిన యువత యువకులు ఐటిఐ ఫిట్టర్, డిప్లొమో మెకానికల్ ఉత్తీర్ణులయిన యువకులు ఈ జాబ్ మేళాకు హాజరుకావాలని కోరారు. జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి సాయికృష్ణ చైతన్య తెలియజేశారు.

# హోరు వానలో విశాఖ గర్జనకు భారీగా తరలివచ్చిన వారికి నేతృత్వం వహించిన ఆడారి ఆనంద్‌కుమార్











అల్లిపురం, అక్టోబర్ 15, ప్రభాతవార్త

పరిపాలనా వికేంద్రీకరణకు మద్దతుగా చేపట్టిన విశాఖ గర్జన విజయవంత అయ్యింది. ఈ కార్యక్రమాన్ని పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త, విశాఖ డైరీ ఉపాధ్యక్షుడు ఆడారి ఆనంద్‌కుమార్ నేతృత్వంలో విశాఖ గర్జన కార్యక్రమాన్ని ఆయన భుజాన్నవేసుకుని అక్కడ వున్న అధికారులకు, ప్రజలకు, కార్యకర్తలకు మహిళా నాయకులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా తగిన సలహాలు సూచనలు ఇచ్చారు. ఈనేపథ్యంలో కార్యక్రమానికి ఎటువంటి విఘ్నం కలుగకుండా చాలా జాగ్రత్తలు తీసుకున్నారు. ఎక్కడిక్కడ పోలీసులకు సూచనలు ఇస్తు ప్రతిపక్షాలు కుట్రలు పన్నాగాలకు అవకాశాలు ఇవ్వకుండా ఆడారి ఆనంద్‌కుమార్ జోరు హోనలో కూడా ఆయన పరుగులు తీసి అందరి సంక్షేమ కోసం ఆయన వంతు కృషి చేసారు. ప్రతీ నాయకులను కార్యకర్తలను కోఆర్డినేట్ చేస్తు తన వంతు భాధ్యత నిర్వర్తించారు. భారీ ర్యాలీలు నిర్వహించి ప్రజలను చైతన్య వంతుల్ని చేయడంలో ఆయన కృషి ఫలించింది, ఉదయం జోరున వాన కురుస్తున్నప్పటికి జనం ఎక్కడా తగ్గకుండా విశాఖకు బయలుదేరి వచ్చారు. విశాఖ గర్జన కార్యక్రమంతో విశాఖ జనసంద్రంగా మరిందని ఆడారి ఆనంద్‌కుమార్ తెలిపారు.

# మూడు రాజధానుల మద్దతుగా భారీ ర్యాలీ నిర్వహణ

## కె.కోటపాడు మండల నాయకులు







కె.కోటపాడు, అక్టోబర్ 15, ప్రభాతవార్త

రాష్ట్రంలో అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందాలనే ఉన్నతాశయంతో సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి వికేంద్రీకరణకు శ్రీకారం చుట్టారు. 3రాజధానుల మరియు పరిపాలన వికేంద్రీకరణ మన రాష్ట్ర అభివృద్ధికి దోహదపడుతుంది జగన్ ఆలోచన సహేతుకమైన మరియు సాహోషావతమైన నిర్యాణమనే చెప్పాలి. పరిపాలన వికేంద్రీకరణ వలన ఆదాయ వనరులు పెరుగుతాయి. ఉద్యోగావకాశాలు పెరుగుతాయి పరిపాలన కూడా ప్రజలకకి చేరువగా వుంటుంది. 3రాజధానుల నిర్ణయాన్ని స్వాగతిస్తూన్నాము అని మండల ఎంపీపీ రెడ్డి మోహన్ లంకవానిపాలెం సర్పంచ్ దొరబాబు, ఇతర గ్రామాల సర్పంచ్లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

# విశాఖకు పరిపాలన రాజధాని ఉత్తరాంధ్ర ప్రజల హక్కు

**మూడు రాజధానులకు అనుకూలంగా గర్జించిన విశాఖ -విశాఖ గర్జన కార్యక్రమంలో పాల్గొన్న కె కె రాజు**

అల్లిపురం, అక్టోబర్ 15 ప్రభాతవార్త



రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలు సమగ్రంగా అభి వృద్ధి చెందాలన్న ఆలోచనలకు అనుగుణంగా వికేంద్రీకరణకు మద్దతుగా జేఏసీ ఆధ్వర్యంలో ఎల్ఐసీ బిల్డింగ్ డా.బి ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నుంచి పార్క్ హోటల్ జంక్షన్ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహం వరకు జరిగిన భారీ ర్యాలీ కార్యక్రమంలో విశాఖ అనకాపల్లి, అల్లూరి జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్, టీటీడీ ఛైర్మన్ వై.వి.సుబ్బారరెడ్డి రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యేలు, వివిధ కార్పొరేషన్ ఛైర్మన్లు, వివిధ కార్పొరేషన్ ఛైర్మన్లు, విశాఖ ఉత్తర నియెజకవర్గం రాష్ట్ర పార్లమెంట్, సిటీ నాయకులు, సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, మాజీ కార్పరేటర్లు, వార్డు అధ్యక్షులు, రాష్ట్ర, బిసి కార్పొరేషన్ ఛైర్మన్లు డైరెక్టర్లు అనుబంధ సంఘాల అధ్యక్షులు, సభ్యులు, బూత్ కన్వీనర్లు, ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ ఛైర్మన్ కెకె రాజు పాల్గొన్నారు.



# అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందాలి

**కేంద్ర విదేశాంగ పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి మురళీధరన్**



అనకాపల్లి, అక్టోబర్ 15, ప్రభాతవార్త

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందేలా చూడాలని కేంద్ర విదేశాంగ పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి వి మురళిధరన్ అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన కలెక్టర్ కార్యాలయాలు సమావేశ మందిరంలో జిల్లా కలెక్టరు వివిధ శాఖల జిల్లా అధికారులతో ప్రభుత్వ పథకాలు అమలు చేస్తున్నసంక్షేమ పథకాలు అర్హులందరికీ అందేలా చూడాలని కేంద్ర విదేశాంగ పార్లమెంటరీ వ్యవహారాలమంత్రి వి మురళీధరన్ అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన కలెక్టర్ కార్యాలయాలు సమావేశ మందిరంలో జిల్తాలత కలెక్టర్లు వివిధ శాఖల జిల్లా అధికారులతో ప్రభుత్వ పథకాలు అమలుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ రవిపట్టన్ శెట్టి అనకాపల్లి జిల్లా గూర్చి గ్రామస్థాయిలో గ్రామ సచివాలయాలు మున్సిపాలిటీలలో వార్డు సచివాలయాలు ద్వారా ప్రజలకు అందిస్తున్న సేవల గురించి వివరించారు. సచివాలయాలపై ఆసక్తి కనబరచిన కేంద్ర మంత్రి ఎంతమంది ఉద్యోగులు, వారి నియామకం ఏఏ శాఖలు, వాళ్ళు అందించే సేవల గురించి వివరంగా అడిగి తెలుసుకున్నారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన, ముద్ర యోజన, కిషాన్ యోజన, ఉజ్వల యోజన, పోషణ అభియాన్ మాతృ వందన స్వచ్ఛభారత్ మొదలైన పథకాల ప్రగతిని వపర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. జిల్లాలో వివిధ పథకాల అమలుతీరుపై మంత్రి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్సీ పివి మాధవ్ ఎంఎస్ఎం ఈ డైరెక్టర్ విష్ణుకుమార్‌రాజు డిఆర్‌ఓ పి వెంకటరమణ వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# అలరించిన బాహుబలుడు పద్యనాటకం.. మొదటి భాగం

అల్లిపురం, అక్టోబర్ 15, ప్రభాతవార్త

తిరుపతి సుబ్బరాజు నాట్య కళాపరిషత్ వారిచే స్వర్ణకిరీటధారి స్వర్ణ కళాపరిషత్ ఆయిన కోనేటి సుబ్బరాజు దర్శకత్వంలో తమ సంస్థ 59వ వార్షిక కళోత్సావాలను శనివారం విశాఖ కళాభారతి ఏసి ఆడిటోరియంఠ గురజాడ సాహిత్య అవార్డు గ్రహీత శారదా ప్రసన్న రచించిన బాహుబలుడు పద్యనాటకాన్ని సుమారు 30మంది కళాకారులచే సురభి సెట్స్ లైటింగ్ తో అద్భుతంగా ప్రదర్శించి అందరినీ అకట్టుకుంది మహాబలుడైన భీముడి చేతిలో మొదటిగా బకాసురుడు జరాసంధుడు ఈ రోజు నాటక ప్రదర్శనలో మరణించడం జరుగుతుంది రేపటి ద్వితీయ భాగంలో కీచకుని దుర్యోధనుని వధించడంలో నాటకం పరిసమాప్తం అవుతుంది. ఈరోజు నాటకానికి ముఖ్య అతిధిగా డా.సూరపనేని విజయ్‌కుమార్, ఆత్మీయ అతిధులుగా బి వి ఏ నాయుడు, బుద్దాల వెంకటరామారావు, బాదంగీర్ సాయి, ఫణి స్వామి పాల్గొన్నారు. స్థానిక సమన్వయకర్తలుగా కళాభారతి రమేష్, బొడ్డేటి జగత్‌రావు, బి వి ఏ సాయి వ్యవహరించారు.



# విశాఖ గర్జన విజయవంతం దృశ్యమాలిక



## నక్కపల్లి హైస్కూల్‌లో కలాం జయంతి వేడుకలు



నక్కపల్లి, అక్టోబర్ 15 ప్రభాతవార్త

భారతదేశ 11వ రాష్ట్రపతి క్షిపణిశాస్త్రవేత్త భారతమిస్సైల్ మ్యాన్‌గా పేరొందిన డాక్టర్ అబుల్ వకీర్ జైనులాబ్దీను అబ్దుల్‌కలాం జయంతి వేడుకలను స్థానిక బాలుర హైస్కూలులో ఘనంగా నిర్వహించారు. హెచ్ఎం రాణిలలిత ఆధ్వర్యంలో నిర్వహించిన ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఈఓ డివిడిప్రసాద్,పాఠశాలచైర్మన్ కెపద్మ హాజరయ్యారు. ముందుగా కలాంచిత్రపటానికి వారు పూలమాలలతో నివాళులుఅర్పించారు. తెలుగు ఉపాధ్యాయుడు ఎన్‌విఎస్ ఆచార్యులు మాట్లాడుతూ అబ్దుల్ కలాం సామాన్యకుటుంభంలో జన్మించి భారతదేశం గర్వించదగ్గ స్థాయికి ఎలా ఎదిగారో విద్యార్దులకు కనులకుకట్టినట్లు వివరించారు. పోఖ్రాన్ అణుపరీక్షల్లో కలాం రాజకీయ సాంకేతికపాత్ర వహించారన్నారు.నిజాయితీకి సరళమైన జీవనవిధానానికి మారుపేరుగా నిలిచారని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలోఉపాధ్యాయులు ఆచార్యులు, అప్పారావు, బాబూజీ, కుందూరురాజు తదితరులు పాల్గొన్నారు.

## మన ఆరోగ్యం మనచేతుల్లోనే : ఎంఈఓ డివిడి ప్రసాద్

నక్కపల్లి, అక్టోబర్ 15 ప్రభాతవార్త



మన ఆరోగ్యం మనచేతుల్లోనే ఉందని స్థానిక మండల విద్యా శాఖాధికారి డివిడి ప్రసాద్ అన్నారు. శనివారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో ప్రపంచ చేతుల పరిశుభ్రత దినోత్సవాన్ని హెచ్ఎం రాణిలలిత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి హాజరైన ఎంఈఓ డివిడిప్రసాద్‌మాట్లాడుతూ చేతల పరిశుభ్రతపై అవగాహన కల్పించుకోవడం ద్వారా అంటురోగాలను నివారించుకోవచ్చుననిఅన్నారు. మనం ఏమి తిన్నామనేది ముఖ్యంకాదని తినే ఆహారం పరిశుభ్రంగా ఉండాలని చేతులనపరిశుభ్రంగా కడుక్కోవాలని అన్నారు. నిత్యం ఏదో ఒక పనిచేస్తూ ఎన్నోరకాల వస్తువులను తాకుతూఉంటామని తద్వారా పలుబాక్టీరియాలు ముంజేతుల గోళ్ళలో చేరుకుంటాయని అందుకే పరిశుభ్రతఅవసరమని అన్నారు. చేతులు కడుక్కోవడంలో వివిధ దశలను వివరించారు. ఈకార్యక్రమంలో పాఠశాల చైర్మన్ కె పద్మ, ఉపాధ్యాయులు ఎన్‌విఎస్‌ఆచార్యులు, అప్పారావు, బాబూజీ, విశ్వనాద్,కుందూరురాజు, అనంతలక్ష్మి, సుమబిందు, సత్యవతి, సుందరరావు, తదితరులు పాల్గొనివిద్యార్దులకు చేతుల పరిశుభ్రతపై అవగాహన కలుగచేసారు. అనంతరం విద్యార్దులచే ప్రతిజ్ఞచేయించారు. భారతదేశ 11వ రాష్ట్రపతి పద్మభూషణ్, భారతరత్నగ్రహీత డాక్టర్ అబ్దుల్‌కలాం జయంతి వేడుకలఅడ్డురోడ్డు తిమ్మాపురంలో ఎస్వీకళాశాల కరస్పాండెంటు సిహెచ్‌శ్రీనివాస్ ఆధ్వర్యంలఘనంగా జరిగాయి. ఈకార్యక్రమంలో అబ్దుల్‌కలాంను ఉద్దేశించి రాత్రి సమయంలో వచ్చేవి కలలు కాదు జీవితంలో నెరవేర్చేవాటిని కళలు అంటారని జీవితాన్ని జాతికి అంకితం చేసిన మహనీయుడుఅబ్దుల్‌కలాం అని కొనియాడారు. ఎస్వీకళాశాల ప్రిన్సిఫాల్ అర్జుల్లిశ్రీను, అలాగే గాయత్రీకళాశాలప్రిన్సిఫాల్ మురళీ వీరు అబ్దుల్‌కలాం జీవితవిశేషాలను వారు చేసినటువంటి సేవలను వివరణాత్మకంగా చెప్పారు. అలాగే ఎస్వీకళాశాల తెలుగు అధ్యాపకులు పిక్కికోదండరావు, మాట్లాడుతూ సూపర్తిని ప్రధానంగా నమ్మిన మహానాయకుడని కొనియాడారు. ఈకార్యక్రమంలోఎస్‌వి కళాశాల కెమిస్ట్రీఅధ్యాపకులు గోవిందు, జువాలజీ అధ్యాపకులు సృజన, అధ్యాపకేతర సిబ్బంది సత్యలక్ష్మి, అలాగే విద్యార్ధినీ విద్యార్ధులు పాల్గొన్నారు.

## ఢిల్లీపెద్దలను కలిసిన తోట నగేష్



పాయకరావుపేట, అక్టోబర్ 15 ప్రభాతవార్త

ఢిల్లీ వెళ్ళిన బీజేపీ రాష్ట్రకార్య వర్గ సభ్యులు జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీచైర్మన్ తోటనగేష్ శుక్రవారం ఢిల్లీపెద్దలను కలిశారు. ఒడిశా రాజ్యసభ సభ్యులు సుజీత్ తోట నగేష్ స్వతహాగా స్నేహితులు కావడంతో సుజీత్‌ను నగేష్ కలిశారు. అనంతరం తోటనగేష్ శాలువాతో రాజ్యసభ సభ్యులు సుజీత్‌ను సన్మానించారు.

## ప్రపంచ చేతుల పరిశుభ్రత దినోత్సవం

### పురస్కరించుకుని విద్యార్థులకు అవగాహన

పాయకరావుపేట రూరల్, అక్టోబర్ 15 ప్రభాతవార్త



పాయకరావుపేట మండలం శ్రీరాంపురం పిహెచ్‌సి పరిధిలోని అన్నిగ్రామాల సచివాలయాల్లోప్రపంచచేతుల పరిశుభ్రత దినోత్సవం పురస్కరించుకుని విద్యార్థులకు ఎంఎల్‌హెచ్‌పిలు, హెల్త్ సెక్రటరీలు అవగాహన కలుగజేసినట్లు వైద్యాధికారులు పికావ్య, చైతులను నవీనసయుక్తంగా తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని ఎస్‌నర్సాపురం గ్రామంలోగలజిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల విద్యార్థులకు ఆరోగ్య పర్యవేక్షణాధికారి ఆరికె బాలాజీసింగ్‌ఎంపిహెచ్‌వి ఎస్‌రాజ్యలక్ష్మి, హెల్త్ సూపర్‌వైజర్ డిసూర్యనారాయణ పర్యవేక్షణలో చేతులు పరిశుభ్రతపై మలేరియా ఇంచార్జి నోడల్‌ఆఫీసర్ పిఎస్‌ఎన్ ప్రసాద్ ఈసందర్భంగామాట్లాడుతూ ప్రతిఒక్కరూ చేతులను ముఖ్యంగా శుభ్రపరుచుకోవాలని బాక్టీరియా, వైరస్, ఫంగస్‌వంటి సూక్ష్మజీవులు ఏలికపాములు వంటి క్రిములు బారిన పడకుండా ఉంటామన్నారు. ఏదైనా తినడానికి ముందు చేతులు శుభ్రపరచుకోవడం వలన ఆరోగ్యం ఉండవచ్చునన్నారు. కీటక జనిత వ్యాధులపై ముఖ్యంగా వర్షాకాలప్రభావం వలన డెంగీ, చికెన్‌గున్యా, మలేరియా, ఫైలేరియా మెదడువాపు వ్యాధులు ప్రబలకుండా ప్రతి ఒక్కరూ మీఇల్లు మీచుట్టుపక్కల గృహాలలో ప్లాస్టిక్ డ్రమ్ములు సిమెంట్ గోళాలు,టైర్లు, ఫ్రిడ్జ్ వెనకతొట్టెలు ఎయిర్‌కూలర్స్, కొబ్బరిబొండాలు మీఇంటి పరిసరాలల్లో నిల్వలులేకుండా చూసుకోవాలని తెలిపారు. దీనివల్ల అనారోగ్యాలు వచ్చేందుకు ఆస్కారం ఉండదనిపిఎస్‌ఎన్ ప్రసాద్ సూచించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం జాన్సీ, ఎంఎల్‌హెచ్‌పి దుర్గారాణి,ఏఎన్‌ఎంలు ఎస్ లక్ష్మి, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

## విశాఖ గర్జన భారీ ర్యాలీలో వర్షంలో తడుస్తూ..

### ర్యాలీలో పాల్గొన్న ఎంపి మాధవి, జిల్లాపరిషత్ చైర్‌పర్సన్ సుభద్ర, పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్ల భాగ్యలక్ష్మి,రంపచోడవరం ఎమ్మెల్యే ధనలక్ష్మి

పాడేరు,అక్టోబర్ 15,ప్రభాతవార్త



మూడు రాజధానులకు మద్దతుగా వైసిపి ప్రభుత్వం, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తీసుకున్న మూడు రాజధానులకు మద్దతు తెలుపుతూ విశాఖలో నిర్వహించిన విశాఖ గర్జనను అల్లూరి జిల్లా పాడేరు,అరకు,రంపచోడవరం నియోజకవర్గాల నుంచి వైసిపి నాయకులు,కార్యకర్తలు వేలాదిగా తరలివెళ్లారు.ఉదయం విశాఖ గర్జన భారీ ర్యాలీ ప్రారంభం అయిన సమయంలో భారీ వర్షం పడుతున్నా ర్యాలీ వర్షానికి లెక్కచేయకుండా వైసిపి శ్రేణులు,మూడు రాజధానుల మద్దతు దారులు వేలాదిగా హాజరై ర్యాలీలో పాల్గొన్నారు.ఇదిలా ఉండగా విశాఖ గర్జన భారీ ర్యాలీలో వర్షం పడుతున్నా లెక్క చేయకుండా మూడు రాజధానులు ముద్దు ఒక రాజధాని వద్దంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ అరకు పార్లమెంట్ సభ్యురాలు గొడ్డేటి మాధవి,జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర,పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్ల భాగ్యలక్ష్మి,రంపచోడవరం ఎమ్మెల్యే నాగులాపల్లి ధనలక్ష్మి,జికెవి చైర్‌పర్సన్ శోభా స్వాతిరాణి తదితరులు గర్జన ర్యాలీలో తడుచుకుంటూ పాల్గొన్నారు.



## ఘనంగా మాజీ రాష్ట్రపతి డా.అబ్దుల్‌కలామ్ జయంతి



పాడేరు, అక్టోబర్ 15,ప్రభాతవార్త

పాడేరు ప్రభుత్వ డిగ్రీకళాశాలల్లో సెమినర్ హాలులో మాజీ రాష్ట్రపతి అబ్దుల్‌కలామ్88వ జయంతి వేడుకలను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా అబ్దుల్‌కలాం చిత్రపటానికి కళాశాల ప్రిన్స్‌పాల్ డాక్టర్ వనుము చిట్టిబ్బాయి పూలదండవేసి ఘనంగా నివాళులు అర్పించారు. యువతీ యువకులు అబ్దుల్‌కలాం ఆశయాలకు అనుగుణంగా నడుతుచుకోవాలని ప్రిన్స్‌పాల్ డా.చిట్టిబ్బాయి పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్స్‌పాల్ డాక్టర్ టిఆర్ రసూల్,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామం ఆఫీసర్లు పి.రమేష్,జి.గౌరీశంకరరావు,సీనియర్ అధ్యాపకులు ఎ.మురళీధర్‌రావు,డాక్టర్ బి.రమేష్‌బాబు, డాక్టర్ చంద్రకళ,సిహెచ్ అచ్చుత్,కోఆర్డినేటర్ కోటేశ్వరరావు, సాంబమూర్తి, ధర్మారావు,విజయలక్ష్మి విద్యార్థులు హాజరుకాగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల సేవలను గుర్తించి వారికి సర్టిఫికేట్లను ప్రిన్స్‌పాల్ చిట్టిబ్బాయి అందజేశారు.

## టిడిపి ఉత్తరాంధ్ర చర్చా వేదికలో అల్లూరి జిల్లా టిడిపి నాయకులు

పాడేరు,అక్టోబర్ 15,ప్రభాతవార్త



విశాఖ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో వైసిపి బారి నుండి ఉత్తరాంధ్రను కాపాడుకుందాం అంటూ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెంనాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన ఉత్తరాంధ్ర చర్చావేధికలో తెలుగు దేశం పార్టీ అరకు పార్లమెంట్ అధ్యక్షులు గుమ్మడి సంధ్యారాణి,మాజీ మంత్రి కిడారి శ్రావణ్‌కుమార్,మాజీ ఎమ్మెల్యే గిడ్డిఈశ్వరి,టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## వెలుగు విఒఎ ఉద్యోగులకు నష్టంవాటిల్లే కాలపరిమితి ఉత్తర్వులను రద్దు చేయాలి



పాడేరు,అక్టోబర్ 15,ప్రభాతవార్త

వెలుగు విఒఎ ఉద్యోగులకు నష్టం చేరూర్చే కాలపరిమితి ఉత్తర్వులను తక్షణమే రద్దు చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్య దర్శి వి.ఉమా మహేశ్వ రరావు డిమాండ్ చేసారు.శనివారం విఒఎలతో సిఐటియు ఆధ్వర్యంలో నిర వ్హించిన సమావేశంలో జిల్లా ప్రధానకార్యదర్శి వి.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ వెలుగులో పనిచేస్తున్న విఒఎ ఉద్యోగులు ప్రభుత్వానికి ప్రతిష్ట తీసుకువచ్చేలా డ్వాక్రా గ్రూపులు అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు చేస్తున్నారని ఆయన అన్నారు.తక్షణమే కాలపరిమితి ఉత్తర్వులను ప్రభుత్వం రద్దు చేయాలని ఉమామహేశ్వరరావు డిమాండ్ చేసారు.లేదంటే ఉద్యమిస్తామని హెచ్చరించారు.ఈ సమావేశంలో వెలుగు ఉద్యోగుల యూనియన్ జిల్లా కార్యదర్శి ఎల్బీరాజ్‌కుమార్,బాను,రంజిత,లీల,ఆనంద్,శ్రీదేవి,బాలకృష్ణ,దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాలికోన్నత పాఠశాలలో అబ్దుల్ కలాం జన్మదిన వేడుకలు



చోడవరం, అక్టోబరు 15, ప్రభాతవార్త

చోడవరం జిల్లాపరిషత్ బాలికోన్నత పాఠశాలలో ఏపీజే అబ్దుల్ కలామ్ జన్మదిన వేడుకలను ప్రపంచ విద్యార్థుల దినోత్సవం సందర్భంగా హెచ్ఎం బీ.రవికళ ఆధ్వర్యంలో నిర్వహించారు. సాంఘిక శాస్త్ర సహాయ ఉపాధ్యాయురాలు బీఎన్‌మాల, డీ.సత్యవతి, ఎన్.లక్ష్మీకాంతం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం విద్యార్థిని బీ.జోషిత అబ్దుల్ కలాం జీవిత విశేషాలను ఉపన్యసించారు.

## రమణాజీ చారిటబుల్ ట్రస్ట్ ప్రారంభం

చోడవరం, అక్టోబరు 15, ప్రభాతవార్త



స్థానిక ఉషోదయ విద్యాసంస్థల చైర్మన్ జె.రమణ మాజీ రాష్ట్రపతి ఏపీజేఅబ్దుల్ కలామ్ జన్మదినాన్ని పురస్కరించుకుని సామాజిక సేవే ధ్యేయంగా జె.రమణాజీ చారిటబుల్ ట్రస్ట్ ప్రారంభించారు. దీనిలో భాగంగా మొదట ప్రేమసమాజంలో వృద్ధులకు పిల్లలకు వస్త్రాలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ జె.రమణాజీ, కరస్పాండెంట్ కృష్ణకుమారి, ప్రేమసజాజం నిర్వాహకులు రాజు, పూసర్ల రామారావు, ప్రాల్గొన్నారు. మధ్యాహ్నం విందు ఏర్పాటు చేశారు. ట్రస్ట్ నిర్వహణకు మూలధనంగా మొదటగా ఐదు లక్షల రూపాయలు కేటాయించారు. దీనిలో అనకాపల్లి నియోజకరవ్గంలో గ్రామాల్లో విద్య, వైద్యం కార్యక్రమాలను నిర్వహించడం, భవిష్యత్‌లో నిరుద్యోగ వ్యవస్థకు శిక్షణ ఇచ్చి మంచి పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దాలని తదనుగుణంగా కార్యక్రమాలను రూపొందించారు. కార్యక్రమానికి అనకాపల్లి జిల్లా నైపుణ్యాభివృద్ధి అభివృద్ధి సంస్థ అధికారి కె.చాముండేశ్వరరావు, ఎఎంఎ హైస్కూల్ ప్రెసిడెంట్ మల్లా సత్యనారాయణ, దేవరపల్లి ఉషోదయ విద్యాసంస్థల డైరెక్టర్ పెద్దాడ వెంకటరమణ, డేవిన్స్ స్కూల్ డైరెక్టర్ సుందరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఏపీపీజీసీ-ఈటీలో చోడవరం మండల విద్యార్థి ప్రతిభ

చోడవరం, అక్టోబరు 15, ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా చోడవరం మండలం నరసాపురం గ్రామానికి చెందిన పాలిశెట్టి అనూష ఏపీపీజీసీఈటీలో మొదటి ర్యాంకు సాధించింది. కెమికల్స్ విభాగంలో అనూష రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంకు సాధించడం పట్ల పలువురు అభినందించారు. ఎస్సీ కేటాగిరిలో అనూష మొదటిస్థానంలో నిలవగా బాలికల జాబితాలో మూడోస్థానాన్ని దక్కించుకుంది.

## ఏపీపీజీసీ-ఈటీ 2022 ఎంట్రన్స్‌లో నర్సీపట్నం విద్యార్థుల ప్రతిభ



నర్సీపట్నం, అక్టోబరు 15, ప్రభాతవార్త

ఏపీపీజీసీఈటీ 2022 ఎంట్రన్స్ పరీక్షలలో నర్సీపట్నం విద్యార్థులు పలువురు ప్రతిభ కనబరిచారు. నర్సీపట్నం వివేకానంద డిగ్రీ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ర్యాంకు సాధించారు. జూలాజీ విభాగంలో ఎం.నీలాసాయిదుర్గ రాష్ట్రస్థాయిలో 6వ ర్యాంకు, ఫిజిక్స్ విభాగంలో ఎం.రమేష్ రాష్ట్రస్థాయిలో 36వ ర్యాంకు, కామర్స్ విభాగంలో జె.శ్రావణి రాష్ట్రస్థాయిలో 96వ ర్యాంకు సాధించారు. ఈ సందర్భంగా వివేకానంద విద్యాసంస్థల కరస్పాండెంట్ ఏఎన్ఎస్‌జీ దొరబాబు విద్యార్థులను అభినందించారు. అనంతరం విద్యార్థునుద్దేశించి కరస్పాండెంట్ దొరబాబు మాట్లాడుతూ ప్రతిఒక్క విద్యార్థి భవిష్యత్‌లో ఉత్తమ లక్ష్యాలను సాధించే విధంగా వుండాలని సూచించారు. కార్యక్రమంలో వివేకానంద డిగ్రీ, జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్ వై.అప్పారావు, బీ.సునీల్‌కుమార్, అధ్యాపకులు పాల్గొన్నారు.

## వికేంద్రీకరణకు మద్దతుగా నేడు జరగాల్సిన రౌండ్‌టేబుల్ సమావేశం వాయిదా



### ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ

అరకులోయ, అక్టోబర్ 15, ప్రభాతవార్త

వికేంద్రీకరణకు మద్దతుగా అరకులోయ లో నేడు జరగాల్సిన రౌండ్ టేబుల్ సమావేశం వాయిదా పడినట్లు స్థానిక శాశన సభ్యులు చెట్టి ఫాల్గుణ తెలిపారు. శనివారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ అభివృద్ధి వికేంద్రీకరణకు మద్దతుగా జరగాల్సిన రౌండ్ టేబుల్ సమావేశం కొన్ని అనివార్యకారణాలు వలన వాయిదా వేస్తున్నట్లు తెలిపారు. దీనికి చింతిస్తున్నామని, త్వరలోనే రౌండ్‌టేబుల్ సమావేశం తిరిగి ఎప్పుడు నిర్వహించేదో తెలియపరుస్తామని చెప్పారు. మూడు రాజధానుల వలన ఏపి మొత్తం అభివృద్ధి దిశగా పయనిస్తుందని, అన్ని ప్రాంతాలు సమానంగా అభివృద్ధి చెందుతాయన్నారు. ప్రజలంతా రాష్ట్రంలో మూడు రాజధానులను కోరుకుంటున్నారని, సిఎం జగన్మోహన్ రెడ్డి నిర్ణయాన్ని స్వాగతిస్తున్నారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ తెలియపరిచారు.

## గిరిజన విద్యారంగ సమస్యలపై జీపు జాతను జయప్రదం చేయండి

### గోడపత్రికను ఆవిష్కరించిన యుటిఎఫ్



అరకులోయ, అక్టోబర్ 15, ప్రభాతవార్త:

గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో ఉపాధ్యాయ, విద్యార్థుల మరియు పాఠశాలల్లోని మౌళిక సమస్యలపై యుటిఎఫ్ రాష్ట్ర సంఘం పిలుపు మేరకు ఈ నెల 17 వ తేదీ నుండి 22 వ తేదీ వరకు జరగబోయే జీపు జాత ను జయప్రదం చేయాలని యుటిఎఫ్ నాయకులు జిల్లా గౌరవ అధ్యక్షులు టి చిట్టిబాబు, జిలా కార్యదర్శి కె రఘునాథ్, ఐటిడిఏ సబ్ కమిటీ కో కన్వీనర్ యం బాబురావు తదితరులు కోరారు. ఈ మేరకు శనివారం యుటిఎఫ్ నాయకులు జీపు జాత కు సంబందించిన గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గిరిజన విద్యారంగ సమస్యలపై నిర్వహించనున్న జీపు జాతలో ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఐ వెంకటేశ్వరరావు పాల్గొంటారని చెప్పారు. ఉపాధ్యాయులు, ఉద్యోగులు, విద్యార్థులు జీపు జాత లో పాల్గొని కార్యక్రమంను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్య క్రమంలో యుటిఎఫ్ మండల నాయకులు ఎల్‌బి చంద్రశేఖర్ రావు, యస్ రాజ్ కుమార్ పాల్గొన్నారు.

## పెదలబుడు పంచాయతీ ఆధ్వర్యంలో మొబైల్ వాటర్ ట్యాంక్ ద్వారా నీటి సరఫరా

అరకులోయ, అక్టోబర్ 15, ప్రభాతవార్త:



మండలంలోని పెదలబుడు మేజర్ పంచాయతీ పరిదిలోని 22 గ్రామాల్లో పంచాయతీ ఆద్వర‌ ్యంలో మొబైల్ వాటర్ ట్యాంకరు ద్వారా నీటి సరఫరా అవుతుంది. పంచాయతీ పరిదిలో తాగునీటి సమస్యను పరిష్కరించేదుంకు గాను సుమారు రెండు లక్షల 20 వేల రూపాయిల పంచాయతీ సాధారణ నిధులతో ఇంటింటికి మంచినీటి అందించేందుకు మొబైల్ వాటర్ ట్యాంకును కొనుగోలు చేసి, స్థానిక ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ, సర్పంచ్ పెట్టెలి దాసుబాబు ప్రారంభించిన సంగతి విదితమే. ఈమేరకు పంచాయతీ సర్పంచ్ దాసుబాబు ఆదేశాలతో శనివారం స్థానిక ఎన్‌టిఆర్ కాలనీ, కొండవీధిలో ఉప సర్పంచ్ విజయనిర్మల మొబైల్ వాటర్ ట్యాంకు ద్వారా తాగునీటిని సరఫరా చేసారు. దీంతో ఎన్‌టిఆర్ కాలనీ, కొండ వీధి ప్రజలు పంచాయతీ సర్పంచ్‌కు, ఉప సర్పంచ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు. తాగునీటి సమస్య పరిష్కారానికి చొరవ చూపడం అభినందనీయమని కొనియాడారు.

## టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి చిన్ని కుమారి లక్ష్మిని గెలిపించండి



అరకులోయ, అక్టోబర్ 15, ప్రభాతవార్త:

ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ బలపరిచిన అభ్యర్థి చిన్ని కుమారి లక్ష్మి ని గెలిపించాలని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మాజీ కమీషన్ సభ్యులు సివేరి అబ్రహం కోరారు. ఈ మేరకు శనివారం అల్లూరి సీతారామరాజు జిల్లా, అరకులోయలో తన నివాసం వద్ద గ్రాడ్యుయేట్ ఓటరు నమోదు కార్యక్రమాన్ని సివేరి అబ్రహం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికలను ప్రతి నాయకులు, కార్యకర్తలు ప్రతిష్టాత్మకంగా తీసుకుని టీడీపీ బలపరిచిన అభ్యర్థి చిన్ని కుమారి లక్ష్మిని గెలిపించాలని విజ్ఞప్తి చేసారు. ప్రస్తుత ప్రభుత్వం పై యువత, చదువుకున్న ఉద్యోగులు చేసే పట్టభద్రుల్లో ఉన్న వ్యతిరేకతను దృష్టిలో పెట్టుకుని, ప్రతి వ్యక్తిని గుర్తించి వారిని స్వయంగా కలిసి ఓటరు నమోదుతో పాటు టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థికి ఓటు వేసేలా కోరాలన్నారు.

## రుణయాప్, బాల్య వివాహాలు, మత్తు పానీయాలపై అవగాహన

అరకులోయ, అక్టోబర్ 15, ప్రభాతవార్త:



అరకులోయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథ కం యూనిట్ 1 మరియు యూనిట్ 2 ఆద్వర్యంలో ఆర్‌సి సిఈ నాల్గవ క్వాటర్ లో బాగంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె భరత్ కుమార్ నాయక్ సూచనలు మేరకు శనివారం మండలం లోని చినలబుడు పంచాయతీ పరిదిలోని మాలిసింగారం, మంజాగుడ, గ్రామాల్లో ఎన్ఎస్ఎస్ పిఒలు పి నాగబాబు, వై విజయలక్ష్మి పర్యవేక్షనలో బాల్య వివాహాలు, మత్తుపానీయాలు, పౌష్టికాహారం, రుణ యాప్ పై ప్రత్యేక అవగాహన కార్యక్రమం జరిగింది. దీనిలో బాగంగా ఆయా గ్రామాల్లోని అంగన్వాడీలు, పాఠశాలల్లో విద్యార్థులకు , గ్రామ ప్రజలకు వీటిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎస్ మేరి గోల్డ్, అంగన్వాడీ టీచర్ వంజన, యూనిసెఫ్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా అబ్దుల్ కలాం జయంతి వేడుక



అరకులోయ, అక్టోబర్ 15, ప్రభాతవార్త:

అరకులోయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మరియు మహిళా డిగ్రీ కళాశాల లో శనివారం జాతీయ సేవా పథకం యూనిట్ 1 మరియు యూనిట్ 2 ఆద్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె భరత్ కుమార్ నాయక్ ఆదేశాల మేరకు ప్రపంచ విద్యార్థుల దినోత్సవమైన అబ్దుల్ కలాం జయంతి వేడుక ఘనంగా జరిగింది. దీనిలో బాగంగా మాజీ రాష్ట్రపతి, స్వర్గీయ అబ్దుల్ కలాం చి త్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మహిళా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ రామకృష్ణ మాట్లాడుతూ భారత రత్న అబ్దుల్ కలాం విద్యార్థులకు ఆదర్శమన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కె పద్మలత మాట్లాడుతూ కలాం అడుగు జాడల్లో విద్యార్థులు నడవాలన్నారు. ఎన్ఎస్ఎస్ పిఒ లు పి నాగబాబు, వై విజయలక్ష్మి లు మాట్లాడుతూ భారత దేశ రక్షణ రంగాన్ని అగ్రపథంలో నిలిపిన మహోన్నత వ్యక్తి, రాష్ట్రపతి పదవికే వన్నె తెచ్చిన మహనీయుడు కలాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ కె పుష్పరాజు, పి సుందరి రాణి, జి సుజాత, ఏవిఆర్ ప్రసాద్ రావు, బి గుర్రయ్య, ఎం అనిత కుమారి, ఎస్ రాజు, వి కామేశ్వర రావు, అప్పారావు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## జోగంపేటలో గౌరీపరమేశ్వర్లు నిలిపిన ఉత్సవ కమిటీ

గొలుగొండ అక్టోబర్ 15,ప్రభాతవార్త



గౌరీ పౌర్ణమి అనతం జోగంపేటలో శ్రీగౌరీపర్వమేశ్వర్లు ఉత్సవాలకు విగ్రహాలను నిలిపే కార్యక్రమం కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు. గ్రామంలో ప్రతీ కుటుంబం తరలివచ్చి అమ్మవారికి పూజలు నిర్వహిస్తారు. వేసిన పంటలను పోటాల్లో నుంచి తీసుకోచ్చి అమ్మవారికి సమర్పిస్తారు. అలాగే నేటి నుండి గౌరీపరమేశ్వర్లు విగ్రహాలను గ్రామంలో పూజలు జరిపిస్తు ఉత్సవాలకు వరకు కొనసాగిస్తారు. ఏళ్ళతరబడి కోనాసగుతూ వస్తున్న ఉత్సవాలు ప్రతీ ఏడాది ఘనంగా నిర్వహించే విదంగా కమిటీ సభ్యులు ఏర్పాటు చేస్తు వస్తున్నారు. అలాగే ఇందకు అన్ని విదాల తగిన ఏర్పాటుతో గ్రామంలో ఘనంగా నిర్వహించారు. గ్రామ పెద్దలు ,మహిళలు పిల్లలు తరలివచ్చి గౌవిరమ్మను దర్సించు కోన్నారు. గ్రామ పెద్దలు చిటికెల వరహాలబాబు,సర్పంచ్ జువ్వల లక్ష్మి,వైస్ సర్పంచ్ లాలం స్వామినాయుడు,గుడివాడ స్వామినాయుడు,తదితరులు పాల్గోన్నారు.

## ఆంధ్రా అభివృద్ధికి ఏకైక నగరం మన విశాఖ

7వపేజీ తరువాయి

చెందిన కూడా లా అండ్ ఆర్డర్ ఎప్పుడు అదుపులో ఉండే ఏకైక నగరం మన విశాఖ అభివృద్ధి చెందిన నగరంగా ఉన్న అతితక్కువ నేర రేటు వున్న నగరంగా మన విశాఖ అని అన్నారు. నగరం మన విశాఖ పెట్టుబడులు ఆకర్షించగలిగే ఆంధ్రలో ఏకైక నగరం మన విశాఖ, ఎంతో అభివృద్ధి చెందిన సింగపూర్, దుబాయ్ దేశాలకు లేని అభివృద్ధి ఆస్కారం, ప్రకృతి వనరులు మన విశాఖ సొంతం విశాఖ వాసులు అత్యంత శాంతి కాముకులు, దేశంలోనే అత్యాధిక జెడిపి కలిగిన 10 నగరాల్లో మన విశాఖ ఒకటి. అలాగే ఆసియా ఖండంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాల్లో మన విశాఖ ఒకటి ఇంతకన్నా రాజధానికి కావాల్సిన అర్హతలు ఏంటీ అని ప్రశ్నించారు. విశాఖ రాజధానిగా కావాలని విశాఖలో వ్యాపార రంగం అభివృద్ధి పరుచుకున్న విశాఖ వాసిగా మా అభిలాష అని వెల్లడించారు.

## 'గర్జన' సక్సెస్

7వపేజీ తరువాయి

ఆలోచింపజే శాయి. విశాఖను రాజధానిగా చేసుకోవాలన్న ఆకాంక్ష జనంలో మరింత బలపడింది. విశాఖ గర్జన ఉద్యమం శనివారం ఉదయం తొమ్మిది గంటలకు స్థానిక ఎల్ఐసి భవనం వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం దగ్గర నుంచి ప్రారంభమైంది. జేఏసీ నాయకులు, రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ ఉద్యమకారులకు ఆహ్వానం పలికారు. వేలాదిగా తరలివచ్చిన జనం అక్కడ నుంచి ర్యాలీగా బయలుదేరి స్థానిక బీచ్ రోడ్‌లోని వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహం వద్దకు చేరుకున్నారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ర్యాలీ సాగింది. అక్కడ ఏర్పాటు చేసిన వేదికపై నుంచి జేఏసీ నాయకులు ప్రసంగించారు. జేఏసీ ఛైర్మన్ లజపతిరాయ్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో ఉమ్మడి విశాఖ జిల్లాల వైయస్ఆర్‌సీపీ రీజనల్ కో ఆర్డినేటర్, తిరుమల తిరుపతి దేవస్థానం ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం మూడు రాజధానులు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నిర్ణయం తీసుకున్నారని, గత ప్రభుత్వం వారి స్వార్థం కోసం అమరావతిని రాజధానిగా ఎంపిక చేసిందని, న్యాయపరమైన చిక్కులు తొలగి వెంటనే విశాఖ రాజధానిగా పాలన, సాగిస్తామని చెప్పారు. మూడు రాజధానులను వ్యతిరేకిస్తూ ఉత్తరాంధ్రాపైకి దండయాత్రగా వస్తున్న వారిని దానికి మద్దతు ఇస్తున్న వారికి ఉత్తరాంధ్ర ప్రజలు నిలదీయాలని ఆయన పిలుపునిచ్చారు. అమరావతి అభివృద్ధి అడ్డుపడని మాపైకి మీరెందుకు దండయాత్ర చేస్తున్నారని ప్రశ్నించాలని సుబ్బారెడ్డి విజ్ఞప్తి చేశారు. మూడు రాజధానులకు మద్దతుగా చేపట్టిన కార్యక్రమాలకు తాను తప్పనిసరిగా హాజవుతానని సుబ్బారెడ్డి వెల్లడించారు. శాసన సభ స్పీకర్ తమ్మినేని సీతారాం మాట్లాడుతూ గత ప్రభుత్వం వివక్షత వల్ల ఉత్తరాంధ్ర ప్రాంతం వేనకబడి పోయిందని, భూమి, భుక్తి, విముక్తి కోసం ఇక్కడ పోరాటాలు జరిగాయని, మరోసారి రాష్ట్ర విడిపోకుండా జాగ్రత్త పడటం కోసమే జగన్మోహన్‌రెడ్డి మూడు రాజధానుల నిర్ణయం తీసుకున్నారని ఆయన తెలిపారు. మంత్రి ధర్మాన ప్రసాదరావు మాట్లాడుతూ ఆంధ్ర ప్రాంత ప్రజలు ఒకసారి చెన్నైని మరొకసారి కర్నూల్‌ని, ఇంకోసారి హైదరాబాద్‌ని వదులుకోవాల్సి వచ్చిందని ఇకపై అటువంటి పొరపాటు మళ్లీ జరగకుండా జనగ్మోహన్‌రెడ్డి మూడు రాజధానుల నిర్ణయం తీసుకున్నారన్నారు. 130 సంవత్సరాల తర్వాత ఉత్తరాంధ్ర ప్రజలకు ఇటువంటి మంచి అవకాశం వచ్చిందన్నారు. రాజధానులను వ్యతిరేకించేవారిని ద్రోహులుగా భావించాలని, చంద్రబాబునాయుడు మాయలో పడకుండా జనం జాగరూకతతో వ్యవహరించాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర విభజన సమయంలో ఏర్పాటు చేసిన శివరామకృష్ణ కమిటీ కూడా రాజధానికి విశాఖ సరైనదని చెప్పినా, రాజ్యాంగపరంగా నియమించిన కమిటీ సిఫార్సులను కాదని, నారాయణ కమిటీకి చంద్రబాబు జై కొట్టారని ధర్మాన అన్నారు. మూడు రాజధానులకు మద్దతుగా గొంతెత్తి ఏ పోరాటానికైనా సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. మంత్రి మేరుగ నాగార్జున మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు అధికారంలో ఉన్నప్పుడు అమరావతిని దోచుకున్నారని మూడు ప్రాంతాలు సుభిక్షంగా ఉండాలని, మూడు రాజధానుల నిర్ణయాన్ని జగన్మోహన్‌రెడ్డి తీసుకున్నారని అన్నారు. రాజధాని విషయంలో చంద్రబాబు చెప్పే మాటలు నమ్మవద్దన్నారు. మాజీ మంత్రి కొడాలి నాని మాట్లాడుతూ మూడు ప్రాంతాలు అభివృద్ధి చెందకుండా చంద్రబాబునాయుడు ప్రజల్లో విద్వేషాలు రెచ్చగొడుతున్నారన్నారు. సంపదనంతా అమరావతిలోనే పెట్టి అభివృద్ధి చేస్తే, ఆ తర్వాతి అమరావతి ప్రాంత ప్రజలు ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంత ప్రజలను తరిమేస్తే పరిస్థితి ఏ విధంగా ఉంటుందో ఊహించుకోవాలని ఆయన అన్నారు. అమరావతిలో చంద్రబాబు నాయుడు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నాడని 40 కోట్ల రూపాయలతో అప్పట్లో ఆ భూములు కొన్నారని ఇప్పుడు అవే భూమి 15 వందల కోట్ల రూపాయలు పలుకుతోందని నాని చెప్పారు. చంద్రబాబుకు ఉత్తరాంధ్ర రాయలసీమ ప్రజలపై ప్రేమ లేదని, ఆయనకు మద్దతుగా రాస్తున్న పేపర్లు, ఛానళ్ళను చూడవద్దని పిలుపునిచ్చారు. మంత్రి రోజా మాటా్లడుతూ తాను రాయలసీమలో పుట్టినా ఉత్తరాంధ్ర ప్రజలకు మద్దతు ఇస్తున్నానంటే జగన్ నిర్ణయం ఎంత బలమైందో అర్థం చేసుకోవాలన్నారు. అమరావతిని మాత్రమే అభివృద్ధి చేస్తే మిగిలిన రెండు ప్రాంతాలు పూర్తిగా దెబ్బతింటాయి అని అన్నారు. చంద్రబాబు నాయుడు దత్తపుత్రుడు పవన్‌పెళ్లి చేసుకోవడానికి విశాఖ అమ్మాయి కావాలని, షూటింగులకు విశాఖ కావాలని, విశాఖ అభివృద్ధి చెందకూడదన్నది ఆయన అభిమతమని రోజా అన్నారు. విశాఖను రాజధానిగా చేసుకోవాలన్న మీ పోరాటానికి సాష్టాంగ నమస్కారాలు చెబుతున్నానని రోజా అన్నారు. మంత్రి విడదల రజని మాట్లాడుతూ విశాఖ వాసులు ఉక్కు సంకల్పంతో రాజధాని సాధించుకోవాలని పిలుపునిచ్చారు. విశాఖ రాజధానిని సాధించుకుని బానిస సంకెళ్ళ నుంచి బయటపడాలని పిలుపునిచ్చారు.

## విశాఖలో భూ రాబందులంతా పచ్చ నేతలే

7వపేజీ తరువాయి

వేల కోట్లకు పైనేనని అన్నారు. టీడీపీ నేతల భూదందాకు తెరపడటంతో ఏమి చేయాలో తోచక ప్రభుత్వంపై బురద చల్లేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. మరో ట్వీట్‌లో 'మాటల్లో మధురం– మనసులో విషం', ముఖంలో నవ్వు మదిలో విద్వేషం ఇది చంద్రబాబు నైజమని ఆయన పేర్కొన్నారు. పైకి విశాఖపై కపట ప్రేమ నటిస్తూ.. లోపల క్షుద్ర రాజకీయం చూస్తున్నాడని, ఇదే అతని అసలు తత్వమంటూ' విజయసాయిరెడ్డి పేర్కొన్నారు.

### 29 గ్రామాల కన్నా.. 26 జిల్లాల ప్రయోజనాలే ముఖ్యం

గతంలో అభివృద్ధినంతా ఒకే చోట కేంద్రీకరించడంతో విభజన అనంతరం తీవ్రంగా నష్టపోయామని, మద్రాసు, హైదరాబాద్ దగ్గర మోసపోయినట్లు మళ్లీ మోసపోకూడదని విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. కేవలం 29 గ్రామాల కోసం మాత్రమే కాకుండా రాష్ట్రంలోని 26 జిల్లాల సమానంగా అభివృద్ధి చెందాలన్నదే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆకాంక్ష అని వివరించారు. అందుకు మూడు రాజధానుల ఏర్పాటు ద్వారా జరిగే వికేంద్రీకరణ ఒక్కటే మార్గమని పేర్కొన్నారు.

### విశాఖ గర్జన విజయవంతం

విశాఖ గర్జనతో విశాఖ నగరం జనసంద్రమైందని, గర్జనకు తరలివచ్చిన ప్రతి వ్యక్తికి పేరు పేరున ధన్యవాదాలు తెలియజేస్తున్నానని విజయసాయిరెడ్డి వివరించారు. వర్షం కురుస్తున్నప్పటికీ సైతం లెక్కచేయక ప్రజలు విశాఖ గర్జనలో పాల్గొనడం ద్వారా విశాఖ రాజధాని కావాలని ఎంత బలంగా కోరుకుంటున్నారో ప్రతిపక్షాలు అర్థం చేసుకోవాలన్నారు. జన సునామీలో వికేంద్రీకరణ ద్రోహులు కొట్టుకుపోయి బంగాళా ఖాతంలో కలిసిపోతారని ఆయన స్పష్టంచేశారు.

## మంత్రులు, సుబ్బారెడ్డిపై దాడి హేయం

7వపేజీ తరువాయి

జనసేన కార్యకర్తలు దాడి చేయడం మంచిది కాదన్నారు. విశాఖలో ఇటువంటి కొత్త సంస్కృతి తీసుకువచ్చిన ఘనత జనసేనకే దక్కుతుందన్నారు. స్వప్రాంత అభివృద్ధిని కాంక్షిస్తూ ఉత్తరాంధ్ర ప్రజలు తమ గళం వినిపించడానికి మాత్రమే సమావేశం ఏర్పాటు చేశారని ఆయన అన్నారు. శనివారం విశాఖ గర్జన కార్యక్రమం ఏర్పాటు చేయగా దీనికి వైఎస్సార్‌సీపీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పార్టీ ఇన్‌ఛార్జిలు హాజరయ్యారన్నారు. కార్యక్రమం అనుకున్నదాని కంటే గ్రాండ్ సక్సెస్ అయ్యిందని దీన్ని చూసి ఓర్వలేక జనసేన మంత్రులను ఎయిర్‌పోర్టులో దాడులకు తెగపడిందన్నారు. ఉత్తరాంధ్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా దాడులకు తెగపడం సరికాదన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా చూడాల్సిన బాధ్యత ఆపార్టీ అధినేతపై ఉందన్నారు.

## గర్జనను డైవర్ట్ చేయడమే లక్ష్యంగా దాడులు

7వపేజీ తరువాయి

పవన్‌కళ్యాణ్ ఒక శిఖండిలా వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు. శనివారం సాయంత్రం ఇక్కడ ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉత్తరాంధ్ర ప్రాంత నాయకులతో సమావేశంతో పాటే జనవాణి పేరుతో పవన్‌కళ్యాణ్ ఇక్కడ పర్యటనలు ప్రారంభిస్తుండడాన్ని చూస్తుంటే... ఇక్కడ ప్రజల చేవుల్లో పూలు పెడుతున్నారని అనుమానం వ్యక్తమవుతుందన్నారు. అసలు ఈ ప్రాంతంపై మమకారముందా? లేకపోయినా, ఉన్నట్లు చూపుతున్నారా? అని ప్రశ్నించారు. 2019 ఎన్నికల్లో ఇక్కడి ప్రజలు నిజానికి మిమ్మల్ని(పవన్‌కళ్యాణ్) ఓడించేదుకు.. ఈ ప్రాంతంపై కక్ష కట్టారని అర్థమవుతుందన్నారు. వెనుకబడిన ప్రాంతాన్ని పట్టించుకోకుండా.. రాజకీయ ప్రయోజనాల కోసం పాకులాడుతూ.. ఇటువంటి దుర్మార్గపు చర్యలకు పవన్‌కళ్యాణ్ పూనుకోవడం సమంజసం కాదన్నారు. నాయకుడికి క్యారెక్టర్ లేకుండా పోయిందన్నారు. ఇటువంటి సైకో పనులు ఏమిటని? మంత్రులు, నాయకులపై దాడి ఏమిటని? ఆయన ప్రశ్నించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు తల్చుకుంటే... మీరు కనీసం ఒక్క నిమిషమైనా ఉండగలరా? అని ప్రశ్నించారు. మీ పార్టీకి సిద్ధాంతం, లక్ష్యం లేదని, ఏమీ లేకుండా పార్టీని నడిపిస్తే.. ఇలాగే వుంటాయని పేర్కొన్నారు.

### ఎక్కడికి వెళ్తే అదే రాజధాని అంటావు?

సిగ్గు, లక్ష్యాలు లేని పవన్‌కళ్యాణ్ ఎక్కడికి వెళ్తే.. అక్కడ అదే రాజధాని అంటూ వుంటారని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ విమర్శించారు. కర్నూలుకు పోతే అక్కడే రాజధాని ఉండాలంటావు.. అమరావతి వస్తే అక్కడే రాజధాని అంటావు... విజయనగరం వెళ్తే, అక్కడే రాజధాని అంటావు అంటూ ఎద్దేవా చేశారు. నటన జీవితం ఇచ్చింది, నటన నేర్పింది విశాఖపట్నమని, పిల్లనిచ్చింది విశాఖపట్నమని, పోటీచేసింది విశాఖపట్నమని పవన్‌కళ్యాణ్ మరచిపోయినట్లు వున్నారన్నారు. ఉత్తరాంధ్రవాసులను వాడుకుని.. ఇక్కడ ప్రజల ఆత్మగౌరవం దెబ్బ తీయాలని చూస్తున్నారని, ఉద్యమానికి తూట్లు పొడవాలని.. చూస్తున్న నీ పనులకు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని గుడివాడ హెచ్చరించారు.

### ఉద్యమంపై జరిగిన దాడి

వైఎస్సార్‌సీపీపై చేసిన దాడి కాదని, ఇది ఉద్యమంపై చేసిన దాడి అని గుడివాడ అమర్నాథ్ పేర్కొన్నారు. ఎయిర్‌పోర్టులో జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. పవన్‌కళ్యాణ్ తక్షణం ఉత్తరాంధ్ర ప్రాంతంతో పాటు వైఎస్సార్‌సీపీకి, తమ నాయకులకు క్షమాపణలు చెప్పాలంటూ గుడివాడ్ డిమాండ్ చేశారు.

## పవన్‌కళ్యాణ్‌కు ఘన స్వాగతం

7వపేజీ తరువాయి

గంటల నుంచి పవన్‌కళ్యాణ్ అభిమానులు ఎయిర్‌పోర్టుకు చేరుకుంటూవచ్చారు. పవన్‌కళ్యాణ్ ఎయిర్‌పోర్టు నుంచి బయటకు వచ్చే సమయంలో జనసేన అభిమానులు చేపట్టిన నినాదాలతో హోరెత్తింది. పవన్‌కళ్యాణ్ అభిమానులకు, జనసేన కార్యకర్తలకు అభివాదం చేసుకుంటూ.. వాహనం ఎక్కారు. అక్కడ నుంచి ర్యాలీగా ఆర్కే బీచ్‌లో వున్న ఓ హోటల్‌కు చేరుకున్నారు. ఎయిర్‌పోర్టు నుంచి ఆర్కేబీచ్ వరకూ దారిపొడవునా.. జనసేన కార్యకర్తలు, అభిమానులు, పవన్‌కళ్యాణ్‌కు స్వాగతం పలికారు. పవన్‌కళ్యాణ్‌కు స్వాగతం పలికిన వారిలో పలువురు ముఖ్యనేతలున్నారు.

## విశాఖ తీరంలో జన సునామీ

7వపేజీ తరువాయి

నాన్ పొలిటికల్ జేఏసీ.. అంబేద్కర్ సెంటర్ నుంచి బీచ్ రోడ్డు వరకూ శనివారం నిర్వహించిన విశాఖ గర్జన ర్యాలీ సూపర్ హిట్ అయింది. చిన్నాపెద్దా తేడా లేకుండా .. వయసు భేదం లేకుండా.. విద్యార్థులు, యువత, ఉద్యోగులు, ప్రొఫెసర్లు, సామాన్యులు పెద్ద సంఖ్యలో విశాఖ గర్జన సభకు తరలివచ్చారు. వైయస్సార్‌సీపీ మంత్రులు, ఎమ్మెల్యేలు మేము పసైతం అంటు కదిలారు. మూడు రాజధానులకు మద్దతుగా తమ గళం వినిపించారు. ఇక, విశాఖ గర్జన నేపథ్యంలో శనివారం ఉదయం నుంచే విశాఖ వీధుల్లో సందడి నెలకొంది. మూడు రాజధానుల ఉద్యమానికి మద్దతుగా ఉత్తరాంధ్రకే ప్రత్యేకమైన తప్పెటగుళ్ళు కళాకారులు తమ ఆటపాటలతో మరింత ఉత్తేజపరిచారు. ర్యాలీకి భారీ స్థాయిలో జనం హాజరయ్యారు. దాదాపు రెండున్నర గంటల పాటు 3.5 కిలోమీటర్ల మేర సాగిన ర్యాలీలో మూడు రాజధానులతోనే రాష్ట్రాభివృద్ధి అంటూ నినదించారు. 29 గ్రామాలు కాదు. రాష్ట్రంలోని 26 జిల్లాలూ అభివృద్ధి చెందాలని నినాదాలతో హోరెత్తించారు. ర్యాలీ అనంతరం బీచ్ రోడ్డులో నిర్వహించిన బహిరంగ సభలో మేధావులు, జేఏసీ నేతలు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, స్థానిక నేతలు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో మూడు రోజుల పాటు విస్తారంగా వర్షాలు

7వపేజీ తరువాయి

వాయుగుండంగా మారి వాయుగుండంగా మారి ఆంధ్రప్రదేశ్ తీరం దిశగా పయనమవుతుందని వాతావరణశాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ క్రమంలో రాయలసీమతోపాటు రాష్ట్రంలోని పలు చోట్ల భారీ వర్షాలు పడే అవకాశం ఉందని అధికారులు వెల్లడించారు. ఆదివారం పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు పల్నాడు, బాపట్ల, నంద్యాల కర్నూల్, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల్లో అక్కడక్కడా మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందని అధికారుల ప్రకటించారు. మిగిలిన చోట్ల తేలికపాటి వర్షాలు పడే అవకాశం ఉందన్నారు. అదే విధంగా సోమవారం, మంగళవారాల్లో పార్వతీపురం మన్య, అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, కాకినాడ, అంబేద్కర్ కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరి జిల్లాల్లో అక్కడక్కడా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయన్నారు. వర్షాల నేపథ్యంలో కృష్ణా, పెన్నా నదులు వరద ప్రవహించే అవకాశం ఉన్నందున నదీ పరీవాహక ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. పొంగిపొర్లే వాగులు, కాలువలు దాటే ప్రయత్నం చేయరాదని, లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ అధికారులు సూచించారు.

## విద్వేషాలు సృష్టించేందుకే...మూడు రాజధానులు

7వపేజీ తరువాం

మద్దతునిస్తూ టీడీపీదే విజయమని సర్వేలు చెబుతున్నాయని గుర్తుచేశారు. మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ, వైఎస్సార్‌సీపీ నేతలు గత మూడేళ్ళలో ఉత్తరాంధ్రను సర్వనాశనం చేశారన్నారు. ఇక్కడి వనరులను అడ్డగోలుగా దోచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. వీరి బారి నుంచి ఉత్తరాంధ్రను కాపాడుకొనేందుకు మరో ఉద్యమానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. జేఏసీ పేరుతో వైఎస్సార్‌సీపీ నేతలు డ్రామాలాడుతున్నారని మండిపడ్డారు. భూకబ్జాల కోసమే విశాఖను రాజధానిగా చేస్తున్నారని విమర్శించారు. ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టేందుకు మూడు రాజధానుల ప్రకటనలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. సీఎం జగన్మోహన్‌రెడ్డికి ప్రజలే బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. వైఎస్సార్‌సీపీ మంత్రులు, నేతలు ఎంత గొంతు చించుకున్నా బాబాయ్‌పై గొడ్డలి వేటు వేసిన అబ్బాయ్ జైలుకెళ్ళడం ఖామన్నారు. తల్లికి, చెల్లికి వెన్నుపోటు పొడిచిన దుర్మార్గుడిగా చరిత్రలో నిలవడం ఖాయమని అయ్యన్నపాత్రుడు అన్నారు. మాజీ మంత్రి బండారు సత్యానారాయణమూర్తి మాట్లాడుతూ, దొంగలు దొంగలు ఊళ్ళు పంచుకున్నట్టు వైఎస్సార్‌సీపీ నేనతలు ఉత్తరాంధ్రలో భూములు పంచుకుంటున్నారన్నారు. వైఎస్సార్‌సీపీ నేతలు భూదందాలు రోజుకొకటి బయటపడుతున్న జగన్‌రెడ్డి నోరుమెదపరా? అని ప్రశ్నించారు. విశాఖ భూ దందాలో జగన్మోహన్‌రెడ్డికి కూడా వాటా ఉన్నందువల్లనే ఆయన చర్యలు తీసుకోవట్లేదని ఆరోపించారు. విశాఖపట్నం పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ, విశాఖను దోపిడీల రాజధానిగా మార్చేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. దసపల్లా, హయగ్రీవ, కూర్మన్నపాలెంలో ఎంపీ ఎంవీవీ వెంచర్ ఇలా చెప్పుకుంటూ పోతే ఈ దోపిడీకి అంతం లేదన్నారు. వ్యాపారాల పేరుతో స్కామ్‌లు, అభివృద్ధి పేరుతో మోసం చేస్తున్నారని ఆరోపించారు. ఈ సమావేశంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు, మాజీ మంత్రి కళా వెంకటరావు, బుద్దా వెంకన్న, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు అనిత, ఉత్తరా ంధ్ర టీడీపీ ముఖ్యనేతలు పాల్గొన్నారు.

'వైఎస్సార్‌సీపీ బారి నుంచి ఉత్తరాంధ్రను కాపాడుకుందాం' అనే నినాదంతో టీడీపీ ఆధ్వర్యంలో శనివారం రామ్‌నగర్‌లో వున్న ఆ పార్టీ కార్యాలయంలో ఉత్తరాంధ్ర నేతలతో చర్చా వేదిక నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ, వైఎస్సార్‌సీపీ నేతలు గత మూడేళ్ళలో ఉత్తరాంధ్రను సర్వనాశనం చేశారన్నారు. ఇక్కడి వనరులను అడ్డగోలుగా దోచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. వీరి బారి నుంచి ఉత్తరాంధ్రను కాపాడుకొనేందుకు మరో ఉద్యమానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. జేఏసీ పేరుతో వైఎస్సార్‌సీపీ నేతలు డ్రామాలాడుతున్నారని మండిపడ్డారు. భూకబ్జాల కోసమే విశాఖను రాజధానిగా చేస్తున్నారని విమర్శించారు. ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టేందుకు మూడు రాజధానుల ప్రకటనలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. సీఎం జగన్మోహన్‌రెడ్డికి ప్రజలే బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. వైఎస్సార్‌సీపీ మంత్రులు, నేతలు ఎంత గొంతు చించుకున్నా బాబాయ్‌పై గొడ్డలి వేటు వేసిన అబ్బాయ్ జైలుకెళ్ళడం ఖామన్నారు. తల్లికి, చెల్లికి వెన్నుపోటు పొడిచిన దుర్మార్గుడిగా చరిత్రలో నిలవడం ఖాయమని అయ్యన్నపాత్రుడు అన్నారు. మాజీ మంత్రి బండారు సత్యానారాయణమూర్తి మాట్లాడుతూ, దొంగలు దొంగలు ఊళ్ళు పంచుకున్నట్టు వైఎస్సార్‌సీపీ నేనతలు ఉత్తరాంధ్రలో భూములు పంచుకుంటున్నారన్నారు. వైఎస్సార్‌సీపీ నేతలు భూదందాలు రోజుకొకటి బయటపడుతున్న జగన్‌రెడ్డి నోరుమెదపరా? అని ప్రశ్నించారు. విశాఖ భూ దందాలో జగన్మోహన్‌రెడ్డికి కూడా వాటా ఉన్నందువల్లనే ఆయన చర్యలు తీసుకోవట్లేదని ఆరోపించారు. విశాఖపట్నం పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ, విశాఖను దోపిడీల రాజధానిగా మార్చేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. దసపల్లా, హయగ్రీవ, కూర్మన్నపాలెంలో ఎంపీ ఎంవీవీ వెంచర్ ఇలా చెప్పుకుంటూ పోతే ఈ దోపిడీకి అంతం లేదన్నారు. వ్యాపారాల పేరుతో స్కామ్‌లు, అభివృద్ధి పేరుతో మోసం చేస్తున్నారని ఆరోపించారు. ఈ సమావేశంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు, మాజీ మంత్రి కళా వెంకటరావు, బుద్దా వెంకన్న, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు అనిత, ఉత్తరా ంధ్ర టీడీపీ ముఖ్యనేతలు పాల్గొన్నారు.

## కట్టిపడేస్తోన్న విశాఖ ఏజెన్సీ ప్రకృతి సోయగాలు

ప్రభాతవార , విశాఖపట్నం

చలికాలం... ప్రకృతి సోయగాలకు నిలయం... మరే కాలంలోనూ కనిపించని ప్రకృతి అందాలు ఒక్క శీతాకాంలోనే కనువిందు చేస్తుంటాయి... జీవితాంతం గుర్తుండిపోయే జ్ఞాపకాలను అందిస్తుంటాయి... దట్టంగా అలముకునే పొగమంచు, మన చుట్టూ, చేతికి అందేంత ఎత్తులో తేలియాడ మేఘాలు.. చలి కాలంలో మాత్రమే సాధ్యం... ప్రకృతి మధ్యలో నిల్చుంటే... దాని మజానే వేరు... వెన్నులో వణుకుపుట్టించేంతటి చలిని తట్టుకోవడానికి అవసరమైన దుస్తులను ధరించగలిగితేనే అందాలను ఆస్వాదించగలుగుతాం...

### స్వర్గంలా మారిన ఏజెన్సీ...

సూర్యుడి లేలేత కిరణాల వెచ్చదనాన్ని ఆస్వాదిస్తూ... మేఘాల మధ్య తిరుగాడటానికి ఏ పశ్చిమ కనుమలకో... లేదా ఊటికో వెళ్లనక్కర్లేదు... మన విశాఖపట్నం జిల్లా ఏజెన్సీ ప్రాంతం చాలు.మన రాష్ట్రంలో విస్తరించిన తూర్పు కనుమలు సరికొత్త అందాలను పుణికిపుచ్చుకున్నాయి. ఏజెన్సీ స్వర్గధామంలా మారింది అంటే అతిశయోక్తి కాదు. ఇదివరకెప్పుడూ లేనంతగా కనిష్ట స్థాయిలో ఉష్ణోగ్రతలు రికార్డవుతున్నాయి. ఫలితంగా... దట్టమైన మేఘాలు, పొగమంచు విశాఖ ఏజెన్సీ పర్వత పంక్తులను ఆవరించుకున్నాయి.

### అరుకు, లంబసింగికి తోడుగా....


ఇది వరకు విశాఖపట్నం ఏజెన్సీ ప్రాంతం మొదట గుర్తుకొచ్చేది అరకులోయ... అరకును సందర్శించడానికి పర్యాటకులు పోటెత్తే వారు. క్రమండా అక్కడి అందాలు కనుమరుగవుతున్నాయి. పట్టణీకరణ పెరిగింది. ఫలితంగా... ఇదివరకటి రోజులతో పోల్చుకుంటే... అరకు కొంత సహజ స్వరూపాన్ని కోల్పోయినట్టే కనిపిస్తోంది. ఇదే సమయంలో లంబసింగి వెలుగులోకి వచ్చింది. ఏపీలో అత్యంత కనిష్టస్థాయి ఉష్ణోగ్రత నమోదయ్యేది ఇక్కడే అయిదారేళ్లుగా చలికాలంలో లంబసింగిలో పర్యాటకుల తాకిడి పెరిగింది.

### వంజంగి హిల్ స్టేషన్...

ఇప్పుడు మరో కొత్త హిల్ స్టేషన్ పేరు మారుమ్రోగుతోంది. అదే.. వంజంగి. లంబసింగి– అరుకులోయ మధ్యలో ఉంటుంది ఈ కొత్త పర్యాటకప్రాంతం. పాడేరుకు సమీపంలో ఉన్నటువంటి ఈ మండల కేంద్రం ప్రకృతి సోయగాలకు నిలయం. మండలకేంద్రం పాడేరు నుంచి అర కిలోమీటర్ల దూరం. విశాఖపట్నం నుంచి వంజంగి సరిగ్గా వంద కిలోమీటర్లు దూరంలో ఉంది. కార్లు, బైక్స్ ద్వారా రాకపోకలు సాగించడానికి రోడ్డు అనువుగా ఉంటుంది. విశాఖ నుంచి మూడు గంటల్లో వంజంగికి చేరుకోవచ్చు. పాడేరుకు సమీపించిన తరువాత పొగమంచు వల్ల రోడ్డు సరిగ్గా కనిపించదు.

## ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఆర్కిటెక్స్ ఎక్స్‌పో

పిఎం పాలెం, అక్టోబర్ 15 ప్రభాతవార్త



ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఆర్కిటెక్ట్స్ నోవోటెల్‌లో ఏర్పాటు చేసినఎక్స్‌పో నందు తమ గ్యాక్సీ యూరోపియన్ ఫర్నీచర్ స్టాల్ ఏర్పాటు చేస్తామని గ్యాలక్సీ సంస్థ యందే కె.లోహిత్ వర్మ ఒక ప్రకటనలో తెలిపారు. ద్వారకానగర్ వద్ద గల తమ షోరూమ్‌లో ఆధునికమైన ఫర్నీచర్ వస్తువులకు పేరు గాంచిందని తెలిపారు.

## కలకలం రేపిన దండోరా

### విచారణకు తహశీల్దార్ ఆదేశం

నక్కపల్లి,అక్టోబర్15,ప్రభాతవార్త:

ఆగ్రామంలో వివాదంలో నడుస్తున్న ఒక ప్రభుత్వ భూమి విషయమై సర్పంచ్ పేరుమీద వేసిన దండోరా ఆ గ్రామంలో ఉన్న ప్రజల మధ్య కలకలం రేపింది. మండలంలోని పెదదొడ్డిగల్లు సర్వేనెంబరు 1లో ఉన్న 337 ఎకరాలకు సంబంధించి వివాదం నడుస్తున్న విషయం తెలిసినదే. గత రెండురోజుల క్రితం సర్వేనెంబర్ 1 భూమికి సంబంధించి సర్వేచేసేందుకు వెళ్లిన సర్వేయర్లను సాగుదారులు అడ్డుకున్న విషయం కొనసాగుతుండగానే ఈ దండోరా కలకలం రేపింది. ఇందుమూలంగా గ్రామస్థులకు తెలియజేయడం ఏమనగా సర్వేనెంబర్ 1లో ఉన్న సాగుదారులకు తహశీల్దార్ కార్యాలయం పట్టాలు మంజూరు చేస్తుందని , ఆధార్‌కార్డు పట్టుకొని రావాలని, సర్పంచ్ గారికి తెలియజేయాలని అంటూ దండోరా వేయడంతో ఆగ్రామం అంతా ఒక్కసారిగా ఉలిక్కిపడింది. ఇప్పటికే ఈసర్వేనెంబర్1 విషయంలో గందరగోళం నడుస్తుంది. రికార్డులు తారుమారుచేసి 147 ఎకరాల భూమిని కృష్ణా జిల్లా హనుమాన్ జంక్షన్‌కు చెందిన సుబ్బరాజు అనే వ్యక్తికి జీపి రిజిష్ట్రేషన్ చేశారని, అది విజయవాడలో జరిగిందని, ఇది దారుణమని సర్పంచ్ వర్గీయులు పెద్దఎత్తున ఆందోళనల చేసిన విషయం కొనసాగుతుండగానే దీనిపై ఈవిధంగా దండోరా వేయడం వెనుక ఆంతర్యం ఏమిటని గ్రామస్థుల్లో చర్చకు దారితీసింది. ఈ విషయంలో తహశీల్దార్ సుబ్రహ్మణ్యశాస్త్రిని స్థానిక విలేఖరులు ప్రశ్నించగా, వివాదంలో నడుస్తున్న భూమికి ఎలా పట్టాలు ఇస్తున్నామని దండోరా వేస్తామని, ఈ విధంగా జరిగిన సంఘటనపై విచారణ చేపడతామని చెప్పగా, సాగుదారులను గుర్తించేందుకు ఆధార్ ద్వారా తెలుసుకుందామనే తప ్ప, పట్టాలు ఇస్తారని మేం చెప్పలేదని, ఆవిధంగా ఎందుకు దండోరా వేస్తారో అనే విషయంపై ఆరా తీస్తామని, మరొక పక్క సర్పంచ్ విలేఖరులకు తెలిపారు. మరీ ఈ దండోరా కలకలం వివాదాలకు దారితీస్తున్న సర్వే నెంబర్ 1 ఎటువంటి పరిణామాలు చోటుచేసుకుంటాయో వేచి చూడాల్ ్సిందే.

## వికేంద్రీకరణకు మద్దతుగా ర్యాలీ

ముంచంగిపుట్టు, అక్టోబర్ 15 ప్రభాతవార్త



రాష్ట్ర విభజనతో వెనుకబాటుకుగురైన ఆంధ్ర రాష్ట్రంకు మూడు రాజధానులతో ముచ్చటైన అభివృద్ధి సాధ్యపడుతుందని ఎంపీపీ అరిసెల సీతమ్మ అన్నారు. మండలకేంద్రంలో శనివారం వారపు సంతలో వికేంద్రీకరణకు మద్దతుగా వైసీపీ మండల అధ్యక్షులు పి.మల్లికార్జున్ ఆధ్వర్యంలో వైసీపీ నేతలు, కార్యకర్తలు, ప్లకార్డులుపట్టుకుని ర్యాలీని నిర్వహించారు. విశాఖలో పరిపాలన రాజధాని ఏర్పాటు చేయాలని, ఉత్తరాంధ్ర ఉజ్వల భవిష్యత్తే ధ్యేయం అంటూ పలు నినాదాలు చేశారు. సందర్భంగా ఎంపీపీఅరిసెల సీతమ్మ మాట్లాడుతూ విశాఖను పరిపాలన రాజధాని కోసం వచ్చి సువర్ణావకాశాన్ని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత రాజకీయాలకతీతంగా మనం దరిపైన ఉందని, మూడు రాజధానులతో మూడు ప్రాంతాల ప్రగతి సాధ్యం అవుతుందని, మళ్లీ ఆంధ్ర రాష్ట్రానికి గతంలో వచ్చిన విభజన ఇబ్బందులు ఉండకుండా, వికేంద్రీకరణకే అందరూ మద్దతు ఇవ్వాలని ఆమె అన్నారు. హుకుంపేట జెడ్పీటీసీ రేగం మత్స్యలింగం సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు వెండగ రమేష్, బాబూశాల ఎంపీటీసీ పార్వతమ్మ, వైపీపీ నేతలు జగబంధు, రామ్మూర్తి, తిరుపతి రావు, కొండలరావు, సురేష్, పులిరాజు, సన్యాసిరావు, జగన్నాథం, రఘునాథ్ పాల్గొన్నారు.

## భాషా వాలంటీర్లకు ఉద్యోగభద్రత కల్పించాలి : భాషావాలంటీర్ల రాష్ట్ర అధ్యక్షులు



ముంచంగిపుట్టు, అక్టోబర్ 15 ప్రభాతవార్త

ఆదివాసీ భాషా వాలంటీర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని, అప్పటి వరకు ఉద్యమం ఆగదని ఆదివాసీ భాషా వాలంటీర్ల రాష్ట్ర అధ్యక్షులు వంతాల చంద్రయ్య అన్నారు. భాషా వాలంటీర్లను విధుల్లోకి తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పాడేరులో ఆందోళన చేస్తున్న భాషావాలంటీర్ల రాత పూర్వకంగా హామీ ఇవ్వడంతో శనివారం మండల కేంద్రంలో భాషా వాలంటీర్ల విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక కళ్యాణ మండపంలో సభను నిర్వహించారు. ఈ సభకు భాషా వాలంటీర్ల రాష్ట్ర అధ్యక్షుల వంతాల చంద్రయ్య మాట్లాడుతూ ఉద్యోగ భద్రత వచ్చే వరకు పోరాటం ఆగదని అన్నారు. కార్యక్రమంలో భాషా వాలంటీర్లు మండల కార్యదర్శి కొండయ్య, జిల్లా అధ్యక్షులు గణేష్, వైస్‌ఎంపీపీ సత్యనారాయణ, లక్ష్మపురం సర్పంచ్ త్రినాథ్, గిరిజన సంఘం నేతలు, భీమారాజు, ఎంఎం శ్రీను, నర్సింగ్ పడాల్, గణపతి పాల్గొన్నారు.

## పంచాయితీ అధికారాలు పటిష్టంగా అమలు

ముంచంగిపుట్టు, అక్టోబర్ 15 ప్రభాతవార్త



పంచాయితీలో సర్పంచులకు కల్పించిన అధికారాలను పటిష్టంగా అమలు చేస్తామని ఈవోపిఆర్‌డివో వి.చిన్నాన్నఅన్నారు. మండలంలో గల కరిముఖి పుట్టు పంచాయితీ కేంద్రంలో గతంలో జరిగిన గ్రామసభలో సర్పంచ్ పూల్‌మొత్తి భర్త అర్జున్ సభను నిర్వహించారు. అనే పత్రిక ప్రకటనలు, ఫిర్యాదులతో డివిజినల్ పంచాయితీ అధికారి పిఎస్ కుమార్ విచారణకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో శనివారం ఈవోపిఆర్‌డివో చిన్నాన్న ఆధ్వర్యంలో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పలు పార్టీల నేతలు, గ్రామ స్తులు సమక్షంలో విచారణను నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవోపీఆర్‌డివో చిన్నాన్న మాట్లాడుతూ గ్రామ సభ నియమాలు తప్పక పాటించాలని, సర్పంచ్‌లా భర్తలు, బంధువులు, సభ, సమావేశాల్లో సర్పంచ్‌లుగా వ్యవహరించడానికి వీలు లేదని, కర్రిముఖి పుట్టులో జరిగిన సంఘటన భవిష్యత్తులో పున రావృత్తం కాకుండా 23 పంచాయితీల కార్యదర్శులకు మెమో జారీ చేస్తామని, విచారణ నివేదికను డివి జినల్ పంచాయితీ అధికారికి అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీఅరిసెల సీతమ్మ, వైస్ ఎంపీపీ పి.సత్యనారాయణ, హుకుంపేట జెడ్పీటీసీ మత్స్యలింగం సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు వి.రమేష్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పలు పార్టీల నేతలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## నక్కపల్లిలో భారీ వర్షం - నిలిచిపోయిన రాకపోకలు

### నిండిన చెరువులు - ముంపునకు గురైన పొలాలు



నక్కపల్లి,అక్టోబర్15,ప్రభాతవార్త

ఎడతెరిపి లేకుండా శుక్రవారం అర్థరాత్రి, శనివారం తెల్లవారుఝామున కురిసిన భారీ వర్షానికి చెరువులు, వాగులు పొంగిపొర్లాయి. భారీగా కురిసిన వర్షానికి మండలంలోని పెదబోదిగల్లం, పెదదొడ్డిగల్లు వద్ద ఉన్న రైల్వేబ్రిడ్జీ రహదారిలో నీటితో నిండిపోవడం వలన ఇరు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. అధికారులు సరిగా పట్టించుకోకపోవడం వల్ల ఇటువంటి పరిస్థితిచోటుచేసుకుందని సర్పంచ్ మున్సీషా బేగం ఆవేదన వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా మెరక ప్రాంతంలో కురిసిన భారీ వర్షానికి దిగువప్రాంతంలో ఉన్న పొలాలు నీటితో నిండిపోయాయి. రాజయ్యపేటలో ఇళ్లల్లోకి నీరు ప్రవేశించడం వల్ల ప్రజలు అసౌకర్యానికి గురయ్యారు. సుమారు 9 సెంటీమీటర్ల వర్షం నమోదైనట్లు తహశీల్దార్ కార్యాలయం నుంచి తెలిపారు. ఈ భారీ వర్షానికి పలుచోట్ల చెరువులు ప్రమాదకరంగా మారాయి. మండలంలోని ఎటువంటి అవాంచనీయమైన సంఘటనలు జరగలేదు.



## లక్ష్యాలను పూర్తి చేయాలి - ఎండిఓ

నక్కపల్లి,అక్టోబర్15, ప్రభాతవార్త:



రైతుభరోసా కేంద్రంలో ఈకెవైసి విషయంలో అనుకున్న లక్ష్యాన్ని సకాలంలో పూర్తి చేయాలని ఎండిఓ దెందుకూరి సీతారామరాజు సూచించారు. ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న ఈకెవైసి కార్యక్రమాన్ని మండలంలోని చినదొడ్డిగల్లు, నక్కపల్లి ప్రాంతంలో ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. ఏ ఒక్కరైతు కూడా ఈకెవైసీ పూర్తికాలేదు, ప్రభుత్వ పధకాలు అందకుండా పోయా యనే మాటరాకూడదని, ఆవిధంగా రైతుకు భరోసా ఇవ్వాలని ఆదేశించారు. ఆయనతో పాటు ఈఓపిఆర్‌ఆర్‌డి వెంకట నారాయణ, కార్యదర్శి పి.వి.పి. రాజశేఖర్, నక్కపల్లి ఉపసర్పంచ్ వీసం రాజు, డిజిటల్ అసిస్టెంట్, వ్యవసాయ సిబ్బంది ఉన్నారు.



## రోడ్ల నిర్మాణాలకు రూ.100 కోట్ల నిధులు

### ముఖ్యమంత్రి కార్యదర్శి సాల్మన్ రాజ్ ఆరోఖ్యరాజ్

పాడేరు, అక్టోబర్ 15, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లాలో రోడ్లు, కల్వర్టులు నిర్మాణానికి రూ.100 కోట్లు నిధులు విడుదల చేస్తామని ముఖ్యమంత్రి కార్యదర్శి సాల్మన్ రాజ్ ఆరోఖ్య రాజ్ అన్నారు. శనివారం అల్లూరి, మన్యం జిల్లాల కలెక్టర్‌లతో అమరావతి నుండి ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల గిరిజన గ్రామాలకు, విద్యార్థులు పాఠశాలలకు వెళ్లడానికి అవసరమైన రోడ్లు, కల్వర్టులు నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచిం చారు. జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో 992 డోలీమోతల గ్రామాలు ఉన్నా యని చెప్పారు. రానున్న మూడేళ్లలో రూ.735 కోట్లతో మారుమూల గిరిజన గ్రామాలకు రోడ్లు నిర్మించడానికి ప్రణాళికలు తయారు చేయడం జరిగిందన్నారు. ఆర్‌సిపిఎల్ డబ్ల్యూ కింద రూ.39 కోట్లతో రహదారుల నిర్మాణాలు జరుగుతున్నాయని మరో మూడు నెలల్లో పూర్తి చేస్తా మని అన్నారు. ఆర్‌సిపిఎల్ డబ్ల్యుఇఎ కింద రు.55 కోట్లు నిధులు మంజూరు అయ్యాయని పేర్కొన్నారు. వీటిలో రూ 21.39కోట్లతో 24.59కి.మీ. రోడ్లు, రూ.34.29కోట్లతో 11 బ్రిడ్జులు నిర్మిస్తామని చెప్పారు. రైతులకు అటవీ హక్కు పత్రాలు పంపిణీ చేయడానికి చర్యలు చేపట్టామన్నారు. డిఈఓ డా.పి.రమేష్, గిరిజన సంక్షేమ శాఖ ఉపసంచాలకులు ఐ.కొండలరావు ఈ.ఈడివిఆర్ఎం రాజు, కె.వేణుగోపాల్, పంచాయితీరాజ్ ఈఈ లావణ్య కుమార్ పాల్గొన్నారు.

## మహాప్రభో కాలనీలో నీరు తొలగించండి

ఎస్.రాయవరం, అక్టోబర్ 15, ప్రభాతవార్త



మహాప్రభో మా కాలనీలో నీరు తొలగించండి.. మమ్మల్ని ఆదుకోండి.. అంటూ ధర్మవరం గ్రామస్తులు అధికారులను వేడుకుంటున్నారు. వివరాల్లోకి వెళ్తే మండలంలోని ధర్మవరం అగ్రహారం గ్రామంలో గల వివేకానంద కాలనీలో వర్షం కారణంగా నీరు పోయే మార్గం లేక పెద్ద ఎత్తున నీరు నిల్వ ఉండిపోవడం, ఇళ్ళలోకి నీరు రావడం జరుగుతుంది. ఈ నీరు పోయే విధంగా చర్యలు చేపట్టాలని అనేక పర్యాయాలు గ్రామ కార్యదర్శికి తెలియజేసినా పట్టించుకోని కారణంగా శుక్రవారం ఉదయం వివేకానంద కాలనీలో మహిళలు అందరూ గ్రామ సచివాలయం వద్ద పెద్ద ఎత్తున ధర్నా చేపట్టారు. గ్రామ కార్యదర్శిని నిలదీశారు, దీనిపై స్పందించిన గ్రామ కార్యదర్శి వెంటనే కాలనీలో పారిశుధ్య కార్మికులను తీసుకుని వెళ్లి నీరు బయటకు వెళ్ళే విధంగా చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా మహిళలు చేస్తున్న ఆందోళనకు మద్దతు ప్రకటించిన సిపియం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు మాట్లాడుతూ 1992 సంవత్సరంలో రామకృష్ణ మఠం వారు వివేకానంద కాలనీ పేరుతో ఈ కాలనీ లోతట్టు ప్రాంతంలో నిర్మించారని ఆనాటి నుండి ఈ 30 సం.లుగా ఈ సమస్య కొనసాగుతుందని తెలిపారు. ఇప్పటికైనా శాశ్వత ప్రాతిపదికన ఈ సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ సమస్యను ఈ మెయిల్, వాట్సాప్ ద్వారా అనకాపల్లి జిల్లా కలెక్టర్ కి, జిల్లా పంచాయతీ అధికారికి తెలియజేశామన్నారు. ఇక్కడ నీరు నిల్వ ఉండటం వలన పాములు ఇళ్ళలోకి రావడం, పెద్ద ఎత్తున దోమల పెరిగి అవి కుట్టడం వలన ప్రజలు అనేక రకాల రోగాలు బారిన పడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు, వైఎస్సార్‌సిపీ నాయకులు మాడా బద్రి, బంగారి శివ,మహిళలు అమలకంటి సత్యవతి, కలిగట్ల అమరావతి, బంగారి శ్రావణి సంధ్య, కర్రి కొండమ్మ, వెదుళ్ళ రత్నం, గంటా వెంకట రత్నం, మాడా అలేఖ్య తదితరులు పాల్గొన్నారు.

## వాయిదా పడిన వైకాపా నాయకుల పాదయాత్ర

ఎస్.రాయవరం. అక్టోబర్ 15 ప్రభాతవార్త

ఎస్ రాయవరం మండల కేంద్రం నుండి సింహాచలం అప్పన్న దేవస్థానం వరకు తలపెట్టిన పాదయాత్ర వాయిదా వేసినట్లు వైకాపా జిల్లా కోశాధికారి బొలిశెట్టి గోవిందరావు తెలిపారు. శనివారం సాయంత్రం ఆయన స్థానిక విలేఖరులకిచ్చిన సమాచారం మేరకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆకాంక్ష మేరకు పరిపాలన వికేంద్రీకరణలో భాగంగా విశాఖను పాలనా రాజధానిగా నిర్ణయించారని, ఆయన ఆకాంక్ష నెరవేరాలని సంకల్పంతో ఎస్ రాయవరం నుండి సింహాచలం పాదయాత్రను 17వ తేదీ సోమవారం నుండి ప్రారంభించాలనుకున్నామన్నారు. అయితే పాదయాత్రకు వాతావరణం ప్రతికూలంగా మారడంతో పాదయాత్రను వాయిదా వేస్తున్నామన్నారు. తదుపరి కార్యాచరణ ప్రకటిస్తామని ఆయన తెలిపారు.

## ఉన్నత ఆలోచన... విద్యార్థుల భవిష్యత్తుకు పునాది



మాడుగుల అక్టోబర్ 15 ప్రభాతవార్త

సామాన్య జీవితం ఉన్నత ఆలోచన అనే నినాదంతో డా.ఏపీజే అబ్దుల్ కలాం తన జీవన విధానాన్ని సాగించారని భీమిలి డైట్ లెక్చరర్ జిసిఎస్.నాగేశ్వరరావు అన్నారు. శనివారం మాడుగుల జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 1999-2000 పదో తరగతి విద్యార్థులు సహకారంతో ఆ పాఠశాలలో ఏర్పాటు చేసిన అబ్దుల్ కలాం విగ్రహం ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఇక్కడ పని చేసిన పూర్వ ఉపాధ్యాయులు మురళీమోహన్ పట్నాయక్, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు రామ్మోహన్‌రావులు కూడా హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి అనంతరం విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రపతి, శాస్త్రవేత్తగా దేశానికి ఎన్నో సేవలు అబ్దుల్ కలాం అందించారన్నారు. సామాన్య జీవితం ఉన్నత ఆలోచనతో విద్యార్థుల భవిష్యత్తుకి పునాది అన్నారు. మురళీమోహన్ పట్నాయక్ మాట్లాడుతూ దేశానికి సేవలు చేసిన మహోన్నత వ్యక్తులను నిరంతరం స్మరించుకోవాలని అభ్యుదయ భావాలు కలిగిన అబ్దుల్ కలాంని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. రామ్మోహన్‌రావు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో సంతృప్తిని ఇస్తుందని, కలాం వంటి వారి విగ్రహ ఆవిష్కరణ చేయడం ఎంతో ఆనందదాయకమన్నారు. ఈ పాఠశాల హెచ్ఎం జగన్నాధరావు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో చదవాలన్నారు. 1999-2000 పదో తరగతి విద్యార్థులు కలాం విగ్రహం ఏర్పాటు చేయడం పట్ల అభినందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అతిథులను పూల మాలలు వేసి శాలువాలు కప్పి ఘనంగా సత్కరించి అబ్దుల్ కలాం మెమెంటోలు అందజేశారు. విద్యార్థులు తమని ఆహ్వానించి కార్యక్రమం నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందని, తమ అనుభూతి, అనుభవాలను సభ ముఖంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు అందరూ పాల్గొన్నారు.

## మాడుగుల అదనపు ఎస్సైగా నాగరాజు నియామకం

మాడుగుల అక్టోబర్ 15 ప్రభాతవార్త



మాడుగుల పోలీస్ స్టేషన్‌కు అదనపు సబ్ ఇన్‌స్పెక్టర్‌గా నాగరాజు నియామకం అయ్యారు. ఆయన శనివారం మాడుగుల పోలీస్ స్టేషన్లో హౌస్ ఆఫీసర్ పి.దామోదర నాయుడుని కలిసి బాధ్యతలు చేపట్టారు. నాగరాజు ఇప్పటివరకు అనకాపల్లిలో విఆర్‌లో ఉండగా, మాడుగుల అదనపు ఎస్సైగా ఇక్కడ నియమించారు. దీంతో ఆయన్ని ఎస్ఐ దామోదర్ నాయుడుతో పాటు సిబ్బంది అభినందించారు.

## ఏపిపిజి సెట్‌లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు ర్యాంకుల పంట

యలమంచిలి, అక్టోబర్ 15 ప్రభాతవార్త

కళాశాలకు ప్రిన్సిపాల్‌గా డా.పి.చంద్రశేఖర్ విధులలో చేరిన దగ్గరనుంచి దాతల సహాయంతో కళాశాలలో మౌలిక వసతులు పెంచుతూ మరో ప్రక్క విద్యార్థులలో విద్యాప్రమాణాలు పెరిగేలా పలు చర్యలు తీసుకుంటున్నారు. దీని ఫలితంగా ఈ సంవత్సరం డిగ్రీ ఫలితాలు 97శాతం వచ్చాయి. అంతేకాక ఊరుకోకుండా కళాశాలకు ఎం.ఎస్సీ కెమిస్ట్రీ కోర్సును తీసుకు వచ్చారు. అన్నే డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకోవడానికి అవకాశం కల్పించే ఏపి పిజి సెట్‌కు సంబంధించి కెమిస్ట్రీ ఎంట్రన్స్ కు విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ తరగతులను ఏర్పాటు చేశారు. దీనికి కెమిస్ట్రీ అధ్యాపకులు ఎం.విద్యా కల్యాన, ఎన్.సంతోష్ కుమార్‌లు సారథ్యం వహించారు. సెలవులలో కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వీరు ఇచ్చిన శిక్షణ సత్ఫలితాలను ఇచ్చింది. ఈ సంవత్సరం జరిగిన ఏపి పిజి సెట్ కెమిస్ట్రీ సబ్జెక్టులో కళాశాల విద్యార్థులు కె.లలిత రాష్ట్ర స్థాయిలో 19 కేటగిరిలో 7, డి.వాసు రాష్ట్ర స్థాయిలో 20 కేటగిరిలో 8, కె.విశాలాక్షి రాష్ట్ర స్థాయిలో 30 కేటగిరిలో 11, ఎం.పవన్ రాష్ట్ర స్థాయిలో 42 కేటగిరిలో 12, పి.పావని రాష్ట్ర స్థాయిలో 44 కేటగిరిలో 25, యు.సిహెచ్. జ్యోతి రాష్ట్ర స్థాయిలో 57 కేటగిరిలో 6, ఎస్. మంజుశ్రీ రాష్ట్ర స్థాయిలో 60 కేటగిరిలో 19, కే.గణేష్ రాష్ట్ర స్థాయిలో 101 కేటగిరిలో 30, వై.అప్పలరాజు రాష్ట్ర స్థాయిలో 199 కేటగిరిలో 15, పి.ప్రియాంక రాష్ట్ర స్థాయిలో 135 కేటగిరిలో 82 ర్యాంకులు సాధించారు. ప్రభుత్వ కళాశాలల్లో ఒకే కళాశాల ఇన్ని ర్యాంకులు సాధించడం విశేషంగా అధ్యాపకులు చెప్పుకుంటున్నారు. ఈ ఘనతకు కారణమైన విద్యార్థులను, అధ్యాపకులు విద్యా కల్యాన, సంతోష్ కుమార్‌లను ప్రిన్సిపాల్ డా.పి.చంద్రశేఖర్, అధ్యాపకులు ప్రత్యేకంగా అభినందించారు.

## ఘనంగా అన్న సమారాధన

మాడుగుల అక్టోబర్ 15 ప్రభాతవార్త



మాడుగుల నియోజకవర్గ పరిధి కే.కోటపాడు మండలంలోని గంగా భవానిపాలెం, కె.కోటపాడు గ్రామాల్లో నెలకొల్పిన శ్రీ దుర్గాదేవి అమ్మవారి మండపాల వద్ద శనివారం నిర్వహించిన భారీ అన్న సమారాధన ఘనంగా జరిగింది. కె కోటపాడు మెయిన్ రోడ్డు వద్ద శ్రీ మరిడిమాంబ ఆటో యూనియన్ అధ్యక్షులు గాలి కోటేశ్వరరావు, యూనియన్ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన. ఈ అన్నసంతర్పణ కార్య క్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని ఉదయం నుండి అమ్మవారికి ధూప దీప నైవేద్యాలతో పూజలు నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం 12 గం.ల నుంచి నిర్వహించిన అన్న సమా రాధనకు అధిక సంఖ్యలో భక్తులు తరలి వచ్చి అమ్మవారి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం అమ్మవారి అణుపు సందర్భంగా భారీ ఎత్తున ఊరేగింపు నిర్వహించారు. గ్రామ పెద్దలు పురప్రజలు కమిటీ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కె కోటపాడు మండలంలో కలెక్టర్ సుడిగాలి పర్యటన

మాడుగుల అక్టోబర్ 15 ప్రభాతవార్త



జిల్లా కలెక్టర్ రవిపటాన్ శెట్టి శనివారం మండలంలోని పలు గ్రామాల్లో సుడిగాలి పర్యటన చేపట్టారు. ఉదయం ఏడు గంటలకు కుండపోత వర్షం కురుస్తున్న సమయంలో కలెక్టర్ చౌడువాడ చేరుకున్నారు. ఆయన వెంట మండల స్థాయి అధికారులు రావడంతో గ్రామస్తులు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఈ క్రాప్, ఈ కేవైసీ అమలు తీరును పర్యవేక్షించడానికి తెల్లవారుజామునే బయలు దేరి పర్యటనకు శ్రీకారం చుట్టారు. ఆ సమయంలో రైతులంతా అందుబాటులో ఉంటారని, రైతులకు వ్యవసాయ శాఖ చేపడుతున్న ఈ క్రాప్, ఈ కేవైసీ వల్ల కలిగే లాభాలను వివరించడానికి కలెక్టర్ ఈ పర్యటన చేపట్టారు. ఆయన చౌడువాడ, మేడిచర్ల, ఎ.కోడూరు, వారాడ, కింతాడ గ్రామాల్లో పంట పొలాలను పరిశీలించారు. సర్వేనెంబర్‌లకు ఈ క్రాప్ నమోదుకు సరి చూశారు. పొలాల్లో రైతుల వద్దకు వెళ్లి ఈ పంట నమోదు ఈ కేవైసీ వల్ల ఉపయోగాలను రైతులకు వివరించే ప్రయత్నం చేశారు. అనంతరం సచివాలయ సిబ్బంది, వ్యవసాయ అధికారులు, రెవెన్యూ అధికారులతో మాట్లాడి నూరుశాతం పంట నమోదు కావాల్సిందేనని ఆదేశించారు. జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మాణాలు ప్రగతి తక్కువగా ఉందని ఇల్లు నిర్మించకుంటే స్థలాలు రద్దు చేస్తామని లబ్ధిదారులకు వివరించాలన్నారు. సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాల నిర్మాణ పనులు వెంటనే పూర్తి చేయాలన్నారు. రీ సర్వే పనులు పక్కాగా జరగాలని అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కే సెచిదేవి, తహశీల్దార్ రమేష్ బాబు, వ్యవసాయ శాఖ ఏడి రవీంద్ర, ఏవో సోమశేఖర్ సచివాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన యువతి ఆత్మహత్య

చింతపల్లి (నర్సీపట్నం)అక్టోబర్ 15 ప్రభాతవార్త



తల్లి మందలించినందుకు గిరిజన యువతి ఆత్మహత్య చేసుకుంది. అన్నవరం ఎస్ఐ సాయికుమార్ అందించిన వివరాలు యిలా ఉన్నాయి. మండలంలోని బలపం పంచాయితీ, కప్పు గొంది గ్రామానికి చెందిన కందుల చంద్రకళ (22) అవివాహిత సెల్‌ఫోన్ ఎక్కువగా మాట్లాడుతుందని స్వయంగా ఆమె కన్నతల్లి మందలించిందన్నారు. దీంతో మనస్థాపానికి గురై ఆమె శనివారం ఉదయం సుమారు 10 గం. ప్రాంతంలో పురుగుల మందు తాగి మృతి చెందిందన్నారు. బాధితురాలి తల్లి వరహాలమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని అన్నవరం ఎస్ఐ సాయి కుమార్ తెలిపారు.

## వరుణుడి ప్రతాపం.....వరద నీటితో ప్రజల పాట్లు

### శేషు గెడ్డ ఉధృతిని పరిశీలించిన ఎమ్మార్వో రాణి అమ్మాజి -గెడ్డ భూమిపై సర్వే చేయమని అధికారులకు ఆదేశాలు -కల్వర్టుపై నుండి పడి సైక్లిస్ట్ మృతి -ఏటికొప్పాకలో వర్షాలకు నెలకొరిగిన ఇల్లు

యలమంచిలి, అక్టోబర్ 15 ప్రభాతవార్త



యలమంచిలి పట్టణం, గ్రామీణంలో శనివారం 7 సెం.మీటర్ల వర్షపాతం నమోదు అయినట్లు అధికారులు తెలిపారు. గత రెండు రోజులుగా కురుస్తున్న ఎడతెరిపి లేని వర్షాలతో ముఖ్యంగా శనివారం ఉదయం నుంచి కురిసిన వర్షానికి రోడ్లపై వరద ఉప్పొంగడంతో యలమంచిలి వ్యాప్తంగా పలు చోట్ల రాకపోకలు నిలిచిగా పలు చోట్ల తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయి. పట్టణంలో లోతట్టు వార్డులలో గల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. రామారాయుడుపాలెం కల్వర్టులో పడి మారిశెట్టి శంకర్ అనే 60 ఏండ్ల వృద్ధుడు మృతి చెందారు. భారీ వర్షం కారణంగా శనివారం నాడు పట్టణంలో కొన్ని విద్యాసంస్థలకు స్వతంత్రంగా సెలవులు ప్రకటించారు. పలుచోట్ల పంట పొలాలు వరద నీటితో చెరువులను తలపించాయి. పట్టణంలో కొన్ని వార్డులలో లోతట్టు కాలనీల్లోని డ్రైనేజీలో సిల్టు తీయకపోవడం వలన వరద నీటితో పొంగి రోడ్లపైకి కొత్తపేట శివాలయం వీధి, మిలటరీ కాలనీలలో పబ్లిక్ డ్రైనేజీల ద్వారా మురుగునీరు ఇళ్లలోకి ప్రవేశించింది. అదే విధంగా మిలటరీ కాలనీ, నాగేంద్ర కాలనీ, కోపరేటివ్ బ్యాంకు వీధి, ఎల్ఐసి కార్యాలయం ఎదురుగా పాత జాతీయ రహదారి, జలాల వీధి, ఓరుగంటి వారి వీధి, గర్ల్స్ హైస్కూల్ రోడ్డు, ఎంపిడిఓ ఆఫీసు రోడ్డుపై భారీగా నీరు నిలిచిపోవడంతో పాదచారులు, వాహనదారుల రాకపోకలకి ఇబ్బంది ఏర్పడింది. యలమంచిలి నుంచి అనకాపల్లి వెళ్లే స్థానిక రూరల్ పోలీసు స్టేషన్ వద్ద గల పాతజాతీయ రహదారిపై శేషు గెడ్డ ఉధృతంగా ప్రవహించడంతో ప్రవహించడంతో శనివారం ఉదయం నుంచి రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. శేషు గెడ్డ ఉధృతిని పరిశీలించిన స్థానిక తహశీల్దార్ రాణి అమ్మాజీ గెడ్డ రహదారిపై నుంచి ప్రవహించడానికి గల కారణాలపై స్థానికులని అడిగి తెలుసుకున్న అనంతరం గెడ్డ యొక్క స్థలం ఆక్రమణలకు గురైందన్న స్థానికుల సమాచారంతో సర్వే చేయమని ఆర్ఐ విష్ణుని ఆదేశించారు. మండలంలోని మేజర్ పంచాయితీ ఏటికొప్పాక గ్రామంలో కాండ్రకోట అప్పయమ్మ ఇల్లు కూలింది. దీంతో ఇంట్లోని నిత్యావసర సరుకులు, దుస్తులు తడిశాయి. ఆ సమయంలో ఇంట్లో ఎవరూ లేనందున పెను ప్రమాదం తప్పింది. ప్రభుత్వం స్పదించి కొత్త ఇల్లు మంజూరు చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.శేషు గెడ్డ వద్ద అడిషనల్ ఎస్సై కె.వెంకట్రావు తన సిబ్బందితో కలిసి బందోబస్తు నిర్వహించి గెడ్డ ఉధృతంగా ప్రవహిస్తున్న సమయంలో వాహనదారులు వెళ్లకుండా నిలువరుంచి పలు జాగ్రత్తలు తీసుకున్నారు.


## ఈకేవైసి నమోదుపై సంతృప్తి వ్యక్తం చేసిన బాలు నాయక్

యలమంచిలి, అక్టోబర్ 15 ప్రభాతవార్త

యలమంచిలి మండలంలో పలు గ్రామాలలో ఉన్న పొలాలను శనివారం అనకాపల్లి జిల్లా వ్యవసాయ శాఖ కమీ షనర్ కార్యాలయం డిప్యూటీ డైరెక్టర్ బాలునాయక్ సందర్శించారు. ఈ సందర్భంగా రైతులకు స్వయంగా కలిసి ఈక్రాప్‌లో నమోదు చేసిన పంట పండి స్తున్నారో లేదో అడిగి తెలుసుకున్నారు. అనంతరం మండలంలో ఏవో స్వప్న ఆధ్వర్యంలో నమోదైన ఈకేవైసిపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా రైతు శిక్షణా కేంద్రం ఏడీఏ జె.ప్రసాద్, యలమంచిలి ఏవో స్వప్న, ఏఈఓ దేముడు, రైతులు పిట్టా అన్నపూర్ణ పాల్గొన్నారు.

## గోతులను పూడ్చే కార్యక్రమం చేపట్టాలి

యలమంచిలి, అక్టోబర్ 15 ప్రభాతవార్త



యలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో 24వ వార్డు ఎన్టీఆర్ కాలనీ సచివాలయం పరిధిలో నాడు నేడు పథకంలో భాగంగా స్కూల్ ఆవరణలో ప్రహరీ గోడ నిమిత్తం గోతులు తవ్వారు. ఇంతలోనే అక్కడ నిర్మాణాలు చేపట్టరాదు అంటూ టౌన్ ప్లానింగ్ అధికారులు ఆపివేశారు. దీంతో స్కూలుకు వచ్చే పిల్లలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. ఇంతలోనే గత రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు గోతులు నిండా నీరు చేరడంతో స్కూలుకు వచ్చే విద్యార్థులకు ఏమైనా జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారు అనేది సమస్య. ముందు చూపు లేకుండా అధికారులు కానీ ఇటు నాయకులు గాని హడావిడిగా శంకుస్థాపన చేస్తున్నారు గాని అక్కడ స్కూలు ఉన్నది విద్యార్థులు స్కూలుకు వచ్చి వెళుతుంటారు కదా కనీసం జాగ్రత్తలు తీసుకోకుండా ఇలా గోతులు తగు వదిలేస్తే ఎలా అని విద్యార్థులు తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి పనులు నిలిపివేసిన చోట గోతులను పూడ్చే కార్యక్రమం చేపట్టాలని వారు కోరుకుంటున్నారు.

## భారీ వర్షం...జలమయమైన రోడ్లు

యలమంచిలి, అక్టోబర్ 15 ప్రభాతవార్త



యలమంచిలి మున్సిపల్ కమిషనర్ కృష్ణవేణి శనివారం ఉదయం నుండి కురిసిన భారీ వర్షానికి పట్టణంలోని, మున్సిపాలిటీ పలు ప్రాంతాలు జలమ యమయ్యాయి. దీంతో మున్సిపల్ కమి షనర్ కృష్ణవేణి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ తల్లా శ్రీనివాసరావు లోతట్టు ప్రాంతాలను పరిశీలించి యుద్ధం ప్రాతికి మీద నిల్వ ఉన్న నీరును తరలించే పనిని తక్షణమే చేయాలని కమిషనర్ కృష్ణవేణి శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీని వాస ఆదేశించారు. పట్టణంలో ప్రధానంగా మిలిటరీ కాలనీ గాంధీనగరం మెయిన్ రోడ్డు, పెద్ద పల్లి, రామారాయుడుపాలెం ప్రాంతాల్లో వర్షపు నీరు అధికంగా ఉండడంతో అక్కడ ప్రజలను అప్రమత్తం చేసి, తక్షణం పనులను ప్రారంభించాలని సూచించారు. భారీ వర్షం వల్ల కాలనీ వాసు లకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు.

## వర్షాలకు కూలిన పెంకిటిల్లు, రెండు కమ్మల ఇల్లులు

తగరపువలస, అక్టోబర్ 15 ప్రభాతవార్త

ఎడతెరిపిలేని వర్షాలతో జీవీఎంసీ 1వ వార్డు చిట్టివలస ప్రాంతంలో ఒక పెంకిటిల్లు, రెల్లి వీధిలో రెండు కమ్మల ఇండ్లు పూర్తిగా దెబ్బతిని నివాసయోగ్యానికి వీలు లేకుండా కూలిపోయాయనీ విశాఖ పార్లమెంటరీ సెక్రటరీ పిట్టా సురేష్ అన్నారు. ఈ విషయం తెలుసుకున్న పిట్ట సురేష్ ఆ ప్రాంతాలకు వెళ్లి అక్కడ పరిస్థితిని చూసి జీవీఎంసీ జోనల్ కమిషనర్‌కి తెలియజేయగా వెంటనే శానిటేషన్ సిబ్బందిని పంపించి అక్కడ పరిస్థితిని తెలుసుకున్నారు. వీధుల్లో నిలిచి ఉన్న నీరు బయటకు వెళ్లడానికి జెసిబితో నీరు పోవడానికి మార్గం చేయవలసిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. స్థానిక నాయకులు ఆళ్ల రామకృష్ణ, పిల్ల రాజేష్, నర్సింగ్‌రావులు పాల్గొన్నారు.

## బస్సులు ఆపడంతో ఇబ్బందులు పడ్డ ప్రయాణీకులు

తగరపువలస, అక్టోబర్ 15 ప్రభాతవార్త

వైసీపీ పార్టీ తలపెట్టిన కార్యక్రమానికి ఆర్టీసీ సంస్థ వారు సిటీ బస్సులను రెగ్యులర్‌గా వెళ్ళ వలసినటువంటి సర్వీసులను ఆపివేసి చాలా బస్సులను తరలించడం వల్ల విద్యార్థులు, ఉద్యోగులు చాలా ఇబ్బందులు పడ్డారనీ టిడిపి పార్లమెంటరీ సెక్రటరీ పిట్టా సురేష్ అన్నారు. ఎప్పుడూ టైంకు వచ్చే బస్సులు రాకపోవడంతో వేళకు చేరుతామో లేదోననీ పడిగాపులు కాస్తూ ఉన్నారు. కనీసం సమాచారం ఇచ్చేందుకు కూడా తగరపువలస ఆర్టీసీ పాయింట్ దగ్గర ఉండవలసిన ఉద్యోగి కూడా లేకపోవడం వల్ల సమాచారం తెలుసుకోవడానికి కనీసం అవసరమైన ఎంక్వయిరీ నెంబర్లు కూడా లేకపోవడం వలన ఉద్యోగులు తగు సమయంలో తమ విధులకు, విద్యార్థులు తరగతులకు చేరుకోలేమనీ ఆందోళన చెందుతున్నారు. ఒకవైపు కుండపోతగా పడుతున్న వర్షం, మరోవైపు బస్సులు లేకపోవడం దీనికి తగినట్లుగా కనీసం బస్సు షెల్టర్లు కూడా లేకపోవడంతో ప్రజలు చాలా ఇబ్బందులు పడ్డారు. ఆర్టీసీ అధికారులు ముందస్తు సమాచారం కూడా లేకుండా రావలసిన బస్సులు రద్దు చేయడం చాలా దుర్మార్గమైన చర్యనీ, ముందస్తు సమాచారం ఇవ్వవలసిన బాధ్యత డిపార్ట్మెంట్‌దే కదా అనీ చెప్పారు. పూర్తి బాధ్యతారాహిత్యంతో ప్రవర్తిస్తున్నటువంటి అధికారులు ఇక ముందైనా పూర్తి సమాచారం ఇవ్వగలరనీ అన్నారు.

## ఐక్యకార్యాచరణ కమిటీ సమావేశంలో నాయకులు పాల్గొనాలి

తగరపువలస, అక్టోబర్ 15 ప్రభాతవార్త

సిజెఎం జ్యూట్ మిల్ కార్మికుల మారుపేర్లు తదితర సమస్యలపై, ఐక్య కార్యాచరణ కమిటీ సమావేశం ఆదివారం సాయంత్రం యూనియన్ కార్యాలయంలో జరగనున్నట్లు సిజెఎం జ్యూట్ మిల్ కాంగ్రెస్ కార్మిక సంఘం అధ్యక్షుడు జె.వి కైలాష్ రెడ్డి తెలిపారు. జ్యూట్ మిల్ 4 కార్మిక సంఘాల నాయకులు కలిసి ఐక్యతగా చర్చించుకొనుటకు ఈ కమిటీ సమావేశంలో హైకోర్టు లాయర్ రాజశేఖర్ బెహరా ఈ సమావేశంలో పాల్గొంటారనీ చెప్పారు. అందువల్ల యూనియన్ ముఖ్య నాయకులు తప్పని సరిగా రావాలని కోరారు.

## చెరువును తలపించేలా రోడ్డు

తగరపువలస,అక్టోబర్ 15ప్రభాతవార్త

తగరపువలస 2వ వార్డులో ఉన్న సర్వీసు రోడ్డులో వర్షం పడుతున్న ప్రతీసారి ఆ రహదారిపై నీళ్ళు, చెత్త చేరి పెద్ద చెరువులా తయారవుతుంది. ఆ కారణంగా ఆ ప్రాంతంలో రహదారిపై ప్రయాణించే ఆటోలు, బైక్, పాదచారులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు. వంతెన ఇరువైపులా ఉన్న సర్వీసు రోడ్డులో గత పదిరోజులు క్రిందట కాలువల్లో పూడికలు తీసినప్పటికీ రెండు రోజులు మామూలుగా ఉంది. మరల మామూలుగానే యదాతథా ప్రభాలా తయారయింది. పారిశుద్ధ్య కార్మిక సిబ్బంది పూడిక పూర్తిగా తీయించక పోవడం వల్ల ఆ కాలువలో వెళ్లాల్సిన మురుగు నీరు మరలరోడ్డుపై ప్రవహిస్తుంది. శనివారం కురిసిన వర్షానికే మోకాళ్లవరకు మురుగు నీరు చేరి ప్రజలు ఇబ్బంది పడ్డారు. వంతెన మీద ఉన్న వర్షపు నీరు కూడా బయటకు పోవడానికి ఇదే ప్రాంతంలో పైపులైన్‌లు ఏర్పాటు చెయ్యడం వల్ల ఇంకా పెద్ద జలపాతం మాదిరిగా ప్రవహించి అదే వర్షపు నీళ్లలో మురుగునీరు కూడా కలిసి ఆ నీళ్ళు ఎటువైపు వెళ్ళడానికి ఆస్కారం లేక ఆ ప్రాంతం మొత్తం పెద్ద చెరువులా ఏర్పడుతుంది. ఈ యొక్క నీళ్ళను రోడ్డుకి ఇరువైపులా ఉన్న కాలువల ద్వారా సంగివలస చెరువులోనకు మళ్లించటానికి అవకాశం ఉన్నా సరే ఏ అధికారులు కనీసం స్పందించలేదు. ద్విచక్ర వాహనాలు, ఆటోలు, సిటీ బస్‌లు కూడా మోకాళ్ళ లోతు మునిగి అలాగే ప్రయాణిస్తు ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ యొక్క సమస్యకు పూర్తి పరిష్కారం చేయాలనీ పలువురు కోరుతున్నారు.

## వికేంద్రీకరణతోనే అన్ని ప్రాంతాల అభివృద్ధి

### ఆంధ్రప్రదేశ్ శిష్టకరణ సంఘ మహిళాధ్యక్షురాలు డబ్బీరు ప్రశాంతి పట్నాయక్

భీమునిపట్నం, అక్టోబర్ 15, ప్రభాతవార్త

అన్ని ప్రాంతాలు అభివృద్ధి చేయాలానే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మూడు రాజధానుల ఆలోచనకు అందరూ మద్దతు పలకాలని ఆంధ్రప్రదేశ్ శిష్టకరణ మహిళా సంఘం అధ్యక్షురాలు డబ్బీరు ప్రశాంతి పట్నాయక్ అన్నారు. శనివారం వికేంద్రీకరణకు మద్దతుగా మూడు రాజధానులకు సంఘీభావం తెలుపుతూ ఆంధ్రప్రదేశ్ శిష్టకరణ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్ పర్సన్ కె.అనూష శశిధర్ పట్నాయక్ ఆధ్వర్యంలో జరిగిన భారీ ర్యాలీలో ప్రశాంతి పట్నాయక్ పాల్గొని ప్రసంగించారు. విశాఖ గర్జన నేపథ్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు పక్కి దివాకర్, అఖిల భారత శిష్టకరణ సంఘం అధ్యక్షులు కె.వెంకటేశ్వర బెనర్జీ, ఏపీ శిష్టకరణ సంఘం అధ్యక్షులు ఎస్.ఎన్.కె. మహంతి, ప్రధాన కార్యదర్శి ఏ.చంద్రమౌళి, శిష్టకరణ సంఘాల నాయకులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

## విశాఖ గర్జనకు తరలి వెళ్లిన పద్మనాభం నాయకులు

పద్మనాభం అక్టోబర్ 15 ప్రభాతవార్త

పద్మనాభ మండలం నుండి భారీ సంఖ్యలో అన్ని గ్రామ పంచాయితీ సభ్యులు కార్యకర్తలు మూడు రాజధానులు మన రాష్ట్రానికి ఉండాలని వికేంద్రీకరణ వలన అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందాలని విశాఖపట్నంలో తలపెట్టిన విశాఖ గర్జనకు వాహనాల్లో పద్మనాభం మండలం నుంచి వేలాదిగా బయలుదేరి విశాఖ గర్జనను జయప్రదం చేశారు. ఈ కార్యక్రమం జయప్రదం చేయడంలో పద్మనాభం మండలం ఎంపీపీ కే రాంబాబు మండల పార్టీ అధ్యక్షుడు కే లక్ష్మణ జడ్పిటిసి ఎస్.గిరిబాబు వివిధ గ్రామాల సర్పంచులు ఎంపిటీసీలు పార్టీ నాయకులు కృషి చేశారు.

## ఎన్ఎస్ఆర్ఐటీలో పట్టభద్రుల స్నాతకోత్స వేడుకలు

ఆనందపురం, అక్టోబర్ 15 ప్రభాతవార్త

మండలంలోని సొంట్యాం వద్ద గల నడింపల్లి సత్యనారాయణ రాజు ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం పట్టభద్రుల స్నాతకోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐఐఎం విశాఖపట్నం అడ్మినిస్ట్రేషన్ డీన్ డా.ఎం.వి అనురాధ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు కళాశాలలో నేర్చుకున్న విద్యను సమాజ అభివృద్ధి, దేశ ప్రగతికి పాటుపడాలన్నారు. సమాజానికి, దేశానికి, మీరు పని చెయ్యాబొయే సంస్థల అభివృద్ధికి కృషి చెయ్యాలన్నారు. నేర్చుకున్న విద్యను, పొందిన విజ్ఞానాన్ని వ్యక్తిగత, సామాజిక అభ్యున్నతికి ఉపయోగించాలని సూచించారు. విద్యార్థి జీవితంలో పట్టభద్రుడు అవ్వడం ఒక విజయం అన్నారు భవిష్యత్తులో మరిన్ని విజయాలకు ఇది నాంది అన్నారు. కళాశాల సెక్రటరీ ఎన్ ప్రసాద్ రాజు మాట్లాడుతూ విద్యార్థులుకు నాణ్యత పరమైన విద్యను అటానమస్ పద్ధతి ద్వారా అందిస్తున్నామన్నారు. 2019న కళాశాలకు అటానమస్ హోదా వచ్చిన తర్వాత మొదటి బ్యాచ్‌గా పట్టాభద్రులు స్నాతకోత్సవ వేడుకలు జరుపుకోవడం అభినందనీయమన్నారు. ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులకు పారిశ్రామిక ఇంజనీర్లుగా తీర్చిదిద్దడానికి అన్ని రకములు తర్ఫీద్ ఇస్తున్నామన్నారు. పారిశ్రామిక అనుసంధానం అయిన పాఠ్యాంశాలు, ఇంటర్ షిప్ ద్వారా, నాణ్యత కలిగిన పట్టభద్రులను తయారు చేస్తున్నా మన్నారు. ఈ సందర్భంగా పట్టా బద్దుల విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ సత్యనారాయణ రాజు, ట్రెజరర్ కనకరాజు, డైరెక్టర్ మురుగదాస్, హెచ్ఓడి బాల, కళాశాల డీ.డాక్టర్ శర్మ, అధ్యాపకులు పాల్గొన్నారు.



## మాదకద్రవ్యాల పట్ల యువత అప్రమత్తంగా వుండాలి

పాలకొండ, అక్టోబర్ 15 ప్రభాతవార్త



ఎంతో హాని కలిగించే మాదకద్రవ్యాల పట్ల యువత అప్రమత్తంగా వుండాలని, డ్రగ్స్ వినియోగించి తమ జీవితాలు నాశనం చేసుకోరాదని పాలకొండ పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కె.మురళీధర్ పేర్కొన్నారు. శనివారం స్థానిక డిగ్రీకళాశాలలో ఎన్ఎస్ఎస్ 1,2 యూనిట్ల ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ జి.జనార్ధననాయుడు అధ్యక్షతన మాదకద్రవ్యాల వాడకం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిఐ మురళీధర్ పాల్గొని మాట్లాడారు. యువత దేశానికి ఎంతో ముఖ్యమని పెడతోవన పడి మాదకద్రవ్యాలతో ఎంతో మంది జీవితం నాశనం చేసుకోవడం చూస్తున్నామని ఉదహరించారు. ప్రిన్సిపాల్ జి.జనార్ధననాయుడు మాట్లాడుతూ మాదకద్రవ్యాల వాడకం వల్ల జీవితానికి, దేశానికి ఎంతో హాని చేకూరుతుందన్నారు. కార్యక్రమంలో స్థానిక స్టేషన్ హౌస్ అధికారి బి.శివప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ బి.ప్రభాకరరావు, ఐక్యూ ఎసి కోఆర్డినేటర్ బి.రాజు, రోస కోఆర్డినేటర్ కె.శ్రీనివాసరావు, ఆంగ్ల అధ్యాపకులు పి.రామారావు, శంకరబాబు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆదర్శప్రాయుడు డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం

పాలకొండ, అక్టోబర్ 15 ప్రభాతవార్త



మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం సేవలు ఎంతో ఆదర్శప్రాయమని, ఆయన స్ఫూర్తితో ముందుకు నడవాలని ప్రభుత్వ డిగ్రీకళాశాల ప్రిన్సిపాల్ జి.జనార్ధననాయుడు తెలిపారు. శనివారం అబ్దుల్ కలాం జయంతిని పురస్కరించుకుని కళాశాలలోని అబ్దుల్ కలాం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అబ్దుల్ కలాం చేసిన పరిశోధనలు, రక్షణ రంగంలో ఆయన చేసిన విశేష కృషిని వివరించారు. ఆయన సేవలు చిరస్మరణీయమన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ బి.ప్రభాకరరావు, భౌతికశాస్త్ర విభాగాధిపతి, ప్రోగ్రాం కోఆర్డినేటర్ కె.శ్రీనివాసరావు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ బి.రాజు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

**ఓని ప్రాథమికోన్నత పాఠశాలలో...** పాలకొండ మండలం ఓని గ్రామ మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో మాజీ రాష్ట్రపతి ఎపిజె అబ్దుల్కలాం జయంతి, గ్లోబల్ హ్యాండ్ వాషింగ్, ప్రపంచ విద్యార్థుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. హెచ్ఎం బలగ నాగమణి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అబ్దుల్ కలాం దేశానికి చేసిన సేవలను కొనియాడారు. చిన్నతనం నుండి పేదరికంతో ఉన్న అబ్దుల్ పేపర్‌బాయ్‌గా పనిచేసి కృషి పట్టుదలతో ప్రపంచ ప్రఖ్యాత గాంచిన శాస్త్రవేత్త ఎదిగి భారతదేశానికి 11వ రాష్ట్రపతిగా పనిచేశారని, ఆయన్ను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సహోపాధ్యాయులు గంగు మోహనరావు, గోగుల సూర్యనారాయణ, పాలవలస శారదకుమారి, పి.ఉమామహేశ్వరి, చిన్నారావు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని వెంకంపేట పాఠశాలలో హెచ్ఎం పరాంకుశంనాయుడు ఆధ్వర్యంలో అబ్దుల్ కలాం జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు గోపి, శ్రీదేవి, నాగమణి తదితరులున్నారు.

## జనచేతన ఆధ్వర్యంలో ప్రపంచ హస్త పరిశుభ్రత దినోత్సవం

పాలకొండ, అక్టోబర్ 15 ప్రభాతవార్త




యూనిసెఫ్ సార్ప్స్, ఐఐఎబి స్వచ్ఛంద్ర కార్పొరేషన్ సౌజన్యంతో మున్సిపల్ కార్పొరేషన్ మెప్మా సహకారంతో స్థానిక స్వచ్ఛంధ సంస్థ జనచేతన ఆధ్వర్యంలో ప్రపంచ హస్త పరిశుభ్రత దినోత్సవం(గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ డే) సందర్భంగా శనివారం పలు కార్యక్రమాలు చేపట్టారు. పట్టణంలో పెదకాపువీధి జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో ముందుగా బాలలు,ఉపాధ్యాయులతో సబ్బుతో చేతులు కడుగు–జబ్బులు తొలగించు, డ్రైనేజీ శుభ్రం చేయు, ధైర్యంగా జీవించు, మన ఊరి చెరువులు, మన ఊరి సిరులు, నీరే కదా వృధా చేస్తే మిగిలేది కన్నీరే అనే పలు నినాదాలతో పట్టణ పురవీధుల్లో భారీ ర్యాలీ నిర్వహించారు. వీధుల్లో ముద్రించిన కరపత్రాలను పంచిపెట్టి అవగాహన కల్పించారు. అనంతరం మానవహారంగా ఏర్పడి నినాదాలు చేశారు. కార్యక్రమ నిర్వాహకులు జనచేతన కార్యదర్శి బగాది శశిభూషణ చౌదరి మాట్లాడుతూ కార్యక్రమ విశిష్టతను వివరిస్తూ వారం రోజుల పాటు పలు పాఠశాలల్లో చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు వెల్లడించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జామి రవి, ఉపాధ్యాయులు రాంబాబు, వెంకటరమణ, చిన్నారావు, మల్లేశ్వరరావు, శారదాలత, జనచేతన సిబ్బంది సరస్వతి, గణేష్, విద్యార్థినీ విద్యార్థులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## నాణ్యమైన సరుకులు సరఫరా చేయాలి

సీతంపేట, అక్టోబర్ 14 ప్రభాతవార్త



ఐటిడిఎ పరిధిలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలు,గురుకుళాలు,వసతిగృహాలకు సరఫరా చేసే సరుకులు నాణ్యతగా ఉండాలని ఐటిడిఎ పీవో బి నవ్య ఆదేశించారు.శనివారం స్థానిక ఐటిడిఎ కార్యాలయంలో నిత్యవసర సరకుల సరఫరాకు సంబంధించి టెండర్ల ప్రక్రియ నిర్వహించారు.మొత్తంగా 43రకాల సరుకుల సరఫరాకు టెండర్‌లను ఐటిడిఎ పీవో నవ్య ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా పీవో మాట్లాడుతు సరుకుల సరఫరాలో నాణ్యతను ఖచ్చితంగా పాటించాలన్నారు.టెండర్‌లలో ఎంపికైన సరుకులను మాత్రమే సరఫరా చేయాలన్నారు.ఈ టెండర్‌ల ప్రక్రియలో ఏపీవో రోస్‌రెడ్డి,డిడి నగేష్,జీసిసి డిఎం సంధ్యారాణి,బిఎంలు ఆమోసు,నర్శింహులు పాల్గొన్నారు.

## అభివృద్ధి అంశాలపై చర్చ

సీతంపేట,అక్టోబర్ ప్రభాతవార్త 14

ప్రభుత్వం అభివృద్ధి అంశాల పై ఐటిడిఎ పీవో నవ్య,నూతనంగా పాలకొండ సబ్‌కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన నూరుల్ కమర్‌లు చర్చించారు.శనివారం సీతంపేట ఐటిడిఎ కార్యాలయంలో ఐటిడిఎ పీవో బి నవ్యను మర్యాదపూర్వకంగా సబ్‌కలెక్టర్ కలిసారు.ఈ సందర్భంగా పలు అంశాల పై చర్చించారు.గిరిజనాభివృద్ధి కృషిచేయాలని పీవో కోరారు.అనంతరం మండల పరిషత్ కార్యాలయాన్ని సందర్శించి సిబ్బందితో మాట్లాడారు. ఎంపిపి బి ఆదినారాయణ,ఎంపిడివో గీతాంజలి,తహశీల్దార్ నర్శింహమూర్తి,ఈఓపిఆర్‌డి సత్యంలు ఉన్నారు.

## జ్ఞానభారతిలో అబ్దుల్‌కలాం జయంతి వేడుకలు

ఇచ్ఛాపురం, అక్టోబర్ 15 ప్రభాతవార్త




స్థానిక జ్ఞానభారతి ఇంగ్లీష్‌మీడియం స్కూల్‌లో దివంగత మాజీ భారత రాష్ట్రపతి ఎపిజె అబ్దుల్‌కలాం జయంతి వేడుకలు నిర్వహించారు. విద్యార్థుల దినోత్సవం పురస్కరించుకుని పాఠశాల ఆవరణలో కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ జోహార్‌ఖాన్, ప్రిన్సిపాల్ ఐబి పండా, ఎఒ ప్రేమ్‌ఖాన్, స్టూడెంట్ కెడెట్ పోలీస్ పాల్గొన్నారు.

## గజలక్ష్మి లాటరీ విజేత లీలారాణి

ఇచ్ఛాపురం, అక్టోబర్ 15 ప్రభాతవార్త



రత్తకన్న గజలక్ష్మి పూజ ఉత్సవాల్లో భాగంగా లాటరీ నిర్వహించారు. ఈ లాటరీలో మొదటి బహుమతిని 11వ వార్డు కౌన్సిలర్ ఆశి లీలారాణి ఫ్రిడ్జ్ గెలుచుకున్నారు. రెండవ బహుమతి తేలుకుంచికి చెందిన బాలురెడ్డి కూలర్ గెలుచుకున్నారు. 3వ బహుమతి జయంతిపాడి కుట్టుమిషన్‌ను గెలుచుకున్నారు. నాల్గవ బహుమతిగా ఈదుపురంనకు చెందిన లాడి గున్నమ్మ గ్రైండర్‌ను గెలుచుకున్నారు.

## ఓటమి విజయానికి తొలిమెట్టు

ఇచ్ఛాపురం, అక్టోబర్ 15 ప్రభాతవార్త




ఓటమి విజయానికి తొలిమెట్టు అని ఇంపాక్ట్ మోటివేషనల్ స్పీకర్ పి.చిరంజీవి అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వ్యక్తిత్వ వికాస నైపుణ్య తరగతులు నిర్వహించారు. ఓటమి నుంచి గెలుపు అనే అంశంపై ఫెయిల్‌మరియు ఫియర్ అనే అంశాలపై విపులంగా వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ గర్జనకు తరలిన వైకాపా నాయకులు

ఇచ్ఛాపురం, అక్టోబర్ 15 ప్రభాతవార్త




మూడు రాజధానులకు మద్ధతుగా వికేంద్రీకరణ కోరుతూ విశాఖపట్నంలో జరిగిన గర్జనకు స్థానిక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తరలి వెళ్లారు. ఉత్తరాంధ్ర జెఎసి ఆధ్వర్యంలో పరిపాలన రాజధాని కావాలని కోరుతూ చేపట్టిన గర్జనకు డిసిఎంఎస్ చైర్‌పర్సన్ చల్ల సుగుణ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నాయకులు చల్ల దేవరాజు, ఈదుపురం సర్పంచ్ నర్తు ప్రసాద్, యువత నాయకులు నర్తు ప్రేమ్ కుమార్, తదితరులు తరలివెళ్లారు.

## 18న డిగ్రీ కళాశాలలో జాబ్‌మేళా

ఇచ్ఛాపురం, అక్టోబర్ 15 ప్రభాతవార్త

స్థానిక రత్తకన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో ఈ నెల 18న జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ రోబిన్‌కుమార్ పాడి చెప్పారు. జెకెసి, సిసిఇ ఆధ్వర్యంలో విజయవాడ ఎస్ఎస్ఆర్ సివిఆర్ కళాశాల జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. డిగ్రీ ఉత్తీర్ణులైన వారు ఆధార్‌కార్డు, విద్యార్హత ధృవపత్రాలు, ఫోటోలతో హాజరు కావాలని చెప్పారు. అర్హతలున్నవారు కోఆర్డినేటర్ రామకృష్ణకు 8985805177 నెంబరుకు ఫోన్ చేసి సంప్రదించాలని కోరారు.

## ఇంటింటికి సిరిపురం కార్యక్రమం

పాతపట్నం, అక్టోబర్ 15 ప్రభాతవార్త



ఇంటింటికి సిరిపురం కార్యక్రమంలో సిరిపురం తేజేశ్వరరావు పాతపట్నం నియోజకవర్గం, మండలంలోని బడ్డు మర్రి గోపాలపురం, కోణంగి, గోపాలపురం, గొల్లపేట, కొండాలపేట, కన్నయ్యపేట, పేదురు, పెద్దమల్లిపురం, కోయ కొండ, జీడిపేట, చిన్న మల్లీపురం, కొంచాడపేట గ్రామాల్లో ఇంటింటికి కార్యక్రమంలో ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలను కలుస్తూ తమ పంచమంత్రాలను వివరిస్తూ ప్రతి ఒక్కరికీ తమ భవిష్యత్తు కార్యాచరణను వివరిస్తూ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

## బ్రిడ్జి పనులు మరింత వేగవంతం చేయాలి

మందస, అక్టోబర్ 15 ప్రభాతవార్త



దున్నవూరు మొగిలిపాడు గ్రామం వద్ద జరుగుతున్న బ్రిడ్జి పనులు మరింత వేగవంతం చేయాలని సర్పంచ్ తిమ్మల కృష్ణారావు మరియు మందస మండల ఉద్దానం అధ్యక్షులు పందిరి శ్రీను కోరారు. తరచూ ప్రమాదాలు జరిగే రోడ్డులో పనులు నెమ్మదిగా జరగడం వలన కళాశాలకు వెళ్లే విద్యార్థులు ఇక్కట్లు పడుతున్నారని తెలిపారు. అదే విధంగా రట్టి నుంచి మూలపొలం వెళ్లే ఈ రోడ్డుపనులు మరింత వేగవంతం చేసి సోంపేట మరియు పలాస నుంచి రట్టి వరకు వెళ్లే ఆర్టీసీ బస్సులు నడిపి విద్యార్థుల సమస్యలు తీరుస్తారని సిరిమామిడి సర్పంచ్ బైపల్లి ఈశ్వరమ్మ, తాళ్లభద్ర ఎంపిటిసి పుక్కళ్ల సరోజిని కోరారు.

## విశాఖ మహాగర్జనకు మద్ధతుగా గర్జించిన రెడ్డి శాంతి సైన్యం

కొత్తూరు, అక్టోబర్ 15 ప్రభాతవార్త



మూడు రాజధానుల నిర్మాణంతోనే అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధి సాధ్యమన్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మహాసంకల్పానికి మద్ధతుగా అలాగే స్థానిక ఎమ్మెల్యే రెడ్డి శాంతి పిలుపు మేరకు కొత్తూరు వైకాపా కీలక నేతలు విశాఖ మహాగర్జనను విజయవంతం చేసేందుకు శనివారం మండలంలో విజయ శంఖారావం పూరించారు. ఈ సందర్భంగా కొత్తూరు వైకాపా నేతలు మీడియాతో మాట్లాడుతూ మూడు రాజధానుల నిర్మాణంతోనే అన్ని ప్రాంతాల సమగ్ర అభివృద్ధి జరుగుతుందన్నారు. ప్రధానంగా విశాఖపట్నం పరిపాలన రాజధానిగా రూపాంతం జరిగితేనే ఉత్తరాంధ్ర ప్రాంతంలో వలసలు నివారణ సాధ్య పడుతుందన్నారు. ముఖ్యమంత్రి జగన్ తీసుకున్న నిర్ణయాన్ని ఉత్తరాంధ్ర ప్రజలు మహాగర్జనతో స్వాగతం పలకడం విశేషమన్నారు. విశాఖ పరిపాలన రాజధానిగా నిర్మాణం చేపట్టాలని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నడుం బిగిస్తుంటే అభివృద్ధిని అడ్డుకోవాలని ప్రతిపక్షాలు చూస్తున్నాయని ఆక్షేపించారు. అలాగే పార్టీలకతీతంగా విశాఖ రాజధానికి మద్ధతు తెలపాలని ఈ సందర్భంగా వీరంతా పిలుపునిచ్చారు. ఇదిలా ఉండగా పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి నియోజకవర్గంలోని ఎల్ఎన్‌పేట మండల కేంద్రంలో నియోజకవర్గ వైకాపా నేతలతో ముఖ్యమంత్రి జగనన్న నిర్ణయానికి మద్ధతుగా ప్రధాన రహదారి మార్గంలో నినాదాలు చేశారు. అనంతరం విశాఖలో జరుగు విజయ గర్జనకు కార్లలో పెద్దఎత్తున బయలుదేరారు. ఎమ్మెల్యే రెడ్డి శాంతి పిలుపు మేరకు మహాగర్జనకు కొత్తూరు నుంచి బయలుదేరిన వారిలో చింతాడ సూర్యనారాయణ, గోగుల వరప్రసాదనాయుడు, బూర్లె శ్రీనివాసరావు, పడాల లక్ష్మణరావు, పెదకోట సాధుబాబు, యర్లంకి ధర్మారావు, ఎన్.వెంకటరావు, కె.నూకరాజు, రాజులునాయుడు, గంధవరపు నాగేంద్ర, తిర్లంగి కృష్ణమోహన్ వరహ లింగం తదితరులు ఉన్నారు.

## ఈ-క్రాప్‌లో రైతులు నమోదు కావాలి

వీరఘట్టం, అక్టోబర్ 15 ప్రభాతవార్త



రైతులు ఈక్రాప్‌లో తప్పనిసరిగా నమోదు కావాలని జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్ అన్నారు మండలంలోని వండువ గ్రామంలో ఈక్రాప్ నమోదును శనివారం కలెక్టర్ పరిశీలించారు. ఈక్రాప్ నమోదు వలన రైతులకు అనేక ప్రయోజనాలు చేకూరు తాయని ఆయన అన్నారు. ప్రభుత్వపరంగా అందే వివిధ రైతు పథకాలు, విపత్తులలో కలిగే నష్టాలకు పరిహారం చెల్లింపు వంటి అంశాలు ఈక్రాప్ నమోదు కావడం వలన మాత్రమే లభిస్తుందని వివరించారు. ఏ పంటను ఎంత విస్తీర్ణంలో పండిస్తున్నారో ఇందులో తెలుస్తుందని తద్వారా ప్రయోజనాలు అందుతాయని అన్నారు. ఈక్రాప్ నమోదులో ఎటువంటి లోపాలు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. సాంకేతిక సమస్యలు వుంటే ఉన్నత అధికారుల దృష్టికి తీసుకు రావాలని ఆయన పేర్కొన్నారు. వెబ్‌ల్యాండ్‌లో సవరణలు చేసే అవకాశం లేనందున కొన్నిసార్లు ఇబ్బందులు వస్తున్నాయని సచివాలయం సిబ్బంది కలెక్టర్‌కు విన్నవించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి కె.రాబర్ట్‌పాల్, తహశీల్దార్ జె.మాధవి, మండల వ్యవసాయాధికారి కె.మన్మధరావు, ఆర్ఐలు ప్రసాదరావు, కృష్ణారావు, వండువ సర్పంచ్ మిడితాన కళ్యాణి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఎజెపిగా తిరుపతిరావు

కోటబొమ్మాళి, అక్టోబర్ 15 ప్రభాతవార్త



స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఎజెపిగా మండలం చిట్టివలస పంచాయతీ కవిటిపేట గ్రామానికి చెందిన న్యాయవాది సంపతిరావు తిరుపతిరావును నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో నమ్మకంతో ఎజెపిగా చేసిన ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఎజెపిగా నియమితులైన తిరుపతిరావును బార్ అసోసియేషన్ అధ్యక్షులు దుంపల నర్సింహమూర్తి న్యాయవాదులు పంచిరెడ్డి అర్జునరావు, పూజారి వాసుదేవరావు, లకినేని శ్రీనివాసులుతో పాటు పలువురు సీనియర్, జూనియర్ న్యాయవాదులు అభినందనలు తెలిపారు.

## మూడు ప్రాంతాల దోపిడీకే మూడు రాజధానులు

వంగర, అక్టోబర్ 15 ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్‌ను మూడు ప్రాంతాలుగా విభజించి మూడు ప్రాంతాలను దోచుకోవడానికే మూడు రాజధానుల జపం ఈ వైసిపి ప్రభుత్వం చేస్తుందని విజయనగరం జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి ఉత్తరావిల్లి మోహనరావు అన్నారు. శనివారం వంగరలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం వచ్చి మూడున్నర సంవత్సరాలు పూర్తి అయ్యింది. ఇంత వరకూ ఏ విధమైన అభివృద్ధి పనులు చేయలేదని అలాగేకేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన నిధులను కూడా తమ సొంత పథకాలకు వాడుకుంటున్నారని విమర్శించారు. ఇప్పటికే వైజాగ్ సిటీని వైసిపి నాయకులు, కార్యకర్తలు ఆక్రమించుకున్నారు. వైసిపి ప్రభుత్వం అన్ని రంగాల్లో అభివృద్ధి పనులు చేయలేదని అవినీతి ప్రధాన అజెండాగా పరిపాలన చేస్తుందని ఆయన తెలిపారు. శాంతిభద్రతలు పూర్తి క్షీణించాయి. అలాగే రహదారులు ఎంతో దారుణంగా ఉన్నా పట్టించుకోవడం లేదని అ న్నారు. రానున్న ఎన్నికల్లో ఈ వైసిపి ప్రభుత్వంను ఓడించాలని ప్రజలకు తెలియజేస్తామని తెలిపారు. రాను న్న ఎన్నికల్లో భారతీయ జనతాపార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తప్పక అధికారంలోకి వస్తుందనే ధీమా వ్యక్తం చేశారు.

## చేతుల పరిశుభ్రత ప్రచారం ప్రారంభించిన సెసామీ వర్క్‌షాప్ ఇండియా

అరసవిల్లి, అక్టోబర్ 15 ప్రభాతవార్త

అంతర్జాతీయ చేతుల పరిశుభ్రతా దినం (హ్యాండ్‌వాషింగ్‌డే) పురస్కరించుకుని లాభాపేక్ష లేని విద్యా మాధ్యమం, సెసామీ స్ట్రీమ్‌కు అనుబంధమైన సెసామీ వర్క్‌షాప్ ఇండియా ఓ ప్రచారాన్ని యునిలివర్, యుకె ప్రభుత్వ విదేశీ కామన్‌వెల్త్ డెవలప్‌మెంట్ ఆఫీస్ (ఎఫ్‌సీడీఓ) భాగస్వామ్య సంస్థ హైజీన్ అండ్ బిహేవియర్ ఛేంజ్ కొయలిషన్ మద్ధతుతో ప్రారంభించింది. దీని ద్వారా చక్కటి పరిశుభ్రత, వ్యాధుల నివారణ ప్రక్రియలను వెల్లడిస్తారు. ఈ మల్టీ మీడియా ప్రచారం అంతర్జాతీయ హ్యాండ్ వాషింగ్ డే నేపథ్యం హెచ్ ఫర్ హ్యాండ్ వాషింగ్ (హెచ్ అంటే చేతులు కడగడం)కు మద్ధతు అందిస్తుంది.

## రాజాంలో వైకాపాలో భారీ చేరికలు

రాజాం, అక్టోబర్15 ప్రభాతవార్త



రాజాం అసెంబ్లీ నియోజకవర్గం, రాజాం రూరల్ మండలంలోని దోసరి గ్రామం నుంచి రాజాం ఎమ్మెల్యే కంబాల జోగులు, ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్‌ల సమక్షంలో తెలుగుదేశం కార్యకర్తలు పార్టీని వీడి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి చేరిన 60కుటుంబాలు. సుమారు 200 మంది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పారదర్శక పాలన అందిస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులవ్వడంతో పాటు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పరిపాలన నచ్చి పార్టీలో చేరుతున్నట్లువారు వెల్లడించారు. గ్రామానికి చెందిన డొప్ప తిరుపతిరావు, హరిబాబు, పడాల గోవింద, డొక్కరి సింహాచలం, డొప్ప రామకృష్ణ, డొప్ప చిన్న శ్రీను, ఎద్దుబోయిన పోలిరాజు, డొప చిన్నబాబు, ఎద్దుబోయిన చిన్నఅప్పలనాయుడు, ఒంగ్రి చిన తిరుపతి తదితరులుతో పాటు 50 మంది కార్యకర్తలకు చెందిన కుటుంబాలను ఎమ్మెల్యే ఎమ్మెల్సీ పార్టీ లోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే ఎమ్మెల్సీ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రజా సంక్షేమం అమలవుతుందని, ప్రజా ప్రభుత్వం కొనసాగుతుందని వెల్లడించారు. రాజాం ఎంపిపి లావేటి సులోచన, జెడ్పీటిసి బండి నరసింహులు, రాజాం పిఎసిఎస్ అధ్యక్షులు వాకముల్లు చిన్నంనాయుడు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజాం టౌన్ నాయకులు పొట్నూరు లక్ష్మణరావు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజాం రూరల్ మండల కన్వీనర్ లావేటి రాజగోపాల్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.




## దాతల సహకారంతో ముఖద్వారం నిర్మాణం

సోంపేట, అక్టోబర్ 15 ప్రభాతవార్త



సోంపేట మండలం ఎర్రముక్కాం గ్రామంలో దాతల సహకారంతో సుమారు 8.26లక్షల వ్యయంతో ముఖద్వారం నిర్మాణం కొరకు ఉపాధ్యాయులు బి.బాబూరావు, జి.జేజేశ్వరరావు, మాజీ ఆర్మీ హేమ సుందర్, యువత హరి, వాసు, చైతు కంకణం కట్టుకున్నారు. గ్రామ అభివృద్ధిలో వీరి పాత్ర మరువలేనిదని ఎంపిటిసి పుక్కల్ల సరోజిని, సర్పంచ్ బైపల్లి ఈశ్వరమ్మ కొనియాడారు.

## ఘనంగా చేతుల పరిశుభ్రతా దినోత్సవం

రేగిడి, అక్టోబర్ 15 ప్రభాతవార్త



సంపూర్ణ ఆరోగ్య సంరక్షణకై చేతుల పరిశుభ్రత ఎంతగానో దోహదపడుతుందని మండల విద్యాశాఖాధికారి ఎం.వరప్రసాదరావు అన్నారు. ప్రతిరోజు భోజనం చేసే ముందు మరియు చేసిన తర్వాత ఏదైనా తినుబండారాలను చేతితో తీసుకుని తినే ముందు మరియు తినిన తర్వాత చేతులను పరిశుభ్రంగా కడుగుకొనుగ అలవాటుగా చేసుకోవాలని ఆయన అన్నారు. ప్రపంచ చేతుల పరిశుభ్రతా దినోత్సవం సందర్భంగా మునకవలస, లింగాలవలస, రేగిడి, తదితర పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అతిసారం, శ్వాసకోశ వంటి ప్రాణాంతక వ్యాధుల నుంచి మనల్ని మనం రక్షించుకునేందుకు ఈ హేండ్ వాష్ గొప్ప ఆరోగ్య సూత్రమని ఆయన అన్నారు. అనంతరం విద్యార్థులందరిచే ప్రతిజ్ఞ చేయించారు.

## ఘనంగా అబ్దుల్ కలాం జయంతి వేడుకలు

సంతబొమ్మాళి, అక్టోబర్ 15 ప్రభాతవార్త



మండలంలో సీతానగరం ప్రాథమికోన్నత పాఠశాలలో శనివారం భారత మాజీ రాష్ట్రపతి శాస్త్రవేత్త భారతరత్న డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు కె.మధు అధ్యక్షతన అబ్దుల్ కలాం చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థ భారతీయ అంతరిక్ష పరిశోధన అభివృద్ధి సంస్థలలో అబ్దుల్ కలాం సేవలు మరువలేనివని కొనియాడారు. జోహార్ అబ్దుల్ కలాం అంటూ పెద్దఎత్తున నినాదాలు చేపట్టారు. విద్యార్థులు, యువత ఆయనను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ రిక్క బాబ్జీ, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## బాలకార్మికులను పనిలో పెట్టుకోవద్దు

ఆమదాలవలస, అక్టోబర్ 15 ప్రభాతవార్త



బాలకార్మికులను పనిలో పెట్టుకోవద్దని జిల్లా జడ్జి మరియు చైర్మన్ లీగల్‌సెల్ అథారిటీ ఎస్.గోపి అన్నారు. శనివారం ఆమదాలవలస పట్టణంలోని ఎస్ఎస్ఎన్ కళ్యాణమండపంలో బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనపై జిల్లా న్యాయసేవాధికారి సంస్థ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా జడ్జి మాట్లాడుతూ బాల కార్మికులను పనిలో పెట్టుకుంటే శిక్షార్హులవుతారని హెచ్చరించారు. బాలలను పనిలో పెట్టుకుంటే వ్యాపారస్తులు శిక్షకు గురవుతారని సూచించారు. ఈ సమావేశంలో బాలకార్మిక చట్టాల్లోని అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో సహాయ కమిషనర్ అజయ్ కార్తికేయ, సహాయ లేబర్ అధికారి శైలేష్ కుమార్, సీనియర్ సివిల్ జడ్జి సన్యాసినాయుడు, సిడబ్ల్యుసి చైర్మన్ లక్ష్మి, అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ శ్రీనివాసరావు, స్థానిక బార్ అసోసియేషన్ అధ్యక్షురాలు కె.విజయలక్ష్మి, సీనియర్ అడ్వకేట్ రమేష్, జెకె.వెంకటేశ్వరరావు, కార్యదర్శి చాంబర్ ఆఫ్ కామర్స్, పట్టణ కిరాణా వర్తక సంఘం అధ్యక్షులు ఎస్.మల్లికార్జునరావులతో పాటు సీనియర్ న్యాయవాదులు తమ్మినేని అన్నంనాయుడు, పి.వి.వరహానర్సింహులు, ప్రభాకరరావు, ఎస్.ప్రసాదరావు, రాజేశ్వరరావు, కె.త్రినాధరావు, విజయకుమార్, పట్టణ వర్తకులు తదితరులు పాల్గొన్నారు.


बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda

**బ్యాంక్ ఆఫ్ బరోడా**

టెక్కలి బ్రాంచ్, డోకి అనురాధ కాంప్లెక్స్
ఇందిరాగాంధీ జంక్షన్, టెక్కలి, శ్రీకాకుళం జిల్లా-ఫోన్: 08945-244888,
ఇ మెయిల్: tekkali@bankofbaroda.com

**స్వాధీనతా ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

(APPENDIX IV సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 యొక్క రూల్ 8(1) ప్రకారం)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము **బ్యాంక్ ఆఫ్ బరోడా, టెక్కలి బ్రాంచ్,** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్13(2)కు అనుబంధమైన రూలు 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత: శ్రీ భగతి మల్లిబాబు (లేటు) వీరి లీగల్ వారసులు 1) భగతి శ్రీదేవి,** భర్త: భగతి మల్లిబాబు (లేటు), ఇంటి నెం.1470, సాయి నగర్ వడమ, పాలకొండ, శ్రీకాకుళం జిల్లా, ఆంధ్రప్రదేశ్-532440. **వేరొక చిరునామా:** డోర్ నెం.1 ప్రశాంతి నగర్ కాలనీ, సింగుపురం, శ్రీకాకుళం జిల్లా-532405. **2) భగతి సురేంద్రకుమార్** మైనర్ అయినందున ప్రాతినిధ్యం వహిస్తున్న సహజ సంరక్షకురాలు మరియు తల్లి శ్రీమతి భగతి శ్రీదేవి, భర్త: భగతి మల్లిబాబు(లేటు), ఇంటి నెం.1470, సాయి నగర్ వడమ, పాలకొండ, శ్రీకాకుళం జిల్లా, ఆంధ్రప్రదేశ్-532440. **వేరొక చిరునామా:** డోర్ నెం.1 ప్రశాంతి నగర్ కాలనీ, సింగుపురం, శ్రీకాకుళం జిల్లా-532405. **3) భగతి భాగ్యశ్రీ కుమార్** మైనర్ అయినందున ప్రాతినిధ్యం వహిస్తున్న సహజ సంరక్షకురాలు మరియు తల్లి శ్రీమతి భగతి శ్రీదేవి, భర్త: భగతి మల్లిబాబు(లేటు), ఇంటి నెం.1470, సాయి నగర్ వడమ, పాలకొండ, శ్రీకాకుళం జిల్లా, ఆంధ్రప్రదేశ్-532440. **వేరొక చిరునామా:** డోర్ నెం.1 ప్రశాంతి నగర్ కాలనీ, సింగుపురం, శ్రీకాకుళం జిల్లా-532405 వారు చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.13,21,748.52 పై.** (అక్షరాల పదమూడు లక్షల ఇరవై ఒక వేల ఏడు వందల నలభై ఎనిమిది రూపాయల యాభై రెండు పైసలు మాత్రమే) + **తేది.27-10-2021** నుండి ఇంకా విధించని వడ్డీ, కాస్ట్స్ మరియు లీగల్/ఇతర ఖర్చులు నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.04-05-2022న డిమాండ్ నోటీసు** జారీ చేయబడినది.

ఋణగ్రహీతలు/ హామీదారులు/ తనఖాదారులు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూలు 8 ప్రకారము **తేది.11-10-2022న** దిగువ పేర్కొన్న ఆస్తులను **స్వాధీనత** తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీతలు/ హామీదారులు/ తనఖాదారులు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.

ఈ ఆస్థి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవిలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా **తేది.27-01-2022** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.13,21,748.52 పై.** (అక్షరాల పదమూడు లక్షల ఇరవై ఒక వేల ఏడు వందల నలభై ఎనిమిది రూపాయల యాభై రెండు పైసలు మాత్రమే) + **తేది.27-10-2021** నుండి ఇంకా విధించని వడ్డీ, కాస్ట్స్ మరియు లీగల్/ఇతర ఖర్చులకు **బ్యాంక్ ఆఫ్ బరోడా** వారి యొక్క ఛార్జీకి లోబడి వుండునని ప్రత్యేకించి ఋణగ్రహీతలు/ హామీదారులు/ తనఖాదారులు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

**SARFAESI** చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

**స్థిరాస్తి వివరములు:**

శ్రీకాకుళం జిల్లా, టెక్కలి సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు మరియు మండలం, టెక్కలి గ్రామ పంచాయితీ, రఘునాథపురం, పూర్వం 10వ వార్డు, ప్రస్తుతం 19వ వార్డు, చినచాకలి (రజక) వీధి ఉత్తరం వైపు, సర్వే నెం.409/1లోని డోర్ నెం.19-293తో గల ఆస్తి. (రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం.2337/2018) **తూర్పు నుండి పడమర:** 10 1/4 అ॥లు (తూర్పు గోడలో పూర్తి హక్కులు మరియు పడమర వైపు 2 హక్కులతో గల), **ఉత్తరం నుండి దక్షిణం:** 92 అ॥లు.

**మొత్తం విస్తీర్ణం:** 104.7 చ॥గ॥ల స్థలం అందు అసెస్మెంట్ నెం.6038/206-17, డోర్ నెం.19-248, హెచ్ఎస్‌సి నెం.9287 (పాత), కొత్త 10349తో గల ఆర్‌సిసి రూఫ్ నివాస భవనం క్రింద అంతస్తు 533 చ॥అ॥ల కొలతలతో తూర్పు నుండి పడమర వైపు 10 1/4 అ॥లు మరియు ఉత్తరం నుండి దక్షిణం 52 అ॥లు మరియు పైన తెలిపిన ఇదే కొలతలతో అనగా 533 అ॥ల మొదటి అంతస్తు మరియు లేవట్రీ, బాత్‌రూమ్ మరియు మోటారుతో కూడిన నుయ్యితో గల ఆర్‌సిసి రూఫ్ భవనం భగతి మల్లిబాబు గారికి పేరున కలదు. **హద్దులు:** **తూర్పు:** ఈగలగెడ్డ తవిటమ్మ గారి ఖాళీ స్థలం, **దక్షిణం:** పంచాయితీ రోడ్డు, **పడమర:** దాసరి సీతమ్మ గారి స్లాబ్ ఇల్లు, **ఉత్తరం:** గవర్నమెంట్ కాలనీ.

తేది: 11-10-2022
ప్రదేశం: టెక్కలి

సం/- అధీకృత అధికారి
బ్యాంక్ ఆఫ్ బరోడా

# ఎన్నికల వాగ్దానాలు 90శాతం పూర్తి

## మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు విష్ణు మంచు



మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు విష్ణు మంచు 'మా'కు ఎన్నికై యేడాది పూర్తి అయ్యింది. ఎన్నికల సమయంలో తాను వాగ్దానం చేసిన అంశంలో 90 వాగ్దానాలను పూర్తి చేశారు. యేడాది కాలంతో పాటు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చిన సందర్భంగా పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు విష్ణు మంచు, మాదాల రవి, శివ బాలాజీ మరియు ఇతర ప్యానెల్ సభ్యులు హాజరయ్యారు. ఈ సమావేశానికి మంచు మోహన్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా విష్ణు మంచు మాట్లాడుతూ అక్టోబరు 13, 2021న నేను మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్‌లో ప్రెసిడెంట్‌గా ఛార్జ్ తీసుకున్నాను. నాకు సపోర్ట్ చేసిన అందరికీ, మీడియాకి నా ధన్యవాదాలు.

మా ఎలక్షన్స్ హోరా హోరీగా ఒక స్టేట్ ఎలక్షన్స్‌గా జరిగాయి. ప్రతి తెలుగు ప్రేక్షకుడు తన సొంత ఎలక్షన్‌గా కృషి చేశారు. మా మేని ఫెస్టోలో చేసిన వాగ్దానాలు 90శాతం నెరవేర్చామన్నారు.

ప్రతి ఒక్కరికి అవకాశాలు రావాలి అనే అంశాన్ని సమకూర్చాం. నటీనటుల జాబితాతో ఒక పుస్తకం చేశాము. ఆ పుస్తకాన్ని ప్రతి నిర్మాతకి దర్శకుడికి పంపించాం. సోషల్ మీడియా యాప్ రెడీ చేస్తున్నాం.

**మహిళల సంరక్షణ:** మా అసోసియేషన్ మహిళల రక్షణ కోరుకుంటుంది. పద్మశ్రీ అవార్డు గ్రహీత సునీతా కృష్ణన్ గారిని అడ్వైసర్‌గా తీసుకుంటూ మేము ఒక కమిటీ ఏర్పాటు చేశాం. మహిళలకి ఏ విధమైన సమస్య వచ్చిన ఈ కమిటీ పరిష్కరిస్తుంది.

**మెంబర్ షిప్:** గతంలో 9 వందల చిల్లర సభ్యులు ఉన్నారు. కానీ 20 నుంచి 25శాతం మంది నటులే కాదు, అయితే ఇప్పుడు మెంబర్ షిప్ చాలా కఠినతరం చేసాం. కేవలం నటులకు మాత్రమే మెంబర్‌షిప్. లైఫ్ మెంబర్ అవ్వాలి అంటే ఒక హీరో కానీ హీరోయిన్ కానీ కనీసం రెండు చిత్రాల్లో నటించాలి. మరియు రెండు చిత్రాలు థియేటర్‌లో కానీ ఓటిటిలో విడుదల అయి ఉండాలి. క్యారెక్టర్ ఆర్టిస్ట్‌కి కనీసం 10 సినిమాలు చేసి ఉండాలి. రెండు నిమిషాలు డైలాగు పోర్షన్ ఉండాలి. ఐదు నిమిషాల నిడివి ఉండాలి. లైఫ్ మెంబర్‌కి ఫ్రీ హెల్త్ ఇన్సురెన్స్ ఉంటుంది.

**పెన్షన్:** మేము 6 మెంబర్స్‌కి పెన్షన్ రద్దు చేస్తాం. ఎందుకంటే ఆ ఆరుగురు నటీనటులు కాదు. అర్హులైన వాళ్లకి 6వేల రూపాయల పెన్షన్ ఇస్తున్నాం. ఆర్థికంగా ఇబ్బంది ఉన్న వాళ్లకి పెన్షన్ ఇస్తున్నాం.

**క్రమశిక్షణ:** మా సభ్యులు ఎవరైనాసోషల్ మీడియాలో కానీ మీడియాలో కానీ మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ గురించి వ్యతిరేకంగా మాట్లాడినా, ధర్నాలు చేసినావాళ్ల సభ్యత్వం రద్దు చేస్తాం. నటీనటులకి ఏమైనా ఇబ్బందులు ఉంటే మేము పరిష్కరిస్తాం. కానీ మీడియాకి వెళ్లిన సోషల్ మీడియాలో మాట్లాడిన సభ్యత్వం రద్దు చేస్తాం.

ఎలక్షన్స్: కనీసం ఐదు సంవత్సరాలు లైఫ్ మెంబర్‌గా ఉంటే వాళ్లు ఎలక్షన్‌లో పోటీ చేయవచ్చు.

**మా బిల్డింగ్:** ఫిలిం నగర్ క్లబ్ నుంచి 30 నిమిషాల దూరంలో ఒక బిల్డింగ్‌చూసాం. అది 6 నెలల్లో సిద్ధం అవుతుంది. లేకపోతే ఫిలిం నగర్ ఛాంబర్ కొత్త బిల్డింగ్ కడు తున్నారు. అయితే ఆ బిల్డింగ్‌లో మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్‌కి స్థలం ఉంటుంది. అప్పటి వరకు మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్‌కి అన్ని విధాలుగా సాయం చేస్తాను.

మా సభ్యులందరికీ మెడికల్ సపోర్ట్ ఇచ్చాము. దానికి మాదాల రవి గారు చాలా సహాయం చేశారు. ప్రతి నాలుగు నెలకొకసారి మెడికల్ హెల్త్ చెక్‌అప్ చేస్తున్నాం. మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ ఫండ్ రేసింగ్ ఈవెంట్ ఒకటి ప్లాన్ చేస్తున్నాం.

మంచు మోహన్ బాబు మాట్లాడుతూ, మా సభ్యులు చాలా బాగా పని చేస్తున్నారు. మోహన్ బాబు యూనివర్సిటీలో సినిమా ఇండస్ట్రీలో పనిచేసే ప్రతి ఒక్కరికి స్కాలర్‌షిప్ ఇస్తున్నాం. చాలా మంది చదువుతున్నారు. ఇంకా ఎవరైనా చదవాలి అంటే కచ్చితంగా వాళ్లకి స్కాలర్‌షిప్ ఇస్తాం అని తెలిపారు.

# 'క్రేజీ ఫెలో'కు ఘన విజయం అందించిన ప్రేక్షకులకు కృతజ్ఞతలు

## ప్రెస్ మీట్‌లో చిత్ర యూనిట్



యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో ఆది సాయికుమార్ కథానాయకుడిగా నిర్మాత కె.కె.రాధామోహన్ శ్రీ సత్యసాయి ఆర్ట్స్ నిర్మాణంలో ఫణికృష్ణ సిరికి దర్శకత్వంలో ప్రేక్షకుల ముందుకు వచ్చిన యూత్‌ఫుల్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'క్రేజీ ఫెలో'. దిగంగన సూర్యవంశి, మిర్నా మీనన్ కథానాయికలు.

అక్టోబర్ 14న విడుదలైన ఈ చిత్రం బ్లాక్ బస్టర్ విజయం అందుకుంది. ఈ నేపథ్యంలో చిత్ర యూనిట్ ప్రెస్ మీట్ నిర్వహించింది.

హీరో ఆది మాట్లాడుతూ' 'క్రేజీ ఫెలో'కి అన్ని చోట్ల నుండి అద్భుతమైన రెస్పాన్స్ వస్తోంది. ప్రేక్షకులు చాలా ఎంజాయ్ చేస్తున్నారు. మంచి రివ్యూలు వస్తున్నాయి. మౌత్ టాక్ అద్భుతంగా వుంది. ఎంజాయ్ చేస్తూ ఈ సినిమాను చేశానన్నారు".

దిగంగన సూర్యవంశి మాట్లాడుతూ' 'క్రేజీ ఫెలో నాకు చాలా ప్రత్యేకమైన సినిమా. నిర్మాత రాధామోహన్ గారికి కృతజ్ఞతలు. హీరో ఆది గారితో పని చేయడం ఆనందంగా వుంది. చాలా ఎనర్జిటిక్ యాక్టర్. దర్శకుడు ఫణిగారు చాలా క్లారిటీ వున్న దర్శకుడు. ఈ సినిమాకి పని చేసినవారందరికీ కృతజ్ఞతలు" అన్నారు.

'ఈ చిత్రంలో అవకాశం ఇచ్చిన దర్శక నిర్మాతలకు కృతజ్ఞతలు. చాలా మంచి పాత్ర ఇచ్చార"ని మిర్నా మీనన్ అన్నారు.

నిర్మాత కె.కె.రాధామోహన్ మాట్లాడుతూ 'క్రేజీ ఫెలో కోసం మంచి టీం వర్క్ చేశాం. ఈ విజయం అందరి సమిష్టి కృషి. ఈ సినిమా ప్రేక్షకుల అభిమానం పొందడం చాలా ఆనందంగా ఉంద"న్నారు.

దర్శకుడు ఫణికృష్ణ మాట్లాడుతూ' 'మంచి సినిమా వస్తే ప్రేక్షకులు థియేటర్‌కి వస్తారని క్రేజీఫెలోతో మరోసారి రుజువు చేసిన ప్రేక్షకులకు కృతజ్ఞతలు. నాకు అవకాశం ఇచ్చిన నిర్మాత, హీరో ఆది గారికి కృతజ్ఞతలు" అన్నారు.

'ఈ సినిమాలో మంచి పాత్ర ఇచ్చిన దర్శక, నిర్మాతలకు థాంక్స్, ఆదరించిన ప్రేక్షకులకు కృతజ్ఞతలు" అన్నారు నర్రా శ్రీనివాస్.

సతీష్ ముత్యాల మాట్లాడుతూ 'క్రేజీ ఫెలోని ప్రేక్షకులు అద్భుతంగా ఆదరిస్తున్నారు.

ఆది, ఫణికృష్ణ, నిర్మాతలకు కృతజ్ఞతలు. ఈ సినిమా కోసం మంచి టీం వర్క్ చేసాం. ఈ సినిమాకి ఘన విజయం ఇచ్చిన ప్రేక్షకులకు మరోసారి కృతజ్ఞతలు" తెలిపారు.



## భూషణ్ కుమార్ కాంబోలో రాక్ స్టార్ దేవిశ్రీప్రసాద్ 'ఓ పరి' తెలుగు వర్షన్‌ను లాంచ్ చేసిన టాలీవుడ్ కింగ్ నాగార్జున

టీ సీరిస్ అధినేత భూషణ్‌కుమార్, రాక్ స్టార్ దేవిశ్రీ ప్రసాద్‌ను సరికొత్తగా చూపించేశారు. ఓపరి అంటూ ప్రైవేట్ ఆల్బమ్‌ను హిందీలో రిలీజ్ చేశారు. ఈ పాటను రణ్‌వీర్ సింగ్ విడుదల చేయగా ఆడియెన్స్ నుంచి మంచి రెస్పాన్స్ అందుకుంది. ఇక ఇప్పుడు ఈ పాటను తెలుగు, తమిళ భాషల్లోనూ విడుదల చేశారు. తెలుగులో కింగ్ నాగార్జున ఈ పాటను రిలీజ్ చేశారు. తమిళంలో యూనివర్సల్ హీరో కమల్ హాసన్ రిలీజ్ చేశారు. తెలుగు, తమిళ బిగ్ బాస్ స్టేజ్ మీద దేవీశ్రీ ప్రసాద్ చేసిన ఈ పాటను రిలీజ్ చేసి అభినందించారు.

నాగార్జున మాట్లాడుతూ' 'దేవిశ్రీ ప్రసాద్ రాసి, పాడి, కంపోజ్ చేసి ఓ పరి పాట హిందీలో అద్భుతమైన విజయం సాధించింది. ఇప్పుడు ఈ పాటను తెలుగులోనూ రిలీజ్ చేశారు. మన తెలుగు వారికి కూడా ఆ పాట కచ్చితంగా నచ్చుతుంది. దేవీశ్రీ ప్రసాద్ ప్రతిభను చూస్తే నాకు ముచ్చటేస్తుంటుంది. ఇంత మంచి పాటను కంపోజ్ చేసినందుకు దేవీశ్రీ ప్రసాద్‌కు కంగ్రాట్స్" అని అన్నారు. ఈ సందర్భంగా దేవిశ్రీ ప్రసాద్ మాట్లాడుతూ 'నాగార్జున సర్, కమల్‌హాసన్ సర్‌లకు థాంక్స్. నా ఈ కష్టంలో వారి సాయం ఎంతో విలువైంది. ఇంటర్నేషనల్ సాంగ్ చేయాలనే నా ఆలోచనను ముందు కమల్‌హాసన్ సర్‌తోనే పంచుకున్నాను. ఆయన ఇచ్చిన సలహాలు, సూచనలతోనే ఈ పాటను పూర్తి చేయగలిగాను. ఆయనకు సంగీతం మీదున్న మక్కువ, నాలెడ్జ్ వల్లే మేం ఇద్దరం ఇంత సన్నిహితంగా మారిపోయాం. అందుకే ఈ పాటను ఆయనే రిలీజ్ చేయాలని నేను కోరుతున్నాను" అని అన్నారు.

'ఓపరి' పాటకు హిందీలో మంచి రెస్పాన్స్ వచ్చింది. నాగార్జున, కమల్‌హాసన్ వంటివారు తెలుగు తమిళ భాషల్లో ఈ పాటను రిలీజ్ చేయడంతో మరింత మందికి రీచ్ అయ్యి అద్భుతమైన స్పందన లభిస్తుందని నిర్మాతలు భావిస్తున్నారు.






# అడవిశేష్ చేతుల మీదుగా హసీన టీజర్ రిలీజ్

ప్రియాంక డే టైటిల్ రోల్‌లో సాయి తేజ గంజి, థన్వీర్, శివగంగా, ఆకాశ్ లాల్, వశిష్ణ నారాయణ, అభినవ్, శ్రేష్ట ప్రధానపాత్రల్లో తెరకెక్కించిన చిత్రం హసీన.

ఒక నిమిషం 41 సెకనుల నిడివితో కూడిన ఈ టీజర్ ఆద్యంతం ఆకట్టుకుంది. సగటు ప్రేక్షకుడు కనెక్ట్ అయ్యేలా ఈ టీజర్ కట్‌చేశారు. స్నేహితులు చివరి వరకూ వెంటే ఉంటారు. కానీ అన్ని సమయాల్లో మాత్రం కాదు అనే కాన్సెప్ట్ తీసుకుని ఈ సినిమాను రూపొందించారు. యూత్ ఆడియన్స్‌ని థ్రిల్ చేసే సన్నివేశాలతో ఆకట్టుకుంది.

ఈ టీజర్ రిలీజ్ చేసిన అనంతరం అడవిశేష్ మాట్లాడుతూ, హసీనా అనేది హీరోయిన్ ఓరియెంటెడ్ సినిమా అని, 84 మంది కొత్త నటీనటులతో ఈ సినిమా రూపొందించడం విశేషమని చెప్పారు. టీజర్ చాలా బాగా వచ్చిందని అన్నారు.

ఈ చిత్రం సూపర్ సక్సెస్ సాధించాలని కోరుకుంటూ చిత్రయూనిట్ మొత్తానికి ఆల్ ది బెస్ట్ చెప్పారు.

అంతకుముందు ఈ చిత్రం నుంచి రాహుల్ సిప్లిగంజ్ ఆలపించిన పాటను విడుదల చేశారు యంగ్ హీరో నిఖిల్. ఈ పాటకు ఆడియన్స్ నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది.

ఈ క్రమంలోనే తాజాగా విడుదల చేసిన ఈ టీజర్ సినిమాపై ఆసక్తిని పెంచుతూ అంచనాలు క్రియేట్ చేసింది. అతిత్వరలో ఈ సినిమాకు సంబంధించి రిలీజ్ డేట్, మరిన్ని వివరాలు ప్రకటించనున్నారు మేకర్స్.

ఈ సినిమాకు హరీష్ కృష్ణ ఎడిటర్‌గా, రామ కందా కెమెరామెన్‌గా, షారుక్ షేక్ సంగీత దర్శకుడిగా పనిచేస్తున్నారు. సంగీతాన్ని నవనీత్ చారి అందిస్తున్నారు. ఈ చిత్రానికి సాయి తేజ గంజి లైన్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు.

**సాంకేతిక వర్గం:** ప్రొడ్యూసర్: ఎస్ రాజశేఖర్ రెడ్డి, తన్వీర్ ఎండి, డైరెక్టర్: నవీన్ ఇరగాని, లైన్ ప్రొడ్యూసర్: సాయి తేజ గంజి, ప్రొడక్షన్ మేనేజర్: పింటు శుభం, మ్యూజిక్: షారుక్ షేక్: ఎడిటర్: హరీష్ కృష్ణ (చంటి), సినిమాటోగ్రాఫర్: రామ్ కంద.

# 'మెగా 154' టైటిల్ టీజర్ దీపావళికి



మెగా స్టార్ చిరంజీవి, మాస్ మహారాజా రవితేజ, బాబీ, మైత్రీ మూవీ మేకర్స్ 'మెగా 154' టైటిల్ టీజర్ దీపావళికి విడుదల, డబ్బింగ్ ప్రారంభం మెగా స్టార్ చిరంజీవి, టాలెంటెడ్ డైరెక్టర్ బాబీ(కెఎస్ రవీ oద్ర), మోస్ట్ హ్యాపెనింగ్ ప్రొడక్షన్ హౌస్ మైత్రీ మూవీ మేకర్స్ క్రేజ్ కాంబినేషన్‌లో రూపు దిద్దుకుంటున్న మోస్ట్ మోస్ట్ అవైటెడ్ మూఈవీ మెగా 154. ఈ చిత్రానికి సంబంధించి 'మెగా 154' టీమ్ డబ్బింగ్ ప్రారంభించింది. 2023 సంక్రాంతికి సినిమా విడుదల కానున్న నేపథ్యంలో షెడ్యూల్ ప్రకారం పనులు శరవేగంగా జరుగుతున్నాయి. అలాగే మెగా 154 టైటిల్ టీజర్ అప్డేట్ కూడా వచ్చింది. దీపావళి కానుకగా టైటిల్ టీజర్ విడుదల కానుంది. సంగీత దర్శకుడు దేవిశ్రీప్రసాద్ ట్వీట్ చేస్తూ' 'బాబీ సర్‌కి అభినందనలు. మీ కల నిజం కాబోతుంది. దీపావళికి బాస్ ఎక్సయిటింగ్ టీజర్. నేను బ్యాక్ గ్రౌండ్ స్కోర్ పూర్తి చేసాను. మీ అందరితో కలిసి మెగా మాస్ ఎంటర్‌టైనర్‌ను థియేటర్లలో చూడటానికి సంక్రాంతి వరకు ఆగలేకపోతున్నా" అని వెల్లడించారు. అన్ని కమర్షియల్ హంగులతో కూడిన మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్గఆ తెరకెక్కుతున్న ఈ చిత్రంలో చిరంజీవి సరసన శృతిహాసన్ కథానాయికగా నటిస్తోంది.

నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా, జికె మోహన్ సమ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. మెగా 154 కోసం ప్రముఖ నటులు, అత్యున్నత స్థాయి సాంకేతిక నిపుణులు పని చేస్తున్నారు. మెగా స్టార్ చిరంజీవికి అనేక బ్లాక్‌బస్టర్ ఆల్బమ్‌లను అందించిన దేవీశ్రీప్రసాద్ మెగా 154కి సంగీతం అందించగా, ఆర్థర్ ఎవిల్సన్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. ఈ చిత్రానికి బాబీ కథ, మాటలు రాయగా, కోన వెంకట్, కె. చక్రవర్తి, కె.చక్రవర్తి రెడ్డి స్క్రీన్‌ప్లే అందిస్తున్నారు. రైటింగ్ డిపార్ట్‌మెంట్‌లో హరి మోహనకృష్ణ, వినీత్ పొట్లూరి కూడా పని చేస్తున్నారు.

# పాటల పల్లకిలో ఐక్యూ

మధ్య తరగతికి చెందిన ఓ అమ్మాయి తన తెలివితేటలతో ప్రపంచ స్థాయి గుర్తింపు ఎలా తెచ్చుకుంది? అనే కథాంశంతో ఐక్యూ సినిమా తెరకెక్కుతోంది. కాలేజ్ నేపథ్యంలో తెరకెక్కుతున్న 'ఐక్యూ' చిత్రంలో కాయగూరల సాయిశరణ్, పల్లవి, ట్రాన్సీ హీరో హీరోయిన్లు, శ్రీనివాస్ జిఎల్‌బి దర్శకుడు. కాయగూరల లక్ష్మీపతి నిర్మిస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేశారు. డబ్బింగ్ కూడా పూర్తి కావడంతో రీ రికార్డింగ్ జరుపుతున్నారు. పాటలను ఇదే వారంలో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు నిర్మాత తెలిపారు.' ఐక్యూ' సినిమా చిత్రీకరణ హైదరాబాద్, అనంతపురంలో జరిగింది. ఈ సినిమా టీజర్ ఫస్ట్ లుక్, పోస్టర్ ఇప్పటికే విడుదల చేశారు. నవంబరులో సినిమా విడుదల చేస్తామని శ్రీనివాస్ జిఎల్‌బి తెలిపారు. సినిమా చేసిన యువతకు ప్రేరణ కలిగించే అంశాలు ఇందులో ఉన్నాయి.. అని చెప్పారు.

ఇతర పాత్రల్లో సుమన్, సత్యప్రకాష్, సూర్య, గీతాసింగ్, బెనర్జీ తదితరులు నటిస్తున్నారు. ఈ చిత్రానికి కథ, మాటలు, సంగీతం ఘటికాచలం, ఛాయాగ్రహణం టి.సురేంద్రరెడ్డి అందిస్తున్నారు.

## సెపక్‌తక్రా పోటీల్లో రాష్ట్ర జట్టుకు కావ్యాంజలి ఎంపిక



విజయనగరం (ప్రభాతవార్త)

ఈనెల 16 నుండి 20వ తేదీ వరకు కలకత్తాలో జరగబోయే 32వ జాతీయస్థాయి సెపక్‌తక్రా పోటీల్లో రాష్ట్ర జట్టుకు జామికి చెందిన యు.కావ్యాంజలి ఎంపికయ్యింది. వీరికి కోచింగ్ క్యాంప్ ఒంగోలులో నిర్వహిస్తున్నారు. రాష్ట్రస్థాయి సెపక్‌తక్రా అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతాయి. వీరికి జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు గురనా అయ్యలు, సి.హెచ్.వేణు గోపాలరావు, జిల్లా సెపక్‌తక్రా కార్యదర్శి వై.రాజేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ జె.రామారావు, పి.భవానిలు వారిని అభినందించారు. కావ్యాంజలి సీనియర్ విభాగంలో విజేతగా తిరిగి రావాలని ఆకాంక్షించారు.

## ఎఫ్‌వైఎఫ్-ఎంవిజిఆర్ వాలంటీర్ల ద్వారా స్కూల్ విద్యార్థులకు పుస్తకాల వితరణ

విజయనగరం (ప్రభాతవార్త)



ఫ్రమ్ ది యూత్ ఫర్ ది పీపుల్ (ఎఫ్‌వైఎఫ్‌పి), ఎంవిజిఆర్ కాలేజీ ఇంజనీరింగ్ వాలంటీర్లు కళాశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉపయోగించి విడిచిపెట్టిన నోటు పుస్తకాలను సేకరించి, వాటిని రీసైక్లింగ్ చేయించి తద్వారా కొత్త పుస్తకాలను రూపొందించి వాటిని వివిధ ప్రభుత్వ పాఠశాలల పిల్లలకు ప్రాజెక్ట్ కితాబ్ పథకం కింద పంపిణీ చేశారు. ఇందులో భాగంగా 2022-23 సంవత్సరానికి గాను ఎఫ్‌వైఎఫ్‌పి విద్యార్థి ఫోరం కళాశాల పరిసర గ్రామాలైన చింతలవలస, రఘుమండ, చెల్లూరు, రీమాపేట, ముడిదాం, సారిక, కోరుకొండపాలెం, గుండాలపేట, బొడ్డవలస, చిట్టి గుంకళంలలోని 10 జెడ్పి ఉన్నత పాఠశాల నుండి 320 మంది లబ్ధిదారులైన విద్యార్థులను గుర్తించి డా.ఏపీజే అబ్దుల్ కలాం జయంతోత్సవం సందర్భంగా ప్రపంచ విద్యార్థుల దినోత్సవాన్ని పురస్కరించుకుని సేవే పరమావధి అనే లక్ష్యంతో 1200 నోటు పుస్తకాలు, ఇతర స్టేషనరీ సామగ్రిని లబ్ధిదారులందరికీ పంపిణీ చేశారు. ఈ పుస్తక పంపిణీ కార్యక్రమాన్ని ఎంవిజిఆర్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.వై.ఎంసి. శేఖర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజానికి సేవ చేయడం సమీకృత స్వభావానికి గొప్ప సంకేతమని, గత దశాబ్ద కాలంగా ఎంవిజిఆర్ విద్యార్థులు అటువంటి సేవా వారసత్వాన్ని కొనసాగించడం చాలా గర్వంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నిరంతరం సహకరిస్తున్న ఉపాధ్యాయ, విద్యార్థి బృంద సభ్యులందరిని అభినందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గుర్తించిన అన్ని పాఠశాలలను బృందం సందర్శించి పంపిణీ ప్రక్రియను పూర్తి చేసింది. గుండాలపేట జెడ్పి ఉన్నత పాఠశాలలో విద్యార్థుల పంపిణీ కార్యక్రమంలో డీన్ అఫ్ స్టూడెంట్స్ ఎస్.మోహన్‌కుమార్, ఎఫ్‌వైఎఫ్‌పి కన్వీనర్ కె.సత్యనారాయణరాజు, ఎన్ఎస్ఎస్ పిఓ ఎన్.షణ్ముఖరావు, విద్యార్థులతో ముచ్చటించి మానవాళికి సేవ చేసే గుణాన్ని అలవర్చుకునేలా విద్యార్థిని విద్యార్థులను చైతన్యపరిచారు. ఈ కార్యక్రమంలో గుండాలపేట జెడ్పి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎ.రోజారమణి, స్కూల్ ఇతర ఉపాధ్యాయులు, ఎఫ్ఐవైఎఫ్‌పి పూర్వ విద్యార్థుల బృందం సభ్యులు కె.ఎ.ప్రసూన్, బి.మనోహర్, స్రవంతి, సూర్యభాను తేజ, ప్రస్తుత ఎఫ్‌వైఎఫ్‌పి స్టూడెంట్ కోఆర్డినేటర్ సాయికిరణ్, సుగంధ్, వాలంటీర్లు పాల్గొన్నారు.

## సమాజంలో వైద్యుని స్థానం ఉత్కృష్టం : డాక్టర్ జె.సి.నాయుడు

విజయనగరం (ప్రభాతవార్త)



సమాజంలో వైద్యుని స్థానం ఉత్కృష్టమైనదని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జె.సి. నాయుడు పేర్కొన్నారు. శనివారం ఆంధ్ర ప్రదేశ్ గ్రంథాలయ సంఘం జిల్లా శాఖ అధ్యక్షులు సముద్రాల గురుప్రసాద్, ప్రముఖ వైద్యులు డాక్టర్ జాడ శ్రీకాంత్‌లు జెసి నాయుడును దుశ్శాలువతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా డాక్టర్ జెసి నాయుడు మాట్లాడుతూ వైద్యరంగానికి సంబంధించి ఉత్తమంగా ఇండియన్ మెడికల్ సర్వీస్ వంటిది ఉంటే బాగుంటుందని, చట్టసభల్లో ప్రాతినిధ్యం వహించేందుకు ఉపాధ్యాయులకు ప్రత్యేకంగా శాసనమండలి ద్వారా సేవచేసే అవకాశం ఉన్నట్టుగా వైద్యులకు అవకాశం ఉంటే బాగుండునని అభిలషించారు. వైద్యులు అందరూ తమ వృత్తిని ఎంతో పవిత్రంగా భావిస్తారని, రోగుల పట్ల ఆదరణ చూపుతూ ఆసుపత్రిని దేవాలయంగా భావిస్తారని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ద్వారా అందరి సహకారంతో సేవలందిస్తామని తెలియజేశారు.

## ప్రైవేటు ఆసుపత్రుల కంటే మెరుగైన సేవలు రోగులకు అందాలి

**ప్రభుత్వ ఆసుపత్రుల వైద్యులతో వైద్య ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి**

**ఎం.టి.కృష్ణబాబు - ప్రభుత్వ వైద్య కళాశాల భవన నిర్మాణాల పరిశీలన**

విజయనగరం (ప్రభాతవార్త)



ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులు తమకు అత్యుత్తమ వైద్య సేవలు అందాయనే సంతృప్తితో ఆసుపత్రి నుంచి తిరిగి వెళ్లాలన్నదే ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి లక్ష్యమని, ఆమేరకు వైద్య సేవలు మెరుగుపరిచే దిశగా వైద్యులు కృషి చేయాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు ప్రభుత్వ వైద్యులకు సూచించారు. ఆసుపత్రుల్లో నాడు-నేడు పేరుతో వసతులు మెరుగుపరచడంలో ముఖ్య ఉద్దేశం ఇదేనని చెప్పారు. ప్రైవేటు ఆసుపత్రుల కంటే ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే తమకు మంచి వైద్య సేవలు అందుతాయనే అభిప్రాయాన్ని కలుగజేసే దిశగా ప్రభుత్వ ఆసుపత్రుల వైద్యులు పని చేయాలన్నారు. జిల్లా పర్యటనకు వచ్చిన వైద్య ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు శనివారం జిల్లా కేంద్ర ఆసుపత్రిని సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సూర్యకుమారితో కలసి జిల్లా ఆసుపత్రిలోని పలు విభాగాలను పరిశీలించి రోగులకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. ముందుగా జిల్లా ఆసుపత్రిలో రోగులకు సౌకర్యాలు మెరుగుపరిచేందుకు చేపట్టిన అదనపు నిర్మాణాలు, కల్పిస్తున్న అదనపు వసతులపై వైద్య ఆరోగ్య మౌలిక సదుపాయాల సంస్థ అధికారులు సత్యప్రభాకర్, ఎస్ఇ శివకుమార్ తదితరులు ఫ్లెక్సీల ద్వారా వివరించారు. ఓపి నమోదు విభాగాన్ని తనిఖీ చేసి రోజుకు ఎంతమంది ఓపి విభాగాన్ని తెలుసుకున్నారు. రోజుకు 600 మంది వరకు రోగులు నమోదు అవుతున్నట్టు అక్కడి సిబ్బంది తెలిపారు. కొత్తగా ఓపి బ్లాక్ నిర్మిస్తున్నామని అక్కడ 11 కౌంటర్లు ఏర్పాటు చేయనున్నట్టు ఇంజనీరింగ్ అధికారులు వివరించారు. అనంతరం ఆరోగ్యశ్రీ విభాగాన్ని పరిశీలించి ఇక్కడికి వచ్చే రోగులకు ఆరోగ్యమిత్రల ద్వారా అందిస్తున్న సేవలపై తెలుసుకున్నారు. రోగులకు సంబంధించిన డయాగ్నోస్టిక్ సమాచారాన్ని, ల్యాబ్ టెస్ట్ రిపోర్టులను, కేసు రికార్డులను, వారికి ఇస్తున్న మెడిసిన్‌ను ఒక కోడ్ నెంబర్ ఇచ్చి ఆన్‌లైన్‌లో వుంచినట్లయితే వాటిని ఇతర వైద్యులు ఎక్కడ వారికి చికిత్స అందించినా వారికి కేస్ హిస్టరీ అందుబాటులో వుంటూ చికిత్స సులభతరం అవుతుందన్నారు. అనంతరం ఆసుపత్రిలోని వైద్యులు, జిల్లా కలెక్టర్ సూర్యకుమారితో ఆసుపత్రి సూపరింటెండెంట్ ఛాంబర్‌లో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో వైద్యులు, పారా మెడికల్ సిబ్బంది ఖాళీల భర్తీ ప్రక్రియపై సమీక్షించారు. ఖాళీల భర్తీలో ఎదురవుతున్న ఇబ్బందులు గురించి వైద్యకళాశాల ప్రిన్సిపాల్ డా.కె.పద్మలీల వివరించారు. ఆసుపత్రిలో డయాగ్నోస్టిక్ పరికరాల అవసరం లభ్యతపై ముఖ్యకార్యదర్శి ఆరా తీశారు. శస్త్ర చికిత్సలకు అవసరమైన పరికరాలు, సామగ్రి అందుబాటులో తగినంతగా ఉన్నదీ లేనిది ఆరా తీశారు. మందుల లభ్యతపై కూడా తెలుసుకున్నారు. నగరంలోని తల్లిబిడ్డలకు వైద్య సేవలందించే ఘోషా ఆసుపత్రిని కొత్తగా ఏర్పాటు చేసే వైద్య కళాశాలలో కలపకుండా దీనిని ప్రత్యేక తల్లీ పిల్లల ఆసుపత్రిగా కొనసాగించినట్లయితే ప్రజలకు మంచి సేవలు అందుతాయని ఆసుపత్రి వైద్యులతో పాటు జిల్లా కలెక్టర్ సూర్యకుమారి ముఖ్య కార్యదర్శికి వివరించారు. ఈ అంశాన్ని ప్రభుత్వస్థాయిలో చర్చిస్తామని హామీ ఇచ్చారు. జిల్లాలోని భోగాపురం వద్ద రోడ్డు ప్రమాద బాధితుల అత్యవసర చికిత్స కోసం ట్రామా కేర్ విభాగాన్ని ఏర ఆపటు చేయాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఈ అంశాన్ని పరిశీలిస్తామని ముఖ్య కార్యదర్శి చెప్పారు. ఈ పర్యటనలో జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.సీతారామరాజు, డిసిహెచ్ఎస్ డా.నాగభూషణరావు, డిఎంహెచ్ఓ డా.రమణకుమారి తదితరులు పాల్గొన్నారు.

## ఏపి పిజి సెట్‌లో సమతకు 44వ ర్యాంకు

బొండపల్లి, అక్టోబర్ 15 ప్రభాతవార్త



2022-23 సంవత్సరానికి సంబదించి ఇటీవల నిర్వహించిన పి.జిసెట్‌లో బొండపల్లి మండలం గెద్దపేట గ్రామానికి చెందిన ఆల్తి సమత సోషియాలజీలో 44వ ర్యాంకు సాదించమే కాక బి.సి.డి కేటగిరిలో 21వ ర్యాంకు, ఉమెన్ కేటగిరిలో 10వ ర్యాంకు సాదించడం జరిగింది. పి.జిసెట్‌లో మంచి ర్యాంకు సాదించడం పట్ల ఉపాద్యాయులు పి.వాసుదేవరావు, జి.శ్రీనివాసరావు, ఎల్ విజయ, హైస్కూల్ కరస్పాండెంట్ కమిటీ చైర్మన్ గెద్ద సత్యనారాయణ, ఆలి సమతను అబినందించారు.

## చేతులు శుభ్రపరుచుకుంటే ఆరోగ్యం మీ చేతుల్లో...



సాలూరు, అక్టోబర్ 15 ప్రభాతవార్త

సాలూరు మున్సిపల్ కార్యాలయం సిబ్బంది పట్టణ సమాఖ్య మెప్మా సిఎంఎం పుష్పా, నీడ్ సంస్థ డైరెక్టర్ వేణు ఆధ్వర్యంలో ప్రపంచ చేతుల పరిశుభ్రత దినోత్సవం సందర్భంగా శనివారం ఉదయం మున్సిపల్ కార్యాలయం నుంచి బారీ ర్యాలీని నిర్వహించారు. రహదారి గుండా వెళ్ళి బోసుబొమ్మ సెంటర్లో చేతులు శుభ్రం చేసుకోండి ఆరోగ్యంగా ఉండండని ప్రజలకు అవగాహన కల్పించారు ప్రతిఒక్కరూ శుభ్ర పాటించాలని చేతులను సబ్బుతో ఎలా శుభ్రం చేసుకోవాలో పలు సూచనలు చేశారు. అంతేకాకుండా ఇలా శుభ్రతను పాటిస్తే అందరూ ఆరోగ్యవంతులుగా జీవిస్తారని, మీరే కాక మీ కుటుంబ సభ్యులు కూడా శుభ్రత పాటించేటట్టుగా బాద్యతగా చూడలని ఈ సందర్భంగా తెలియజేశారు. పట్టణ ప్రజారోగ్య విభాగం సిబ్బంది మెప్మా ఆర్‌పిలు నీడ్ సంస్థ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా భవ్యకలశ యాత్ర

కురుపాం, అక్టోబర్ 15 ప్రభాతవార్త



కురుపాంలో పెట్రోల్‌బంకు ఎదురుగా నిర్మించిన గాయత్రీ శక్తిపీఠం ప్రారంభ కార్యక్రమాలు శనివారం ప్రారంభమయ్యాయి. ఉదమయం ఏడు గంటల నుంచి శక్తి పీఠం నుంచి ప్రారంభమైన భవ్యకలశయాత్ర కురుపాం మెయిన్‌రోడ్డు, స్టేట్‌బ్యాంకువీధి, పేలస్‌రోడ్డు, బస్టాండ్ మీదుగా సాగి రావాడ రోడ్డు కూడలి వరకూ సాగింది. అనంతరం శక్తిపీఠం ప్రాంగణంలో 24 కుండీల గాయత్రి మహాయజ్ఞాన్ని హరిద్వార్ నుంచి వచ్చిన వేదపండితులు పరమానంద ద్వివేది, రామదాసు, శివాజీల ఆధ్వర్యంలో జరిగింది. అనంతరం అన్నప్రసాద వితరణ జరిగింది. భవ్య కలశ యాత్రలో వందలాది మంది గాయత్రీ ఆరాధకులు పాల్గొన్నారు. గాయత్రి యజ్ఞంతో వంద జంటలు పాల్గొన్నారు. సాయంత్రం 6గం.లకు 2500 దీపాలతో మహిళలతో దీప యజ్ఞం నిర్వహించారు. ఆదివారం ఉత్తరాఖండ్ రాష్ట్రం హరిద్వార్ లోని దేవ సంస్కృతి విశ్వఇద్యాలయం వైస్ చాన్సలర్ డాక్టర్ చిన్మయ్ పాండ్య చేతుల మీదుగా నాడు శక్తి పీఠంలో నెలకొల్పిన గాయత్రీ విగ్రహానికి ప్రాణప్రతిష్ఠ జరుగనుంది. స్థానిక పరివార్ గురుమూర్తి,శంకరరావు, ఆదినారాయణ, సావిత్రమ్మలు ఏర్పాటు చేశారు.

## గురుదేవ చారిటబుల్ ట్రస్టు సేవలు అమోఘం

కొత్తవలస, అక్టోబర్ 15 ప్రభాతవార్త



శ్రీ గురుదేవ చారిటబుల్ ట్రస్టు చేస్తున్న సేవలు అద్భుతంగా ఉన్నాయని రాష్ట్ర మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి కె.వి. ఉషశ్రీ చరణ్, విశాఖ శారదా పీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి స్వామి కొనియాడారు. శనివారం మండలంలోని మంగళపాలెం గ్రామంలోని శ్రీగురుదేవ చారిటబుల్ ట్రస్టు 24వ వార్షికోత్సవాలు ముఖ్య అతిథిగా విచ్చేశారు. 50 పడకల ఆసుపత్రి, ఎస్ఒటిపి ప్లాంటు, దివ్యాంగులకు యాభై పడకల పునరావాస కేంద్రాన్ని ప్రారంబించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా వికలాంగులకు కృత్రిమ అవయవాలు, పేదలకు పెన్షన్లు అరుకు, పాడేరు గిరిజన గ్రామాలు ప్రజలకు బడుగు బలహీన ప్రజలకు సేవలను అందించడం మన రాష్ట్రంలోనే కాకుండా ఒడిసా తదితర ప్రాలకు కూడా ఉచితంగా సేవలందించి ప్రజలు మన్ననలు పొందడంతో ట్రస్టు చైర్మన్ జగదీష్‌బాబు సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గిరిజనులతో నృత్యాన్ని ఎంఎల్‌సి రఘురాజు, ఎంపిపి గోపమ్మ, జడ్పీటీసీ నెక్కల శ్రీదేవి తదితరులు గిరిజనులతో నృత్యాన్ని చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తవలస పోలీసులు బందోస్తు ఏర్పాటు చేశారు.

## ఘనంగా ఏపిజె అబ్దుల్‌కలాం జయంతోత్సవాలు

గరుగుబిల్లి, అక్టోబర్ 15 ప్రభాతవార్త



ఏపిజె అబ్దుల్ కలాం 92వ జయంతి తోటపల్లి గ్రామం ప్రకృతి అదిదేవోభవ ప్రాంగణంలో జట్టు ట్రస్టు వ్యవస్థాపకులు డాక్టర్ డి.పారినాయుడు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్వతీపురం మన్యం జిల్లా ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ మంచిపల్లి శ్రీరాములు మాస్టర్ విగ్రహానికి పూలమాల వేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత పదకొండవ రాష్ట్రపతిగా క్షిపణి శాస్త్రవేత్తగా భారతదేశానికి శాస్త్ర సాంకేతిక యుద్ధరంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకురావడంలో తనదైన ముద్ర వేశారని కొనియాడారు. డా.పారినాయుడు మాట్లాడుతూ యువత కలలు కనాలి ఆ కలలు సహకారం చేసుకోవడానికి అనునిత్యం కృషి చేయాలని అబ్దుల్ కలాం చెప్పిన మాటలు ప్రతి ఒక్కరూ ఆచరించి విజయ పథంలో నడవాలని అన్నారు. జట్టు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రహరాజ్, సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## పశువుల షెడ్ మంజూరు చేయాలి

పాచిపెంట, అక్టోబర్ 15 ప్రభాతవార్త



మారుమూల ఏజెన్సీ గ్రామాల్లో పశువుల షెడ్లు మంజూరు చేయాలని పలువురు గిరిజన ప్రజాప్రతినిదులు కోరుతున్నారు. ఇటీవల పలుమార్లు తుఫాన్ కారణంగా గిరిజన గ్రామాల్లో పశువుల షెడ్లు లేక పోవడంతో ఇటీవల కురిసిన వర్షాలకు వందలాది పశువులు మృత్యువాత పడ్డాయని పలువురు గిరిజనులు వాపోయారు. గిరిజనులు గిరిజన గ్రామంలో నివసింప ప్రతి ఒక్క గిరిజన రైతు మేకలు పశువులు పెంచి వారి జీవనోపాదికి మూగజీవులు సంరక్షణ ఉపయోగపడుతుందని పలువురు గిరిజనులు తెలిపారు. అదేవిధంగా ఏజెన్సీ గిరిజన గ్రామాల్లో పోడు వ్యవసాయానికి దున్నేందుకు పశువులను ఉపయోగించుకుంటారు. సంబందిత అధికారులు ప్రజాప్రతినిధులు గిరిజన గ్రామాల్లో పశువుల షెడ్లు నిర్మించేందుకు నిధులు మంజూరు చేయాలని గిరిజన ప్రతినిధులు కోరుతున్నారు. తుఫాన్ కారణంగా గత ఐద నెలలుగా కురుస్తున్న వర్షాలకు పశువులు గిరిజన గ్రామాల్లో వేలాది రూపాయలు ఖరీదైన పశువులు మృత్యువాత కేంద్రంతో గిరిజనులు నష్టం వాటిల్లినట్లు తెలిపారు. అదికారులు స్పందించి తక్షణమే మారుమూల ఏజెన్సీ గిరిజన గ్రామాల్లో పశువుల షెడ్‌లు నిర్మించి ఏజెన్సీ గిరిజన రైతులని ఆదుకోవాలని కోరుతున్నారు.

## ఘనంగా ప్రపంచ చేతులు శుభ్రత దినోత్సవం

బొబ్బిలి, అక్టోబర్ 15 ప్రభాతవార్త




ప్రపంచ పరిశుభ్రత దినోత్సవం సందర్భంగా బొబ్బిలి మున్సిపల్ సిబ్బంది అవగాహన సదస్సు ఏర్పాటు చేసారు. ఈసందర్భంగా కమీషనర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత పైప్రతీ వ్యక్తి శ్రద్ధ వహించితే మన ఆరోగ్యం మన చేతులో ఉంటుందని అన్నారు. మన చుట్టఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని కోరారు. ఈకార్యక్రమంలో వైడిఓ, ఎన్‌జిఓలుతో ఆవగాహన సదస్సు నిర్వహించారు. టిపిఆర్ఓ జగన్‌మోహనరావు, సిఎంఎం రాము, ఎన్విరాల్ మెంట్ ఇంజనీరు సెమస్ టి బంగారురాణి తదితరులు పాల్గొన్నారు.

## అబ్దుల్ కలం ఆశయాలు నేటి యువతకు ఆదర్శం కావాలి



బాడంగి, అక్టోబర్ 15 ప్రభాతవార్త

అబ్దుల్‌కలాం ఆశయాలు నేటి యువతకి ఆదర్శం కావాలని మాతృభూమి సేవా సంఘం కార్యదర్శి ఇప్పలవలస గోపాలరావు శనివారం భారత మాజీ రాష్ట్రపతి భారతరత్న అవార్డు గ్రహీత ప్రపంచ మేదావి ఎపిజె అబ్దుల్ కలాం 91వ జయంతి సందర్భంగా మాతృభూమి సేవా సంఘం సభ్యులు ఎస్.సునీల్‌బాబు ఆధ్వర్యంలో రాగోలు జేమ్స్ హాస్పటల్ సౌజన్యంతో బాడంగి మండలం బాడంగి గ్రామంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి బాడంగి పోలీస్‌స్టేషన్ ఎ.ఎస్.ఐ స్వామి పాల్గొని ఉచిత వైద్యశిబిరం ప్రారంభించారు. జేమ్స్ హాస్పట్ వైద్యులు ఎముకలు, మూత్రాశయం, కీళ్ళు, స్త్రీల, గుండె సాధారణ వైద్య నిపుణులు డాక్టర్ మాదురి, డాక్టర్ వంశీ, డాక్టర్ రూపశ్రీ పాల్గొని వైద్యసేవలు అందించడం జరిగింది. ఈ శిబిరంలో ఉచితంగా బిపి, సుగర్, ఇసీజి, రక్త పరీక్షలు జరిపి మందులు ఉచితంగా ఇవ్వడం జరిగింది. ఈ శిబిరంలో ఆపరేషన్‌కి ఎన్నికైన వారికి జేమ్స్ హాస్పటల్‌లో ఉచితంగా ఆపరేషన్లు చేయడం జరుగుతుందని మార్కెటింగ్ మేనేజర్ సింహాచలం అన్నారు. ఈ కార్యక్రమంలో సుమారు 300 మంది రోగులకు పరీక్షించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాతృభూమి సేవా సంఘం సభ్యులు జగదీష్, రమణ, మోహన్, శ్రీరాం పోలీస్ సిబ్బంది జేమ్స్ ఆసుపత్రి సిబ్బంది అబ్రహం,శ్రీరామ్, కన్నారావు తదితరులు పాల్గొన్నారు.

# విజయనగరం వార్త

## నూతన కోర్టు భవనాలు మంజూరు చేయండి



శృంగవరపుకోట, అక్టోబర్ 15 ప్రభాతవార్త

నలభైరెండేళ్ళ కిందట నిర్మించిన ఎస్.కోట కోర్టు భవనాలు శిథిలావస్థ కు చేరాయని, నూతన భవనాలు మంజూరు చేయా లని కోరుతూ హైకోర్టు న్యాయమూర్తి, జిల్లా పోర్టు పోలియో జడ్జి కె.సురేష్ రెడ్డిని ఎస్.కోట జూనియర్ సివిల్ జడ్జికోర్టు న్యాయ వాదులు శనివారం కలిసి వినతిపత్రం అందించారు. కోర్టు భవనాలు శిథిలమై పెచ్చులూడి పుతున్నా యని, ఎటువంటి ప్రమాదాలు జరగకముందే కొత్తగా కోర్టు భవన నిర్మాణాలకు నిధులు మంజూరు చేయించాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే శిథిలమై పెచ్చులు ఊడి పడుతున్న కోర్టుహాల్ న్యాయవాదుల విశ్రాంతి గది తదితర పాటోలను హైకోర్టు న్యాయమూర్తికి జిల్లా జడ్జి సాయి క్యాణచక్రవర్తి సూచించారు. జిల్లాలో ఉన్న అన్ని కోర్టు భవనాల్లోకి వాడుకలో గల ఎస్.కోట కోర్టు భవనం పాతదని న్యాయవాదుల సంఘం అద్యక్షులు అల్లు సత్యాజీ గుర్తు చేశారు. నిదులు మంజూరయ్యేలోగా ప్రస్తుత కోర్టును అద్దె భవనంలోకి మార్చుకునేందుకు అనుమతి ఇవ్వాలని కోరారు. స్పందించిన హైకోర్టు న్యాయమూర్తి అక్కడే ఉన్న రోడ్లు, భవనాలశాఖ అధికారులతో ఎస్.కోట కోర్టు పరిస్థితిని, కొంతకాలం వినియోగానికి పనికివస్తుందో లేదో అడగ్గా ఎంత మాత్రం పనికిరాదని, నివేదికను కూడా సమర్పించామని తెలిపారు. హైకోర్టు న్యాయమూర్తి కలిసి వినతిపత్రం సమర్పించిన వారిలో న్యాయవాదులు బి.త్రిమూర్తులు, డబ్ల్యుస్ శర్మ, బి.వి.ఎస్.రామారావు ఉన్నారు.

## శారద టీచర్‌కు ఘనసత్కారం

గరివిడి, అక్టోబర్ 15 ప్రభాతవార్త



తూటిగూడ ఉన్నత పాఠశాలలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయినిగా పనిచేస్తూ స్వచ్ఛంద ఉద్యోగ వివరమణ చేసిన కుచ్చర్లపాటి శారద కు ఘన సత్కారం జరిగింది. జడ్పీటీసీ వాకాడ శ్రీను, యుటిఎఫ్ జిల్లా గౌరవాద్యక్షులు ఎ. సత్యశ్రీనివాస్, ఎపిటిఎప్ జిల్లా గౌరవ్యాధులు మీసాల వెంకటరమణ, మండల విద్యాశాఖాది .కారి పి.రామరావు, ఇతర ఉపాధ్యాయులు శారదటీచర్‌కి దుశ్శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఆమె సేవలను వాకాడతో పాటు వక్తలు కొని యాడారు. కార్యక్రమంలో గొర్లె పద్మావతి, మారడాన గౌతమి, విశ్రాంతి ఉప గణాంక అధికారి పెద్దింటి బాపూజీ, హెచ్.ఎం రామారావు సహోపాధ్యాయులు పాల్గొన్నారు.

## త్వైకాండో ఫెన్సింగ్ పోటీల్లో గోల్డ్‌మెడల్

విజయనగరం, అక్టోబర్ 15 ప్రభాతవార్త




విజయనగరం ఉత్సవాల్లో భాగంగా విజయనగరం జిల్లా స్పోర్ట్స్ అథారిటీ వారు నిర్వహించిన త్వైకాండో ఫెన్సింగ్ పోటీల్లో ఫోర్ట్‌సిటీ పాఠశాలకు చెందిన కొంతమంది విద్యార్థులు గోల్డ్‌మెడల్, సిల్వర్ మెడల్ సాదించారు. అదేవిధంగా రోటరీక్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన డ్యాన్సపోటీల్లో కూడా విద్యార్థులు తమ ప్రతిభను కనబరిచి సర్టిఫికేట్స్, బహుమతులను సాదించారు. ఈ విధంగా బహుమతులను సాదించిన విద్యార్థులను పాఠశాల చైర్మన్ కె.ఎ.పి.రాజు, వైస్ చైర్మన్ చంటి, ప్రిన్సిపాల్ గిరిజారాణి, అకడమిక్ అడ్వయిజర్ గోయినాఖాన్, డైరెక్టర్స్ మధు, అశోక్, నీలిమ, నాగ రాజు, సౌమ్య, రాజు, వాగ్దేవి, విద్యార్థులను అబినందించారు.

## మాదకద్రవ్యాలకు బానిస కావోద్దు



గజపతినగరం, అక్టోబర్ 15 ప్రభాతవార్త

స్థానిక ప్రతిభ డిగ్రీ కళాశాలలో విద్యార్థులతో సమావేశం గజపతినగరం పోలీసులు నిర్వహించారు. ఈ సందర్భం గా ఎస్.ఐ మాట్లాడుతూ మత్తులో యువత భవిష్యత్ ఎలా నాశనం అవు తుందో వివరించి వారికి టోల్‌ఫ్రీ నెంబర్ 14500 తెలిపారు. లోన్ ఆప్స్‌పై వివరిం చారు. ఈ కార్యక్రమంలో ఆ కళాశాల అద్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

### పార్లమెంట్ న్యాయ విభాగ అధ్యక్షులు రవిశంకర్‌కు

## అభినందనలు తెలిపిన బ్రాహ్మణ సంఘాల సభ్యులు

విజయనగరం (ప్రభాతవార్త)

విజయనగరం పార్ల మెంట్ న్యాయ విభాగ అధ్యక్షులుగా ఉపాధ్యా యుల రవిశంకర్ తెదేపా కేంద్ర కార్యాలయంలో ప్రమాణ స్వీకారం చేసి వచ్చిన సందర్భంగా శని వారం ఆయన స్వగృహం లో వివిధ బ్రాహ్మణ సంఘాల సభ్యులు అభినందనలు తెలిపారు. అభినందనలు తెలిపినవారిలో ఇనుగంటి రాకేష్‌శర్మ, దారకావాసు, మర్ల రవికుమార్, పప్పు సంతోష్, చెంచల రవీంద్ర, నందగిరి శ్రీనివాసరావు, తాత రామారావు, చల్లపిల్లి విశ్వేశ్వరశర్మ, ఎస్.ఎన్.ఆచారి, గంటి మూర్తి, సన్యాసిరాజు, వర్జల భరత్‌కుమార్, ఎల్ఐసి సత్యనారాయణ ఉన్నారు.



ఆట




# ఆసియా కప్ విజేతగా ఉమన్ ఇండియా

## శ్రీలంకను చిత్తుచేసిన భారత్ మహిళా జట్టు

**సిల్హెట్:(బంగ్లాదేశ్):** మహిళల ఆసియా కప్ 2022 విజేతగా భారత్‌నిలిచింది. శ్రీలంక మహిళా టీమ్‌తో శనివారంజరిగిన ఫైనల్‌మ్యాచ్‌లో తొలుత బౌలింగ్ తర్వాత బ్యాటింగ్‌లో ఆధిపత్యం చెలాయించిన హర్మన్‌ప్రీత్‌కౌర్‌సేన ఎనిమిది వికెట్ల తేడాతో అలవోక విజయాన్ని అందుకుంది. 2004నుంచి ఆసియాకప్ జరుగుతుండగా భారత్‌జట్టు ఈకప్‌ని గెలవడం ఇది ఏడోసారి. మరోవైపు ఐదో సారి ఫైనల్‌కి చేరినా శ్రీలంకకప్‌కలమాత్రం నెరవేరలేదు. ఐదుసార్లు ఫైనల్‌లో భారత్‌చేతిలోనే శ్రీలంక ఓటమి చవిచూసింది.మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్‌చేసిన శ్రీలంకటీమ్ 20ఓవర్లలో 9వికెట్ల నష్టానికి 65పరుగులకే పరిమి తం అయింది. ఈ లక్ష్యాఇన్న భారత్‌జట్టు 8.3 ఓవర్లలో 71/2తో ఛేదించింది. 66 పరుగుల లక్ష్యఛేదనలో భారత ఓపెనర్ స్మృతి మంధాన 25 బంతుల్లో ఆరుఫోర్లు, మూడు సిక్సులతో 51పరుగులుచేసి మెరుపు అర్ధసెంచరీ బాదేసింది. మరో ఓపెనర్ షెఫాలీ వర్మ ఐదు, మూడోస్థానంలో వచ్చిన జెమీమా రోడ్రిగ్స్ రెండుపరుగులకే విఫలం అయినా కెప్టెన్ హర్మన్‌ప్రీత్‌కౌంర్ 11 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచింది.దీనితో భారత్‌విజయానికి కౌర్ బ్యాటింగ్ కలిసొచ్చింది. గెలుపుకోసం ఒకే ఒక్కపరుగు అవసరమైన దశలో రణసింఘ బౌలింగ్‌లో సిక్స్ బాదిన స్మృతిమంధాన అర్ధసెంచరీని పూర్తిచేసుకోవడంతోపాటు విజయం సాధించింది. మ్యాచ్‌లో అంతకుముందు శ్రీలంక ఓపెనర్లు సంజీవని రెండు, ఆటపట్టు ఆరుపరుగులకే రనౌట్ అయ్యారు.

ఆ తర్వాత వచ్చిన మాధవి ఒకటి, నీలాక్షి ఆరు,దిల్హరి ఒకటి, హాసిని ఒక్క పరుగు లేకుండానే వెనుదిరిగారు. అలాగే సెహాని కూడా పరుగుల్లేకుండానే క్రీజును వీడారు. రణసింగే మాత్రం 20 బంతుల్లో ఒక ఫోర్‌తో 13 పరుగులు చేసింది కానీ ఆమెకు మద్దతు కొరవడింది. చివరిలో ఆచిని ఆరుపరుగులతో నాటౌట్‌గా నిలిచింది. రణవీర 18 పరుగులతో నాటౌట్‌గా నిలిచింది. భారత బౌలర్లలో రేణుకసింగ్‌మూడు వికెట్లుతీసింది.రాజేశ్వరి గైక్వాడ్, స్నేహ్‌రాణా చెరో రెండు వికెట్లు తీసారు. కాగా హర్మన్‌ప్రనీత్‌కౌర్ సారథ్యంలోన ఇమహిళా క్రికెట్ జట్టు 2004నుంచి ఇప్పటివరకూ ఒక్కసారి మాత్రమే ఫైనల్స్‌లో ఓడింది. 2018లో మాత్రమే భారత్ ఓటమిచవిచూసింది. ఆ ఏడాది బంగ్లాదేశ్ గెలిచింది. వుమన్ ఇండియా రన్నరప్‌గా నిలిచింది.

# వచ్చే ఐపిఎల్‌కు ధోనీ ప్రాక్టీస్ షురూ!



**చెన్నై:** సిఎస్కే కెప్టెన్ మహేంద్రసింగ్ ధోనీ వచ్చే ఏడాది ఐపిఎల్‌కోసం అప్పుడే ప్రాక్టీస్ మొదలెట్టేసాడు. రాంచీలోని జార్కండ్ రాష్ట్రక్రికెట్ అసోసియేషన్ ఇంటర్నేషనల్ స్టేడియం కాంప్లెక్స్‌లో మహేంద్రసింగ్‌ధోనీ బ్యాటింగ్‌ప్రాక్టీస్‌చేస్తున్న విడియో ఇపుడు వెలుగులోకి వచ్చింది. అంతర్జాతీయ క్రికెట్‌కి 2020 ఆగస్టు 15న రిటైర్మెంట్‌ప్రకటించిన ధోనీ అప్పటినుంచి కేవలం ఐపిఎల్‌లో మాత్రమే ఆడుతున్న సంగతి తెలిసిందే. ఐపిఎల్2022 సీజన్‌లో ధోనీ అంచనాల్ని అందుకోలేకపోయాడు. సీజన్‌ఫస్ట్ హాఫ్ మ్యాచ్‌ల్లో కేవలం బ్యాటర్‌గా ఆడినధోనీ తర్వాత మళ్లీ కెప్టెన్‌గా బాధ్యతలుచేపట్టాడు. కానీ గెలిపించే ప్రదర్శన ఇవ్వలేదు. ఐపిఎల్ 2022లో 14మ్యాచ్‌లు ఆడిన ధోనీ 33 సగటుతో 232పరుగులు మాత్రమే చేసాడు. ఆప్రభావం చెన్నై టీమ్‌పై కూడా పడింది. దాంతో ఆజట్టుకనీసం ప్లే ఆఫ్స్‌కి కూడా అర్హత సాధించలేదు. 2023ఐపిఎల్ మొత్తం భారత్‌లోనే జరుగుతుందని బిసిసిఐ ప్రకటించింది. ప్రతిజట్టు సొంతగడ్డపై సగం మ్యాచ్‌లు, మిగిలిన సగం ప్రత్యర్థిజట్లవేదికలపై ఆడుతుందని బిసిసిఐ వెల్లడించింది ఈనేపథ్యంలో ఇటీవలచెన్నైకి కూడా వెళ్లిన ధోనీ సిఎస్‌కే ఫ్రాంచైజీ పెద్దల్ని కలిసాడు.

# నేటినుంచే టి20 ప్రపంచకప్

## 16 జట్లు.. తొలి మ్యాచ్ శ్రీలంక నమీబియాల మధ్యనే 23న భారత్-పాకిస్థాన్ జట్ల మధ్య ప్రతిష్టాత్మక పోరు




పెర్త్: ఐసిసి టి20 ప్రపంచకప్‌కు మొత్తం సిద్ధం అయింది. ఆసీస్‌గడ్డపై జరిగే ఈ టోర్నీలోపాల్గొనేందుకు అన్ని జట్లు ఆదేశంలోనే మకాంవేసాయి. ఆదివారం టోర్నీ ప్రారంభం అవుతోంది. ప్రస్తుత ఆసియాకప్‌ఛాంపియన్ శ్రీలంక నేరుగాప్రపంచకప్‌కు అర్హత సాధించలేకపోయింది. రెండుసార్లు టి20 ప్రపంచకప్‌గెలిచిన వెస్టిండీస్‌కు క్వాలిఫయింగ్‌రౌండ్ దాటితేనే ప్రపంచకప్‌కు టికెట్ దక్కుతుంది. ఆదివారం రెండు క్వాలిఫయర్లు ఉన్నాయి.ఉదయం 9.30గంటలకు శ్రీలంక, నమీబియా మధ్య తొలిమ్యాచ్‌జరుగుతుంది. మధ్యాహ్నం 1.30 గంటలకు యుఎఇ నెదర్లాండ్‌లు పోటీపడతాయి. క్వాలిఫయింగ్‌రౌండ్‌లో ఎనిమిది జట్లు ఉన్నాయి. నాలుగుజట్లను రెండుగ్రూపులుగా చేసారు.గ్రూప్‌ఎలో శ్రీలంక, నబీబియా, నెదర్లాండ్స్ ఉంటే గ్రూప్‌బిలో వెస్టిండీస్ ఐర్లాండ్,స్కాట్లాండ్, జింబాబ్వే లున్నాయి. ప్రతి గ్రూప్‌లో తొలి రెండుస్థానాల్లో నిలిచిన జట్లు సూపర్12కి అర్హత సాధిస్తాయి. ప్రతి గ్రూప్‌లో మొదటిరెండుస్థానాల్లో వచ్చిన జట్లు సూపర్12కి అర్హతసాధిస్తాయి. ఈ టోర్నీలో మొత్తం 16జట్లు పాల్గొంటున్నాయి. ఈనెల 213వ తేదీ తన చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో మరోసారి భారత్ రోహిత్‌సేనజట్టు తలపడుతోంది. ఇక భారత జట్టుపరంగా కెప్టెన్ రోహిత్‌శర్మ, వైస్ కెఎల్‌రాహుల్, విరాట్‌కోహ్లీ,సూర్యకుమార్‌యాదవ్, దీపక్‌హుడా, రిషబ్‌పంత్, దినేశ్‌కార్తిక్, హార్దిక్ పాండ్య, ఆర్ అశ్విన్, యుజ్వేంద్ర చాహల్, అక్షర్‌పటేల్; భువనేశ్వర్‌కుమార్, హర్షల్‌పటేల్, అర్ష్‌దీప్‌సింగ్, మహ్మద్‌షమీలున్నారు. స్టాండ్‌బై ఆటగాల్లుగామహ్మద్‌సిరాజ్, శ్రేయస్ అయ్యర్, రవిబిష్ణోయ్, శార్దూల్‌ఠాకూర్‌లు ఎంపికయ్యారు.

## టి20 టోర్నీల్లో హర్మన్‌ప్రీత్ అరుదైన రికార్డు



**సిల్హెట్:** భారత మహిళలజట్టు కెప్టెన్ హర్మన్‌ప్రీత్‌కౌర్ కొత్తరికార్డుసాధించింది. మహిళల టి20 క్రికెట్‌లో అత్యధిక మ్యాచ్లఉ ఆడిన క్రికెటర్‌గా నమోదయింది. మహిళల ఆసియాకప్ 2022 ఫైనల్‌లోశ్రీలంకపై బరిలోకిదిగిన హర్మన్ ఈ అరుదైన ఘనతను సాధించింది. ఇప్పటివరకూ తన అంతర్జాతీయ టి20 కెరీర్‌లో 137 మ్యాచ్‌లు ఆడింది. అంతకుముందు న్యూజిలాండ్ ఆల్‌రౌండర్ సుజీ బేట్స్ పేరిట ఉండేది. బేట్స్ ఇప్పటివరకూ 136 మ్యాచ్లఉ ఆడింది. కొత్తమ్యాచ్‌తో బేట్స్ రికార్డును కౌర్ బ్రేక్‌చేసింది. 2009లో భారత్‌తరపున టి20 అరంగేట్రం చేసింది. ఇప్పటివరకూ 122 ఇన్నింగ్స్‌లో హర్మన్ 2683 పరుగులుచేసింది. ఆమెట ఇ20 కెరీర్‌లో ఇప్పటివరకూ సెంచరీతోపాటు 8 అర్ధసెంచరీలున్నాయి. అదేవిధంగా టి20ల్లో సెంచరీ సాధించిన ఏకైక భారత మహిళాక్రికెటర్‌గా కూడా హర్మన్ ఎంపికయింది.

## టి20 ప్రపంచకప్‌కంటే బుమ్రా కెరీర్‌ముఖ్యం: కెప్టెన్ రోహిత్

**పెర్త్:** టి20 ప్రపంచకప్‌కంటే పేసర్ జస్‌ప్రీత్‌ఖబుమ్రా కెరీర్ తమకి ముఖ్యమని భారత కెప్టెన్ రోహిత్‌శర్మ అన్నాడు. ఆదివారంనుంచి ఆస్ట్రేలియా గడ్డపై టి20 ప్రపంచకప్ 2022 ప్రారంభం అవుతోంది. ఈక్రమంలో మీడియాతోమాట్లాడుతూ బుమ్రా గాయం గురించి ప్రశ్నలకు ఆసక్తికరసమాధానంచెప్పాడు. బుమ్రా గాయం గురించి చాలామంది స్పెషలిస్టులతో మేం మాట్లాడామని కానీ ఎవరినుంచి కూడా సానుకూల స్పందన రాలేదని, ఈ ప్రపంచకప్ మాకు ముఖ్యమే కానీ అంతకంటే జస్‌ప్రీత్‌బుమ్రా కెరీర్‌మాకు ముఖ్యం. ఎందుకంటే ఆతని వయసు ఇపుడు 28 ఏళ్లే. ఆతడు రానున్న రోజులు ఇంకా చాలా మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. కాబట్టిమేం రిస్క్ తీసుకోలేం. అందరూ స్పెషలిస్టులు చెప్పిందికూడా ఇదే. కానీ ప్రపంచకప్‌లో మాత్రంమేం ఆతడిని మిస్ అవుతాం. ఇందులో ఎలాంటి సందేహంలేదని రోహిత్ బదులిచ్చాడు.

## ఆసీస్‌గడ్డపై పాక్ కెప్టెన్ బర్త్‌డేకేక్ కటింగ్


**ముంబై:** మరికొన్ని గంటల్లోనే టి20 ప్రపంచకప్‌పోరు ఆరంభం అవుతోంది. ఆస్ట్రేలియా వేదికగా 12 జట్లు పాల్గొంటున్న ఈ ఈవెంట్‌లో పాకిస్థాన్ కెప్టెన్ బాబర్ ఆజమ్ పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నాడు ఆదివారం ప్రారంభం అవుతున్న టి20 ప్రపంచకప్ కోసం 16 జట్ల కెప్టెన్లు అందరూ ఒకేవేదికపైకి వచ్చి ఫోటోలు తీసుకున్నారు. ఫోటోషూట్‌లో పాల్గొన్నారు. అదే స్టేజ్‌పై పాకిస్థాన్ కెప్టెన్ బాబర్ ఆజమ్ తన పుట్టినరోజును కూడా జరుపుకోవడంప్రాధాన్యతను సంతరించుకుంది. ఇది 28వ జన్మదినం. బాబర్ ఆజమ్‌కు ఇతర జట్లకెప్టెన్లందరూ బర్త్‌డే విషెస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆతను కేక్‌కట్‌చేసాడు. టీమిండియాతో ఆడటం ఎప్పుడూ ప్రత్యేకమైనదేనని బాబర్ అన్నాడు. రెండుజట్లమధ్యపోరు అంటే రెండుదేశాలప్రజల ఆకాంక్షలను ప్రతిఫలింపచేయడమేనన్నాడు. భారత్‌పాక్‌లమధ్య అరుదుగా మ్యాచ్‌లు జరగడంకూడా ఇందుకు ఒక కారణంగా తాను భావిస్తున్నట్లు బాబర్ అభిప్రాయపడ్డాడు. షహీన్‌షా ఆఫ్రిది, ఫకర్‌జమాన్‌జట్టులోకి పునరాగమనం ప్లస్‌పాయింటేనని వారిద్దరూమ్యాచ్ విన్నర్లనిచెప్పాడు. రోహిత్‌శర్మ ఆతని అనుభవాలనుంచి నేర్చుకోవాల్సింది చాలా ఉందన్నాడు.




# వాణిజ్యం

# కళ తగ్గిన బులియన్ మార్కెట్

**ముంబై, అక్టోబరు 15:** దేశీయ బులియన్ మార్కెట్‌లో బంగారం ధర శనివారం భారీగా పడిపోయింది. మల్టీ కమోడిటీ ఎక్చేంజ్, గోల్డ్ ఫ్యూచర్ ట్రేడింగ్స్‌లో 22 క్యారెట్లు రూ.550, 24 క్యారెట్లు రూ.600 వరకు తగ్గుదల కనిపించింది. చెన్నైలో 22 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాముల కు రూ.46,900లుగా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.51,160కు చేరింది. ముంబైలో 22 క్యారెట్ల ధర రూ.46,200, 24 క్యారెట్ల ధర రూ.50,400గా ఉంది. ఢిల్లీలో 22 క్యారెట్ల ధర రూ.46,350, 24 క్యారెట్ల ధర రూ.50,250గా నమోదయ్యాయి. కోల్‌కతాలో 22 క్యారెట్ల ధర రూ.46,200, 24 క్యారెట్ల ధర రూ.50,400గా ఉండగా, బెంగళూరులో 22 క్యారెట్ల ధర రూ.46,250, 24 క్యారెట్ల ధర రూ.50,450, హైదరాబాద్‌లో 22 క్యారెట్ల ధర రూ.46,200, 24 క్యారెట్ల ధర రూ.50,400 లుగా ఉన్నాయి. తిరువనంతపురంలో 22 క్యారెట్ల ధర రూ.46,200, 24 క్యారెట్ల ధర రూ.50,400ల మేర పలుకుతోంది. పుణెలో 22 క్యారెట్ల ధర రూ.46,230, 24 క్యారెట్ల ధర రూ.50,430గా ఉండగా, వడోదరలో 22 క్యారెట్ల ధర రూ.46,230, 24 క్యారెట్ల ధర



రూ.50,430, అహ్మదాబాద్‌లో 22 క్యారెట్ల ధర రూ.46,250, 24 క్యారెట్ల ధర రూ.50,450గా ఉంది. జైపూర్‌లో 22 క్యారెట్ల ధర రూ.46,350, 24 క్యారెట్ల ధర రూ.50,550గా ఉంది. లక్నోలో 22 క్యారెట్ల ధర రూ.46,350, 24 క్యారెట్ల ధర రూ.50,550, కోయంబత్తూరులో 22 క్యారెట్ల ధర రూ.46,900, 24 క్యారెట్ల ధర రూ.51,160గా ఉన్నాయి. మధురైలో 22 క్యారెట్ల ధర రూ.46,900, 24 క్యారెట్ల ధర రూ.51,160గా ఉన్నాయి. విజయవాడలో 22 క్యారెట్ల ధర రూ.46,200, 24 క్యారెట్ల ధర రూ.50,400 మేర నమోదైంది. విశాఖపట్నంలో 22 క్యారెట్ల ధర రూ.46,200, 24 క్యారెట్ల ధర రూ.50,400గా నమోదయ్యాయి.

## పెరిగిన అమూల్ పాల ధరలు

**ముంబై, అక్టోబరు 15:** ద్రవ్యోల్బణం, రాకెట్ వేగంతో పెరుగుతున్న ఆహార ధరలతో కష్టాలు పడుతున్న సామాన్య జనానికి పండుగ సీజన్‌లో మరో షాక్ తగిలింది. అమూల్ పాల ధర లీటరుకు రూ.2 పెరిగింది. అకస్మాత్తుగా శనివారం ఫుల్ క్రీమ్ మిల్క్ ధర లీటరుకు రూ.61 నుంచి రూ.63కి పెరిగడంతో షాకవ్వడం వినియోగదారుల వంతైంది. ఈ మేరకు గుజరాత్ కో-ఆపరేటివ్ మిల్క్ మార్కెటింగ్ ఫెడరేషన్ లిమిటెడ్ ధరల పెంపును నిర్ణయించినట్లు తెలుస్తోంది. పశువుల పెంపకంలో రైతులు ఇప్పటికే చాలా ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా పశుగ్రాసం, ఇతర ఖర్చులతో ఉత్పత్తి వ్యయం నిరంతరం పెరుగుతూ వస్తోంది. అయితే అమూల్‌ను మరో ఐదు సహకార సంఘాలతో విలీనం చేసి బహుళ-రాష్ట్ర సహకార సంఘం (ఎంఎస్‌సిఎస్) ఏర్పాటు చేస్తామని కేంద్ర హోంమంత్రి, సహకార మంత్రి అమిత్ షా ప్రకటించిన కొద్ది రోజుల తర్వాత ఈ పరిణామం జరిగింది. మరోవైపు టోకు ద్రవ్యోల్బణం డేటా ప్రకారం పశుగ్రాసం ద్రవ్యోల్బణం రికార్డుస్థాయికి చేరింది. టోకు ద్రవ్యోల్బణం పశుగ్రాస ద్రవ్యోల్బణం రేటు 25శాతానికిపైగానే ఉంది. కాగా గుజరాత్ కో-ఆపరేటివ్ మిల్క్ మార్కెటింగ్ ఫెడరేషన్ లిమిటెడ్ అమూల్ బ్రాండ్‌తో మార్కెట్ చేస్తుంది.

## మెరుగుపడనున్న ఆర్థిక వృద్ధి : ఆర్థిక మంత్రి

**అక్టోబరు 15:** భారత ఆర్థిక వ్యవస్థ 2022-23 సంవత్సరంలో 7శాతం వృద్ధిని నమోదు చేస్తుందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. వాషింగ్టన్ డిసిలో ఉన్న అంతర్జాతీయ ద్రవ్యనిధి (ఐఎంఎఫ్) ప్రధాన కార్యాలయంలో జరిగిన అంతర్జాతీయ ద్రవ్య, ఆర్థిక కమిటీ (ఐఎంఎఫ్‌సి) ప్లీనరీ సమావేశంలో నిర్మలా సీతారామన్ ఈ వ్యాఖ్యలు చేశారు. అంతర్జాతీయంగా పెరుగుతున్న ద్రవ్యోల్బణం ఒత్తిళ్ల ఉన్నప్పటికీ దేశీయ వృద్ధిని పెంచడానికి కీలకమైన నిర్మాణాత్మక సంస్కరణలపై ప్రభుత్వం దృష్టిసారించిందని అన్నారు. ద్రవ్యోల్బణం కట్టడికి భారత్ అనేక చర్యలు తీసుకుంటుంది. ఇటీవల చేపట్టిన కార్యక్రమాలు వృద్ధిని కాపాడేందుకు ఎంతగానో ఉపయోగపడతాయి. అలాగే దేశవ్యాప్తంగా ప్రజాపంపిణీ పథకం ద్వారా 800 మిలియన్ల కుటుంబాలకు ఉచితంగా ఆహారధాన్యాలను అందించినట్లు ఆమె తెలిపారు. డిజిటల్ చెల్లింపుల్లో కూడా భారత్ ప్రపంచ దేశాల కంటే అగ్రస్థానంలో ఉందని అన్నారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థను కాపాడడానికి ఐఎంఎఫ్ అభివృద్ధి చెందుతున్న, తక్కువ-ఆదాయదేశాలకు అందుబాటులో ఉన్న



వనరులను పెంచాల్సిన అవసరం ఉంది. ఆర్థిక పునరుద్ధరణకు రుణబాధలు ఉన్న దేశాలకు మద్దతు అందించాల్సిన అవసరం ఉందని ఆర్థిక మంత్రి తెలిపారు. గ్రీన్‌హౌస్ వాయు ఉద్గారాలను తగ్గించి ఆర్థిక వృద్ధికి తోడ్పాటు అందించడానికి భారత్ కట్టుబడి ఉంది. అలాగే అభివృద్ధి చెందిన దేశాల నుంచి అభివృద్ధి చెందుతున్న దేశాలకు వాతావరణ సాంకేతిక పరిజ్ఞానాన్ని బదలీ చేయాల్సిన అవసరం ఉందని నిర్మలా సీతారామన్ ప్రముఖంగా ప్రస్తావించారు.

## ఇండియాపై మాంద్యం ప్రభావం తక్కువే: ఎస్‌బిఐ చైర్మన్ దినేష్ ఖరా

**న్యూఢిల్లీ, అక్టోబరు 15:** ప్రస్తుతం ప్రపంచంలో ఆర్థిక మాంద్యం భయాలు నెలకొన్నాయి. ఇప్పటికే యుఎస్, యూరోప్ దేశాల్లో ద్రవ్యోల్బణం పెరిగింది. దీంతో ఆర్థిక మాంద్యం వస్తుందని కొందరు ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు. ఒకవేళ ఆర్థికమాంద్యం వస్తే ఆ ప్రభావం మిగతా దేశాల కంటే భారత్ పై తక్కువ ఉంటుందని ఎస్‌బిఐ చైర్మన్ దినేష్ ఖరా చెప్పారు. భారత్‌లో పరిస్థితి మెరుగ్గా ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. కొన్ని విషయాలను ఆయన ప్రస్తావించారు. భారత్‌లో ద్రవ్యోల్బణం ప్రపంచంలో కంటే చాలా తక్కువగా పెరిగిందని గుర్తు చేశారు. పలు దేశాల్లో ద్రవ్యోల్బణం పెరగడానికి అతిపెద్ద కారణం సరఫరా గొలుసులో డిస్టఫెన్స్ రావడమని చెప్పారు. రష్యా-ఉక్రెయిన్-యుద్ధం, సరఫరా గొలుసు సమస్యలు ఏర్పడ్డాయని వివరించారు. ప్రపంచవ్యాప్తంగా డిమాండ్ తగ్గలేదని, అయితే రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, చైనాలో కొవిడ్ లాక్‌డౌన్ విధించడం వల్ల ప్రపంచవ్యాప్తంగా సరఫరా గొలుసులపై ప్రతికూల ప్రభావం పడిందని అభిప్రాయపడ్డారు. ఇతర దేశాలతో పోలిస్తే భారత్ స్థానం చాలా మెరుగ్గా ఉందని దినేష్ ఖరా చెప్పారు. దేశం జిడిపిలో ఎక్కువ భాగం దేశీయ డిమాండ్‌పై ఆధార పడి ఉందని తెలిపారు. అటు వంటి పరిస్థితిలో, భారత దేశంలో ప్రపంచ మాంద్యం ప్రభావం ఉంటుందని, కానీ భారత్ స్థానం ప్రపంచం కంటే మెరుగ్గా ఉంటుందని పేర్కొన్నారు.



## ఎస్‌బిఐ క్రెడిట్ కార్డు కస్టమర్లకు షాక్

**ముంబై, అక్టోబరు 15:** క్రెడిట్ కార్డు వినియోగదారులకు ఎస్‌బిఐ భారీ షాకిచ్చింది. ఇఎంఐ లావాదేవీలపై ప్రస్తుతం ఉన్న ప్రాసెసింగ్ ఫీజుపై అదనంగా రూ.100, అలాగే కొత్తగా రెంట్ పేమెంట్‌పై ఛార్జీలు వసూలు చేయబోతున్నట్లు ప్రకటించింది. కస్టమర్లకు ఎస్‌బిఐ పంపిన మెసేజ్ ప్రకారం, ఎస్‌బిఐ క్రెడిట్ కార్డు ద్వారా రెంటు పే చేస్తే ఆ రెంటుపై రూ.99 ప్లస్ జిఎస్‌టి 18శాతం వసూలు చేయనున్నట్లు తెలిపింది. ఈ కొత్త ఛార్జీలు నవంబర్ నెల నుంచి అమల్లోకి రానున్నట్లు అందులో పేర్కొంది. ఉదాహరణకు ఒక వ్యక్తి ఇంటి రెంట్ రూ.12వేలను ఎస్‌బిఐ క్రెడిట్ కార్డుతో చెల్లిస్తే, బ్యాంకు కూడా ఎలాంటి అదనపు ఛార్జీలు వసూలు చేయదు. కానీ తాజాగా ఎస్‌బిఐ తెచ్చిన నిబంధన మేరకు ఒక వ్యక్తి ఇంటి అద్దెను రూ.12వేలు చెల్లించడంతో పాటు అదనంగా ప్రాసెసింగ్ ఫీజు రూ.99, జిఎస్‌టి 17.82 శాతం చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇక ఎస్‌బిఐ క్రెడిట్ కార్డుపై ప్రాసెసింగ్ ఫీజును పెంచింది. ఎస్‌బిఐ క్రెడిట్ కార్డును వినియోగించి ఏదైనా వస్తువును కొనుగోలు చేస్తే ఆ వస్తువు ధర ప్రాసెసింగ్ ఫీజురూ.199, 18శాతం జిఎస్‌టిని చెల్లించాల్సి ఉంది.

## వడ్డీరేట్లు పెంచిన యాక్సిస్ బ్యాంకు

**ముంబై, అక్టోబరు 15:** ప్రముఖ ప్రైవేట్ బ్యాంకుల్లో ఒకటైన యాక్సిస్ బ్యాంకు ఫిక్స్‌డ్ డిపాజిట్ వడ్డీరేట్లు పెంచింది. యాక్సిస్ బ్యాంకు వడ్డీరేట్లను 75 బేసిస్ పాయింట్ల వరకు పెంచింది. ఇప్పుడు 7 రోజుల నుంచి 10 సంవత్సరాలలో మెచ్యూర్ అయ్యే ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీరేట్లను సాధారణ ప్రజలకు 3.50శాతం నుంచి 6.10 శాతం వడ్డీ రేటు ఇస్తుండగా, సీనియర్ సిటిజన్‌లకు 3.50శాతం నుంచి 6.85 శాతం వరకు అందిస్తోంది. 7 రోజుల నుంచి 29 రోజుల్లో మెచ్యూర్ అయ్యే డిపాజిట్లపై బ్యాంకు తన వడ్డీరేటును 2.75శాతం నుంచి 3.50 శాతానికి పెంచింది. 30 రోజుల నుంచి 60 రోజులలో మెచ్యూర్ అయ్యే డిపాజిట్లపై 3.25 శాతం నుంచి 3.50శాతానికి పెరిగింది. 61 రోజుల నుంచి మూడు నెలల వరకు మెచ్యూర్ అయ్యే డిపాజిట్లు ఇప్పుడు 4శాతం వడ్డీరేటును అందించనున్నారు. ఇది గతంలో 3.25శాతంగా ఉంది.

## వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

| (రూ. కిలోకు) | | (Rs. Per Kg) |
|---|---|---|
| ఫామ్‌గేట్ | (Farmgate) | 144 |
| డ్రెస్స్‌డ్ | (Dressed) | 166 |
| విత్ స్కిన్ | (with skin) | 241 |
| స్కిన్‌లెస్ | (Skinless) | 274 |

## మాక్స్ లైఫ్ ఇన్సూరెన్స్‌కు రూ.3 కోట్ల జరిమానా

**ముంబై, అక్టోబరు 15:** యాక్సిస్ బ్యాంకు మ్యాక్స్ లైఫ్ డీల్‌లో నిబంధనలను ఉల్లంఘించినందుకు మాక్స్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీపై బీమా నియంత్రణ, అభివృద్ధి అథారిటీ (ఐఆర్‌డిఎఐ) మొత్తం రూ.3 కోట్ల జరిమానా విధించింది. యాక్సిస్ బ్యాంకు, మాక్స్ ఫైనాన్షియల్ మధ్య జరిగిన చారిత్రక లావాదేవీ ఐఆర్‌డిఎఐ కోడ్‌ను ఉల్లంఘించడమేనని బీమా నియంత్రణ సంస్థ పేర్కొంది. నిబంధనలను ఉల్లంఘించినందున 21 రోజుల వ్యవధిలో రూ.2 కోట్లు చెల్లించాలని యాక్సిస్ బ్యాంకును ఆదేశించింది. అథారిటీ ఆదేశాలకు విరుద్ధంగా బీమా సంస్థ ప్రమోటర్లు, షేర్ హోల్డర్‌లతో షేర్ల బదలీ చేయడం ద్వారా, యాక్సిస్ బ్యాంకు లిమిటెడ్ కార్పొరేట్ ఏజెంట్ కమీషన్ లేదా రెమ్యునరేషన్ సీలింగ్‌ను అధిగమించినట్లు బీమా నియంత్రణ మండలి పేర్కొంది. 21 రోజుల వ్యవధిలో యాక్సిస్ బ్యాంకు లిమిటెడ్ ద్వారా రూ.2 కోట్లు చెల్లించాల్సి ఉంటుంది. మాక్స్ ఫైనాన్షియల్ సర్వీసెస్ మాక్స్ లైఫ్ హోల్డింగ్ కంపెనీ, రెగ్యులేటరీ ఫైలింగ్ ప్రకారం, బీమా సంస్థలో 12.99 శాతం వాటాను యాక్సిస్ బ్యాంకు, ద్వారా అనుబంధ సంస్థలైన యాక్సిస్ కేపిటల్, యాక్సిస్ సెక్యూరిటీస్ లిమిటెడ్‌కు విక్రయించింది. గత యేడాది ఫిబ్రవరిలో ఐఆర్‌డిఎఐ అధికారికంగా ఆమోదం తెలిపిది. ఒప్పందం ప్రకారం, రెగ్యులేటరీ ఆమోదానికి లోబడి, ఒకటి లేదా అంతకంటే ఎక్కువ విడతల్లో మాక్స్ లైఫ్‌లో అదనంగా 7 శాతం వాటాను పొందేందుకు యాక్సిస్ ఎంటిటిలకు అర్హత ఉంది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14 Air Surcharge: Delhi : 40 Ps.